# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, మార్చి 27, 2002

11శా. స. VII స. వాల్యూం -- V నంబరు -- 3

శక సంవత్సరము - 1923, చైత్రం - 6

**THURSDAY, THE 27th MARCH , 2002**

**11 L.A. VII S. VOL-- V No. - 3**

6 - CHAITRA , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు**
**అధికార నివేదిక**

**( ఏడవ సమావేశము : ఇరవై ఏడవరోజు )**
**బుధవారము, మార్చి 27, 2002**
**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

**విషయ సూచిక**


1. సభా కార్యక్రమము

2. ప్రభుత్వ ప్రతిపాదనలు
   1. కొంతమంది ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ గురించి

2. శ్రీ టి. జీవన్ రెడ్డి మరియు శ్రీ టి. సన్యాసి అప్పలనాయుడు సస్పెన్షన్ గురించి

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వ సమాధానములు

4. ప్రభుత్వ ప్రతిపాదనలు
   1. శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి సస్పెనషన్ గురించి
   2. శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ మరియు శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి సస్పెన్షన్ గురించి

**5.** ప్రభుత్వ ప్రతిపాదనలు
   1. శ్రీ పి. వెంకటేశ్వరరావు మరియు శ్రీ జలీల్ ఖాన్ సస్పెన్షన్ గురించి
   2. టి.ఆర్.ఎస్. సభ్యుడు శ్రీ కె. చంద్రశేఖరరావు సస్పెన్షన్ గురించి
   3. శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి సస్పెన్షన్ గురించి

6. స్వల్పవ్యవధి ప్రశ్నలు

7. జీరో అవర్

8. ప్రభుత్వ రంగ సంస్థల కమిటి నివేదికల సమర్పణ
   1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్‌పై పదకొండవ నివేదిక (1992-93, 1998-99 సం .లకు గాను వాణిజ్య ఆడిట్ నివేదికలు)
   2. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌పై పన్నెండవ నివేదిక (1995-96 సం .నకు వాణిజ్య ఆడిట్ నివేదిక)
   3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థపై పదమూడవ నివేదిక (1996-97 సం .నకు గాను వాణిజ్య ఆడిట్ నివేదిక)

9. 2002-2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన
   అభ్యర్థన నెం . IX (9) – రవాణా శాఖ నిర్వహణ
   అభ్యర్థన నెం . XIV (14) – రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు

10. ప్రభుత్వ బిల్లులు
   1. 2002, ఆంధ్రప్రదేశ్ పొగత్రాగుటపై నిషేధం మరియు ఆరోగ్య సంరక్షణ బిల్లు (ఎల్.ఎ.బిల్లు. నెం . 3/2002)
   2. 2002, ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ)బిల్లు (ఎల్.ఎ.బిల్లు. నెం . 4/2002)

3. 2002, ఆంధ్రప్రదేశ్ వివాహముల నిర్బంధ రిజిస్ట్రీకరణ బిల్లు
(ఎల్.ఎ.బిల్లు. నెం . 5/2002)

4. 2002, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (సవరణ) బిల్లు
(ఎల్.ఎ.బిల్లు. నెం . 6/2002)

5. 2002, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్ల బిల్లు (సెలక్ట్ కమిటీ నివేదించిన రూపంలో)
(ఎల్.ఎ.బిల్లు. నెం . 12/2002) (ఆమోదించబడినవి)

11. 2002–2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | | |
|---|---|---|---|---|
| అభ్యర్థన నెం . | XVI | (16) | – | ఇంటర్మీడియట్ విద్య |
| అభ్యర్థన నెం . | XVII | (17) | – | కళాశాల విద్య |
| అభ్యర్థన నెం . | XVIII | (18) | – | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం . | XV | (15) | – | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం . | XIX | (19) | – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం . | XX | (20) | – | క్రీడలు, కళ, సంస్కృతి |
| అభ్యర్థన నెం . | V | (05) | – | రెవెన్యూ, జిల్లా పరిపాలన |
| అభ్యర్థన నెం . | VI | (06) | – | స్టాంపులు, రిజిస్ట్రేషన్లు |
| అభ్యర్థన నెం . | XXXVI | (36) | – | ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం |
| అభ్యర్థన నెం . | LIII | (53) | – | ప్రణాళిక, సర్వేలు, గణాంకములు |
| అభ్యర్థన నెం . | VII | (07) | – | ఆబ్కారీ నిర్వహణ |
| అభ్యర్థన నెం . | XXXVII | (37) | – | మతసంబంధ దేవాదాయాల నిర్వహణ |
| అభ్యర్థన నెం . | VIII | (08) | – | వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన నెం . | XXXIII | (33) | – | అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన నెం . | XXX | (30) | – | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన నెం . | XXXI | (31) | – | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన నెం . | XXXIV | (34) | – | వికలాంగుల సంక్షేమం |
| అభ్యర్థన నెం . | XXXII | (32) | – | వెనుకబడిన తరగతుల సంక్షేమం |
| అభ్యర్థన నెం . | XXXV | (35) | – | మహిళా, శిశు సంక్షేమం |
| అభ్యర్థన నెం . | XXIV | (24) | – | ప్రజారోగ్యం |
| అభ్యర్థన నెం . | XXVI | (26) | – | పట్టణాభివృద్ధి |
| అభ్యర్థన నెం . | XXVII | (27) | – | పురపాలన |
| అభ్యర్థన నెం . | XXV | (25) | – | గృహనిర్మాణం |
| అభ్యర్థన నెం . | XVIV | (44) | – | పంచాయితీరాజ్ |
| అభ్యర్థన నెం . | XLV | (45) | – | గ్రామీణాభివృద్ధి |
| అభ్యర్థన నెం . | III | (03) | – | న్యాయపరిపాలన |
| అభ్యర్థన నెం . | XII | (12) | – | హోం శాఖ |

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం . XIII | (13) | – | జైళ్ల నిర్వహణ |
| అభ్యర్థన నెం . X | (10) | – | విత్త నిర్వహణ |
| అభ్యర్థన నెం . XLII | (42) | – | అడవులు |
| అభ్యర్థన నెం . XLIII | (43) | – | సహకారం |
| అభ్యర్థన నెం . LIV | (54) | – | పౌరసరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం . XXXVIII | (38) | – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం . XL | (40) | – | పశుసంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి |
| అభ్యర్థన నెం . XLI | (41) | – | మత్స్యాగారములు |
| అభ్యర్థన నెం . XXXIX | (39) | – | ఉద్యానవనాలు |
| అభ్యర్థన నెం . XXI | (21) | – | వైద్య, ఆరోగ్యములు |
| అభ్యర్థన నెం . XXII | (22) | – | ప్రాథమిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXIII | (23) | – | వైద్య, విద్య |
| అభ్యర్థన నెం . L | (50) | – | పరిశ్రమలు |
| అభ్యర్థన నెం . LVI | (56) | – | పబ్లిక్ ఎంటర్‌ప్రయిజస్ |
| అభ్యర్థన నెం . XXIX | (29) | – | కార్మిక ఉపాధికల్పన |

---------

## సభా కార్యక్రమము

( సభ ప్రారంభం కాగానే బి.జె.పి తప్ప మిగతా ప్రతిపక్ష పార్టీల సభ్యులు అంతా వారి స్థానాలలో నిలబడి ప్లకార్డ్స్‌ను, లాంతర్లను ప్రదర్శిస్తూ పెంచిన కరెంటు ఛార్జిలను ఉపసంహరించుకోవాలని నినాదాలు చెయ్యసాగారు.)

(రు. 212 కోట్ల కరెంటు ఛార్జిలను ఉపసంహరించుకోవాలి, రోల్ బ్యాక్ ఆర్ గో బ్యాక్, రైతన్నకు చంద్రబాబు కరెంట్ షాక్, కరెంటు తీగెకు షాక్ లేదు, బిల్లు చూస్తే హోష్ లేదు, ఇంటి అద్దె రు. 500, కరెంటు బిల్లు రు. 5000, ప్రపంచ బ్యాంకుకు బిల్లులు, ప్రజల జేబుకు చిల్లులు, ప్రభుత్వ ఖజానాకు బిల్లులు, జేబుకు చిల్లులు అన్న స్లోగన్స్ వ్రాసి ఉన్న ప్లకార్డ్స్‌ను ప్రదర్శించారు.)

( అధికార పక్షానికి చెందిన పలువురు సభ్యులు తమ స్థానాలలో నిలబడి, క్వశ్చన్ అవర్‌ను తీసుకోవాలంటూ డిమాండ్ చెయ్యసాగారు.)

మేడమ్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. Please resume your seats.

(ఇంటరప్షన్స్)

Please cooperate with the Chair. దయచేసి కూర్చోండి.

( ప్రజలపై, రైతులపై మోపిన కరెంటు ఛార్జీలను తగ్గించాలి, ప్రజలకు భారమైన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి, ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి అంటూ నినాదాలు చెయ్యసాగారు.)

(బెల్)

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః రోల్ బ్యాక్. పెంచిన కరెంటు ఛార్జిలను బేషరతుగా తగ్గించాలి. ప్రజలకు భారమైన కరెంటు **ఛార్జిలను** ఉపసంహరించుకోవాలి.

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ కూర్చోండి. క్వశ్చన్ నెం. 257, మినిస్టర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్.

ఉ.8.40

(అంతరాయం)

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు **''వీ డిమాండ్ రోల్ బ్యాక్''** అంటూ నినాదాలిచ్చారు. )

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబరు 3969, మినిస్టర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్

శ్రీ ఎం .వేంకటేశ్వరరావు : అధ్యక్షా, ఏ ప్రశ్నకు సమాధానం ........

(అంతరాయం )

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుంచి నో నో అంటూ నినాదాలు.)

డా. వై. ఎస్.రాజశేఖర్‌రెడ్డి (పులివెందుల):- అధ్యక్షా, ఇది అన్యాయం అధ్యక్షా ...

(ఈ దశలో శ్రీ సున్నం రాజయ్య మరియు శ్రీ గుమ్మడి నర్సయ్యలు పోడియం దగ్గర కూర్చొన్నారు. )

మేడమ్ స్పీకర్ :- నిన్న పది గంటల సేపు చర్చించాం . మీ అందరికీ అవకాశం ఇచ్చాను. ఇంకా ఏమిటి?

(అంతరాయం )

శ్రీ సున్నం రాజయ్య : పెంచిన విద్యుత్ ధరల్ని తగ్గిస్తున్నట్లుగా ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి.

మేడమ్ స్పీకర్ : మనకు వేరే డిమాండ్స్ ఉన్నాయి. డిస్కస్ చేసుకోవాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగాం): 20 లక్షల పంపుసెట్లు కల్గిన రైతుల డిమాండ్స్‌ను తీర్చకుండా వేరే డిమాండ్స్ ఎందుకు మేడమ్?

(ఈ దశలోశ్రీ సయ్యద్ సజ్జాద్ మరియు శ్రీ ముంతాజ్ అహమ్మద్ ఖాన్‌లు పోడియం దగ్గరకు వచ్చి కూర్చొ న్నారు )

(**"వీ డిమాండ్ క్వశ్చన్ అవర్"** అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్రశ్నల జాబితాలను ప్రదర్శించారు)

(ప్రజా వ్యతిరేక విధానాల ప్రభుత్వం నశించాలి అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుంచి నినాదాలు )

ఉ.8.50

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, Point of appeal. I appeal to the Members to resume their seats.

(నో ...నో ..... అంటూ కాంగ్రెస్, సి.పి.ఐ.ఎం, ఎం.ఐ.ఎం. పార్టీలకు చెందిన గౌ.సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, బయట వారు ఏదైన ప్రదర్శించదలచుకొంటే చేసుకోమనండి. కాని శాసనసభ సమయాన్ని వృథా చేయడం మంచిది కాదు. ఇంపార్టెంట్ డిమాండ్స్ ఉన్నాయి. వాటిని డిస్కస్ చేసుకొందాం .అంచేత వారు చేసే డిమాండ్స్ కూడ కొంత రీజనబుల్‌గా ఉండాలి. నిన్నంతా డిమాండ్ చేశారు. కాబట్టి ఇంతటితో వారు విరమిస్తే బాగుంటుంది. మనం రెగ్యులర్ ఎజెండాకు పోదాం . రెండవది, నిన్న హౌస్‌ను అడ్జర్న్ చేసేటప్పుడు ఒక సభ్యుడు ఒక లాంతరును మీ పోడియం మీద పెట్టినట్లుగా మాకు అనిపించింది. దానిని ఒకసారి మీరు టి.వి.లో చూసి వెరిఫై చేస్తే బాగుంటుంది. ఏదైన డిమాండ్ చేసినపుడు, దానికి కూడ కొన్ని లిమిటేషన్స్ ఉంటాయి. స్పీకర్‌గారి పోడియం దగ్గరకు మనం అనుకున్న ఆర్టికల్స్‌ను పెట్టడం మంచిది కాదు. కాబట్టి దానిని వెరిఫై చేయవలసిందిగా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ : వెరిఫై చేస్తాను.

MADAM SPEAKER: If it is true, then action should be taken against that Member.

(డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి సూచించిన మేరకు పోడియం దగ్గర కూర్చొన్న సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లి కూర్చొన్నారు )

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రం మొత్తం కరవు కోరల్లో చిక్కుకున్నది. పెంచిన కరెంట్ ఛార్జీల విషయంలో ......

మేడమ్ స్పీకర్ : రాజశేఖర్‌రెడ్డిగారూ, దయచేసి సబ్జెక్టులోకి వెళ్లవద్దండి...

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :- నేను సబ్జెక్టులోకి వెళ్లడం లేదమ్మ. కేవలం టెక్నికల్ పాయింట్ చెపుతున్నాను. అధ్యక్షా, భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీకి మిత్రపక్షం కదా ! వాళ్లు కూడ ఈ ప్రపోజ్డ్ హైక్‌ను వద్దంటున్నారు. ఇక్కడ ఒక టెక్నికల్ పాయింట్‌ను గమనించవలసిందిగా కోరుతున్నాను. మొన్నటి ఎన్నికల్లో బి.జె.పి.కి తెలుగుదేశం పార్టీలకు రెండింటికి కలిపి 49 శాతం ఓట్లు వచ్చాయి. ........

మేడమ్ స్పీకర్ : ఐ యామ్ నాట్ అలౌవింగ్.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : నేను సబ్జెక్టులోకి పోవడం లేదమ్మా . ...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

కేవలం టెక్నికల్ పాయింట్ మాత్రమే చెపుతున్నాను. ఒక విషయం గమనించండి. తెలుగుదేశం, బిజెపి రెండింటికి కలిపి 49 శాతం ఓట్లు వచ్చాయి. అయితే అంతకు ముందు 1998వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో ఒక్క బి.జి.పి.కే 18 శాతం ఓట్లు వచ్చాయి. అంటే ఈ 49 శాతం ఓట్లల్లో నుండి 18 శాతం బిజెపి ఓట్లు వస్తే, మిగిలిన 31 శాతం ఓట్లు తెలుగుదేశం పార్టీవీ. కాబట్టి కేవలం 31 శాతం ఓట్లను మాత్రమే సంపాదించిన తెలుగుదేశం పార్టీ కరెంట్ ఛార్జీలు పెంచుతామని అనడం భావ్యం కాదు. కాబట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ ధరలు పెంచే విషయంలో ఈ ప్రభుత్వానికి ఎటువంటి నైతిక హక్కు లేదు. అందుకని నేను ప్రత్యేకంగా కోరుతున్నాను-- ప్రస్తుతం ఉన్న కరవు పరిస్థితుల దృష్ట్యా పెంచిన కరెంట్ ఛార్జీలను తగ్గించాలి. నిన్ననే విజయవాడలో మహిళలపై లాఠీఛార్జ్ చేశారు. ......

(ఈదశలో మైక్ కట్ చేయబడింది.)

మేడమ్ స్పీకర్ : ఐ విల్ నాట్ అలౌ..........

(ప్రతిపక్షనాయకులకు మైక్ ఇవ్వాలంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు పోడియం దగ్గరకు వచ్చారు)

........నిన్న 10 గంటల సేపు డిస్కస్ చేశారు. మీ అందరికీ అవకాశం ఇచ్చాను. ఇట్లా చేస్తే ఎట్లాగండీ? నో ....ఐ విల్ నాట్ అలౌ..

SRI PONNALA LAKSHMAIAH: You see the mood of the House. It is the mood of the House that matters.

(వీ వాంట్ రోల్ బ్యాక్, పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి అంటూ ప్రతిపక్షాలు నినాదాలిచ్చాయి.)

(అంతరాయం)

(రిఫామ్స్ అంటే పన్నులు, ఛార్జీలు పెంచడమా అంటూ సి.పి.ఐ. ఎం పార్టీకి చెందిన ఎం .ఎల్.ఏ.లు నినాదాలిచ్చారు )

MADAM SPEAKER: I have given you ample time. Now, I will not allow anybody.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : 69 శాతం ప్రజలు వద్దంటున్నారు. కేవలం తెలుగుదేశం పార్టీకి చెందిన 31 శాతం మాత్రమే కావాలంటున్నారు.

(**"ఇంటి అద్దె అయిదు వందలు కరెంటు బిల్లు అయిదు వేలు "** , **"రైతన్నకు చంద్రబాబు కరెంట్ షాక్ ", " ప్రపంచ బ్యాంక్‌కు బిల్లులు, ప్రజల జేబులకు చిల్లులు "** అంటూ వ్రాసిన ప్లేకార్డులను కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభలో ప్రదర్శించారు )
ఉ.9.00

SRI Y.RAMAKRISHNUDU: I may be permitted to appeal once again before moving the Motion because we have to be reasonable. I request the Members who are at the Well to go back to their seats. I once again request all the Members at the Well to roll back to their seats.

(At that stage, Members belonging to the Congress Party, MIM Party and CPI(M) were raising slogans like "we demand roll back".)

MADAM SPEAKER: Minister for Legislative Affairs, move the Motion for suspension.

## ప్రభుత్వ ప్రతిపాదనలు

### 1. కొంతమంది ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ గురించి

SRI Y.RAMAKRISHNUDU: Since they are not listening to our appeals and since they have been obstructing the House from continuing the further business, as I have been directed by the Hon'ble Speaker, I am inclined to move the Motion for suspension of the following Members who are obstructing the business of the House under Rule 300(2) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly from the services of the House for the rest of the day.

I beg to move:

"That the following Members who are obstructing the business of the House be suspended from the services of the House for the rest of the day.

1. Sri R.Chenga Reddy, 2. Dr.G.Chinna Reddy, 3. Sri N.Divakar Rao, 4. Sri Gaddenna 5. Sri Fareeduddin, 6. Sri D.Gopal, 7. Sri Gurnath Reddy, 8. Smt.P.Sabitha, 9. Sri A.Indrakaran Reddy, 10. Sri P.Jagan Mohana Rao, 11. Sri C.K.Jayachandra Reddy, 12. Sri T.Jeevan Reddy, 13. Sri P.Kista Reddy, 14. Sri J.Krishna Murthy, 15. Smt.G.Kuthuhalamma, 16. Sri P.Laxmaiah, 17. Sri M.Mareppa, 18. Dr.M.V.Mysura Reddy, 19. Sri K.Nagarjuna Reddy, 20. Sri D.Nagender, 21. Sri B.Narayana Reddy, 22. Sri K.Peddakonda Reddy, 23. Sri S.Pitchi Reddy, 24. Sri D.Prasada Rao, 25. Sri N.Raghuveera Reddy, 26. Sri N.Rajalingam 27. Smt.N.Rajyalakshmi, 28.Dr.Y.S.Rajasekhara Reddy, 29. Sri J.Ram Mohan Rao, 30. Sri J.Rathnakar Rao, 31. Sri P.Sambasiva Raju, 32. Sri K.Satyanarayana Goud, 33. Sri B.Satya Rao, 34. Sri Ch.Ramakrishna Reddy, 35. Sri T.Sanyasi Appala Naidu, 36. Dr.P.Shankar Rao, 37. Sri M.Sikhamani, 38. Sri D.S.Redya Naik, 39. Sri Y.G.Sivarama Reddy, 40. Sri B.Srinivasa Reddy, 41. Sri D.Sridhar Babu, 42. Sri R.Srinivasu, 43. Sri Sudershan Reddy, 44.Smt. V.Suneetha Reddy, 45. Smt.K.Surekha, 46. Dr.M.Thippeswamy, 47. Sri S.Udaya Bhanu, 48. Sri N.Uttam Kumar Reddy, 49. Sri N.Varadarajula Reddy, 50. Sri V.Varada Rama Rao 51. P.Veeraiah, 52. Sri K.Prabhakar Reddy, 53. Sri K.Venkat Reddy, 54. Sri R.Venkat Reddy, 55. Sri B.Venkateshwar, 56. Sri Vanama Venkateswara Rao, 57. Sri P.Venugopala Reddy, 58. Sri A.Vittal Reddy, 59. Sri Younis Sultan, 60. Sri Asaduddin Owaisi, 61. Sri Syed Sajjad, 62. Sri N.Narasimhaiah, 63. Sri S.Rajaiah, 64. Sri G.Narasaiah, 65. Sri Mumtaz Ahmed Khan, 66. Sri Pinnamaneni Venkateswara Rao, 67. Sri Jaleel Khan, 68. Sri R.Papa Rao and 69. Sri K.Chandrasekhar Rao."

It seems Sri Gaddenna is not there. He can be excluded from suspension.

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the following Members who are obstructing the business of the House be suspended from the services of the House for the rest of the day.

1. Sri R.Chenga Reddy, 2. Dr.G.Chinna Reddy, 3. Sri N.Divakar Rao, 4. Sri Gaddenna 5. Sri Fareeduddin, 6. Sri D.Gopal, 7. Sri Gurnath Reddy, 8. Smt.P.Sabitha, 9. Sri A.Indrakaran Reddy, 10. Sri P.Jagan Mohana Rao, 11. Sri C.K.Jayachandra Reddy, 12. Sri T.Jeevan Reddy, 13. Sri P.Kista Reddy, 14. Sri J.Krishna Murthy, 15. Smt.G.Kuthuhalamma, 16. Sri P.Laxmaiah, 17. Sri M.Mareppa, 18. Dr.M.V.Mysura Reddy, 19. Sri K.Nagarjuna Reddy, 20. Sri D.Nagender, 21. Sri B.Narayana Reddy, 22. Sri K.Peddakonda Reddy, 23. Sri S.Pitchi Reddy, 24. Sri D.Prasada Rao, 25. Sri N.Raghuveera Reddy, 26. Sri N.Rajalingam 27. Smt.N.Rajyalakshmi, 28.Dr.Y.S.Rajasekhara Reddy, 29. Sri J.Ram Mohan Rao, 30. Sri J.Rathnakar Rao, 31. Sri P.Sambasiva Raju, 32. Sri K.Satyanarayana Goud, 33. Sri B.Satya Rao, 34. Sri Ch.Ramakrishna Reddy, 35. Sri T.Sanyasi Appala Naidu, 36. Dr.P.Shankar Rao, 37. Sri M.Sikhamani, 38. Sri D.S.Redya Naik, 39. Sri Y.G.Sivarama Reddy, 40. Sri B.Srinivasa Reddy, 41. Sri D.Sridhar Babu, 42. Sri R.Srinivasu, 43. Sri Sudershan Reddy, 44.Smt. V.Suneetha Reddy, 45. Smt.K.Surekha, 46. Dr.M.Thippeswamy, 47. Sri S.Udaya Bhanu, 48. Sri N.Uttam Kumar Reddy, 49. Sri N.Varadarajula Reddy, 50. Sri V.Varada Rama Rao 51. P.Veeraiah, 52. Sri K.Prabhakar Reddy, 53. Sri K.Venkat Reddy, 54. Sri R.Venkat Reddy, 55. Sri B.Venkateshwar, 56. Sri Vanama Venkateswara Rao, 57. Sri P.Venugopala Reddy, 58. Sri A.Vittal Reddy, 59. Sri Younis Sultan, 60. Sri Asaduddin Owaisi, 61. Sri Syed Sajjad, 62. Sri N.Narasimhaiah, 63. Sri S.Rajaiah, 64. Sri G.Narasaiah, 65. Sri Mumtaz Ahmed Khan, 66. Sri Pinnamaneni Venkateswara Rao, 67. Sri Jaleel Khan, 68. Sri R.Papa Rao and 69. Sri K.Chandrasekhar Rao."

(Pause)

The motion was adopted and the Members were suspended for the rest of the day.

I request the suspended Members to leave the House.

(At that juncture, as the suspended Members went on obstructing the proceedings, as per the directions of the Hon'ble Speaker, Marshals entered into the House and cleared the suspended Members.)

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్):- మేడమ్ ఇది అన్యాయం. సంస్కరణలు మొదలు పెట్టిన ఈ ప్రభుత్వం ప్రజల నుంచి సస్పెండ్ అవుతుంది. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించమని అడుగుతున్న వారిని సస్పెండ్ చేసె దయనీయమైన పరిస్థితి ఇంకొకటి లేదు.

(ఈ దశలో గౌరవ సభ్యులుశ్రీ టి. జీవన్‌రెడ్డిగారుసభలోకి ప్రవేశించారు)

SRI Y.RAMAKRISHNUDU(Jagityala): I would like to know as to whether Sri T.Jeevan Reddy is going to participate in the proceedings.

SRI T.JEEVAN REDDY: Yes, I have come to participate in the proceedings.

SRI Y.RAMAKRISHNUDU: So, he is violating the order of his leader.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: Jeevan Reddy Garu, what do you want to say?

ఉ. 9-10

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, నేను సభకు రావడంతోనే గౌరవనీయ శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రిగారు, మీరు సభలో పార్టిసిపేట్ చేయడానికి వచ్చారా, లేక సస్పెండ్ కావడానికి వచ్చారా అని అడగడం మర్యాదేనా? తమరు ఏమి చేస్తారో చెయ్యండి కానీ నన్ను చెప్పనియ్యండి. ఈ సభలో మీకు సంఖ్యా బలం వున్నది. ఏమైనా చేయగలరు.

మేడమ్ స్పీకర్:- పార్టిసిపేట్ చేయడానికి వచ్చారా. కూర్చోండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు విద్యుత్ ఛార్జీలు పెంచడం అనేది చాలా అన్యాయం.

(Interruptions from Sri T. Sanyasi Appala Naidu)

మేడమ్ స్పీకర్:- నేను ఎలౌ చేయడం లేదు.

## 2. శ్రీ టి. జీవన్ రెడ్డి మరియు శ్రీ టి. సన్యాసి అప్పలనాయుడు సస్పెన్షన్ గురించి

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, we are not prepared to lose further time. Hence, I beg to move:

" That under Sub Rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in A.P.Legislative Assembly Sri T. Jeevan Reddy and Sri T. Sanyasi Appala Naidu be suspended from the services of the House for the day. "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That under Sub Rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in A.P.Legislative Assembly Sri T.Jeevan Reddy and Sri T. Sanyasi Appala Naidu be suspended from the services of the House for the day. "

(PAUSE)

The motion was carried and Sri T. Jeevan Reddy and Sri T.Sanyasi Appala Naidu were suspended from the services of the House.

MADAM SPEAKER: I request the suspended Members to leave the House.

SRI T. JEEVAN REDDY: I have not come to the podium, I have not disturbed the proceedings of the House.

(INTERRUPTIONS)

As a legislator, am I not entitled for two minutes time?

MADAM SPEAKER: Jeevan Reddy Garu, I am requesting you to leave the House.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- నేను చేసిన పొరబాటు ఏమిటి?

మేడమ్ స్పీకర్:- నేను ఎలౌ చేసిన తరువాత మరల సబ్జెక్ట్‌లోకి వెళ్లారు.

శ్రీ టి. జీవన్ రెడ్డి:- మీరు ఏక పక్షంగా వున్నారు. గవర్నమెంట్ మంచి చెడ్డలు వినడం లేదు. రాత్రి గం. 9 నుంచి కరెంట్ వుండడం లేదు. దయచేసి వెరిఫై చెయ్యండి. వాస్తవాలను పరిగణనలోకి తీసుకోరు. ఏక పక్షంగా వ్యవహరిస్తారు.

(మార్షల్స్ శ్రీ టి జీవన్ రెడ్డిగారు బయటకు వెళులతుండగా
' ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి ' 'పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి '
' సక్రమంగా విద్యుత్‌ను సరఫరా చెయ్యాలి '. అంటూ శ్రీ టి జీవన్‌రెడ్డి నినాదాలు చేశారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## న్యూఢిల్లీ, నేషనల్ ఓపెన్ స్కూలులో అడ్మిషన్లు

ప్రశ్న నెం. 257 ( 3969)

సర్వశ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి, డి. శ్రీధరబాబు(మంథని), బొమ్మా వెంకటేశ్వర్(ఇందుర్తి), ఎస్. ఉదయభాను(జగ్గయ్యపేట) – గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని అనేక ప్రయివేటు విద్యా సంస్థలు, న్యూ ఢిల్లీలోని నేషనల్ ఓపెన్ స్కూలు పేరు మీద వేలాది మంది విద్యార్థులను 10వ తరగతి, సీనియర్ సెకండరీ, (ఇంటర్మీడియట్‌కు సమానం) కోర్సులలో వారి ఉత్తీర్ణతకు గ్యారంటీని ఆశగా పెట్టి పెద్ద మొత్తాలను వసూలు చేస్తూ తమ సంస్థలలో చేర్చుకొన్న విషయం వాస్తవమేనా?
ఆ) పై సంస్థలలో అడ్మిషన్లను పొందిన విద్యార్థులలో అనేక మంది మోస పోయామనే విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి ( శ్రీ మండవ వెంకటేశ్వరరావు)**

అ, ఆ, ఇ) ఇది కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని 'నేషనల్ ఓపెన్ స్కూల్' గుర్తింపు పొందిన సంస్థల ద్వారా జరిగే ప్రక్రియ. వార్తా పత్రికలలో ప్రచురించిన వార్తల ద్వారా ఈ విషయాలు నేషనల్ ఓపెన్ స్కూల్ అధికారంల దృష్టికి వచ్చినట్లు తెలియజేశారు. విద్యార్థులు మోసపోయినట్లు వారి దృష్టికి రాలేదని తెలిపారు.

## చలన చిత్ర పరిశ్రమ పునరుద్ధరణ

ప్రశ్న నెం. 258 (3811-జె)

సర్వశ్రీ కాగిత వెంకటరావు(మల్లేశ్వరం), డి. శివరాం(కందుకూరు), కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం), కె. కోటేశ్వరరావు(మధిర), పి. రఘునాధరెడ్డి(నల్లమడ), సయ్యద్ యూసఫ్ అలీ(కామారెడ్డి), గద్దె బాబురావు(చీపురుపల్లి), శ్రీమతి శోభా హైమవతీ దేవి(శృంగవరపుకోట), శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం) - గౌరవనీయులైన హోం, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) సినిమా పరిశ్రమ ఇబ్బందులలో వున్నదన్న మాట వాస్తవమేనా?
ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?
ఇ) దానిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**హోం, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, (శ్రీ టి. దేవేందర్ గౌడ్)**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.
ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ గద్దె బాబురావు:- అధ్యక్షా, సినిమా ప్రొడక్షన్ దగ్గర నుంచి థియేటర్ల వరకు రాష్ట్రంలో ఈ వ్యాపారం చాలా సంక్షోభంలో వున్నది. ప్రొడక్షన్ వైపు చూసుకున్న 100కి 35 శాతం మాత్రమే సినిమాలు తయారు అవుతున్నాయి. మన రాష్ట్రంలో ఇవాళ 690 థియేటర్లు కళ్యాణ మంటపాలుగా, షాపింగ్ కాంప్లెక్సులుగా వున్నాయి. ఈ థియేటర్స్‌కు ట్యాక్స్ ఎగ్జంప్షన్ ఇస్తారా? ఈ థియేటర్స్‌ను ఇండస్ట్రీస్ క్రింద గుర్తించి హెచ్‌టి క్రింద ఇండస్ట్రియల్ రేటు మీద కరెంట్ ఇప్పిస్తారా? ఈ రెండిటికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మేడమ్ స్పీకర్, ఈ రాష్ట్రంలో 1995-96లో 25 సినిమాలు, 1996-97లో 56 సినిమాలు, 1997-98లో 78 సినిమాలు, 1998-99లో 74 సినిమాలు, 1999-2000లో 57 సినిమాలు, 2000-2001లో 80 సినిమాలు అదే విధంగా 2001వ సంవత్సరము మార్చి నెల నుంచి డిసెంబర్ నెల వరకు 89 సినిమాలు రిలీజ్ అయ్యాయి. అయితే థియేటర్స్‌కు, సినిమా ఎంటర్‌టైన్‌మెంట్ ట్యాక్స్‌లో కొంత కన్సెషన్ గత సంవత్సరములో ఇవ్వడం జరిగింది. పవర్ టారీఫ్‌లో మాత్రం మొత్తం కమర్షియల్‌గా వున్న దానిలో తగ్గించాలని ఎలాంటి కంప్లయింట్స్ ఇంతవరకు రాలేదు. అంతేగాకుండా ఎపిఇఆర్‌సి వాళ్ల ముందుకు పోయి వాళ్ల యొక్క ఇష్యూ ఏదన్నా వుంటే చెప్పాలి తప్ప ఎలాంటి ఆలోచన ఇప్పుడు ప్రస్తుతానికి ప్రభుత్వం దగ్గర లేదు.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యుడు శ్రీ సిహెచ్. రామకృష్ణారెడ్డిగారు సభలోకి ప్రవేశించి ప్లేకార్డ్ చూపించడం జరిగింది)

## ప్రభుత్వ ప్రతిపాదనలు

## 1. శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి సస్పెన్షన్ గురించి

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, I beg to move:

" That under Sub Rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in A.P.Legislative Assembly Sri Challa Ramakrishna Reddy be suspended from the services of the House for the day. "

MADAM SPEAKER: Motion moved. The question is:

" That under Sub Rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in A.P.Legislative Assembly Sri Challa Ramakrishna Reddy be suspended from the services of the House for the day. "

(PAUSE)

The motion was carried and Sri Challa Ramakrishna Reddy was suspended from the services of the House.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి:-మేడమ్ స్పీకర్, ఈ మధ్య కాలంలో కేబుల్ నెట్ వర్క్ చాలా ఎక్కువైపోయాయి. ఉదయం నుంచీ సాయంత్రం వరకు దాదాపు 29, 30 ఛానల్స్ ఏ మాత్రం పర్మిషన్ లేకుండా ప్రదర్శించడం వలన సినీ పరిశ్రమ దెబ్బ తినడమే గాకుండా, రాత్రిళ్లు మిడ్‌నైట్ మసాలా అని చాలా అసభ్యకరమైన ప్రోగ్రామ్స్ వస్తున్నవి వాటిని నియంత్రణ చేసే అవకాశం ఏమైనా వున్నదా? దాని వలన పసి పిల్లలే గాకుండా ప్రతి ఒక్కరు చాలా ఇబ్బంది పడే పరిస్థితి వున్నది. ట్యాక్స్ వసూలు చేసే అవకాశం ఏమైనా వున్నదా? ఎందుచేత అంటే జన సమ్మర్థం ఎక్కువగా వున్న పట్టణం మధ్య భాగంలో సినిమాలు బాగా ఆడుతున్నారు ఎడ్జిలో వండే దానిలో మాత్రం స్లాబ్ సిస్టం వుండడం వలన ఆ థియేటర్ మూసి వేశారు. ఆ స్లాబ్ సిస్టంను ఏమైనా వుంచుతారా? ఈ కేబుల్ నెట్ వర్క్ మీద నియంత్రణ చేసే ఆలోచన వున్నదా? మంచి సినిమాలు ప్రదర్శించే అవకాశం ఏమైనా వున్నదా? ఈ విధంగా ట్యాక్స్ వసూలు చేసే ప్రతిపాదన వున్నదా?

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఇది ఏదో శాస్త్రం చెప్పినట్లుగా వున్నది. నిమిషానికి ఒకరు వస్తూ మన టైమ్ వృధా చేస్తున్నారు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల):- ఫైనాన్స్ మినిష్టర్‌గారితో మాకు మంచి అనుబంధం వున్నది. మీరు కూడా ఇలా చేస్తే ఎలా? సరే గుడ్‌బై.

(గౌరవ సభ్యుడు సిహెచ్ రామకృష్ణారెడ్డిగారు సభ నుంచి నిష్క్రమించారు)

( ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యుడు డి.ఎస్. రెడ్యానాయక్ సభలో ప్రవేశించడం జరిగింది)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్):- నేను ఇప్పుడే సభకు వస్తున్నాను. నన్ను సస్పెండ్ చేయడం ఏమిటి?

మేడమ్ స్పీకర్:- నేను ఎలా చేయడం లేదు.

శ్రీ పి.వి.వి.పి. కృష్ణారావు (అంబికా కృష్ణ)(ఏలూరు) :- అధ్యక్షా, ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని సినిమా హాల్స్ అన్నీ కూడా చిన్నవిగా మార్చడానికి ఇష్టపడుతున్నారు. ఒకప్పుడు ఒక దియేటర్‌లో 1200 నుంచి 1300 సీట్ల వరకు వుండేవి. ఇప్పుడు ఆ థియేటర్లన్నింటిని చిన్నవిగా చేస్తున్నారు. వ్యాపార రీత్యా అది మంచిదనే ఉద్దేశ్యంతో చేస్తున్నారు. థియేటర్స్ పూర్తిగా తగ్గించారనేది వాస్తవం కాదు. ఒక ఊరిలో అయితే రెండు కంటే ఎక్కువ దియేటర్స్ వున్నాయి. కాకపోతే సీట్ల కెపాసిటీ తగ్గించి చిన్న థియేటర్స్‌గా మార్పు చేయడం జరిగింది.

ఉ.9.20

కాకపోతే గవర్నమెంటును రిక్వెస్టు చేసేది, పరిశ్రమకు సంబంధించి కరెంటు ఛార్జీల టారిఫ్ థియేటర్లకు వర్తింప జేయాలి. పరిశ్రమకు చెందిన టారిఫ్ కాకుండా కమర్షియల్‌గా తీసుకోవడం వల్ల చాలా ఎక్కువ చార్జి కట్టవలసివస్తోంది. చిత్ర పరిశ్రమ తెలుగుకి సంబంధించి బాగా పెరిగింది.

( సభ్యులు శ్రీ డిఎస్ రెడ్యానాయక్ నుంచి అంతరాయం)

డా.డి. శివరాం :- అధ్యక్షా, ఈ చలనచిత్ర పరిశ్రమకు రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. కాని ఈమధ్య కొన్ని చిత్రాలలో ప్రభుత్వ అధికారులను చాలా అన్యాయంగా చూపిస్తూ, వారి ప్రతిష్ఠను కించపరిచే విధంగా ఎమ్మెల్యేలను, ఎంపీలను, ప్రజాప్రతినిధులను దుర్మార్గులుగా చూపిస్తున్నారు. వీటిని నియంత్రించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- మేడమ్ స్పీకర్, విప్ గారు మాట్లాడుతూ కేబుల్ నెట్‌వర్కు పైన యాక్షను గురించి అడిగేరు.

(సభ్యులు శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ కె. ప్రభాకరరెడ్డి స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి అంతరాయం కలిగించారు.)

**MADAM SPEAKER:** (Addressing Sri D.S. Redya Naik) Your name was not there in the original list of suspended Members.

**(INTERRUPTIONS)**

Now, I request the Minister for Legislative Affairs to move the motion.

## 2. శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ మరియు శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి సస్పెన్షన్ గురించి

**SRI Y. RAMAKRISHUNUDU**: Madam Speaker, I beg to move:

" That under Sub Rule 2 of Rule 300 of Procedure and Conduct of Business in A.P. Legislative Assembly, Sri D.S. Redya Naik and Sri K. Prabhakar Reddy be suspended from the services of the House for the day. "

**MADAM SPEAKER:** Motion moved. The question is:

" That under Sub Rule 2 of Rule 300 of Procedure and Conduct of Business in A.P. Legislative Assembly, Sri D.S. Redya Naik and Sri K. Prabhakar Reddy be suspended from the services of the House for the day. "

**(PAUSE)**

The motion was carried and Sri D.S. Redya Naik and Sri K. Prabhakar Reddy were suspened from the services of the House.

శ్రీ డి .ఎస్ . రెడ్యానాయక్ :- మీరు కరెంట్ ఛార్జిలను పెంచారు. తగ్గించమంటేమమ్మల్ని శాసనసభ నుంచి సస్పెండు చేశారు. ఇది అన్యాయం . మేము డిమాండు చేస్తున్నాం. దయచేసి తగ్గించండి.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి (తంబళ్లపల్లి):- మోటార్సు కాలిపోతున్నాయండీ..

( గౌరవ సభ్యులు శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ మరియు శ్రీ కె.ప్రభాకర రెడ్డి లను మార్షల్స్ సహకారంతో సభ నుండి బయటకు తీసుకువెళ్లడం జరిగింది.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(కొనసాగింపు)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- మేడమ్ స్పీకర్, కేబుల్ నెట్‌వర్క్ పైన స్పెసిఫిక్‌గా కంప్లయింట్సు వుంటే చర్య తీసుకుంటాము.

శివరాం గారు, అంబికా కృష్ణ గారు ఫిల్మ్ ఇండస్ట్రీ గురించి చెప్పారు. కేబుల్ పోటీ గురించి అడిగేరు. కేబుల్ నెట్ వర్క్ విపరీతమైన పోటీ ఇస్తోంది. టెక్నాలజీలో వస్తున్న మార్పు ఇది. దీనిని కాదనలేము. గతంలో నాటక రంగం కూడా సినిమాల వల్ల, టీవీల వల్ల పోటీని ఎదుర్కొన్నది. ఈ పరిణామాలు టెక్నికల్‌గా వస్తున్న ఎడ్వాన్స్ విధానం. ఇది తప్పని పరిస్థితి. ఓన్ స్ట్రెంగ్త్‌తో సాధ్యమైనంత వరకూ పోటీ పెడుతున్నారు. గవర్నమెంటు కూడా వాళ్లను ఎంకరేజ్ చేశాము. Still we will continue to do the same thing.

## ఉర్దూలో నిర్వహణ బడ్జెటు

ప్రశ్న నెం **.259 (4215)**

Notice given by Sarvasri Asaduddin Owisi(Charminar), Akbaruddin Owaisi(Chandrayangutta), Mumtaz Ahmad Khan(Yakuthpura) and Sri Syed Sajjad (Karwan) Will the Minister for Finance be pleased to State:

a) Whether it is a fact that during budget sessions the Government of Andhra Pradesh provides policy notes and performance budget of each department in English and Telugu languages.
b) If so, whether the Government will supply the performance budget in Urdu also along with the policy notes of each department; and
c) If not, the reasons therefore?

**HON'BLE MINISTER FOR FINANCE (SRI Y. RAMAKRISHNUDU):**

a) Policy notes and performance budget are being presented to the House in Urdu version also along with English and Telugu, by the administrative departments of the Secretariat concerned.
b) Yes sir.
c) Does not arise.

## టోల్ టాక్స్ అక్రమ వసూలు

ప్రశ్న నెం. 260 (4399)

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. అధికారుల సహకారంతో చాలా రోజుల క్రితమే కాంట్రాక్టు గడువు పూర్తయినప్పటికీ, రాష్ట్రంలో కొన్ని వంతెనల వద్ద అక్రమంగా టోల్ టాక్స్‌ను వసూలు చేస్తున్న మాట వాస్తవమేనా?
ఆ. అయితే, టోల్‌టాక్సు అక్రమ వసూళ్లను ఆపు చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లేమిటి?

**రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) :-**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్నకు తావు లేదు.

## అల్పసంఖ్యాక వర్గాల వారికి బి.ఎడ్., ప్రవేశాలను పెంచుట

ప్రశ్న నెం. 261(4546)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి), శ్రీమతి హైమవతీ దేవి, శోభ- గౌరవ నీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. రాష్ట్రంలోని మైనారిటీ కులాల అందుబాటులో బి.ఇడి. తదితర సంబంధిత వృత్తిపరమైన కోర్సులకు అడ్మిషన్లు చేసేందుకు ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?
ఆ. అయితే, ఆ కోర్సులలో మైనారిటీలకు సీట్ల శాతాన్ని పెంచుతారా?
ఇ. అయితే, ఏ మేరకు పెంచుతారు?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి (శ్రీ ఎం. వెంకటేశ్వరరావు) :-**

అ. రాష్ట్రంలో మొత్తం 98 బి.ఇడి. కాలేజీలకు గాను 33 కాలేజీలు మైనారిటీ హోదా కలిగి ఉన్నాయి. వీటిలో 4051 సీట్లున్నాయి. బి .ఇడి. కోర్సును అందిస్తున్న 23 డి.ఐ.ఇ.టి. (జిల్లా విద్య, శిక్షణ సంస్థ)లలో ఒక్కొక్క డి.ఐ.ఇ.టి.లో 40 చొప్పున 360 సీట్ల సామర్థ్యంతో 9 డి.ఐ.ఇ.టి.లలో ఉర్దూ మీడియం సెక్షన్లను నడపడమవుతున్నది.
ఆ మరియు ఇ . బి.ఇడి. కాలేజీలలోని సీట్లు పెంచాలంటే, కాలేజీ మేనేజిమెంటు, జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి నిర్దేశించిన నిబంధనలు, ప్రమాణాలను అంటే అదనపు బోధనా సిబ్బంది నియామకం, వసతి ఏర్పాటు, తదితర మౌలిక సదుపాయాల కల్పన మొదలైనటువంటి వాటిని పాటించడం ద్వారా అవసరమైన ప్రతిపాదనలను సమర్పించాలి. ప్రభుత్వం మేనేజిమెంటు చేసిన ప్రతిపాదనలను పరిశీలించి, బెంగుళూరులోని జాతీయ ఉపాధ్యాయ విద్యా కౌన్సిలుకు పంపడమవుతుంది. బెంగుళూరు లోని జాతీయ ఉపాధ్యాయ విద్యా కౌన్సిల్ అవసరమైన తనిఖీని నిర్వహించిన మీదట, కాలేజీ సీట్ల పెంపును మంజూరు చేస్తుంది.

శ్రీమతి హైమవతీదేవి, శోభ :- అధ్యక్షా, బిఎడ్ కాలేజీలలో మైనారిటీ సీట్సు పెంపు కోసం బెంగళూరు నుంచి పర్మిషను తీసుకోవాలని మంత్రి గారు చెబుతున్నారు. అదే విధంగా రాబోయే రోజులలో ఈ సీట్సును పెంచడం కోసం ఏమైనా ప్రతిపాదనలు

ఇక్కడ నుంచి పంపించారా? అదే విధంగా మైనారిటీల కోసం ఏమైనా కొత్త కాలేజీలు రాబోయే రెండు మూడు సంవత్సరాలలో ఇస్తున్నారా?

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, ఆల్‌రెడీ 1998లో 89 బిఎడ్ కాలేజీల కొరకు పంపించడం జరిగింది. అందులో దాదాపు 48 కాలేజీలకు ఎన్‌సిటిఇ పర్మిషను ఇవ్వడం జరిగింది. 2001లో మనం 190 కాలేజీలకు పంపించడం జరిగింది. అవన్నీ పరిశీలనలో ఉన్నాయి. అవి వచ్చేక కాలేజీలకు పర్మిషను ఇవ్వడం జరుగుతుంది.

ఉ. 9 . 30

డా కె రేవతీపతి (టెక్కలి): ఆంధ్రరాష్ట్రంలో ఉన్న బిఇడి కాలేజీలకు సంబంధించి ఇదివరలో ఉన్న కాలేజీలకు కూడా యుజిసి నార్మ్స్ ప్రకారం పూర్తిగా క్వాలిఫైడ్ టీచర్లు కావాలని ఆదేశాలు జారీచేశారు . రాష్ట్రం మొత్తం వెరిఫై చేస్తే ఒక్కొక్క కాలేజికి 10 మంది లెక్చరర్లను తీసుకున్నప్పటికీ 2000 మంది కావాలి . ప్రస్తుతం అంతమంది లెక్చరర్లు లేరు కాబట్టి దీనిపై రెండు సంవత్సరాలు ఎగ్జంప్షన్ ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ? దీనికి ఏ విధంగా చర్యలు తీసుకుంటారు ?

శ్రీ మండవ వెంకటేశ్వర రావు : ఆ విధంగా రిలాక్స్ చేసి ఇవ్వడానికి ఎన్‌సిడి వారు ఒప్పుకోవడంలేదు . ఆ విధమైన సెలక్షన్‌కు గాను ట్రైనింగ్ ఇవ్వడానికి సీరియస్‌గా ఆలోచించడం జరుగుతున్నది .

## హోంగార్డులకు రిజర్వేషన్లు

ప్రశ్న నెం . 262( 4145)

సర్వ శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు(నందిగామ), గద్దె బాబూరావు - గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. ఫైర్ సర్వీసులలోనూ, రెస్క్యూ ఆపరేషన్స్‌లోనూ, జైళ్లలోనూ పనిచేసినందుకుగాను హోంగార్డులు రిజర్వేషన్లు పొందుతారన్న విషయం వాస్తవమేనా ?

ఆ. పోలీసు కానిస్టేబుళ్ల ఉద్యోగ నియామకాలలో హోంగార్డులకు , జవానులకు 10 శాతం రిజర్వేషను ఉన్నదన్న విషయం కూడా వాస్తవమేనా ?

ఇ. ఆంధ్రప్రదేశ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో, తదితరమైన ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రభుత్వరంగ సంస్థలలో ఉద్యోగ నియామకాలకు ఈ రిజర్వేషనును ప్రభుత్వం విస్తరిస్తుందా ?

ఈ. అయితే, దానిని ఎప్పుడు అమలుచేస్తారు ?

శ్రీ టి దేవేందర్ గౌడ్:-

అ. అవునండీ . అగ్నిమాపక సర్వీసుల శాఖలోని ఫైర్‌మెన్ పోస్టులకు 10 శాతం రిజర్వేషను అమలులో వున్నది .

ఆ. అవునండీ .

ఇ. లేదండీ . జైళ్లశాఖలో రిజర్వేషనుకు ఒక ప్రతిపాదన పరిశీలనలో వుంది .

ఈ. ఈ విషయం పరిశీలనలో ఉంది .

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా హోంగార్డులు ఎంతమంది పని చేస్తున్నారు ? దినసరి వేతనం రు 50 లు అతి తక్కువ వేతనం మీద పనిచేసే వీరికి దానిని రు 70 లుగా పెంచే ప్రతిపాదన ఉందా ? అగ్నిమాపక సర్వీసులకు ఫైర్‌మెన్‌గా 10 శాతం ఉందని అన్నారు . జైళ్ల శాఖకు ప్రతిపాదన పంపామని అన్నారు . స్టేట ఎక్సయిజ్, ఫారెస్ట్, ఆర్‌టిసి సమ్మెకాలంలో కొంతమంది డ్రైవర్లుగా కూడా పనిచేశారు . దీనిని కార్యరూపంలోకి తెచ్చే అవకాశం ఉందా ? వీరికి బడ్జెట్ ఎలొకేషన్ ఎంత ఉంది ? ప్రస్తుతం తగ్గుతూ వున్న హోంగార్డుల సంఖ్య పెంచే ఆలోచన ఉందా ?

శ్రీ టి దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, హోంగార్డుల శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 12,792 .. వీరికి ప్రస్తుతం రిజర్వేషను ఇవ్వడం జరుగుతోంది . దీనిని ఎక్స్‌టెండ్ చేయాలనే ఆలోచన కూడా ఉంది . మిగతా డిపార్ట్‌మెంట్స్‌కు ఇవ్వాలనే ప్రతిపాదన ఒకటి ప్రస్తుతం హోం డిపార్ట్‌మెంట్ నుండి మూవ్ చేయడం జరిగింది . జైళ్లలో కూడా ఇవ్వాలనే ఆలోచన ఉంది . ప్రస్తుతం ఉన్న ఆనరోరియంను పోయినసారి పెంచడం జరిగింది . మిగతా వాటిని బడ్జెట్‌లో పెట్టాలని ఆలోచన చేస్తున్నాము . 2001 –2002 కు గాను రు 3 ,50,92,000 కేటాయించడం జరిగింది . అది సరిపోవడంలేదు . ఈ సంవత్సరం కొంత పెంచడం జరుగుతుంది . మిగిలిన ఫెసిలిటీస్ ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## మహబూబ్‌నగర్ జిల్లాకు 400 కె.వి. సబ్‌స్టేషను

ప్రశ్న నెం . 263 (4039 )

సర్వశ్రీ జి చిన్నారెడ్డి(వనపర్తి), కె వెంకట రెడ్డి(నల్గొండ), యూనిస్ సుల్తాన్ (ఖమ్మం)– గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. లో వోల్టేజి సమస్యను అధిగమించడానికి మహబూబ్ నగర్ జిల్లాలో 400 కెవి సబ్ స్టేషనును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ?

ఆ. మహబూబ్ నగర్ జిల్లా పెద్దమందడి మండలంలోని 7వ నంబరు జాతీయ రహదారిపైన వున్న వెల్టూరు బస్‌స్టేజిలో తగినస్థలాన్ని ఎ పి ట్రాన్స్‌కో గుర్తించిన విషయం కూడా వాస్తవమేనా ?

ఇ. అయితే, పనులను ఎప్పటిలోగా ప్రారంభిస్తారు ?

**ఇంధనం, బొగ్గు, బాయిలర్ల శాఖ మంత్రి ( శ్రీ కె సుబ్బారాయుడు ):**

అ. అవునండీ

ఆ. అవునండీ

ఇ. 400 కెవి మహబూబ్‌నగర్ సబ్‌స్టేషనుకు నిధులు సమాకూర్చే ప్రతిపాదనలను గ్రామీణ విద్యుత్‌సంస్థకు పంపడమయింది . గ్రామీణ విద్యుత్‌సంస్థ రుణాన్ని మంజూరు చేసిన తరువాత 2002-2003 సంవత్సరంలో పనులను చేపట్టడమవుతుంది .

## కోచ్‌ల సర్వీసు క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం . 264(4210)

సర్వశ్రీ డి శివరాం, కొండబాల కోటేశ్వర రావు - గౌరవనీయులైన క్రీడల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ. క్రీడలను ప్రోత్సహించేందుకు నూతన క్రీడల విధానాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం వాస్తవమేనా ?

ఆ. క్రీడల అభివృద్ధికి అవసరమయి వున్నందున దాదాపు 100 మంది స్పెషలిస్ట్ కోచ్‌లు గత 8 సంవత్సరాల నుండి కన్సాలిడేటెడ్ జీతంతో కాంట్రాక్టు ప్రాతిపదికపై పనిచేస్తున్న విషయం వాస్తవమేనా ?

ఇ. వారి సర్వీసులను క్రమబద్ధీకరించడానికి ఏదేని ప్రతిపాదన వుందా ?

ఈ. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి ?

**క్రీడలు, యువజనాభివృద్ధి, పర్యటన, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ పి రాములు)**

అ. అవునండీ . రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు 4 .5 . 2000 తేదగల ఎంఎస్ నెం . 84 జి వో ద్వారా నూతన క్రీడల విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం వాస్తవం .

ఆ. కన్సాలిడేటెడ్ పే పై 1993 సెప్టెంబరు నుండి కాంట్రాక్టు ప్రాతిపదికపై 38 మంది కోచ్‌లు మాత్రమే పనిచేస్తున్నారు . 1999 సంవత్సరం నుండి కాంట్రాక్ట్ ప్రాతిపదికపై కన్సాలిడేటెడ్ పే పై మరో 29 మంది కోచ్‌లు పనిచేస్తున్నారు .

ఇ. 1993 బ్యాచ్‌కి చెందిన కోచ్‌లను కాంట్రాక్ట్ ప్రాతిపదికపై తాత్కాలికంగా నియమించడమయింది . వారి నిర్వహణ ఆధారంగా ఆయా సమయాలలో కాంట్రాక్టును నవీకరించడమవుతుంది . ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది . అంతేకాకుండా ఈ విషయం 2002 లో నెం . 3553 రిట్ పిటీషన్ ద్వారా హైకోర్టులో పెండింగులో ఉంది . అందుచేత ఇది కోర్టు విచారణలో ఉన్న అంశం . ఏమైనప్పటికీ 1993 లో నియమించిన కోచ్‌లకు ప్రారంభంలో నెలకు రు 2400 లు చొప్పున వున్న కన్సాలిడేటెడ్ రెమ్యునరేషన్ నెలకు రు 8000 లకు చేరింది .

ఈ.	ఎ	కోర్టు నిర్ణయానిన ఆధారంగా చేసుకుని, ఎపిఎస్ అండ్ ఎస్ఎస్ నియమావళిలోని 9వ నియమం, మరియు ఎం ఎ నెం . 212 జి వోని అనుసరించి, 1993 బ్యాచ్‌వారి రెగ్యులరైజేషన్ విషయాన్ని పరిశీలించడమవుతుంది .

బి	ఎం ఎ నెం . 212 జి వో లో జారీచేసిన ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి 1999 బ్యాచ్ రెగ్యులరైజేషన్ చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు .

డా డి శివరాం ః మేడమ్ స్పీకర్, చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వం కొత్త వరవడి ప్రవేశపెట్టి, ఎ పి క్రీడా పాలసీని ప్రవేశపెట్టి క్రీడలను డెవలప్ చేయడంలో ఆంధ్రరాష్ట్రాన్ని అగ్రగామిగా చేర్చాలని ఒకపక్క వుంటే, దానిని పరిపాలిస్తున్న మంత్రిగారు, వారి అధికార బృందం వెన్నుపోటు పొడిచే కార్యక్రమం జరుపుతున్నారు . ప్లేయర్స్‌ను ఎంకరేజ్ చేయాలంటే అధికారులు చేయలేరు . 93 లో కోచ్‌లుగా తీసుకున్న వారిని ఫిబ్రవరి 2002 లో స్వాప్ మీటింగ్ పెట్టి టెర్మినేట్ చేసిన విషయం వాస్తవమా కాదా ? తరువాత వారు హైకోర్టుకు పోవడం జరిగింది . హైకోర్టు జడ్జిమెంట్ ఇవ్వవలసి ఉందనే మాట హాఫ్ ట్రూత్ . ఆ మాట పక్కన పెట్టి వారు హైకోర్టుకు పోవడానికి ముందే టెర్మినేట్ చేయడం జరిగింది . వారిని సర్వీసులోకి తీసుకుని సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తారా ? మొత్తం 158 మంది కోచ్‌లకు గాను 80 మంది రిటైర్ అయ్యారు . 38 మంది 93 లో, 29 మందిని 2000 లలో తీసుకోవడం జరిగింది . వీరిని రెగ్యులరైజ్ చేసినందువలన ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ప్రభుత్వానికి ఉండదు అనే వాస్తవమా ? ఈ విధంగా చేయడంవలన క్రీడలను ఏవిధంగా ప్రోత్సహించగలరు ? మంత్రిగారు చెప్పాలి .

శ్రీ పి రాములు ః అధ్యక్షా, గౌరవసభ్యులు డా శివరాంగారు చెప్పినట్లు ప్రభుత్వం క్రీడలపై ప్రత్యేకశ్రద్ధ వహించి అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకుంటున్నాము . క్రీడలను వెన్నుపోటు పొడిచే ధైర్యం గానీ, సాహసం గానీ చేయలేదు . ఆ విధంగా ప్రవర్తించను . క్రీడలు అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం . 38 మంది కోచ్‌లపై స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఎ పి ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు . వారిని కంటిన్యూ చేస్తున్నాము . ఇందులో ఎవరికీ అనుమానం ఉండవద్దని సవినయంగా మనవిచేస్తున్నాను . 38 మంది కోచ్‌లను కూడా 1993 లో నియమించడం జరిగింది . కేవలం రు 2400 పే అప్పుడు ఇస్తుండగా, 1995 లో వారిజీతం రు 2400 నుండి రు 2700 లకు పెంచడం జరిగింది . 1997 లో రు 2700 ల నుండి రు 2800 చేశాము . 1998 లో 2800 ల నుండి రు 5000 లకు పెంచడం జరిగింది .
ఉ.9.40

తరువాత 2000 సంవత్సరంలో వీరి జీతాన్ని రు.5000 నుండి రు.6000 వరకు పెంచడం జరిగింది. అదే విధంగా వీరి జీతాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం 2001లో రు.6000 నుంచి రు.8000 వరకు పెంచి, వారికి కావలసిన ప్రోత్సాహకాలను ఇచ్చి ప్రభుత్వం క్రీడలను అభివృద్ధి చేయడానికి సిద్ధంగా వుంది.

## కూకట్‌పల్లి డివిజనులో హ్యచరీస్ కంపెని విద్యుత్ చౌర్యం

ప్రశ్న నెం. 265(4443)

సర్వశ్రీ కె.లక్షణ్(ముషీరాబాద్), ఎన్.ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట)– గౌరవనీయులైన ఇంధన శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) మల్లంపల్లి పంచాయతీ, కూకట్‌పల్లి డివిజన్‌లో వున్న హ్యాచరీస్ కంపెని రు.11.5 లక్షల విలువైన విద్యుత్ చౌర్యానికి పాల్పడిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఇ) రాష్ట్రంలో విద్యుత్ చౌర్యాన్ని నివారించడానికి ప్రభుత్వం ఏవైనా గట్టి చర్యలను తీసుకున్నదా?

**గౌరవనీయ ఇంధనం, బొగ్గు, బాయిలర్ల శాఖా మంత్రి (శ్రీ కె.సుబ్బారాయుడు)**

అ) విద్యుత్ చౌర్యానికి పాల్పడిన ఫలితంగా వచ్చిన మొత్తం నష్టం రు.7.66 లక్షలు. కౌంపౌండింగ్ మొత్తం రు.3.80 లక్షలుగా మదింపు చేయడమైంది. వినియోగదారు చెల్లించవలసిన మొత్తం రు.11.46 లక్షలుగా లెక్కకట్టడమైంది.

ఆ) రంగారెడ్డి జిల్లా ఎ.పి.టి.ఎస్.లో ఇ.ఇ. చట్టం 39, 44 సెక్షన్ల క్రింద నేరం నెం.316/2002 లో ఒక కేసునురిజిస్టర్ చేయడమైంది. సరఫరాను పునరుద్ధరించడానికి ప్రారంభ మదింపు మొత్తంలో 50 శాతం మొదటి వాయిదాగా వినియోగదారు రు.1.91 లక్షలను చెల్లించారు. ఆయన 21-1-2002 తేదీన రు.3.80 లక్షలు పూర్తి కాంపౌండింగ్ మొత్తాన్ని కూడా చెల్లించారు.

ఇ) అవునండి. విద్యుత్ చౌర్యాన్ని నివారించడానికి రాష్ట్రమంతటా నిరంతరం తనిఖీలను కొనసాగించడమవుతున్నది.

డా. కె.లక్ష్మణ్ : మేడమ్ స్పీకర్, మంత్రిగారు కూకట్‌పల్లి డివిజన్‌లో విద్యుత్ చౌర్యం జరిగిందనే వాస్తవ విషయాన్ని ఒప్పుకున్నందుకు చాలా సంతోషం. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి అడిగినపుడు తగు చర్యలు తీసుకుంటామని వారు సమాధానం చెప్పారు. విద్యుత్ సంస్కరణలలో భాగంగా ప్రభుత్వం ఇటీవల ఈ చైనా ఎలక్ట్రానిక్ 3 ఫేజ్ మీటర్లను కోట్లాది రూపాయలను వెచ్చించి కొనుగోలు చేసి వాటిని ఉపయోగం లోకి తీసుకురాకపోవడం అనేది వాస్తవమేనా? ఒకవేళ వాస్తవంగా వాటిని వినియోగించనట్లయితే ఎంతమేరకు ఇప్పటివరకు కొనుగోలు చేసాము, ఎన్ని మీటర్లను ఇప్పుడు మనం వినియోగంలోకి తీసుకొచ్చాము? ఉపయోగంలో లేకుండా వున్న మోటార్లు ఎన్ని?

ఎందుకంటే, హర్యానా, ఉత్తర ప్రదేశ్, చండీఘడ్ రాష్ట్రాలలో చైనా ఎలక్ట్రానిక్ మీటర్లలో సాఫ్ట్‌వేర్ లోపాలు వున్న విషయాన్ని స్పష్టంగా తెలిసినప్పటికీ కూడా కోట్లాది రూపాయలను వెచ్చించి కొనుగోలు చేసిన మాట వాస్తమేనా? వాటిని కొనుగోలు చేసిన ట్రాన్స్‌కో అధికారుల మీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? అదే విధంగా విద్యుత్‌ను ఎక్కువగా వినియోగించే పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు ఈ సబ్‌స్టేషన్ల పైన, ఫీడర్లకు, రిమోట్ మీటర్లను కూడా ఇటీవల ఏర్పాటు చేస్తున్నారని తెలిసింది. వీటిని ఎన్ని సంస్థలలో ఏ మేరకు అమర్చారు, వాటి ఫలితాలను ఏ మేరకు రాబట్టారు? పెద్ద మొత్తంలో వ్యయాన్ని చేసి, వాటికి సరిపడా ఆదాయాన్ని రాబడుతున్నామా లేదా అనేది తెలియజేయాలి.

చివరిగా సిటీ మీటర్లను కూడా కొనుగోలు చేసిన సందర్భంలో మొత్తం కొనుగోలు చేసిన 4000 లలో 2000 మాత్రమే వినియోగంలో వున్న విషయంలో మల్టిపుల్ డిఫెక్ట్ వుండడంవల్ల పోలీస్ ఆఫీసర్స్ మెస్‌లో రు.25 లక్షల మేరకు బ్యాక్ బిల్లింగ్ కనుగొన్న విషయం వాస్తవమేనా అనేది తెలియజేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడు : అధ్యక్షా, మీటర్లు మొత్తం సింగిల్ ఫేజ్ మీటర్లు 3 లక్షలు, 3 ఫేజ్ మీటర్లు 1 లక్ష కొనడం జరిగింది.

మేడమ్ స్పీకర్ : మీ దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేకపోతే, తరువాత పాస్ ఆన్ చేయండి.

శ్రీ కె.సుబ్బారాయుడు : రియల్‌గా అది క్వశ్చన్‌కు సంబంధించింది కాకపోయినప్పటికీ నేను సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. మనం ఏదైతే స్పెసిఫికేషన్స్ ఇచ్చామో, వారు ఆ మేరకు కొంత వరకు సప్లయ్ చేయడం జరిగింది. వాటిలో కూడా మీరు ఆరోపణ చేసారు కనుక తప్పనిసరిగా వెరిఫై చేయించి గౌరవ సభ్యులకు ఆ విషయాన్ని ఖచ్చితంగా తెలియజేస్తాము. అదే విధంగా థెఫ్ట్ మీద మనం ఖచ్చితమైన చర్యలు తీసుకుంటున్నాము. రాష్ట్రంలో ఏ రకంగానూ థెఫ్ట్ వుండ కూడదనే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయడం, ఈ హౌజ్‌లోనే ఒక చట్టాన్ని తీసుకొచ్చిన విషయం గౌరవ సభ్యులకు తెలుసు. ఆ విధంగా ఎక్కడ థెఫ్ట్ జరగకుండా వుండే విధంగా ఖచ్చితమైన చర్యలు ప్రభుత్వ పరంగా తీసుకుంటున్నాము. మీటర్ల విషయంలో ఆ సమాచారాన్ని గౌరవ సభ్యులకు పంపడం జరుగుతుందని తెలియపరుస్తున్నాను.

డా. కె.లక్ష్మణ్ : నేను ఇది ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే, నిన్నటి వరకూ మనం చర్చించుకున్నాము. ఏ విధంగా ట్రాన్స్‌కో దుబారా చేస్తోందని మంత్రిగారి దృష్టిని ఆకర్షించడానికి అడిగాను. చైనా మీటర్లు కోట్లాది రూపాయలను వెచ్చించి కొనడం జరిగింది. వాటిలో సాఫ్ట్‌వేర్ డిఫెక్ట్ వుందని తెలిసి కొనుగోలు చేసి వాడకంలోకి తీసుకురాక పోయిన అనేక ఉదంతాలు వున్నాయి. వాటిని అరికట్టడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటే బాగుంటుంది. వ్యవసాయ రంగం మీదా, గృహావసరాల మీదా ప్రభుత్వం అదనపు భారం వేసింది. థెఫ్ట్‌ను అరికట్టి, దుబారాను అరికట్టినట్లయితే ఏ మాత్రం ప్రజానీకం మీద అదనపు, అధిక భారం పడే అవకాశం లేదు. మంత్రిగారు ఇటువంటి ఉదంతాల మీద కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడు : అధ్యక్షా, మీటర్ల విషయంలో మనం ఇంతవరకు 4 లక్షలకు ఆర్డర్ ఇస్తే, 1.40 లక్షల వరకే రావడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మేము ఖచ్చితంగా వెరిఫై చేయించి ఏ మాత్రం లోపం వున్నా కూడా చర్య తీసుకుంటాము. మనం చైనా మీటర్లను ఉపయోగించిన చోట్ల ఏ మాత్రం మీటర్లలో లోపాలు లేవని, కరెక్ట్‌గా వున్నాయని సమాచారం అందింది. మీకు వున్న సమస్య కూడా వెరిఫై చేసి, వాటిలో లోపాలు వుంటే ఖచ్చితంగా సరిదిద్దుతాము. కాని మనకు వున్న సమాచారం, ఆ మీటర్లు కరెక్ట్‌గా పనిచేస్తు న్నాయని, వాటిలో లోపాలు లేవని. వారికి సమాచారం పంపిస్తాను.

(శ్రీ కె.చంద్రశేఖర రావుచే అంతరాయం)

మేడమ్ స్పీకర్ : ఇప్పుడు సింగిల్ సప్లిమెంటరీస్ ఇస్తున్నాము. ఫస్ట్ సిగ్నేటరీలకే ఆపర్ట్యునిటీ ఇవ్వడం జరిగింది.

SRI K. CHANDRASEKHARA RAO: I want to submit a small thing. I may be given a chance.

MADAM SPEAKER: Yes.

కె.చంద్రఘేఖరరావు (సిద్ధిపేట) : ఇప్పుడే డాక్టర్ లక్షణ్ గారు అడిగారు. చైనా నుంచి, ఇతర దేశాల నుంచి మీటర్లను కొన్న వ్యవహారంలో విపరీతంగా అస్తవ్యస్తాలు వున్నాయి. వందల కోట్ల రూపాయల మేరకు ఎక్స్‌పరిమెంటల్ బేసిస్‌లో కొన్న విషయంలో అనేక ఇబ్బందులు జరుగుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే, ప్రభుత్వం రిఫార్మ్స్ పేరుతో రైతుల నడ్డి విరుస్తోంది.

MADAM SPEAKER: I will not allow please.

శ్రీ కె.చంద్రశేఖర రావు : ముందర డిపార్ట్‌మెంట్‌లో రిఫార్మ్స్ చేయకుండా దానిని రిఫార్మ్ చేస్తున్నారు. అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షాన్ని కూడా ఈ విధంగా సస్పెండ్ చేయడం కరెక్ట్ కాదు.

MADAM SPEAKER: I will not allow. మీరు ఆ సబ్జక్ట్‌లోకి వెళ్లకండి. నిన్న మోర్ దాన్ 10 అవర్స్ డిస్కస్ చేసారు. ఇప్పుడు సింగిల్ సప్లిమెంటరీస్ ఇస్తున్నాము. మీరు ఒక సప్లిమెంటరీ కావాలంటే ఇచ్చాను, మీరు సప్లిమెంటరీ ఒదిలేసి మళ్లీ ఆ సబ్జక్ట్‌లోకి వెళితే ఎట్లా?

శ్రీ కె.చంద్రశేఖర రావు ః దానికి ఇంపార్టెన్స్ వుంది. ఆ ఇంపార్టెన్స్ దృష్ట్యా ప్రధాన ప్రతిపక్షాన్ని సస్పెండ్ చేసారు. ఇది అప్రజాస్వామిక చర్య. It is un-democratic. It is not correct. I request the Government to re-consider.

## ప్రకాశం జిల్లాలోని గుండ్లమోటు ప్రాజెక్టు

ప్రశ్న నెం.266(4474)

శ్రీమతి పి. సాయి కల్పన(గిద్దలూరు) – గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు నియోజక వర్గంలోగల గుండ్లమోతుపై ఇప్పటివరకు రు.1.00 కోటిని ఖర్చు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అలుగుకట్ట, వెంకటాపురం ఆనకట్ట రిజర్వాయరు గట్టుకు మూడుసార్లు గండపడిన విషయం వాస్తవమేనా?

ఇ) పనులను సక్రమంగా చేపట్టని విషయం వాస్తవమేనా?

ఈ ) నిర్మాణపు పనులలో జరిగిన అవకతవకల కారణంగా సదరు ప్రాజక్ట్ రైతులకు ఉపయోగకరంగా లేని విషయం వాస్తవమేనా?

ఉ) ప్రాజక్ట్ పూర్తయినట్లయితే, 3000 ఎకరాల విస్తీర్ణం గల భూమికి సాగునీటిని అందించడం అవుతుందనే విషయం వాస్తవమేనా?

ఊ) కుడి ప్రక్కన సరఫరా కాలువ, అటవీ శాఖ నుండి ఆమోదం పొందడం కోసం పెండింగ్‌లో వున్న విషయం వాస్తవమేనా?

**చిన్న తరహా సాగు నీటి శాఖా మంత్రి (శ్రీ కె.ఇ.ప్రభాకర్)**

అ) అవునండి

ఆ) లేదండి, చెరువుకు రెండు సార్లు గండ్లు పడ్డాయి

ఇ) లేదండి, లోపాలను సరిదిద్దడమైంది

ఈ ) లేదండి. 900 ఎకరాల విస్తీర్ణానికి రైతులు నీటిని ఉపయోగించుకుంటున్నారు. మిగిలిన 400 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి ఆయకట్టదార్లు భూమిని అభివృద్ధి చేయవలసి వుంటుంది.

ఉ) లేదండి. అయితే, వాస్తవంగా ఉద్దేశించిన ఆయకట్టు 1300 ఎకరాలు మాత్రమే.

ఊ) అవునండి

శ్రీమతి పి.సాయి కల్పన ః గిద్దలూరు మండలం జలాశయంలో శాశ్వత నీటిపారుదల ప్రాజక్ట్‌లు లేనందువల్ల గుండ్లమోతు ప్రాజక్ట్‌కు ప్రమాదం ఏర్పడింది.

ఉ.9.50

ఇది ఇప్పుడు కాదు, 1976లో టెక్నికల్ సాంక్షన్ ఇచ్చి 1977లో ప్రారంభించారు. అది రూ.28 లక్షలకు సాంక్షన్ ఇవ్వడం జరిగింది. 1986లో పనులు పూర్తి అయ్యాయని చెప్పారు. కానీ, 1987లో వచ్చిన తుఫానులో కొట్టుకుపోవడం జరిగింది. అవకతవకలు జరిగాయని ఒక కమిటి ఫారమ్ అయింది. హైదరాబాద్‌లో విచారణ జరిగింది. ఇంత వరకు రిపోర్టు రాలేదు. 1992వ సంవత్సరంలో రైతులు ఆందోళన చెందుతున్నారని మళ్లీ, రూ.50 లక్షలను మంజూరు చేయడం జరిగింది. కానీ పనులు ఇంతవరకు జరగలేదు. 1300 ఎకరాలు పూర్తిగా కంప్లీటైతే మూడు వేల ఎకరాలకు నీరు అందించడమే కాకుండా పది చెరువులకు నీరు వస్తే అక్కడున్న నీటి మట్టం పెరిగి బోర్లకు కూడా నీరందించినట్లు ఔతుంది. 25 సంవత్సరాల క్రితం మొదలైన ఈ ప్రాజక్టు నేటి వరకు పూర్తి కాకపోవడం బాధాకరమైన విషయంగా తెలియజేస్తున్నాను. ఈ ప్రాజక్టుని ఎప్పుడు టేకప్ చేస్తారు.

( అంతరాయం )

శ్రీ పి.వెంకటేశ్వరరావు(ముదినేపల్లి) :- అధ్యక్షా, మేము ఇప్పుడే సభకి వచ్చాము. మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. విద్యుత్ ఛార్జీలు ......

(కాంగ్రేస్ పార్టీ సభ్యులు శ్రీ పి. వెంకటేశ్వరరావు, శ్రీ జలీల్‌ఖాన్‌లు పెంచిన విద్యుత్ ఛార్జీల విషయమై మాట్లాడడానికి అనుమతి ఇవ్వాలని కోరారు.)

SRI Y. RAMAKRISHNUDU : I request the Hon'ble Speaker to permit me to move the motion of suspension under Sub-Rule 2 of Rule 300.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: Yes you can move the motion.

## ప్రభుత్వ ప్రతిపాదనలు

### 1. శ్రీ పి. వెంకటేశ్వరరావు మరియు శ్రీ జలీల్ ఖాన్ సస్పెన్షన్ గురించి

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, under Sub-Rule 2 of Rule 300 of the Rules of Procedure and conduct of business in the Andhra Pradesh Legislative Assembly, I beg to move"

"That Sri P. Venkateshwara Rao and Sri Jaleel Khan be suspended from the services of the House for the day"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That Sri P. Venkateshwara Rao and Sri Jaleel Khan be suspended from the services of the House for the day"

(PAUSE)

Motion was adopted and Sri P. Venkateshwara Rao and Sri Jaleel Khan were suspended from the services of the House for the day.

I request the suspended Members to leave the House.

(At this juncture as the suspended Members decline to leave the House, as per the directions of the Hon'ble Speaker, the Marshals entered into the august House and cleared them)

మేడమ్ స్పీకర్ :- చంద్రశేఖరరావు గారు, కూర్చోండి.

( అంతరాయం )

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రి గారు తప్పుడు సమాచారం చెప్పారు. ఆనాడు లైన్ ఛార్జీలను వసూలు చేయమని చెప్పారు. నేడు చేస్తున్నారు. మీరు రికార్డులను వెరిఫై చేయండి. సభని తప్పుద్రోవ పట్టించారు. మెంబర్స్ రెస్క్యూకి మీరు రావాలి. I humbly request the Hon'ble Speaker to kindly call for the records as the Hon'ble Chief Minister has mislead the august House yesterday.

MADAM SPEAKER: Please co-operate with the Chair

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్షా, గత సమావేశాల్లో గవర్నర్ అడ్రస్ పై మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు లైన్ ఛార్జీల గురించి చెప్పారు. మీరు మాకు మైక్ ఇవ్వండి. మీరు రికార్డులను వెరిఫై చేయండి.

మేడమ్ స్పీకర్ :- నిన్న అలౌ చేశాను. పది గంటలకు పైనే అందరూ చర్చించారు.

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్షా, ప్రభుత్వాధినేత హౌస్‌ని మిస్‌లీడ్ చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, ఒకవేళ రికార్డులను వెరిఫై చేసేదే ఉంటే, మీ ఛేంబరులో వెరిఫై చేయవచ్చు. అప్పుడు సభ్యుని పిలిపించవచ్చు. ఈ విధంగా వారు సభని స్టాల్ చేయడం మంచిది కాదు. సస్పెన్షన్ రివోక్‌కి సంబంధించి కూడా మీ ఛాంబర్‌కి వారిని పిలవండి. అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌లో ఏ విధంగానూ స్టాల్ చేయకుండా పార్టిసిపేట చేస్తే ఇబ్బంది ఉండదు. we have no objection and we will be very happy to receive them. But, the only condition is that they should not obstruct the proceddings. That is our request.

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్షా, నిన్న క్లియర్‌గా చెప్పాను. గవర్నర్ గారి అడ్రస్‌పై ధన్యావాదాలు తెలిపే తీర్మానములో, విద్యుత్‌కి సంబంధించిన చర్చ జరిగింది. మీ యొక్క అనుమతిని తీసుకొని నేను ఆ రోజు ఒక ప్రశ్న అడిగాను. లైన్ కాస్ట్ వసూలు చేయడం లేదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. బయట జి.ఓ. జారీ చేశారు. రైతాంగం ఆందోళనలో ఉంది. నిన్న మాట మార్చి రూ.758 కోట్లు ఔతుంది. మేము అడిగినప్పుడు ముఖ్యమంత్రి గారు ఆ విధంగా చెప్పి, నేడు మాట మార్చారు.

మేడమ్ స్పీకర్ :- మీరు సబ్జకులోకి వెళితే ఎట్లా ? దయచేసి కూర్చోండి.

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్షా, మీరు రికార్డు చూడండి. ప్రభుత్వం సభని తప్పుద్రోవ పట్టిస్తే ఎట్లా? మాకు అడిగే హక్కు లేదా. రూ. 758 కోట్లని రైతుల నెత్తిన వేస్తారా?

మేడమ్ స్పీకర్ :- నిన్న చర్చకి అనుమతి ఇచ్చాను. పది గంటలకు పైన చర్చించారు. థరోగా డిస్కస్ చేశారు.

శ్రీ కె.చంద్రశేఖరరావు :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సభని తప్పుద్రోవ పట్టించారు. ప్రజాస్వామ్యాన్ని ఈ విధంగా ఖూనీ చేయడం మంచిది కాదు.

( సభ్యులు శ్రీ ఆర్.పాపారావు పోడియం దగ్గరకి వెళ్లారు )

మేడమ్ స్పీకర్ :-హౌజ్‌ని స్టాల్ చేసే పద్ధతి మంచిది కాదు. పాపారావు గారు మీ సీటుకి వెళ్లి కూర్చోండి.

(అంతరాయం )

శ్రీ ఆర్. పాపారావు (సిరిసిల్ల):- తెలంగాణా రైతులకు సంబంధించిన సమస్య ఇది. మీరు రైతులకు అన్యాయం చేస్తున్నారు. వీరు రికార్డులు తెప్పించి చూడండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు మిస్ ఇన్ఫర్మేషన్ గురించి అడుగుతున్నారు. ఒకవేళ వారికి సమాచారం సరిగా తెలుసుకోవాలంటే ఒక పద్ధతి ఉంది. ఆయన కుడా డెప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. You can verify the records. We have no objection. క్వశ్చన్ అవర్ నడుస్తోంది. క్వశ్చన్ అవర్ మధ్యలో అంశాన్ని రయిజ్ చేసి రికార్డులు వెరిఫై చేయాలంటే ఎట్లా ?
ఉ. 10.00

మాకు అభ్యంతరం లేదు. వారిని మాట్లాడనీయండి మాకు వారికి బయటకు పంపించవలసిన అవసరం లేదు. నిన్న హోల్ డే సబ్జెక్ట్ పైన డిబేట్ జరిగింది . మేము జవాబు చెప్పాము. డెమోక్రసీలో కొన్ని ప్రొసిజర్స్ వున్నాయి. ఎజండా వుంది. నిన్న మొత్తం డిస్కషన్ చేయడం జరిగింది. అన్నిటినీ ప్రక్కకు పెట్టి కూడా డిస్కస్ చేశాము. గవర్నమెంటు తరఫున జవాబు చెప్పాము. ఈ రోజు కూడా ఇలా చేస్తే ఎలా? ముఖ్యమైన బిల్స్ ఉన్నాయి. వాటిని , బిజినెస్‌ను ప్రక్కన పెట్టి వారు దీనిని అడుగుతున్నారు. మీరు కావాలంటే ఇవ్వండి. You can use your good offices మాకు అభ్యంతరం లేదు. కాకపోతే మళ్లీ బిల్స్‌లో పార్టిసిపేట్ అవుతాము అంటే మాకు అభ్యంతరం లేదు. రివోక్ చేయడానికి . అంతే తప్ప మేము ఏదో వాళ్లను నొక్కి వేయడానికి ప్రయత్నం చేస్తున్నాము అనడం ధర్మం కాదు. నిన్న we have tried our level best to convince them. మాకు ఉన్న పాలసీ, పద్ధతుల ప్రకారం మేము కన్విన్స్ చేస్తాము. మీరు దీని మీద డిఫర్ అయి ఉండవచ్చు. దానికి ఒక పద్ధతి ఉంది . దానికి ప్రొసీజర్ ఉంది. డెమోక్రసీలో దానిని మీరు అడాప్ట్ చేసుకోవాలి తప్ప హౌస్‌ను టోటల్‌గా స్టాల్ చేస్తామన్నది , మేము చెప్పిందల్లా మీరు చేయాలని , వినాలని అంటే మేము ఎందుకు? దేనికైనా ఒక పద్ధతి ఉంటుంది దానిని పాటించాలి అలాగే మీకు ఉన్న ఇన్‌ఫ్లూయెన్స్‌తో మీరు చెప్పగలిగితే చెప్పండి . మాకు అభ్యంతరం లేదు. ప్రతి సారి ఈ విధంగా హౌస్‌ను స్టాల్ చేయడం అంటే హౌస్ ఎలా రన్ అవుతుంది?

శ్రీ కె. చంద్రశేఖర్ రావు :- అధ్యక్షా, నేను సభను స్టాల్ చేయాలని కాదు. సభ నియమాలకు విరుద్ధంగా పోదామని కాదు. నేను రిక్వెస్ట్ చేసేది మీరు నాకు హామీ ఇస్తే నేను క్లియర్‌గా చెప్తాను. సబ్జెక్ట్ మీద పోవడం లేదు. ఈ ఇష్యూ మీద మాట్లాడుతున్నాను. నేను తమరికి అపీలు చేసుకుంటున్నాను. ముఖ్యమంత్రి గారు సభను మిస్ లీడ్ చేశారు.

( అంతరాయం )

నేను తప్పు మాట్లాడు తున్నానా? మీరు దయచేసి ఎప్పుడు వెరిఫై చేస్తారో చెప్పండి?

మేడమ్ స్పీకర్ :– ఎప్పుడు, ఏ నిమిషం అంటే ఎలాగండీ? నేను వెరిఫై చేస్తాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు :– టీ బ్రేక్‌లో చేస్తారా, ఎప్పుడు చేస్తారు?

మేడమ్ స్పీకర్ :– నేను వెరిఫై చేస్తాను. I will verify the records. మీరు డిక్టేట్ చేస్తే ఎలాగండీ? స్పీకరును హౌస్‌ను ఎలానడిపించాలో మీరు చెబితే ఎలా?

(అంతరాయం )

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :– అధ్యక్షా, గౌరవ శాసన సభ్యురాలు చెప్పిన మాట వాస్తవం . ఈ ప్రాజెక్ట్ 1976-77 లో రూ. 2857 లక్షలతో ప్రతిపాదించబడింది. అయితే 1979 లో మధ్య తరహా నీటి పారుదల శాఖ అధికారులు ....

మేడమ్ స్పీకర్ :– నేను హౌస్‌ను ఎలా నడపాలో మీరు చెపితే ఎలా? I will verify the records.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ :– అధ్యక్షా, 1976 లో చెరువులకు గండిపడిన మాట వాస్తవం ఆ సంవత్సరం నుంచి 1987 సంవత్సరం వరకు ఈ పని పూర్తి చేయబడింది. కుడి కాలువ త్రవ్వడానికి అటవీ శాఖ అభ్యంతరం చెప్పింది. ఆగస్టు 1987 లో తిరిగి చెరువుకు గండి పడటం జరిగింది. అప్పుడు పూర్తి స్థాయిలో పెద్ద స్థాయిలో అప్రోచ్‌మెంట్, ప్రధాన తూములు , రోడ్డు, మళ్లింపు రోడ్ల కూడా దెబ్బ తినడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే ఈ సిఆర్‌పి నిధులతో 1992 లో రూ. 58 లక్షలుతో మళ్లీ పనులు చేపట్టడం జరిగింది . 1994 నుంచి రైతులకు 900 ఎకరాల భూమికి నీరు అందించడం జరుగుతున్నదని గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను. ఈ కుడి కాలువ నిర్మాణానికి సంబంధించిన ..

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు :– అధ్యక్షా, This is not correct. When the important proceedings are going on, it is not advisable on the part of the Hon'ble Member to obstruct the proceedings. మీరు రికార్డులు వెరిఫై చేస్తామని చెప్పారు. అన్న తరువాత గౌరవ సభ్యులు కూర్చోవాలి ఎప్పుడు వెరిఫై చేస్తారు? ఏ నిమిషంలో వెరిఫై చేస్తారు, మీ ఛాంబర్‌లో చేస్తారా అనడం భావ్యం కాదు. స్పీకరు గారి మీద నమ్మకం ఉండాలి వెరిఫై చేస్తామన్నారు. మీరు కోపరేట్ చేయాలి.

MADAM SPEAKER: Please co-operate with the Chair. I will verify the records.

SRI Y. RAMAKRISHNUDU : I request the Hon'ble Speaker to permit me to move the motion of suspension under Sub-Rule 2 of Rule 300.

(INTERRUPTIONS)

MADAM SPEAKER: Yes you can move the motion.

## 2. టి.ఆర్.ఎస్. సభ్యుడు శ్రీ కె. చంద్రశేఖరరావు సస్పెన్షన్ గురించి

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, under Sub-Rule 2 of Rule 300 of the Rules of Procedure and conduct of business in the Andhra Pradesh Legislative Assembly, I beg to move"

"That Sri K. Chandrashekhar Rao be suspended from the services of the House for the day"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That Sri K. Chandrashekhar Rao be suspended from the services of the House for the day"

(PAUSE)

Motion was adopted and Sri K. Chandrashekhar Rao was suspended from the services of the House for the day.

I request the suspended Member to leave the House.

(At this juncture as the suspended Member went on obstructing the proceedings of the House, as per the directions of the Hon'ble Speaker, the Marshals entered into the august House and cleared him)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(కొనసాగింపు)

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- అధ్యక్షా, ప్రధానంగా కుడి కాలువ గురించి అడిగారు. ఈ కుడి కాలువ నిర్మాణం ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు క్లియరెన్స్ ఇస్తేనే చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి పి. సాయి కల్పన :- అధ్యక్షా, జలాశయాలు శాశ్వత నీటి పారుదల ప్రాజెక్టులు లేనందు మూలంగా ఈ ప్రాజెక్ట్‌కు ప్రాముఖ్యత ఏర్పడింది . గిద్దలూరు మండలంలో మూడు వేల ఎకరాలకు నీరు అందించడానికి చెరువులకు ఇవ్వడం జరిగిందా అంటే ఇప్పటి వరకు కోటి రూపాయలు ఖర్చు పెట్టామని మంత్రి గారు చెప్పారు. ఖర్చు పెట్టినది కూడా ఇంతవరకూ పూర్తిగా నిర్మాణం జరగలేదు. అది చాలా బాధాకరమైన విషయం . 1994 లో కూడా హైదరాబాదు నుంచి ఇంజనీర్స్ వచ్చి దీనిని చూశారు. వారు ఇంతవరకూ రిపోర్ట్స్ ఇవ్వలేదు. దాని వలన పనులు చేపట్టలేకపోతున్నాము అన్నారు. ఇప్పు రైట్ ఛానల్ మొత్తం పూర్తి నిర్మాణం అయితే మూడు వేల ఎకరాలు బాగు పడతాయి. ఫారెస్ట్ క్లియరెన్స్ ఇంతవరకు ఎందుకు రాలేదు? గుండ్ల గుడా ప్రాజెక్ట్ మొదలు పెట్టి దగ్గర దగ్గర 25 సంవత్సరాలు అయింది . అతి త్వరలో ఫారెస్ట్ క్లియరెన్స్ చేయించి ఈ ప్రాజెక్ట్‌ను టేకప్ చేస్తారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- మేడమ్ స్పీకర్, ఇది పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టినా మూడు వేల ఎకరాలకు నీరు అందించలేము. దీనిని డిజైన్ చేయడం 1300 ఎకరాలకు మాత్రమే జరిగింది 1994 నుంచి నీళ్లు యివ్వడం మూలంగా 9800 ఎకరాంలకు నీరు అందించగలుగుతున్నాము. మిగతా నాలుగు వందల ఎకరాలకు అక్కడ వున్న భూమిని రైతులు చదును చేసుకున్నట్లయితే నీరు యివ్వడానికి వీలవుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. చీఫ్ ఇంజనీర్ మీడియం

వారితో దర్యాప్తు జరిపి పది మంది అధికారులకు చార్జ్ మెమోలు ఇవ్వడం జరిగింది . ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చిన వెంటనే పనులు చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులాలికి తెలియజేస్తున్నాను.

## కంటోన్మెంట్ ప్రాంతంలోని మహేంద్రా హిల్స్‌లో గల సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో నీటి కొరత

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.266 ఎ(4549డి)

శ్రీ జి. సాయన్న(సికింద్రాబాద్ – కంటోన్మెంట్) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) కంటోన్మెంట్ బోర్డు పరిధి కిందగల మహేంద్రా హిల్స్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న బాలికల హాస్టలులో తీవ్రమైన మంచి నీటి ఎద్దడి ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) మహేంద్రా హిల్స్‌లోని ఆనందమయి మాత ఆశ్రమానికి ప్రత్యేక పైపుల ద్వారా మెట్రో బోర్డు మంజీరా త్రాగు నీటిని సరఫరా చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) మంచి నీటి సరఫరా అందనట్టి బాలికల హాస్టళ్లు,బాలమ్‌రాయి సొసైటీ, హిల్ టాప్ కాలనీ, అన్నపూర్ణ కాలనీలకు ప్రత్యేక పైపు లైన్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేసే ప్రతిపాదన ఉన్నదా?

ఈ) అయితే , ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి ( శ్రీ జె.ఆర్.పుష్పరాజ్ ):-**

అ) మహేంద్రా హిల్స్‌లోని ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ బాలికల నైవాసిక పాఠశాలలకు రెండు బోరు బావులు ఉన్నాయి. ఒక బోరు బావి కాంపౌండులో ఉన్నది . రెండవ బోరు బావి మల్కాజిగిరి వద్ద 1.00 కి.మీ. దూరంలో ఉన్నది. కాంపౌండు లోపల ఉన్న బోరు బావి 2001 సంవత్సరంలో ఎండిపోయింది . దీని ఫలితంగా, పాఠశాల తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న ది. మహేంద్రా హిల్స్‌లోని ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక పాఠశాల ప్రిన్సిపాల్ త్రాగు నీటి కోసం ప్రతి రోజు సికింద్రాబాదు కంటోన్మెంటు బోర్డు నుండి ఒక ట్యాంకరు నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఇతర అవసరాలకు మల్కాజిగిరి సమీపంలోని బోరు బావి నుండి సమకూర్చడమవుతున్నది.

ఆ) అవునండీ. మహేంద్రా హిల్స్‌లోని ఆనందమయి మాత ఆశ్రమానికి నీటి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రత్యేక పైపు లైన్ల పనులను హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగు పారుదల మండలి నిర్వహిస్తున్నది.

ఇ)  లేదండీ

ఈ )  ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.10.10

శ్రీ జి.సాయన్న: అధ్యక్షా, మహేంద్రా హిల్స్‌లోని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ బాలికల నైవాసిక పాఠశాలలలో దాదాపు 537 మంది బాలికలు ఉంటున్నారు. మూడు బోర్లు పెయిల్ అయిన తరువాత ప్రయివేటు బోరు యజమానుల ద్వారా నీరు కొనడం జరుగుతోంది. అదే విధంగా రెండు రోజులకు ఒకసారి వచ్చే త్రాగే నీరు కంటోన్మెంటు బోర్డు నుంచి కొనడం జరుగుతోంది. కొన్ని కొన్ని కారణాలవల్ల నీరు దొరకనట్లయితే హాస్టలో ఉన్న బాలికలు బకెట్సు తీసుకొని అక్కడ ఉన్న కాలనీలో ఇంటిఇంటికి వెళ్లి నీరు అడిగి తెచ్చుకుంటున్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం . ప్రక్కనే ఉన్న ఆనందబాయిమాతా మఠం మొన్ననే కొత్తగా నిర్మించడం జరిగింది. ఆనందబాయిమాతా మఠంకు ప్రత్యేకంగా పైపులైను ద్వారా మెట్రో వాటర్ వర్క్స్ వాళ్లు మంజీరా నీరు ఇచ్చిన మాట వాస్తవమా? అక్కడ దాకా నీరు ఇచ్చిన తరువాత ఆ దగ్గర లోనే ఉన్న, ఎన్నో రోజుల నుంచి నీరు లేక బాధపడుతున్న ఈ బాలికలకు నీరు ఇవ్వకపోవడం ఎంతవరకు సబబు అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. బాలికల హాస్టల వరకు వాటర్ పైపు లైను వేసే ప్రతిపాదన వుందా? ఆ ప్రక్కనే హిల్‌టాప్ స్లమ్ ఏరియావుంది వాళ్లకి కూడా నీరు ఇచ్చే ప్రతిపాదన వుందా? బాలికల గురించి ప్రత్యేకంగా దాదాపు 800, 900 అడుగులు పవర్ బోర్‌వెల్ వేసే ప్రతిపాదన వుందా? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్: అధ్యక్షా, ఈ సమస్యను తాత్కాలికంగా ఎదుర్కొనే దానికి ట్రాన్సుపొటేషన్ ద్వారా మంచి నీటిని సరఫరా చేస్తున్నాము. శాశ్వత పరిష్కారం కోసం ఆనందమయిమాతా ఆశ్రమం దగ్గర నుంచి ఈ రెసిడెన్షియల్ స్కూల్ వరకు ఎక్స్‌టెన్షన్ చేసే దానికి ప్రతిపాదనలు కూడా పంపివున్నాము. ఆల్టర్ నేటివ్‌గా బోర్ ఏదన్నా వేస్తే సక్సెస్ అవుతుందని ప్రయత్నం చేయడం జరిగింది. వెయ్యి అడుగులు వెళితే తప్ప మంచినీరు పడే అవకాశం లేదని నిపుణులు చెప్పడం జరిగింది. త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తామని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. రెసిడెన్షియల్ పాఠశాల ప్రక్కన కాలనీలకు కూడా మంచినీటిని సరఫరా చేస్తారా అని మమ్ములను అడుగుతున్నారు. ఈ విషయంలో నేను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారితో సంయుక్తంగా ఒక సమావేశం నిర్వహించి పరిష్కారం చేస్తాము.

## తూర్పు గోదావరి జిల్లాలోని ఆదుర్రు బౌద్ధ పుణ్య క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .266బి (4552ఎల్)

సర్వశ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం)కె.లక్ష్మణ్, ఎన్.ఇంద్రసేనారెడ్డి, ఎం .ధర్మారావు(హన్మకొండ), టి.వెంకటరమణారెడ్డి(మెట్‌పల్లి), కె. హరిబాబు(విశాఖపట్నం), ప్రేమ్‌సింగ్ రాథోడ్(మహరాజ్‌గంజ్) – గౌరవనీయులైన పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తూర్పు గోదావరి జిల్లాలో బౌద్ధ పుణ్యక్షేత్రమైన అద్దూరును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పర్చడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన వుందా?

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మాత్యులు ( శ్రీ టి. శ్రీనివాస్‌యాదవ్)**

అ) లేదండి.
ఆ) తూర్పు గోదావరి జిల్లా, అద్దూరులో గల బౌద్దస్థలం కేంద్ర ప్రభుత్వం, ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి నియంత్రణలో సంరక్షణ చిహ్నంగా వుంది.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి: అధ్యక్షా, బౌద్ద స్థూపం అశోకుడు కళింగ యుద్దానంతరం బౌద్ధమతాన్ని స్వీకరించి ఆయన కుమార్తె సంగమిత్రను బౌద్దమతం ప్రచారం నిమిత్తం ఈ ప్రాంతంకుండా శ్రీలంక పంపించారు. ఆ ప్రాంతంలో బౌద్దస్థూపాన్ని తొలుత ఏర్పాటు చేసి ఇక్కడ నుంచి శ్రీలంకకు బౌద్దమతాన్ని ప్రచారానికి తీసుకొని వెళ్లిందని చెప్పి చాలా ఆధారాలు చెబుతున్నాయి. గతంలో కూడా టూరిజం శాఖ మంత్రిగారు 13వ కేంద్రంగా ఏర్పాటు చేసి అక్కడ వసతులు సమకూరుస్తాము చెప్పి ఫిబ్రవరిలో జరిగిన ఈసభలో హామీ ఇచ్చారు. ఇంతవరకు ఏ విధమైన చర్యలు చేపట్టలేదు. ఆ ప్రాంతానికి జపాన్, చైనా, సింగపూర్ లాంటి దేశాలు నుంచి బౌద్ద బిక్షులే కాకుండా ఈ భారత దేశంలోని బౌద్ద బిక్షులు, బుద్దపూర్ణిమ రోజున ఇతర కార్యక్రమాలు జరిగే రోజులలో బౌద్ద బిక్షులు వచ్చి వుండడం జరుగుతోంది. ఇది చారిత్రిక ఆధారాలు ఉన్న బౌద్దస్థూపం, ఈ ప్రాంతానికి వచ్చేటటువంటి ప్రయాణీకులకు కేంద్రం కాని లేక కనీస వసుతులు ఏర్పాటు చేసే ప్రయత్నం ఏమైనా ప్రభుత్వం చేస్తుందా? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఇక్కడకు వచ్చినటువంటి భక్తులు ఉండడానికి గది., స్నానం చేయడానికి వసతులు లేవు, కనీసం మంచినీటి వసతి కూడా లేదు. అట్లాంటివి ఏర్పాటు చేసి దేశ వ్యాప్తంగా ఈ బౌద్ద స్థూపాన్ని ప్రచారం చేసే దానికి టూరిజం శాఖ ప్రయత్నం చేస్తుందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి.శ్రీనివాస్‌యాదవ్:అధ్యక్షా, ఇది సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వుంది. కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని ప్రత్యేకమైనటువంటి కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. 198485 సంవత్సరంలో ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైద్రాబాదు సర్కిల్ వాళ్లు అద్దూరులో బుద్దిష్టు సెంటర్‌ను గుర్తించి త్రవ్వకాలను జరపడం జరిగింది. బౌద్ద స్థూపం, మొనిస్టు కాంప్లెక్సును ఎక్స్‌పోచేయదల్చారు. గౌరవ సభ్యులు చెప్పిన విధంగానే బౌద్దిష్టు మన రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రాంతాలలో కాకుండా ప్రత్యేకించి వారు చెప్పిన విధంగానే ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి చాలామంది రావడం జరుగుతోంది. తప్పకుండా త్వరలోనే ఒక నిర్ణయాత్మకమైన నిర్ణయం తీసుకొంటూ, ఆ ప్రాంతంలో సరైనటువంటి ఫెసిలిటీస్ కల్పించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని మీద ద్వారాగౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## జీరో అవర్

శ్రీ ప్రేమసింగ్‌రాథోడ్:

శ్రీ టి.సీతారామ్: అధ్యక్షా, వారు సభ దృష్టికి తీసుకొనివచ్చారు, తప్పనిసరిగా వాటి మీద చర్య తీసుకుంటాము.

శ్రీ సయ్యద్ యూసుఫ్ అలీ: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ ఎడ్యుకేషన్ అన్నీ ప్రాంతాలలో విస్తృతం చేయాలని ఉద్దేశ్యంతో రాష్ట్రంలో సుమారు 170 ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది.
ఉ.10.20

అన్ని డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌లో ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటుచేయటం జరిగింది. కామారెడ్డి డివిజన్‌లోని 10 మండలాలు, ఒక మునిసిపాలిటీకి సంబంధించి 1998-99లో అరోరా యాజమాన్యం కర్షక ఇంజనీరింగ్ కళాశాల పేరిట ఒక కాలేజ్ అనుమతి ఎ.ఐ.సి.టి.ఇ. ద్వారా పొందిన సంగతిని మీద్వారా టెక్నికల్ ఎడ్యుకేషన్ శాఖామాత్యులకు గుర్తుచేస్తున్నాను. ఆరోజు నార్మ్స్ ప్రకారం 25 ఎకరాల భూమి, రెండు సంవత్సరాల టెంపరరీ అఫ్లియేషన్ రాష్ట్రంలో ఎక్కడైనా నిర్వహించటానికి ఎ.ఐ.సి.టి.ఇ. అనుమతి ఇవ్వటం జరిగింది. రెండు సంవత్సరాల్లో వారు బిల్డింగ్ పూర్తిచేసుకుని పర్మనెంట్ అఫ్లియేషన్ కొరకు రావలసిన అవసరం ఉన్నది. మొదటి సంవత్సరంలో సిద్ధిపేటలో, రెండవ సంవత్సరంలో బోయినపల్లిలో కాలేజ్ మార్చిమార్చి నిర్వహించారు. ఇప్పటివరకు ఆ 25 ఎకరాల్లో ఎటువంటి పనులు జరగటంలేదు. ఈ విషయం గతంలో కూడా ప్రస్తావించటం జరిగింది.

శ్రీ ఎమ్. దామోదర్‌రెడ్డి: గౌరవసభ్యులు చెప్పింది నోట్‌చేసుకున్నాను. దానిగురించి నాకు సంపూర్ణ అవగాహన ఉన్నది. తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ వెంకటరెడ్డి నాయుడు(పెందుర్తి): అధ్యక్షా, ఈ సమస్య రెవెన్యూ మరియు మునిసిపల్‌శాఖామాత్యులకు సంబంధించినది. నా కాన్‌స్టిట్యుయెన్సీకి సంబంధించిన సమస్యను ప్రస్తావించబోతున్నాను. గాజువాక మునిసిపాలిటీలో ఉన్నటువంటి గవర్నమెంట్ ల్యాండ్స్‌కు సంబంధించి 1995లో శాసనసభ్యులు గద్దె బాబూరావుగారి అభ్యర్ధనమేరకు ఒక హౌస్ కమిటీని ఫామ్‌చేయటం జరిగింది. ఆ కమిటి 1998 వరకు అనేక పర్యాయాలు గాజువాకలో పర్యటించి ఒక రిపోర్ట్‌ను సబ్‌మిట్ చేయటం జరిగింది. దాదాపు 900 ఎకరాలకు సంబంధించిన జనావాసలకు, కమర్షియల్ కాంప్లెక్స్‌లుగా ఉన్న స్థలాలకు సంబంధించిన రేట్లను రికమండ్ చేయటం జరిగింది. 1998 నుండి ఈనాటివరకు ఆ ల్యాండ్స్‌లో ఉన్న ప్రజలందరూ రెగ్యులరైజ్ చేస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఏదైతే రేటు ప్రతిపాదిస్తుందో ఆ రేటు కట్టటానికి వీరు సిద్ధంగా ఉన్నారు. అక్కడి ప్రజానీకు ఈ కారణంచేత అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడ డెవలప్‌మెంట్ వర్క్స్ చేయటంలేదు. ఈ సమస్యను పరిష్కరించినట్లయితే రిజిస్ట్రేషన్ రూపేణా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. గౌరవ రెవెన్యూ, మునిసిపశాఖామాత్యులు సక్రమమైన నిర్ణయం తీసుకుని అక్కడి ప్రజలకు మేలుచేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూఖ్: మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఈ అంశం సబ్‌కమిటీలో ఉంది. రెవెన్యూ మంత్రిగారు, ఎండోమెంట్స్ మంత్రిగారు రెండు, మూడుసార్లు చర్చించటం కూడా జరిగింది. నిర్ణయం తీసుకోవటం జరుగుతుంది.

కుమారి ఎ.శారదాంబ(కళ్యాణదుర్గ): ఈ ప్రశ్న రోడ్లు, భవనాలశాఖామాత్యులకు సంబంధించినది. మాది అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం. మా ప్రాంతంలో అధికమైన జనాభా ఉంది. ప్రైవేటు వాహనాలు, బస్సులు విపరీతంగా ఉండటంవల్ల అక్కడ ట్రాఫిక్‌కు నిరంతరం అంతరాయం కలుగుతోంది. దీనికితోడు మా చుట్టూ ఉన్న ప్రదేశాల్లో పండే పంటలను

లారీల్లో ఈ మార్గంద్వారానే సరఫరా చేస్తూ ఉంటారు. లారీలు రాత్రింపగళ్లు తిరగటంవలన అనేకరకాలైన ప్రమాదాలు సంభవిస్తున్నాయి. బైపాస్ రోడ్డు వేయాలని సభాముఖంగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: కుమారి శారదాంబగారు చెప్పింది నోట్ చేసుకున్నాను, వర్క్ అవుట్ చేస్తాము.

శ్రీమతి పి.జె. అమృతకుమారి(పాలకొండ): అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఆరోగ్యశాఖామంత్రిగారికి సంబంధించినది. పాలకొల్లులో గత నాలుగు సంవత్సరాల క్రితం 100 పడకల ఆసుపత్రి ప్రారంభించారు. వివిధ విభాగాలకు సంబంధించిన డాక్టర్సును కూడా అప్పాయింట్ చేశారు. కాని కొన్ని విభాగాలకు సంబంధించి వైద్య నిమిత్తం వైద్య పరికరాలు మాత్రం సమకూర్చలేదు. ఉదాహరణకు డెంటిస్ట్ ఉన్నప్పటికీ డెంటిస్ట్‌కు డెంటల్ ఛైర్ లేదు. దానికి అనుబంధ పరికరాలు లేవు. అలాగే స్త్రీలకు రోగ నిర్ధారణచేసేందుకు కావాలసిన ఆల్ట్రా సౌండ్ లేదు. మా హాస్పటల్‌లో బ్లడ్ బ్యాంక్ సౌకర్యం లేదు. ఈ వసతులన్నీ మా హాస్పటల్‌లో కల్పించవలసినదిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. అన్ని రకాలైన వసతులు కల్పించటం జరుగుతుంది.

MADAM SPEAKER: All the Reports are deemed to have been presented.

## ప్రభుత్వ రంగ సంస్థల కమిటి నివేదికల సమర్పణ

### 1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్‌పై పదకొండవ నివేదిక (1992-93, 1998-99 సం .లకు గాను వాణిజ్య ఆడిట్ నివేదికలు)

Sri A.V.Suryanarayana Raju(Rajole), Chairman, Public Undertakings Committee: Madam Speaker, I beg to present:

1. Eleventh Report on the Andhra Pradesh State Police Housing Corporation Limited (Commercial Audit Reports for 1992-93 and 1998-99).

### 2. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌పై పన్నెండవ నివేదిక (1995-96 సం .నకు వాణిజ్య ఆడిట్ నివేదిక)

2. Twelfth Report on the Singareni Collieries Company Limited (Commercial Audit Report for 1995-96).

**3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థపై పదమూడవ నివేదిక**
**(1996-97 సం .నకు గాను వాణిజ్య ఆడిట్ నివేదిక)**

3. Thirteenth Report on the A.P.State Financial Corporation (Commercial Audit Report for 1996-97)."

MADAM SPEAKER: Reports presented.

## 2002-2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

**అభ్యర్థన నెం . IX (9) - రవాణా శాఖ నిర్వహణ**
**అభ్యర్థన నెం . XIV (14) - రోడ్లు, భవనాలు మరియు ఓడరేవులు**

Sri B.V.Mohan Reddy, Minister for Transport: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.126,34,78,000/- under Demand No.IX (9) - Transport Administration."

Sri Tummala Nageswara Rao, Minister for Roads and Buildings and Ports: Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1697,68,17,000/- under Demand No.XIV (14) - Roads, Buildings and Ports."

MADAM SPEAKER: Demands moved. Cut Motion Nos. 764 to 849 are deemed to have been moved.

Now tea break for ten minutes.

(The House was then adjourned at 10.27 a.m. for a tea break.)

(సబ తిరిగి ఉ. గం.10. 39 ని.లకు సమావేశమైంది)

(గౌ. ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. DEPUTY SPEAKER: All the matters under Rules 304 and 74 are postponed. Now, Bills.

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2002, ఆంధ్రప్రదేశ్ పొగత్రాగుటపై నిషేధం మరియు ఆరోగ్య సంరక్షణ బిల్లు

## (ఎల్.ఎ.బిల్లు. నెం . 3/2002)

Dr. N. JANARDHAN REDDY: Sir, the Andhra Pradesh Prohibition of Smoking and Health Protection Bill, 2002 has come up for consideration now. A«§æþÅM>Û, Tobacco smoking directly and indirectly is responsible for death of eight lakh people every year in the country. Because of this Tobacco smoking several people are getting diseases. Their life-span is affected. Dనాడ ఈ స్మోకింగ్ వల్ల అనారోగ్యానికి గురవడం మూలంగా దాదాపు రూ. 13500కోట్ల విలువైన ప్రొడక్షన్ కూడా దేశంలో దెబ్బతింటోంది. ఈ స్మోకింగ్‌లో వుండే నికోటిన్ తదితరవన్నీ కూడా టాక్సిన్సే . ఇందులో కార్బన్ మోనాక్సైడ్ వంటి ఇరిటెంట్స్ కూడా వున్నాయి. స్మోకింగ్ పార్టికిల్ కూడా అనారోగ్యాన్ని క్రియేట్ చేస్తున్నాయి. లంగ్ క్యాన్సర్ కూడా దీని ద్వారా వస్తోందని మనవి చేస్తున్నాను.

ఈ స్మోకింగ్ హజార్డ్స్ గురించి 2.11.2001 నాడు సుప్రీంకోర్టు ఒక డైరెక్షన్ ఇచ్చింది. డిపార్టుమెంట్స్‌లో, హాస్పిటల్ బిల్డింగ్స్, హెల్త్ ఇనిస్టిట్యూషన్స్, ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్, లైబ్రరీస్, కోర్టు బిల్డింగ్స్, పబ్లిక్ ఆఫీసెస్, పబ్లిక్ కన్వేయన్స్ ఇన్‌క్లూడింగ్ రైల్వేస్ వీటన్నింటిలో స్మోకింగ్ చేయరాదని నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అసెంబ్లీ ప్రెమిసెస్ కూడా పబ్లిక్ ప్లేస్ క్రిందకే వస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ మేరకు చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టు ఆదేశించడం జరిగింది. మన రాష్ట్ర ప్రభుత్వం జనవరి 28, 2002 నాడు ఆ మేరకు ఒక నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. పైన చెప్పినటువంటి ప్లేసెస్‌లో స్మోకింగ్‌ను బ్యాన్ చేస్తూ మనం ఈ బిల్లును తీసుకొస్తున్నాం . ఈ పబ్లిక్ ప్లేసెస్‌లో ఎవరైనా మొట్టమొదటి సారి సిగరెట్ త్రాగితే రూ.100 ల వరకు పెనాల్టీ వేయడం జరుగుతుంది. రెండవ సారి మళ్లీ త్రాగితే రూ. 200 నుంచి రూ.500 ల వరకు పెనాల్టీ వేయడం జరుగుతుంది. అదే విధంగా సెక్షన్స్ 7,8,9 ల ప్రకారం 18 సంవత్సరాల వయస్సు లోపల గల చిన్న పిల్లలకు సిగరెట్లు అమ్మినా, అదే విధంగా ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ అయిన కాలేజీలు, స్కూల్స్‌కు దాదాపు వంద మీటర్ల దూరంలో సిగరెట్స్ అమ్మిన వారికి, ఈ అఫెన్సెస్ క్రింద మొదటిసారిగా దాదాపు రూ. 500 లు పెనాల్టీ, దాని తర్వాత మళ్లీ ఈ విధంగా అఫెన్స్ చేస్తూ పోతుంటే మూడు నెలలు ఇంప్రిజన్‌మెంట్ లేక రూ. 1000 లు పెనాల్టీ లేకపోతే రెండింటినీ కూడా విధించడం జరుగుతుంది. స్మోకింగ్ వల్ల ఈ యాక్టివ్ స్మోకర్స్ కన్నా ప్రక్కన వుండే ప్యాసివ్ స్మోకర్స్ యొక్క ఆరోగ్యం బాగా పాడవుతుంది. ఈ బిల్లు చాలా ముఖ్యమైన బిల్లు. పబ్లిక్ ప్లేసెస్‌లో, కన్వేయన్స్‌లో, రైల్వేస్‌లో ఈ స్మోకింగును బ్యాన్ చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకరావడం జరిగింది. కావున ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, With due respect to all of my brother colleagues,Ministers and many others, ఇటువైపు మా ఫ్రెండ్ మైసూరారెడ్డిగారు, అటు అశోక్‌గజపతి రాజు గారున్నారు, నేను మనవి చేసేదేమంటే ఈరోజు ప్రపంచంలో ఎక్కువ మంది అనారోగ్యానికి గురవుతున్న సందర్భంలో గుట్కాను ఇంతకు ముందే బ్యాన్ చేశాం . స్మోకింగ్ విషయానికి వస్తే, దాన్ని బ్యాన్ చేస్తూ ఈరోజు బిల్లు తీసుకొచ్చారు. ఇది చాలా చక్కటి బిల్లు, ఆహ్వానించదగ్గ బిల్లు అని నేను మనవి చేస్తున్నాను. అయితే ఈ బిల్లు కంటె ముందుగానే సుప్రీంకోర్టు ఈ విషయానికి సంబంధించి ఆర్డర్స్ ఇచ్చింది. పబ్లిక్ ప్లేసెస్‌లో పొగ త్రాగకూడదని, రాష్ట్రాలలో లెజిస్లేచర్స్‌లో ఒక యాక్ట్ తీసుకరావాలని చెప్పడం జరిగింది. దాని ప్రకారం ఇప్పుడు మన రాష్ట్రంలో చట్టం తీసుకొస్తున్నారు. అయితే , పబ్లిక్ ప్లేసెస్‌లో స్మోకింగ్ జోన్స్, నాన్ స్మోకింగ్ జోన్స్‌ను ఐడెంటిఫై చేస్తారా? అటువంటి క్లాజును పెడతారా? దాని గురించి చెప్పాలి. పొగ త్రాగే వాళ్లు ఎక్కడ త్రాగ రాదన్నదానికి కొంత వివరణ ఇస్తే బాగుంటుంది.

ఈ బిల్లు సిగరెట్స్, పొగాకు వాడకాన్ని బ్యాన్ చేస్తున్నట్టుగా లేదు. దీని ప్రధాన ఉద్దేశ్యం బ్యాన్ చేయాలన్నది కాదు. కాని మనం చేసే చట్టం ద్వారా దాన్ని కూడా బ్యాన్ చేసి ఆ రకమైన పరిధి లేకుండా చూడవలసిన అవసరం వుంది. ఈబిల్లులో కొన్ని క్లారిటీస్ లేవు. ఇనిస్టిట్యూషన్స్ అని అన్నారు, ఇనిస్టిట్యూషన్స్ క్రింద స్కూల్స్, కాలేజీల గురించి చెప్పారు. టైప్ ఇనిస్టిట్యూట్ అని వుంటుంది, అది కూడా ఇనిస్టిట్యూటేనా? కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ అని వుంటుంది, అది కూడా ఇనిస్టిట్యూటేనా? ఒకవేళ వీటన్నింటినీ గనుక ఇనిస్టిట్యూషన్స్ క్రింద పెట్టినట్లయితే, వీటికి కిలోమీటరు రేంజ్‌లో పాన్ షాపులు వుండడానికి వీలు లేదని క్లాజు పెట్టాలి. అధ్యక్షా, నా ఏరియా మిగతా ప్లేసెస్‌కు సంబంధించి నేను ఒక గ్రాఫికల్‌ను తీసుకొచ్చాను. దీన్ని చూసినట్లయితే, హైదరాబాదు సిటీలో పాన్ షాపు గాని, సిగరెట్లు అమ్మని స్థలం వుండదు. దీన్ని మనం ఆలోచించాలి. బ్యాన్ చేయాలనే ఆలోచన వుంటే బ్యాన్ చేద్దాం . కాని ఈ రకంగా వంద మీటర్ల రేంజ్ ఏదైతే ఫిక్స్ చేశారో దాని వల్ల పర్పస్ సర్వ్ కాదని మనవి చేస్తున్నాను. ఈరోజు మన హైదరాబాదు నగరంలో దాదాపు పదిహేను వందల పాన్ షాప్ ఓనర్స్ వున్నారు. ఎన్నో ఫ్యామిలీస్, ఎంతో మంది ఆధారపడి బ్రతుకుతున్న దాన్ని గురించి మనం ఆలోచించాలి. సిగరెట్ స్మోకింగ్‌ను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో నేను చెప్పడం

లేదు.   వారికి ఆల్టర్‌నేటివ్ గురించి ఆలోచించవలసిన అవసరం వుంది.  ఎన్ని ఫ్యామిలీస్ ఇందులో డిపెండ్ అయి వున్నాయో ఆలోచించాలి.

ఉ.10.50

ఇన్‌సైడ్ ప్రెమిసెస్ అన్నదానికి, కాంపౌండ్ వాల్, స్కూల్ దగ్గర కాంపౌండ్ వాల్ అనే వాటి గురించి రూల్సులో కాని చట్టంలో కాని క్లారిటీ ఇవ్వాలి. మనం ఒక స్టేట్‌లో చట్టం తేవాలని అనుకుంటున్నాము. ఈ విషయంలో కంట్రీకి సంబంధించిన చట్టం అవసరం . పార్లమెంటులో దీనికి సంబంధించి చర్చకు వచ్చినపుడు, ఇంప్లిమెంటేషన్ విషయంలో స్టడీ చేయాలని, బిల్‌ను పాస్ చేయకుండా దీనిని సెలెక్ట్ కమిటీకి పంపించడం జరిగింది. ఆ కమిటీకి ఎస్‌బి . చవాన్‌గారు ఛైర్మన్‌గా ఉన్నారు. వారెందుకు సెలెక్ట్ కమిటీకి పంపారనేది ఆలోచించాలి. దానిలోని స్పిరిట్ ఏమిటి? ఈ బిల్‌లో అడ్వర్టయిజ్‌మెంట్‌ను బ్యాన్ చేయాలని చెప్పారు. దాన్ని టోటల్‌గా బ్యాన్ చేయవలసిన అవసరం ఉంది. దాని ప్రచారంలో ఉండే నెగెటివ్ ఎఫెక్ట్స్ గురించి కూడా ఆలోచన చేయాలి. అడ్వర్టయిజ్‌మెంట్ బ్యాన్ అన్నింటిలో చేయాలి. ఈ బ్యాన్ ఢిల్లీలో ఉంది. ఇంకెక్కడాలేదు. ఫ్రాన్స్‌లో అడ్వర్టయిజ్‌మెంట్ బ్యాన్ ఉంది. ఫారెన్ బ్రాండ్స్ విషయంలో మీరు ఏమి చట్టం తేలేకపోతున్నారు. టివిలలో ఫారెన్ బ్రాండ్సు వస్తున్నాయి. ఫారెన్ బ్రాండ్సు వారు కూడా అడ్వర్టయిజ్‌మెంట్ చేయడం సరైంది కాదు. రెండింటిని బ్యాన్ చేయడానికి ఆలోచన చేయాలి. స్టాటిక్ అడ్వర్టయిజ్‌మెంట్సును బ్యాన్ చేయగలుగుతాము. మన రాష్ట్రంలో ఉన్న పేపర్లను బ్యాన్ చేయమని అడుగుతాము. ఢిల్లీ నుండి వచ్చే వీక్లీస్ ఉన్నాయి. వాటిని మనం బ్యాన్ చేయలేము. నార్త్ నుండి వచ్చే వాటిని బ్యాన్ చేయలేము. టివి ఛానల్స్‌లో లోకల్ ఛానల్స్‌లో బాన్ చేయగలిగే హక్కు మనకు ఉంది. నేషనల్, ఇంటర్నేషనల్ ఛానల్స్ వాటి విషయంలో ఏమి చేస్తారు? 18సంవత్సరాలకుంటే తక్కువ వయస్సు ఉన్న వారికి సిగరెట్ అమ్మవద్దని ఉంది. పిల్లలకు 18 సంవత్సరాలని ఏ రకంగా గుర్తిస్తారని అడుగుతున్నాను. మనం చేసే చట్టం ఆచరణ సాధ్యంగా ఉండాలి. ఆ విధంగా ఉంటే కరప్షన్‌కు అలవాటు చేసిన వారమౌతాము. ఏజ్‌ను ఎలా గుర్తిస్తారు? మిగతా కంట్రీలలో లాగా ఐడెంటిటీ కార్డ్స్ లేవు. వారి దగ్గర ఉన్న సెక్యూరిటీ కార్డ్ సిస్టమ్ మన దగ్గర లేదు. ఆచరణ సాధ్యం కాని క్లాజులను తీసి వేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా వంద మీటర్ల లోపు అనేది ఆచరణ సాధ్యం కాదు. ప్రక్కనున్న కర్నాటకలో వంద మీటర్లు రిస్ట్రిక్షన్ అనేది సాధ్యం కాదని తీసివేయడం జరిగింది. మీరు కూడా ఆ రకంగా ఆలోచన చేయాలి. గ్రామాలలో ఎవరికి వారే పొలాలలో పండిన పొగాకును అమ్ముతారు. దాని గురించి క్లారిటీ ఇవ్వకుంటే పోలీసు వారు, విజిలెన్సు వారు, ఎక్సైజ్ డిపార్ట్‌మెంటు వారు హెరాస్ చేసే పరిస్థితి ఉంది. కాబట్టి ఆచరణ సాధ్యం అగు క్లాజులు తెచ్చి దీనిని అమలు చేయాలని మనవి చేస్తూ, ఈ బిల్‌ను వెల్‌కమ్ చేస్తున్నాను.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం): అధ్యక్షా, ఇది చాలా మంచి ఎనాక్ట్‌మెంట్. దీనిలో నికోటిన్, కార్బన్ మోనాక్సైడ్, స్మోక్ పార్టికిల్స్ ఉంటాయి. సిగరెట్ త్రాగడం వల్ల ఏ విధంగా ఎఫెక్ట్ అవుతున్నారనే విషయాలను మంత్రిగారు చక్కగా చెప్పడం జరిగింది. దీని గురించి డెఫెనిషన్సు బాగానే వ్రాయడం జరిగింది. ఇంప్లిమెంట్ చేసేటప్పుడు ఏ పరిధిలోకి ఏమి వస్తుందనేది తెలియకపోతే "Places of public work or use" means "a place declared as such under Section 3 and includes auditoria, hospital buildings, health institutions, educational institutions, libraries, Court buildings…" ఇవన్నీ చెప్పి ఐడెంటిఫై చేయాలి. సెక్షన్ –3లో ఏదైనా, ఎక్కడైనా ప్లేస్‌ను డిక్లేర్ చేయడానికి అవ కాశం ఉంది. పబ్లిక్ ప్లేసెస్‌లో డిఫైన్ చేసేటప్పుడు యూజువల్‌గా ఎక్కడైనా మిస్ అయితే మిస్ అయిన పబ్లిక్ ప్లేస్‌ను, ఈ ఎనాక్ట్‌మెంట్‌లో వైడెన్ చేయడానికి, ఆ విధంగా డిక్లేర్ చేయాలనే విషయం మీద ఒక చర్య తీసుకోవడానికి అవకాశం ఉంది. ఆథరైజ్డ్ ఆఫీసర్ అనే విషయంలో who is to implement this enactment? ఆథరైజ్డ్ పర్సన్ వారు ఎనాక్ట్‌మెంట్ చేయాలి. అందుకు సెక్షన్ –4 పెట్టడం బాగుంది. దీనిలో రెండు రకాలైన పనిష్‌మెంట్సు పెట్టడం జరిగింది. సె క్షన్–5, 6, 10 లో స్మోకర్స్ మొదటిసారి త్రాగేటప్పుడు ఒక పెనాల్టి, రెండవసారి త్రాగితే ఒకరకమైన పెనాల్టి వేయాలనేది ఇందులో నిర్ధిష్టంగా చెప్పడం జరిగింది. ఎవరి ప్రశ్న కాంపౌండ బుల్ చేశారు. ఫెయిర్ కాంప్లెక్స్ కాకుండా కాంపౌండబుల్‌గా పెట్టడం చాలా సంతోషంగా ఉంది. నాన్

కాగ్నిజబుల్ కాంపౌండ్ చేస్తే ప్రతిది కోర్టుకు కాకుండా నాన్ కాగ్నిజబుల్ అఫెన్సు క్రింద డిక్లేర్ చేయడం చాలా బాగుంది. కొన్ని సెక్షన్ –7,8,9 లలో పనిషబుల్ వారికి ఫైన్ అండ్ ఇంప్రిజన్‌మెంట్ వేయడం జరిగింది. ఇది మంచిది. సెక్షన్ –7,8,9లో ఇంప్రిజన్‌మెంట్ అనే పనిష్‌మెంట్‌ను పెట్టడం జరిగింది. ఇందులో ఎవరైనా పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ ఉండే వారికి అమ్మకూడదని నిర్ణయించడం జరిగింది. అదెలా ఇంప్లిమెంట్ చేయాలనే దాని మీద ఏమి చర్యలు తీసుకోవాలి. అనే దాని మీద క్లియర్‌గా ఉండవలసిన అవసరం ఉంది.

ఉ. 11.00

కానీ ఈ విషయంలో రియలిస్టిక్‌గా ఏ విధంగా పెట్టాలి అనేది చూడాలి. ముఖ్యంగా స్టూడెంట్స్ దీనికి ఎడిక్ట్ అవుతున్నారు. 18 ఏళ్ల స్థాయి అని పెట్టారు. దీని ఇంప్లిమెంటేషన్‌లో జాగ్రత్తగా చూడాలి. స్కూల్స్ వద్ద అమ్మకూడదు అని ప్రొహిబిషన్ పెట్టడం బాగానే ఉంది. ఈ బిల్లులో క్లాజెస్‌ను చాలా చక్కగా పెట్టుకున్నాము. అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇవ్వరాదని అన్నాము. సుప్రీంకోర్టు డైరెక్షన్ కూడా ఉంది. అన్ని స్టేట్స్‌కు, సెంట్రల్ గవర్నమెంట్‌కు, యూనియన్ టెరిటరీస్‌కు డైరెక్షన్ ఉంది. మొత్తం దేశంలో ప్రతి పార్ట్‌లో ఇంప్లిమెంట్ చెయ్యాలని సుప్రీం కోర్టు ఆలోచన. కనుక యూనిఫామ్‌గానే ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇంప్లిమెంట్ అవుతుందనేది నా ఆలోచన. ప్రతి వారూ కూడా ఈ ప్రొహిబిషన్‌ను పాటించాలి. అన్ని రాష్ట్రాలు, కేంద్రము, యూనియన్ టెరిటరీస్ అన్నీ కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ చెయ్యాలి. సెలెక్ట్ కమిటీకి పంపినా, ఆక్కడ నుంచి వచ్చి, ఎన్‌ఫోర్స్‌మెంట్ పాస్ అవుతుంది. మంత్రిగారు అశోక్ గజపతిరాజు గారికి చెబుతున్నాను. ఎన్నో సార్లు చెప్పాము. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉన్న తరువాత ఖచ్చితంగా మానుతారు. హెల్త్‌ను కాపాడుకునేందుకు కనుక నాకు చాలా సంతోషంగా ఉంది. చాలా మంది ఫ్రెండ్స్ ఉన్నారు. దీని వల్ల చాలా వరకూ రెస్ట్రిక్ట్ అవుతారని తెలిసిన తరువాత సంతోషిస్తున్నాను. లా అబైడింగ్ పీపుల్ కనుక డెఫినిట్‌గా మానుతారు. వారి ఆరోగ్యమే రాష్ట్ర ప్రజలకు అవసరం కనుక ఇటువంటి బిల్లు తెచ్చి, ఇంప్లిమెంట్ చేయిస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఇంత మంచి బిల్లుపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. డి. శివరాం: అధ్యక్షా, చాలా సంతోషం. ఒక మంచి బిల్లును సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం స్టేట్ లెవెల్‌లో కానీ పార్లమెంట్ లెవెల్‌లో కానీ తేవడం పట్ల అభినందనలు తెలియచేస్తున్నాను. స్వాగతం. మంత్రిగారు అన్ని విషయాలు వివరించారు. నేను కొన్ని సూచనలు చెయ్యదలుచుకున్నాను. వీటి గురించి ఒకసారి ఆలోచించాలి. అన్ని ప్రభుత్వాలు బ్యాన్ చెయ్యాలని అన్నారు. చాలా మంది సభ్యులు చెప్పారు. టొబాకో బ్యాన్ చెయ్యాలన్నారు. అర్థం కాని విషయం ఏమంటే, no Government is willing to lose Rs.8500 crores of Excise duty. సెంట్రల్ గవర్నమెంట్‌కు టొబాకో వ్యాపారం ద్వారా రు. 8,500 కోట్లు ఎక్సైజ్ డ్యూటీ, రు. 1200 కోట్ల విదేశీ మారకం వస్తుంది. దీని మీద వేలాది మంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారు. ఒక వైపున బ్యాన్ చెయ్యాలని అంటున్నాము. మరొక వైపున ఆదాయం కావాలి. దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. ప్రత్యామ్నాయం చూపకుండా బ్యాన్ పెట్టడం వల్ల ఇబ్బంది ఉంటుంది. మీరు కూడా రైతు కుటుంబం నుంచి వచ్చారు. ఒక ఉద్యోగస్థుడిని తీసివేస్తే, వి.ఆర్.ఎస్ వర్తింప చేస్తారు. చనిపోతే వారి కుటుంబంలో ఎవరికయినా ఉద్యోగం ఇస్తారు. ఇంక బ్యాన్ విషయానికి వస్తే, పూర్తిగా బ్యాన్ చెయ్యండి. స్మోకింగ్ వల్ల జబ్బులు వస్తాయి. ఆరోగ్యం కాపాడుకోవాలి. రాబోయే తరాల వారి ఆరోగ్యం కాపాడాలి, వాతావరణం కలుషితం కాకుండా ఉండాలని అంటే టోటల్‌గా బ్యాన్ పెట్టాలి. ప్రత్యామ్నాయ వృత్తిని చూపండి. తరువాత బ్యాన్ పెట్టండి. అందరూ వెల్‌కం చేస్తారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. పార్లమెంట్‌లో, మిగతా చోట్ల కూడా ఒకటే పద్ధతిలో తీసుకువస్తే బాగుంటుంది. ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పారు. కొన్ని జర్దాలను బ్యాన్ చేశారు. అయినా కూడా పత్రికలలో కానీ సినిమాలలో కానీ టి.వీ ఛానల్స్‌లో కానీ అడ్వర్టయిజ్‌మెంట్స్ వస్తున్నాయి. కాంప్రహెన్సివ్‌గా లెజిస్లేషన్ తీసుకురావాలి. సెంట్రల్ గవర్నమెంట్

పార్లమెంట్‌లోని సెలెక్ట్ కమిటీకి పంపింది. ఇక్కడ కూడా సెలెక్ట్ కమిటీకి పంపితే బాగుంటుంది. ఇంకా మంచి సలహాలు తీసుకోవచ్చు. ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పారు. నేను కూడా చెబుతున్నాను. మా ప్రాంతంలో ఇప్పుడున్న, స్కూల్స్, పబ్లిక్ ప్లేసెస్‌లో చూస్తే, చిన్న షాపు పెట్టుకోవాలన్నా అవకాశం లేదు. 100 మీటర్ల దూరంలో పెట్టుకోవాలి. లేకపోతే అవకాశం లేదని ప్రజలకు తెలియదు. దీనిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. పబ్లిక్ ప్లేసెస్‌లో స్మోకింగ్‌ను బ్యాన్ చెయ్యండి. 500 మీటర్లు, 100 మీటర్లు అని కాదు. కొన్ని స్టేట్స్‌లో ఆల్‌రెడీ కొంత లెజిస్లేషన్ చేశారు. అటువంటి రాష్ట్రాలలో పెట్టిన విధానం పరిశీలించండి. నిన్న మాట్లాడుకున్నాము. కర్నాటకను చూద్దాము అనుకున్నాము. కనుక మిగతా స్టేట్స్ చేసిన లెజిస్లేషన్‌ను ఆలోచించి, మరీ జంప్ చెయ్యకుండా, పది మందితో చర్చించి, చెయ్యాలని కోరుతున్నాను. ఇది మంచి బిల్లు. డాక్టర్‌గా నేను దీనిని సపోర్ట్ చేస్తాను. నేచురల్ జస్టిస్ ప్రకారంగా కొందరికి అన్యాయం జరుగుతుంది. అందరికీ నేచురల్ జస్టిస్ దొరికే విధంగా మరొకసారి పునపరిశీలించి, చక్కగా, ఇంకా కొన్ని సవరణలతో, లీగల్ కాంప్లికేషన్స్ రాకుండా ఆలోచించి, చెయ్యాలని కోరుతున్నాను. మా జిల్లాలో పొగాకు రైతులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. వారికి తగిన సహాయం అందే విధంగా ఈ బిల్లు తీసుకురావాలని కోరుతూ, బిల్లును హృదయపూర్వకంగా సపోర్ట్ చేస్తున్నాను. కానీ కొన్ని సవరణలు తేవాలి. సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరుతున్నాను.

శ్రీ టి.జి. వెంకటేష్(కర్నూలు): అధ్యక్షా, ఈ బిల్లును సమర్ధించే అవకాశం ఇచ్చినందుకు అదృష్టంగా భావిస్తున్నాను. సిగరెట్స్‌ను పబ్లిక్ ప్లేసెస్‌లో త్రాగడాన్ని నిషేధం గురించి ఈ బిల్లు తెచ్చారు. సిగరెట్స్ వల్ల దురలవాట్ల వల్ల నష్టపోయే పబ్లిక్ విషయంలో నాకు కొన్ని సంవత్సరాలుగా మంచి అవగాహన ఉంది. ముఖ్యంగా డబ్బు పెట్టి రోగాలు కొన్నట్లుగా ఉంటుంది. కొందరు మిత్రులు చెప్పారు. డాక్టర్ శివరాం గారు చెప్పారు. ప్రభుత్వం ఫైనాన్షియల్‌గా నష్టపోయే అవకాశం ఉందనే అనుమానాలు ఉన్నాయి. రైతులు నష్టపోయే అవకాశం ఉందనేది ఉంది. దీని వల్ల రైతులు కానీ ప్రభుత్వం కానీ ఏమీ నష్టపోరు. ప్రభుత్వం ఇన్‌డైరెక్ట్‌గా లాభం పొందే అవకాశం ఉంది. జబ్బు పడి, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అడ్మిట్ అయ్యే ఖర్చు చూస్తే, రు. 7 వేల కోట్ల నుంచి రు. 20 వేల కోట్ల వరకూ నష్ట పోతోంది అని లెక్క చెప్పవచ్చు. రాష్ట్ర ప్రభుత్వానికి, రైతులకే కాదు, వారి కుటుంబాలకు, ప్రజలకు ఏ మాత్రం సిగరెట్స్ తాగడం వల్ల లాభం ఉండదు. ఇటువంటి చట్టంలో ఇంకా కొన్ని ఇంపార్టెంట్ స్టెప్స్ కూడా ఇంక్లూడ్ చెయ్యాలి. గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఉంటారు. వారికి మొదటిసారి ఉద్యోగం ఇచ్చేటప్పుడు స్మోకింగ్ చెయ్యము అని డిక్లరేషన్ తీసుకున్న తరువాతే, ఉద్యోగం ఇవ్వాలి. లేకపోతే అనర్హతగా పరిగణించి, సెలెక్ట్ అయినా కూడా జాబ్ ఇవ్వరాదని కోరుతున్నాను.
ఉ 11.10

ఎమ్ఎల్ఏలకు, ప్రజా నాయకులకు, పొగాకు పండించే వారి అందరికీ ఇటువంటిది ఎక్కడ వీలైతే అక్కడ చట్టం తీసుకు రావాలని అక్కడ బెనిఫిట్ పొందేవరకు ప్రభుత్వం తరపున వారికి చట్టం తేవాలని కోరుతున్నాను. గత 7 సంవత్సరాలుగా మా ఫ్యాక్టరీలో రెండు వేల మంది ఎంప్లాయిస్‌కు నాన్ స్మోకింగ్ అలవెన్సు ఇస్తున్నాను. ఎవరెవరు డిక్లరేషన్ ఇస్తున్నారో వారి భార్యకు రు.700 లు వెళుతుంది. దాని వల్ల రు. 14 లక్షలు నష్టం అయినా చాలా లాభాలు కలుగుతున్నాయి. వారి పని తనం పెరిగింది. స్మోకింగ్ గత ఏడు సంవత్సరాల నుంచి పూర్తిగా మా ఫ్యాక్టరీలో లేదు. రీడర్స్ డైజెస్ట్ వారు, బిబిసి వారు వచ్చి ఎంక్వయిరీ చేశారు. ఇంటర్నేషనల్ సర్వీస్ వారు వచ్చారు. ఇంటర్వ్యూ చేశారు. సిగరెట్స్ తాగడం పూర్తిగా మానేయడం జరిగింది అని ఇంటర్నేషనల్ పేపర్లలో రాయడం జరిగింది. ఇన్సెంటివ్స్ వల్లనో, భయం వల్లనో ఇది ఇంప్లిమెంట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అందుకే ఇంకా స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయడానికి ఇప్పుడు పబ్లిక్ ప్లేసెస్ అని కాకుండా అన్ని చోట్లా చేయాలని కోరుతున్నాను. ఇంటర్నేషనల్ టివి ఛానల్స్ ద్వారా అడ్వర్టైజ్‌మెంట్స్ వస్తున్నాయి. హీరోలు సిగరెట్లు తాగుతుంటారు. చుట్టూ తిరుగుకుంటా స్మోక్ రావడం దానిని చూసి పిల్లలు అట్రాక్షన్‌కు గురయ్యి అడిక్ట్ అయ్యి స్మోకింగ్‌గు బానిసలుగా తయారవుతున్నారు. ఇంటర్నేషనల్ టివి లు రిలే చేసినప్పుడు దాని మీద చట్టం తీసుకు వచ్చి వాటిని బ్యాన్ చేయాలని కోరుతున్నాను. స్మోకింగ్‌కు బానిసలుగా తయారైన వారికి యాంటీ స్మోక్‌కు హోమియో వైద్యం ద్వారా మానిపించవచ్చు. ఇది

కూడా మా హాస్పిటల్‌లో ఫ్రీగా మేము ఇస్తున్నాము. 7 రోజులు 5 డ్రాప్స్ తీసుకుంటే 100 కి 90 శాతం మానే అవకాశాలు ఉన్నాయి. మీరు కనుక పర్మిషన్ ఇస్తే మన అసెంబ్లీలో ఉండే ఎమ్ఎల్ఏల మీద ప్రయోగం చేయవచ్చు. బాటిల్ కూడా తెచ్చాను. యాంటీ స్మోక్ కు కొంతమంది మినిస్టర్లు కూడా దీనిని తీసుకున్నారు. ఇటువంటి చాలా చిన్న చిట్కాలతో మాయం అయ్యే అవకాశం ఉంది. భయం ద్వారా కాని, మందుల ద్వారా కాని ఏదో ఒక రూపంలో ఈ చట్టాన్ని పకడ్‌బందీగా చేసి పూర్తిగా ఒక పబ్లిక్ ప్లేస్ అని కాకుండా బిజెపి లీడర్ గారు అడిగినట్లు దీనిని పూర్తిగా బ్యాన్ చేయాలి. ప్లేసెస్‌ను ఐడెంటిఫై చేసి పబ్లిక్ ప్లేసెస్ అంటే వాడు పబ్లిక్ లావెట్రీకి పోయి కూర్చుంటే స్మోక్ చేస్తుంటే పోయి పట్టుకుంటారా? ఈ విధంగా చట్టంలో కొన్ని లోపాలు ఉన్నా కొంతమంది ఇబ్బంది పడినా లాంగ్ రేంజ్‌లో ఎక్కువ మంది బెనిఫిట్ అయ్యే అవకాశాలు ఉంటాయి. స్మోకింగ్‌కు అడిక్ట్ అయిన వారి చావులు చాలా భయంకరంగా ఉంటాయి. కుక్క చావుకన్నా అన్యాయంగా ఉంటుంది. క్యాన్సర్‌లు, టిబి లు వచ్చి భయంకరమైన చావు ఉంటుంది. స్మోకింగ్ చేసే వారి పిల్లలు గ్రాండ్ చిల్డ్రన్ కూడా దానికి అలవాటు కావడానికి అవకాశాలు ఉంటాయి.

(సభలో నవ్వులు)

సరే. నేను ఇంకో సారి అవకాశం తీసుకుంటాను. థాంక్యూ.

శ్రీ మాతంగి నర్సయ్య(మేడారం):- అధ్యక్షా, చాలా రోజుల తరువాత ఒక మంచి చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వం తప్ప మరే ప్రభుత్వం ఇలాంటి మంచి పని చేయలేదు. ఈ చట్టం ప్రవేశ పెట్టినందుకు దీనిని పూర్తిగా సమర్థిస్తున్నాను. అందరికీ తెలుసు. ఆరోగ్యమే మహాభాగ్యం. మనం పేదరికం నిర్మూలించడానికి ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నాము. అయినా పేదరిక నిర్మూలన చాలా కష్టం అవుతోంది. దాని కంటే మనం స్మోకింగ్‌ను బ్యాన్ చేస్తే కంట్రోలు చేయగలుగుతాము. కొంతమంది పేదల ఆరోగ్యం కాపాడి వారికి మేలు చేసిన వారం అవుతాము. ఈ చట్టం చాలా చక్కటిది. చాలా మంది ఈ పొగతాగడం వల్ల ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు కుక్క చావు చస్తున్నారు. మనం ఈ చట్టాన్ని ప్రవేశపెట్టడమే కాక పకడ్‌బందీగా ఇంప్లిమెంట్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. నా మిత్రులు కూడా చెప్పారు. చాలా మంది అంటున్నారు. ఈ చట్టాన్ని తెస్తున్నాము కానీ పొగాకు పండించే రైతులను మనం ఎలా ఆదుకోవాలి అని అంటున్నారు. వాస్తవ విషయంగా మన ప్రభుత్వం వారిని ఆదుకోవలసిన బాధ్యత ఉంది. ఉన్నప్పటికీ నేను అంటున్నాను. మనం పొగాకును పూర్తిగా నిషేధించడం లేదు. ఎక్కడైతే అనారోగ్యానికి గురవుతున్నారో నష్టం పొగతాగేవాడికే కాక పక్కన ఉన్న వాడు కూడా నష్ట పోతున్నాడు. పొగతాగే వారికి పెద్దగా ఎఫెక్టు కాదు కాని పక్కన పొగ పీల్చే వారు దీనిలో బాగా ఎఫెక్టు అవుతున్నారు. కాబట్టి దీనిని పబ్లిక్ ప్లేసెస్‌లో నిషేధిస్తున్నాము. పొగాగు పండించే రైతులకు ఎంతవరకు మనం సహాయం చేయాలో అంతా చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలి. అంతే కాకుండా ఎప్పుడైతే పొగాకు తక్కువ ఉపయోగిస్తున్నారో అప్పుడు పొగాకు రైతులు కూడా వేరే ఆరోగ్యకరమైన పంట పండించడానికి ఆలోచన చేస్తాడు. భూమి కేవలం పొగాకు పండించడానికే అని లేదు. పొగాకు పండించడం తక్కువ చేస్తారు. దయచేసి దీని మీద బ్రతుకుతున్న వారి గురించి బీడీలు తయారు చేసి అమ్ముకునే వారి గురించి, తయారు చేసే వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించాలో ప్రభుత్వం ఆలోచన చేయాలి. తప్పకుండా ఈ చట్టం తీసుకు వచ్చి పకడ్‌బందీగా అమలు చేస్తారని ప్రార్థిస్తూ ఇంత చక్కటి ఆలోచన ఈ ప్రభుత్వం తప్ప మరెవరూ చేయలేరని తెలియజేస్తూ, ఈ ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. మీరు కూడా ఇంత త్వరగా మీరు నాకు ఛాన్స్ ఇస్తారని అనుకోలేదు. మీరు తప్ప నాకు ఇంకెవరూ ఛాన్స్ ఇవ్వలేదనుకుంటున్నాను. మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి(పెద్దపల్లి):- అధ్యక్షా, మంత్రి గారు మన రాష్ట్రంలో ఇంత మంచి చట్టం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్న దానిని సమర్థిస్తూ, దీనిని ప్రజలు పని చేయు ప్రదేశాలు అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ అధికారులు స్మోక్

చేస్తుంటారు. కొన్ని పనుల మీద మనం వెళ్లినప్పుడు కూడా వారు స్మోక్ చేసుకుంటూ మాట్లాడుతుంటారు. దానిని కూడా నిషేధం చేయాలి. దానిని ఈ చట్టంలోకి తీసుకు రావాలని మంత్రి గారిని కోరుతున్నాను. అన్ని బహిరంగ ప్రదేశాలలో, ప్రజలు యుటిలైజ్ చేసే ప్లేసెస్‌లో నిషేధం చేస్తాము అన్నారు. ఇక్కడ ఎక్కువ సమస్య ఉంది. బయటకు పోతే అసెంబ్లీ కారిడార్స్ మొత్తం పొగతో ఉంది. బాత్రూమ్స్ కూడా మొత్తం పొగతో నిండి ఉంటున్నాయి. ఈ అసెంబ్లీ కారిడార్స్‌లోను, బాత్రూమ్స్‌లోను కూడా నిషేధం చేస్తూ చట్టంలోకి తీసుకు రావాలి. కావాలంటే ఒక స్మోకింగ్ రూమ్ పెట్టుకోండి. మాకు అభ్యంతరరం లేదు. మరోసారి తప్పకుండా అసెంబ్లీ కారిడార్లను, బాత్‌రూమ్స్‌ను, అలాగే ప్రభుత్వ కార్యాలయాలను ఈ చట్టంలోకి తీసుకు రావాలని కోరుతూ, ఈ చట్టాన్ని మనస్ఫూర్తిగా సమర్థిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

MS. DELLA GODFREY : Sir, first of all, let me thank you for giving me this opportunity. Sir, on behalf of women folk and on my own behalf, I would strongly accept and support the bill on prohibition of smoking in public places.

Sir, on every cigarette pocket one can find the words " Cigarette smoking is injurious to health." Sir, smoking is not only injurious to the person who addicted to it, but also more injurious to a passive smoker, who is standing nearby, who inhale the smoke exaled by the smoker. Therefore, it is a must that prohibition on smoking should be implemented in all public places, especially, in hospitals, bus-stands, schools, Government Offices and other institutions. Sir, youth are badly affected by smoking. The ban on smoking at public places would also help the youth to realise the ill-effects of smoking.

Sir, in this connection, I would like to say some words with regard to beedi workers, working in various beedi industries. There are many small children working in these factors, who inhale the tobacco at the time of putting them into beedy leaves. I hope the Government would seriously look into this matter and do the needful in this direction.

Sir, it is high time that we should take up this issue with common people and describe them in detail, about the importance of this bill. We will also tell them the damage that the smoking is inflicting not only on the addicts but also on the passive smokers standing nearby. The Government should safeguard the health of the passive smokers. By inhaling tobacco smoke, the smokers are not only killing themselves but also killing the passive smokers. Therefore, I think it is a very good bill and I whole-heartedly support the Government for intoruducing this bill in this august House.

Sir, I once again thank you for giving me this opportunity.
ఉ 11 . 20

శ్రీ ఆర్. ఎస్. డి. పి. అప్పల నరసింహ రాజు(భీమునిపట్నం) ః అధ్యక్షా, తమరిద్వారా ఆరోగ్య మంత్రిగారిని క్లారిఫికేషన్ అడుగుతున్నాను . ఎవరయినా దీనిని ఉల్లంఘించి, సిగిరెట్ గానీ, బీడీగాని కాల్చేప్పుడు వారిపై ఫిర్యాదు చేయవచ్చా ? ఇక్కడ ఒక్క సబ్ ఇనస్పెక్టరు మాత్రమే పట్టుకోవాలని ఉంది . దీని ఉద్దేశ్యం ఏమిటంటే ప్రజల ఆరోగ్యం కాపాడాలంటే, ఎవరయినా దొరికినప్పుడు ఫిర్యాదు చేయవచ్చా ? రెండవది 100 మీటర్లు అంటే 300 అడుగులు వస్తుంది . ఇది ఒకరకంగా మద్యం షాపుల నిబంధన మాదిరిగా ఉంది . ఈ సిగిరెట్లు అమ్మేదానికి పాన్‌షాపులకు లైసెన్సులు ఇస్తారా ? ఒకవేళ అమ్ముతుంటే దీనిని నియంత్రణ చేస్తారా ? ఈ బిల్లు వలన ఎంతో ప్రయోజనం కలుగుతుంది . పబ్లిక్ స్థలాలు అంటున్నారు, హోటల్స్, స్టేడియంలు, క్లబ్బులు ఇవన్నీ కూడా పేర్కొనలేదు . దీనిని సరిగా

వివరించాలి . ఎందుకంటే అక్కడ లేదని ఎవాయిడ్ చేయడానికి అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి . దీనిపై సమగ్రంగా ఆలోచన చేసి , దీని ప్రయోజనాలు పూర్తి స్థాయిలో ఉండాలని కోరుతూ, ఈ బిల్లును బలపరుస్తున్నాను .

డా ఎం ఎస్ పార్థసారథి (కదిరి)ః అధ్యక్షా, చక్కటి బిల్లుకు ఈ రోజు నాంది పలకడం చాలా సంతోషకరమైన విషయం . కాకపోతే, ఇది ప్రారంభం నుండి స్ట్రిక్ట్‌గా అమలుచేస్తే తప్ప దీనికి సరైన విలువ ఉండదు . ఆర్‌టిసి లో చూస్తున్నాము బస్సులో పొగత్రాగరాదు అని ఉంటుంది . 50 శాతం అందులో వున్న మహిళలు తట్టుకోలేక వామిటింగ్ సెన్సేషన్ వస్తున్నా, ఆ ఆఫీసర్స్ లెవెల్లో పెద్ద వాళ్లు చూడడానికి ఖద్దరు వస్త్రాలు వేసుకుని పెద్దగా ఉంటారు తప్ప అవతల వారికి వామిటింగ్ సెన్సేషన్ వస్తుందనే జ్ఞానం లేకుండా ప్రవర్తిస్తుంటారు . పొరబాటని చెప్పినా అవసరం అయితే, అధికారదర్పం చూపించుకుంటూ ఎవాయిడ్ చేయడం జరుగుతుంది . చివరకు డ్రైవర్‌కు ఫిర్యాదుచేసి వెంటనే చర్య తీసుకోవాలని అంటే, మేము ఏమీ చేయలేని పరిస్థితి ఉందని వారు అంటారు . కాబట్టి ఇంతకుముందు సభ్యులు చెప్పినట్లుగా, ఎస్ ఐ స్థాయి అని కాకుండా ఎవరయినా ఫిర్యాదుచేస్తే వెంటనే తగు యాక్షన్ తీసుకునే విధంగా సవరించి, స్ట్రిక్ట్‌గా మొదట నుండి కూడా ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను .

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ(పాలకొల్లు) ః అధ్యక్షా, బిల్లు చూడడానికి బాగానే ఉంది . దీనిపై వ్యతిరేకత లేదు . కాని చిన్న చిన్న దుకాణాల వారు, చుట్టలు చుట్టుకునే వాళ్లు కంపెనీలలో పనిచేసే కార్మికులు ఇలా వందలాది కుటుంబాలు ఉన్నాయి . వాళ్ల బ్రతుకుతెరువు పరిస్థితి ఏమిటి ? పొగాకు పండించే రైతుల కోసం రోజూ అక్కడక్కడా ధర్నాలు చేస్తున్నారు . కొనుగోలు జరగడంలేదని మరొకవైపు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రిగారు ప్రకటించారు . అలాగే బీడీ కార్మికుల విషయం, సిగిరెట్ తయారుచేసే కంపెనీలు మొత్తం బ్యాన్ చేసిన తరువాత ఈ సిస్టం పెడితే బాగుంటుంది తప్ప పెద్దవాళ్లకు లైసెన్సులు ఇచ్చి, చిన్న చిన్న బీడీ కార్మికులు వృత్తి కోల్పోయే పరిస్థితి ఉంది . దీనికి ఇంతదూరం అని పెట్టారు . స్కూలు గ్రౌండ్‌లో అమ్మితే తప్ప , బయట అమ్మేవారు అమ్ముతూ వుంటారు పోలీసు వారికి ఇంత మామూలు ఇస్తామనే పరిస్థితి ఉంటుంది కాబట్టి రాష్ట్రప్రభుత్వం దీనిని పునరాలోచించి, తొందరపాటు చర్య తప్ప చాలామంది నష్టపోయే పరిస్థితి ఉంది . చాలా కుటుంబాలు దీపాలు వెలగని పరిస్థితి ఏర్పడుతుంది . నష్టం పరిస్థితి ఎలా వున్నా అసెంబ్లీలో పక్కన కాల్చే పరిస్థితి ఉంది . రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలలో స్మోకర్స్ గదులు ఏర్పాటుచేసిన పరిస్థితి ఉంది . ఇటువంటివి అమలుచేసిన తరువాత సామాన్యప్రజలకు మనం చేసినదానికంటే దీనిపై బ్రతికే కుటుంబాలు చాలా నష్టపోతాయి . గుట్కా నమిలే ఎం ఎల్ ఏలు కూడా చాలామంది ఉన్నారు . ఇటువంటి పరిస్థితిపై తీవ్రంగా ఆలోచించాలి తప్ప జనం మెచ్చుకుంటారు, ఎప్పుడూ కాల్చకూడదు అనుకుంటే, 18 ఏండ్ల కుర్రవాడు అన్నారు . చిన్నవాడితో పెద్దవాడు తెప్పించుకునే పరిస్థితి ఉంటే వాడిని జైలులో పెట్టే పరిస్థితి ఉంటుంది . ఈ సమస్యలన్నింటిని తీవ్రంగా ఆలోచించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ పి అశోక గజపతి రాజు ః అధ్యక్షా, మనమంతా ఈ బిల్లును హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాము . అయితే ఒక విషయం ఏమిటంటే, ఒక దొంగ దొంగతనానికి బయలుదేరినప్పుడు, చేస్తున్నప్పుడు ఒక తేలు కుడితే ఆయన ఏడవాలో, నోరు మూసుకోవాలో తెలియని పరిస్థితిలో మమ్మలను పడేసినట్లు కనిపిస్తున్నది . మా డబ్బు మాకు సేవ్ అవుతుంది . మా ఆరోగ్యం మాకు సేవ్ అవుతుంది కనుక We are for it. ఇందులో ఏలాంటి అనుమానం ఎవరికీ ఉండనక్కరలేదు . ఒక నేరస్థుడుగా చూస్తారు . ఒక అడిక్ట్‌ను ఈ అడిక్షన్ వదిలివేయడానికి సహకరించడం అనేది మెయిన్ ఇష్యూ . అయితే సంతోషం ఏమిటంటే, లెజిస్లేటర్స్‌కు డీ అడిక్షన్ మందులు ఇవ్వడం ప్రారంభించారు . గౌరవ మంత్రిగారు ప్యాచెస్ ఇస్తారని చెబుతున్నారు . మాకు సహకరించండి . ఈ చెడు అలవాటు నుండి బయటపడడానికి మీ అందరి సహకారం మా లాంటి అడిక్ట్స్‌కు చాలా అవసరం . We need your help. ఇంకొక ముఖ్యవిషయం స్మోకర్స్ 15 సంవత్సరాల నుండి

19 సంవత్సరాల ఏజి గ్రూపులో హెచ్చుగా వస్తుంది కనుక ఆ ఏజి గ్రూపుపై కాన్‌సన్‌ట్రేట్ చేసి నాన్ స్మోకర్స్‌గా వుండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ స్మోకర్స్ బిల్లుకు సంబంధించి మాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను .

ఉ.11.30

డా. యన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు, అప్పలసూర్యనారాయణ గారు , డాక్టర్ డి. శివరాం గారు, వెంకటేష్ గారు, నోముల నర్సింహయ్య గారు, రామకృష్ణుడు గారు, శ్రీమతి డెల్లా గాడ్‌ఫ్రే గారు, గౌరవసభ్యులు నర్సింహరాజుగారు, అల్లు వెంకటసత్యనారాయణ గారు, గౌరవనీయులు అశోక గజపతిరాజు గారు ఈ బిల్లును సమర్థించినందుకు నేను వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏవయితే పబ్లిక్ ప్లేసెస్ వున్నాయో, ఆ రకంగా ఐడెంటిఫై చేసిన ప్లేసెస్‌లో, ముఖ్యంగా సుప్రీంకోర్టు యిచ్చిన ఆదేశాల మేరకు ఆడిటోరియం, హాస్పిటల్ బిల్డింగ్, హెల్త్ యిన్‌స్టిట్యూషన్స్, ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్, లైబ్రరీస్, కోర్ట్ బిల్డింగ్స్ , రైల్వేస్ , అసెంబ్లీ యిక్కడ స్మోకింగ్ నిషేధం . అసెంబ్లీకి సంబంధించి గౌరవ నీయులైన స్పీకర్‌గారు ఆదేశాలు యిచ్చి కారిడార్స్‌లో, బాత్‌రూమ్స్‌లో స్మోకింగ్ నిషేధించవలసిందిగా కోరుతున్నాను. కొంతమంది గౌరవసభ్యులు కారిడార్స్‌లో, బాత్‌రూమ్స్‌లో సిగరెట్ వాసన వస్తోందని చె బుతున్నారు. అధ్యక్షా, టైప్ యిన్‌స్టిట్యూషన్స్, కంప్యూటర్ యిన్‌స్టిట్యూషన్స్ అని చెప్పారు. ఇన్‌స్టిట్యూషన్ అంటే ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్ అధ్యక్షా. కాలేజెస్, స్కూల్స్ ఇందులోకి వస్తాయి. ప్రభుత్వ కార్యాలయాలు కూడా యిందులోకి వస్తాయి. పబ్లిక్ యూజ్‌లో వుండే ప్రతి ఆఫీసు యిన్‌క్లూడింగ్ సెక్రటేరియట్ ఈ పరిధిలోకి వస్తాయని మనవి చేస్తున్నాను. అదే రకంగా రిలీజియస్ ప్లేసెస్ కూడా వుంటాయి. పబ్లిక్ యూజ్ అన్నప్పుడు అన్నీ వస్తాయి. మినిష్టర్స్ పేషీస్ కూడా వస్తాయి. రెవిన్యూ మినిష్టర్స్ పేషీతో సహా అన్నీ వస్తాయి. యాంటీ రూమ్స్ కూడా యిందులోకి వస్తాయి. అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరారు. కానీ ఆ అవసరం లేదు. ఢిల్లీలో 1996 నుండి ఈ బిల్ అమలులో వుంది. గతంలో నేను హెల్త్ మినిష్టర్‌గా వున్నప్పుడు హాస్పిటల్‌లో స్మోకింగ్‌ను బ్యాన్ చేస్తూ ఆదేశాలు యిచ్చాను. సెక్రటేరియట్‌లో పాన్ షాప్స్‌లో సిగరెట్లను తీసివేయడం జరిగింది. కొంతమంది గౌరవసభ్యులు అండర్ వాట్ రూల్ అని అడిగారు. Atleast, now I am able to bring a Bill before this august House. అని మనవిచేస్తున్నాను. ఈనాడు స్మోకింగ్ వల్ల చాలామంది అనారోగ్యంపాలు అవుతున్నారు. ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయి. వారి ఆరోగ్యం బాగాలేక, వారు పని చేయలేక ఎన్నో యిబ్బందులకు గురి అవుతున్నారు. ఎడ్వర్‌టైజ్‌మెంట్స్ ద్వారా వచ్చే ఆదాయం మునిసిపాలిటీలకు తగ్గినా, ప్రజల ఆరోగ్యం పట్ల మునిసిపాలిటీకి కూడా బాధ్యత వుంది. 100 మీటర్స్ అన్నారు. స్కూల్స్, కాలేజెస్‌కు 100 మీటర్ల దూరం అని పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా హోంమినిష్టర్‌గారు చెబుతున్నారు. త్రాగేవారి స్నేహితులు కూడా బాధపడుతున్నట్లుగా వారు చెప్పారు. పాసివ్ స్మోకర్స్‌గా వారు కూడా యిబ్బందులకు గురి అవుతున్న విషయం తెలియజేస్తున్నాను. వారికి కూడా యిది సహాయకారిగా వుంటుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా అడ్వర్‌టైజ్‌మెంట్స్, పేపర్లల్లో బయట వచ్చే వాటి గురించి చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కేంద్రప్రభుత్వం యాక్చువల్‌గా బిల్ తెచ్చి ప్రొహిబిట్ చేస్తుంది కాబట్టి దేశ వ్యాప్తంగా యూనిఫార్మిటీ వచ్చే అవకాశం వుంది. ఈనాడు దాని గురించి యిబ్బందిపడవలసిన అవసరం లేదు. అదేవిధంగా టివి ఛానల్స్‌కు కూడా వర్తిస్తుందని మనవిచేస్తున్నాను. ఏజ్ గురించి చెప్పారు. అశోక్ గజపతిరాజు గా౦ మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాలవరకు గల ఏజ్ గ్రూప్‌లో స్మోక్ అలవాటు కాకపోతే , తరువాత స్మోకింగ్ వైపు వెళ్లరని చెప్పారు. వారు చెప్పింది వాస్తవం . సాధారణంగా ఇంటర్‌మీడియేట్ పాస్ అయిన తరువాత డిగ్రీలో ఎంటర్ అయినప్పుడు ఫ్రెండ్స్ ద్వారా ఒకరి నుండి ఒకరికి అంటువ్యాధిలాగా అలవాటు అవుతుంది. అందువల్ల వారిలో స్మోకింగ్ అలవాటును తగ్గించడానికి , అవగాహన పెంచడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అప్పల సూర్యనారాయణగారు కొన్ని అంశాలను చెప్పారు. ప్లేస్ ఆఫ్ పబ్లిక్ వర్క్ అన్నప్పుడు ఆఫీసులు, బస్ స్టేషన్స్, స్పోర్ట్స్ స్టేడియా అన్నీ వస్తాయని తెలియజేస్తున్నాను. ఏవయినా ప్లేసెస్‌ను మిస్ అయినట్లయితే మరలా

ఫ్రైస్‌గా నోటీసుపై చేయవచ్చును.  ఆఫీసర్స్ ఆథరైజ్డ్ అని చెప్పారు.  హోటల్స్, రెస్టారెంట్స్‌లో వుండే మేనేజర్స్ కానివ్వండి, ఎవరైనా ఆథరైజ్డ్ పర్సన్స్ దీన్ని యింప్లిమెంట్ చేయవచ్చును.  అదేవిధంగా ఎవిక్షన్‌కు సంబంధించి చెప్పాము.  ఎవరయినా సిగరెట్ త్రాగుతూ బయటకు వెళ్లకపోతే యస్ఐ సహాయం తీసుకోవచ్చు.  ఇక్కడ హోం మినిష్టర్ ఎంటర్ అవుతారని తెలియజేస్తున్నాను. గవర్నమెంట్ ఆఫీసెస్‌లో హెడ్ ఆఫ్‌ది యిన్‌స్టిట్యూషన్, అలాగేప్రైవేట్ యిన్‌స్టిట్యూషన్స్‌లో కూడా హెడ్ ఆఫ్ ది యిన్‌స్టిట్యూషన్‌కు అధికారం వుంటుందని మనవిచేస్తున్నాను.  అదే విధంగా విద్యాసంస్థలలో ప్రిన్సిపాల్ కాని, హెడ్‌మాష్టర్ కాని, టీచర్స్ కాని, బాధ్యతగల వ్యక్తులు దీన్ని యింప్లిమెంట్ చేసే అవకాశం వుందని తెలియజేస్తున్నాను.  దీనికి బుక్స్ కూడా ప్రింట్ చేసి , ఎకవుంట్ పెట్టుకొని  ట్రెజరీకి డిపాజిట్ చేయాలనేది ఆలోచించి, రూల్స్‌లోకి తీసుకురావడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అప్పలసూర్యనారాయణగారు మాట్లాడుతూ, ఈ బిల్ వల్ల అశోక్ గజపతిరాజు గారి ఆరోగ్యం బాగుపడుతుందని అన్నారు. తప్పకుండా అధ్యక్షా.  నేను కూడా కొంతకాలం క్రితం వరకు స్మోకింగ్ చేసేవాడిని.  స్మోకింగ్ మానిన తరువాత నేను ఆరోగ్యంగా వున్నాను.  స్మోకింగ్ వొదిలిపెట్టి 8 సంవత్సరాలు అయింది.  అశోక్ గజపతిరాజుగారు, మంత్రులు, శాసనసభ్యులు కూడా స్మోకింగ్ మానాలని, మానితే బాగుంటుందని శాసనసభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.  సీతారాం గారు మాట్లాడుతూ పొగాకు పండించే రైతుల విషయం చెప్పారు.  గతంలో నేను కేంద్రంలో ఒక మీటింగ్‌కు అటెండ్ అయినాను.  నేను ఆనాడు హెల్త్ మినిష్టర్‌ను అడిగాను. స్మోకింగ్‌తోబాటు జర్దా, గుట్కా కూడా బ్యాన్ చేయవలసిందిగా అడిగాను.  రైతుల విషయం కూడా చూడాలి కదా, మీ ముఖ్యమంత్రితో కూడా మాట్లాడండి అని వఆనాడు ప్రైమ్ మినిష్టర్‌గా వున్న దేవేగౌడ అన్నారు.  ఎగ్రికల్చర్ మినిష్టర్ కూడా వున్నారు.  ఆల్టర్‌నేటివ్ క్రాప్స్‌కు పోవలసిన అవసరం వుంది.  ప్రపంచవ్యాప్తంగా కూడా స్మోకింగ్ చాలావరకు తగ్గింది.  ఈనాడు ఏదేశంలో చూసినా స్మోకర్స్ సంఖ్య తగ్గుతోంది.  అందువల్ల ఆల్టర్‌నేటివ్ క్రాప్స్‌కు పోవలసిన విషయంలో ఎగ్రికల్చర్ మినిష్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.  వెంకటేష్‌గారు చాలా చక్కగా మాట్లాడారు.  స్మోకర్స్‌గా వుండి, నాన్‌స్మోకర్స్‌గా మారిన వారికి  2000 మందికి రు. 700 చొప్పున యిన్సెంటివ్ యిస్తానన్నందుకు అభినందనలు.  కంపెనీల వారు కూడా స్మోకింగ్ మానిన వారికి యిన్సెంటివ్ ప్రకటించినట్లయితే అభినందనీయులు. నిజం చెప్పాలంటే ఈయొక్క స్మోకింగ్ వల్ల అనేక కుటుంబాల వారు వేల, కోట్ల రూపాయలు నష్టపోతున్నారు.  స్మోకింగ్ మానితే అది మిగులుబాటవుతుంది.  స్మోకింగ్ మానవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ.11.40

అదే విధంగా అధ్యక్షా, గౌ.సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వోద్యోగులకు కూడ ఈ నిబంధనలు వర్తించాలని చెప్పారు.  అది సాధ్యం కాదు.  కాని ఈ బిల్లులోని ప్రొవిజన్స్‌ను వారు కూడ ఖచ్చితంగా పాటించవలసిందిగా ఆదేశాలు జారీ చేస్తాం .  ఒకవేళ స్మోకింగ్ వాళ్లు వదిలిస్తే వాళ్ల యొక్క ఎఫిసన్సీ పెరుగుతుంది అనడంలో ఒక డాక్టర్‌గా నాకు ఎటువంటి అనుమానం లేదు. నరసింహరాజుగారు మాట్లాడుతూ ఈ బిల్లును సమర్థించారు.  వారికి నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.  అలాగే పొగాకు రైతుల గురించి కూడ ఆలోచించవలసిందిగా కోరారు.  తప్పకుండా ఆలోచించడం జరుగుతుంది.  రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మోకింగ్‌ను నిషేధించాలన్నారు.  ప్రభుత్వ కార్యాలయాలకు కూడ ఈ బిల్లు వర్తిస్తుంది. ఇందులో ఎవరికీ మినహాయింపు ఉండదు.  అదే విధంగా అసెంబ్లీ ప్రెమిసెస్ గురించి కూడ చెప్పారు.  ఈ విషయంలో గౌరవ స్పీకర్‌గారి ఆదేశానుసారం స్మోకింగ్‌ను ఇక్కడ కూడ బ్యాన్ చేయడం జరుగుతుంది.  మీరు ఆదేశించినట్లయితే తగిన చర్యలు తీసుకొంటాం . స్మోకింగ్ రూమ్ గురించి సభ్యులు చెప్పారు.  కొన్ని దేశాల్లో స్మోక్ చేసే వారి కొరకు హోటల్స్‌ల్లో, రెస్టారెంటుల్లో , ఆఫీసుల్లో ప్రత్యేకంగా స్మోకింగ్ రూమ్స్ ఉంటాయి.   దాని గురించి మనం ఇంకా ఆలోచించలేదు.  అదే విధంగా డెల్లా గాఢ్ ఫ్రే గారు స్ట్రాంగ్‌గా ఈ బిల్లును సపోర్ట్ చేసినందుకు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.  చిన్న పిల్లలు బీడీ తయారుచేయడం గురించి సభ్యులు చెప్పారు.  చిన్న పిల్లలు ఎవరూ కూడ బీడీ ఆకు తయారీలో పని చేయకూడదు.  ఒకవేళ అలా చేస్తూ ఉంటే, అందుకు పాల్పడే సంస్థల మీద తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బాల కార్మికుల సంక్షేమాన్ని ఎడ్యుకేషన్ మినిష్టర్‌గారు చూస్తారు కాబట్టి, ఇటువంటివి జరిగినపుడు వారి దృష్టికి కూడ తీసుకొని వెళ్లడం జరుగుతుంది. నరసింహరాజుగారు మాట్లాడుతూ, ఆథరైజ్డ్ పర్సన్‌గా ఎస్.ఐకు అధికారాలు ఇవ్వడం గురించి అడిగారు.  ఎవరైన స్మోకింగ్ ఆపడం

చేయకపోతే, వారిని ఎవిక్ట్ చేయడం కొరకు ఎస్.ఐ. యొక్క సహకారం తీసుకోవడం జరుగుతుంది. లైసెన్సులు అని అన్నారు. అది సాధ్యం కాదు. 100 మీటర్ల దూరం గురించి సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సిగరెట్లు త్రాగడానికి కనీసం ఆ 100 మీటర్ల దూరం అయినా నడవలేకపోతే ఎట్లా? అలా దూరం పెంచడం వల్ల బద్ధకించి ఒక సిగరెట్ త్రాగడం తగ్గించినా ఆరోగ్యం బాగుపడుతుంది కదా ! పార్థసారథిగారు మాట్లాడుతూ, ఆర్.టి.సి. బస్సుల్లో ప్రక్క ప్యాసెంజర్లు త్రాగవద్దని కోరినా తాగుతున్నారని చెప్పారు. ఆర్.టి.సి. కండక్టర్లుకు, డ్రైవర్లకు ఈ బాధ్యతల్ని అప్పగించడం జరుగుతున్నది. టిక్కెట్ ఇవ్వడమే కాకుండా, బస్సులో ప్రయాణీకులు ఎవరైనా సిగరేట్ త్రాగితే 100 రూ.లు ఫైన్‌ను వసూలు చేయమని కండక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. అల్లు సత్యనారాయణగారు మాట్లాడుతూ, సిగరెట్లును నిషేధించడం వల్ల చాల మంది ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కొంత మంది నష్టపోయినా, ఎక్కువ మందికి ఈ బిల్లు ద్వారా ప్రయోజనం ఉంటుంది కాబట్టి, ఇప్పటివరకు పాన్ షాప్‌లు నడుపుకున్నవారు ఆల్టర్‌నేటివ్ జాబ్స్ వెతుక్కోవలసిన అవసరం ఉంటుంది. అదే విధంగా మంత్రిగా ఉంటూ బిల్లును సపోర్టు చేస్తూ మాట్లాడిన అశోక్‌గజపతిరాజుగారికి నా ప్రత్యేక ధన్యవాదాలు . అదే విధంగా ఇతర సభ్యులు ఇచ్చిన సూచనల్ని అన్నింటిని రూల్స్‌లో పొందుపరచడం జరుగుతుంది. కాబట్టి ఈ బిల్లును మీరందరూ యునానిమస్‌గా పాస్ చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :–అధ్యక్షా, చివరగా నేను మంత్రిగారిని కోరేది––ఆచరణసాధ్యమైన చట్టాన్ని తీసుకొని రమ్మనమని కోరుతున్నాను. 100 మీటర్లు అనే రిస్ట్రిక్షన్ పెడితే, అది ఇబ్బందిగా ఉంటుంది. అలా పెట్టినట్లయితే, వనస్థలిపురం, మారేడుపల్లి, రామంతపూర్‌ల్లో ఎక్కడా ఒక్కషాప్ ఉండదు. దీనివల్ల ఏమవుతుందంటే, తిరిగి మీ అధికారులకే లంచాలు ఇచ్చే అవకాశం కల్పించినట్లవుతుంది తప్ప ఇంకొకటి కాదు. నా దగ్గర మ్యాప్ ఉంది, గ్రాఫిక్స్ ఉన్నాయి. కావాలంటే చూపిస్తాను. కాబట్టి ఆచరణ సాధ్యమైన చట్టాన్ని తీసుకొని రండి. గతంలో కర్ణాటకలోని బెంగళూరులో కూడ ఇటువంటి క్లాజ్‌తోనే ఒక చట్టాన్ని తీసుకొని వచ్చారు. అయితే ఎం.ఎల్.ఏ.లు అంతా చెప్పిన తరువాత తీసేశారు. కాబట్టి తరువాత ఆ క్లాజ్ అవసరం అనుకొంటే మీరు పెట్టుకోవచ్చు. ప్రస్తుతానికి దానిని తీసివేయడం మంచిది. దాంట్లో ఇబ్బంది ఏమిటి?

డా.ఎన్.జనార్ధన్‌రెడ్డి :– అధ్యక్షా, 100 మీటర్ల దూరం అంటే ఇక్కడి నుండి అసెంబ్లీ మేయిన్ గేటు దూరం అంత కూడ ఉండదు. అంత దూరం నడిచి వెళ్లి కొనుక్కోలేరా తాగాలనుకొన్నవారు. ఇటువంటి క్లాజే మనం వైన్‌షాప్స్‌కు పెట్టుకున్నాం . వెళ్లి కొనుక్కోవడం లేదా? అదే చట్టాన్ని ఇక్కడ కూడ తెస్తున్నాం .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– ఈ రోజున హైదరాబాద్‌లో వైన్ షాప్స్, బార్లు, క్యాబరే డ్యాన్సులు, స్కూల్స్ అన్నీ ఒకే బిల్డింగ్‌లో ఉన్నాయి. అటువంటి వాటిని మీరేమి చేయలేకపోతున్నారు. దీనిని ఎక్కడ చేస్తారు?

**MR. DEPUTY SPEAKER:** The question is:

" That the Andhra Pradesh Prohobition of Smoking and Health Protection Bill, 2002 (L.A.Bill No.3 of 2002) be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**<u>CLAUSES 2 TO 19, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:</u>**

**MR. DEPUTY SPEAKER:** The question is:

“ That the Clauses 2 to 19, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 19, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**DR. N. JANARDHAN REDDY:** Deputy Speaker sir, I beg to move:

“ That the Andhra Pradesh Prohibition of Smoking and Health Protection Bill, 2002 (L.A.Bill No. 3 of 2002) be passed. “

**MR. DEPUTY SPEAKER:** Motion moved. The question is:

“ That the Andhra Pradesh Prohibition of Smoking and Health Protection Bill, 2002 (L.A.Bill No. 3 of 2002) be passed. “

(PAUSE)

The motion was carried and the Bill was passed.

## 2. 2002, ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్ధీకరణ)బిల్లు (ఎల్.ఎ.బిల్లు. నెం . 4/2002) (ఆమోదించబడినది)

**DR. N. JANARDHAN REDDY:** Deputy Speaker sir, I beg to move:

“ That the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) Bill 2002 (L.A.Bill No.4 of 2002) be taken into consideration. “

**MR. DEPUTY SPEAKER:** Motion moved. Now, consideration of the Bill.

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో 6 నుండి 7 వేల వరకు ప్రయివేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఉన్నాయి. గతంలో కార్పోరేట్ హాస్పిటల్స్ పని తీరు గురించి పరిశీలించేందుకు ఒక హౌస్ కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ రాష్ట్రంలోని వివిధ కార్పోరేట్ హాస్పిటల్స్‌ను విజిట్ చేసి, వాటి పనితీరును, అదే విధంగా ప్రయివేట్ నర్సింగ్ హోమ్స్‌ను పరిశీలించి కొన్ని రికమెండేషన్స్‌ను ఇవ్వడం జరిగింది. అదే విధంగా కాకర్ల సుబ్బారావు అధ్యక్షతన ప్రయివేట్ మెడికల్ కేర్ ఇనిస్టిట్యూషన్స్ మరియు ఎస్టాబ్లిష్‌మెంట్స్ గురించి , వాటి యొక్క రిజిస్ట్రేషన్స్ మరియు రెగ్యులేషన్స్ గురించి ఏ విధమైన చర్యలు తీసుకోవాలో పరిశీలించేందుకు ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ కూడ కొన్ని రికమెండేషన్స్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడ ఒక డ్రాఫ్ట్ బిల్లును పంపించింది. అదే విధంగా మనం స్టేక్ హోల్డర్స్‌తోనూ, అన్ని అసోసియేషన్స్‌తోనూ , ఎక్స్‌పర్ట్స్‌తోనూ మాట్లాడటం జరిగింది. వీటన్నింటి ఆధారంగా చేసుకొని ఈ బిల్లును రూపొందించి తీసుకొని రావడం జరిగిందని మనవి చేస్తున్నాను.

ఉ.11.50

ఈ యొక్క రాష్ట్రంలో ఈ 6 వేలో, 7 వేలో ఉన్న ప్రైవేటు నర్సింగ్ హోమ్సు నన్నింటినీ ఈ నిబంధనలోకి తీసుకురావాలని, వాటిలో ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి సరైన వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి ఉంచడానికి ట్రాన్స్‌పరెన్సీ తీసుకురావాలని, ఆయా ఆసుపత్రులలో ఏ ఫెసిలిటీస్ ఉన్నాయో, ఏ విధంగా అవి పని చేస్తున్నాయో, వాటికున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఏమిటో, ఎక్విప్‌మెంటు ఏమిటో, క్వాలిఫైడ్ డాక్టర్సు ఉన్నారా లేదా, హైజీన్ ను మెయింటెయిన్ చేసున్నారా, హాస్పిటల్ వేస్టును డిస్పోజ్ సరిగా చేస్తున్నారా, ఏ విధంగా రోగుల వద్ద ఛార్జీలు వసూలు చేస్తున్నారు – వీటన్నింటినీ ఎగ్జిబిట్ చేయడం ద్వారా పేషెంట్సుకి తమకున్న జబ్బుకి ఎంత డబ్బు ఖర్చు అవుతుందనే అవగాహన ఏర్పడుతుంది. ఆ విధంగా ట్రాన్స్‌పరెన్సీ ఉండాలనే ఉద్దేశంతో ఈ హాస్టిటల్ లెజిస్లేషన్ చేయడం జరుగుతోంది.

ఒక అథారిటీని క్రియేట్ చేసి, అక్కడకు వెళ్లి ఆ అథారిటీ వద్ద రిజిస్ట్రేషను చేయించుకోడానికి ఈ బిల్లును రూపొందించడం జరిగింది.

మినిమం స్టాండర్డ్సు హాస్పిటల్సులో ఉంచవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఈనాడు హాస్పిటల్సులో సరైన క్వాలిఫైడ్ డాక్టర్సు లేకుండా ఛేంజెస్ చేస్తూ, పేషంట్సు కొన్ని సందర్భాలలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితిని చూస్తున్నాము. కొన్ని సందర్భాలలో అన్‌క్వాలిఫైడ్ డాక్టర్సును హాస్పిటల్సులో పెట్టి, రకరకాల బోర్డులు పెట్టి, అడ్వర్‌టైజ్‌మెంట్సు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారు. వీటన్నింటినీ రెగ్యులేట్ చేయాల్సిన అవసరం ఉంది. క్వాలిటీ హెల్త్‌కేర్ అవసరం ఉందని ఈనాడు ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడం జరిగింది. ప్రైవేటు హాస్పిటల్సు ఏ అథారిటీ దగ్గరకు వెళ్లి రిజిస్ట్రేషను చేయించుకున్నా 5 సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలి. ఈ అథారిటీలో డాక్టర్సు, ఇతర అధికారులను ఉంచడం జరుగుతుంది. వీరు తరచుగా హాస్పిటల్సును సందర్శించి వారి పనులను రెగ్యులేట్ చేయడం ద్వారా ప్రజలకు సేవలను అందించాలనే ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకురావడం జరుగుతోంది.

ఈ బిల్లులో ఒక అటానమస్ అథారిటీని క్రియేట్ చేసి, ఒక జడ్జిని గాని, గుర్తింపు పొందిన డాక్టరును గాని, అడ్మినిస్ట్రేటరును గాని, రిటైర్డ్ జడ్జిని గాని ఉంచి, వారి ఆధ్వర్యంలో ఈ ప్రైవేటు హాస్పిటల్సును రెగ్యులేట్ చేయాలని ఈ బిల్లు తెస్తున్నాము. ప్రొవిజన్సును వయెలేట్ చేసిన వాళ్లను ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ గాని, మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ గాని సెక్షన్ 11 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ బిల్లు పేద ప్రజలకు ముఖ్యంగా రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే ఉద్దేశించబడింది కాబట్టి దీనిని అందరూ పాస్ చేయాల్సిందిగా ప్రతి ఒక్కరినీ కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సెంటర్‌గా ఈ రోజు దేశం నుంచే కాక విదేశాల నుంచి కూడా ఇక్కడకు వచ్చి ట్రీట్‌మెంటు చౌకగా వస్తుందని, క్వాలిటీ డాక్టర్సు ఉంటారని వస్తున్నారు. అదే సమయంలో మన దగ్గర కూడా చిన్న చిన్న నర్సింగ్ హోమ్సు పుట్టగొడుగుల్లా వస్తున్నాయి. హాస్పిటల్సు అనగానే వాటిమీద విశ్వాసంతో ఆ దవాఖానాలకు వెడుతున్నాము. కాని చాలా చోట్ల బేసిక్ ఎమినిటీస్ ఉండటం లేదు. పెద్ద పెద్ద డాక్టర్సు పేర్లు ఉన్న చోటకు వెడితే అక్కడ ఆ డాక్టరు మాత్రం ఉండడు. బైట బోర్డు మాత్రం ఉంటుంది. లోపల ఎవరో అన్‌క్వాలిఫైడ్ వేరే వెరైటీ డాక్టరు వైద్యం చేస్తూ వుంటాడు. బయట మాత్రం బాగా వారి పేర్లు కనిపిస్తాయి. ఫెసిలిటీస్ ఉన్నట్లు కనిపిస్తాయి.

కొన్ని చోట్ల చెబుతారు, యాక్సిడెంటు అయితే, డబ్బు కట్టక్కరలేదు, మా వద్దకు వస్తే మేమే చూసుకుంటాము, సంతకం పెట్టండి ఇన్సూరెన్సు వారు చూసుకుంటారు అంటున్నారు. కాని సమస్య తర్వాత ప్రారంభమవుతుంది. పేషంట్సు కంటే ఎక్కువ ప్రక్కనున్న అటెండెంట్సుకు వస్తాయి. పేషెంటు బ్రతుకుతాడో బ్రతకడో తర్వాత సంగతి, తర్వాత ప్రక్కనున్న అటెండెంట్సుకు సమస్యలు సృష్టించబడతాయి.

కొన్ని చోట్ల కేవలం డబ్బు లాగడం కోసం వారు చేయకూడని పనులు కూడా చేస్తున్నారు. రోగం ఒకటి వుంటే, మందొకటి ఇవ్వడం, భయపెట్టడం, డబ్బు లాగడం చేస్తున్నారు.

ఒక కేసులో బర్నింగ్ అయిందని, తగలబెట్టారని తీసుకువెడితే 50 పర్సంట్ అయిందని, 70 పర్సంట్ అయిందని చెప్పి, భయపెట్టి, లోపలకు ఎవరినీ అనుమతించకుండా లక్షల రూపాయలు బిల్లు చేస్తున్నారు. వారు ఆస్తులు అమ్ముకున్నా బిల్లు కట్టలేని పరిస్థితులున్నాయి. కొన్ని ప్లేసెస్‌లో ఎగ్జాంపుల్ చెప్పాలంటే, అమీర్‌పేటలో పంజాగుట్ట పోలీస్ స్టేషను పరిధిలో రమ్య అనే అమ్మాయి అక్కడున్న Disni Medi Kid Centre, Children hospital కు పోయినపుడు ఆమెకు కేన్సర్ ఉంటే, కాదని క్షయ ఉందని రెండు మూడు నెలలు ట్రీట్‌మెంటు ఇచ్చి, రూ.30 వేలు, రూ.40వేలు తీసుకుని, ప్రాపర్‌గా ఐడెంటిఫై చేయకపోవడం వల్ల చనిపోయింది. తర్వాత ఆమె తల్లిదండ్రులు ఆ హాస్పిటల్ మీద తప్పుడు డయాగ్నయిజ్ చేశారని,కంప్లయింట్ కూడా ఇవ్వడం జరిగింది. ఆ రకంగా ఈ హాస్పిటల్సు వారు తాము నిర్వహించవలసిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించక ప్రజలనుండి ఆ రకంగా డబ్బు తీసుకోవడం, సంపాదించాలనే ఆలోచన తప్ప వారికి ఇంకొకటి లేదు.

ఈరోజు ఈ హాస్పిటల్సుకు ఒక చట్టం అనేది అవసరమని, అదే రకంగా హాస్పిటల్సులో పనిచేసే వాళ్లకు బయటి వాళ్లు డబ్బు ఇవ్వకుండా బెదిరించే వాళ్లున్నారు. అధికారులు, అనధికారులు పోయి బెదిరించే పరిస్థితి ఉంది చాలా ప్లేసెస్‌లో. దీనికి సమగ్రమైన చట్టం అవసరం. ఆ రకంగా ఈ చట్టాన్ని తీసుకువస్తున్నందుకు హర్షిస్తున్నాను. ఆ రకంగా ఈ హెరాస్‌మెంటును రెండు వైపులా అరికట్టడానికి వీలవుతుంది.

అయితే ఈ బిల్లు మొత్తం చదివేక రెండు మూడు అనుమానాలు వస్తున్నాయి. మంత్రి గారు జనార్ధనరెడ్డి గారు పక్షపాత ధోరణితో ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ బిల్లులో వైద్య చికిత్స అన్నచోట పేజీ 3 లో చూస్తే, మెడికల్ ట్రీట్‌మెంట్ అన్న పదానికి 'Medical treatment means treatment in modern medicine of Allopathic treatment' అన్నారు. అలోపతిక్ అని అంటే మొత్తం బిల్లు దానికి సంబంధించిన పర్వ్యూలో వస్తుంది. మిగిలిన ఇండియన్ మెడిసిన్‌కు సంబంధించి కూడా ఇష్యూస్ కవర్ చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ . 12 . 00

నేను అడగదలచుకున్నాను . వైద్యచికిత్స అంటే కేవలం ఆధునిక అల్లోపతి వైద్యం అని పేర్కొన్నారు . మిగతా బిఏఎంఎస్, బియుఎంఎస్, బిహెచ్ఎంఎస్ గానీ వైద్యం కాదా ? మీ ఉద్దేశ్యం ఏమిటి ? భారతీయ వైద్య విధానాన్ననుసరించి బిఏఎంఎస్, బిహెచ్ఎంఎస్, ఇందులో ఎండి ఉంది, ఎంఎస్ ఉంది . పట్టభద్రులైన వీరు నర్సింగ్‌హోంలు నడపడానికి అర్హులా కాదా, మంత్రిగారు చెప్పాలి . క్వాలిఫైడ్ డాక్టర్లని దీంట్లో చెప్పారు . వారు చెప్పిన ఇండియన్ మెడిసెన్‌లో వీరంతా క్వాలిఫైడ్ డాక్టర్ల క్రిందకు వస్తారా రారా వారు చెప్పాలని కోరుతున్నాను . బిఏఎంఎస్ లోనూ, బియుఎంఎల్ లో కూడా

శస్త్రచికిత్సలో నిపుణులు వున్నారు . ఇఎన్‌టి స్పెషలిస్ట్‌లు ఉన్నారు . గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసినవారు ఉన్నారు . వారు నర్సింగ్ హోంలు నిర్వహించవచ్చా ? లేదా ఈ పరిధిలోకి ఈ క్యాటగరీ వారు వస్తారా రారా ?

( స్పీకర్ మేడమ్అధ్యక్షస్థానంలో ఉన్నారు )

సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మెడిసెన్ సూచించిన సిలబస్‌ను అనుసరించి మనం మన దగ్గర ఉండే కాలేజెస్ ఓపెన్ చేశాము . మనమే డిగ్రీలు ఇస్తున్నాము . ఆ కళాశాలల వారు ఈ పర్వ్యూలోకి రారా ? కాబట్టి మూసివేయాలనే ఆలోచన చేస్తున్నారా ? ఈరోజు ఇండియన్ మెడిసెన్‌కు సంబంధించిన డిగ్రీ పొందినవారి పరిస్థితి ఏమిటి చెప్పాలని మనవిచేస్తున్నాను . ఇండియన్ మెడిసెన్ కౌన్సిల్ జారీచేసిన నోటిఫికేషన్ నా దగ్గర కాపీ ఉంది . అందులో చాలా స్పష్టంగా ఉంది . దీని ఆధారంగా ఇంటిగ్రేటెడ్ పట్టభద్రులు ఈ బిల్‌లోకి వస్తారా రారా మంత్రిగారు తెలియజేయాలి . రాకపోతే సి . సి . ఐ ఎం నోటిఫికేషన్ ఎందుకు ఆమోదించవలసి వచ్చిందో తెలియజేయాలని కోరుతున్నాను . అదే సి సి ఐ ఎం సిలబస్ ప్రకారం కళాశాలల్లో బోధన చేస్తూ అదే కౌన్సిల్ నిర్దేశించిన నోటిఫికేషన్ ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదో ఒకసారి మంత్రిగారు చెప్పాలి . భారతీయ వైద్య విధానం, కేంద్రప్రభుత్వం ఇచ్చిన సి సి ఐ ఎం వంటి ప్రధాన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఈ బిల్ తీసుకోవడంలో ఉద్దేశ్యం ఏమిటి ? తెలియజేయాలని మంత్రిగారిని అడుగుతున్నాను . ఇది మొత్తం చూస్తే మంత్రిగారు ఒక పక్షపాత ధోరణితో కనిపిస్తున్నారు . ఆ రకంగా కాకుండా అల్లోపతితో పాటు, ఇండియన్ మెడిసెన్‌లో వున్న బిఏఎంఎస్, బిహెచ్ఎంఎస్, బియుఎంఎస్ లను ఇన్‌క్లూడ్ చేయాలనీ, అందరికీ అందుబాటులో ఉండేవిధంగా – అల్లోపతి కాస్ట్‌లీ మెడిసెన్, ఇండియన్ మెడిసెన్‌కు సంబంధించి చౌకధరల్లో గ్రామాలలో కూడా అందుబాటులో ఉంటుంది కనుక ఈ క్లాజు మార్పు చేస్తూ, అల్లోపతి ప్లేస్‌లో అన్ని మెడిసెన్స్ రాసి, బిల్ ప్రజెంట్ చేయాలనీ, లేకపోతే క్లాజు మార్చాలనీ మనవిచేస్తూ, ఆ విధంగా కాకపోతే సెలక్ట్ కమిటీకి పంపితే ఇవన్నీ చెక్‌చేసి వేరియేషన్స్ లేకుండా మిగతా మెడిసెన్స్ విషయంలో ఆలోచన చేసి తిరిగిరాయడానికి వీలుంటుంది . మనం చేసేది ఆచరణయోగ్యంగా ఉండాలని మనవిచేస్తూ, ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

డా ఎస్ అరుణ (గుంటూరు–2)ః మేడమ్ స్పీకర్, ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్ బిల్ తీసుకురావడం చాలామంచి మార్పు అని తెలియజేస్తున్నాను . ప్రీవియస్‌గా 30 సంవత్సరాల క్రితం 3 నుండి 5 శాతం వరకు మాత్రమే గవర్నమెంట్ హాస్పిటల్స్ నుండి ప్రైవేటు కేర్ తీసుకునే వారు . ఇప్పుడు 30 నుండి 40 శాతం ప్రజలు ప్రైవేటు కేర్ తీసుకుంటున్నారు . బయటకు వెళ్లి ప్రైవేటు కేర్ తీసుకునే వారి అవసరాలగు తగినట్లుగా ప్రభుత్వం ప్రైవేటు సెక్టారును క్రమబద్ధీకరించడం చాలా ఆరోగ్యకరమైన విషయం . ఇందులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చాలా అవసరం . ఇది ప్రైవేటు హాస్పిటల్స్‌లో సరిగా లేకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురౌతున్నారు . తమిళనాడులో జరిగిన ఒక సంఘటన చూస్తే, 30, 40 మంది సైకియాట్రిక్ పేషెంట్స్‌ను పూర్తి గుడిసెల్లో ఉంచి గొలుసులతో కట్టివేయడం వలన అర్థరాత్రి ఫైర్ యాక్సిడెంట్ అయితే వారంతా చనిపోయిన విషాద పరిస్థితి ఉంది . ప్రైవేటు సెక్టారులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు ముఖ్యం కాబట్టి ఈ యాక్ట్ ద్వారా దానిని డెవలప్ చేయాలి . అదేవిధంగా ఢిల్లీలో ఒక యువకుడు రోడ్ మీద వెళుతుంటే సడన్‌గా అస్థమా ఎటాక్‌రావడంతో ఒక హాస్పిటల్‌కు వెళితే మందులు లేవని చెప్పారు . ఒక హాస్పిటల్‌కు పోతే ఎక్విప్‌మెంట్ లేదని చెప్పారు . మరొక హాస్పిటల్‌కు వెళితే రెస్పిరేటరీ ఎక్విప్‌మెంట్ లేదు . మరొక హాస్పిటల్‌కు వెళ్లేలోపలే చనిపోవడం జరిగింది . ప్రైవేటు నర్సింగ్ హోంలలో ఎక్విప్‌మెంటుకు సంబంధించిన విధానాల దశ, దిశ ఈ బిల్లుద్వారా ఏర్పడుతుంది . ప్రస్తుతం 40 వేల మంది డాక్టర్లు ప్రైవేటు సెక్టారులో పనిచేస్తున్నారు . డిస్పోజల్ ఆఫ్ వేస్ట్‌ను చాలా జాగ్రత్తగా ప్రత్యేకమైన రీతిలో చేయవలసి ఉంటుంది . ఎయిడ్స్‌కు సంబంధించిన వ్యాధికి వాడే మెటీరియల్, హెపటైటిస్ వంటి వాటికి వాడేవి ఒక ప్రత్యేకమైన పద్ధతిలో డిస్పోజ్ చేయవలసి ఉంటుంది . దానిని క్రమబద్ధీకరించడానికి ఈ చట్టం ఎంతో దోహదపడుతుంది . డయాబెటీస్

పేషెంటు కాలు కట్‌చేసి రోడ్‌మీద వేసి, పట్టించుకోకుండా, ఒక పద్ధతి లేకుండా మునిసిపాలిటీ వాళ్లు డిస్పోజ్ చేస్తారనే పద్ధతి నుండి ప్రత్యేకమైన విధానంలో దీనిని ముందుకు తీసుకువెళ్లే విధంగా ఈ చట్టం తేవడం జరిగింది. ఒక హాస్పిటల్లో ఒక చార్జీ మరొక హాస్పిటల్లో మరొక చార్జీ ఉండకుండా, ఈ చట్టం ద్వారా అన్ని హాస్పిటల్స్‌కు ఒక యూనిఫామిటీ తేవడానికి వీలుంటుంది. ఎన్నో సంస్థలు చాలా రాయితీలు కల్పిస్తున్నాయి. దీనితో కొంతమంది పేదప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత కూడా ఉంది కనుక దీనిని మానిటర్ చేసే పరిస్థితి ఈ చట్టం ద్వారా ఏర్పడుతుంది. చాలామంది ప్రజలు అన్‌నెసరీ ఇన్వెస్టిగేషన్ చేయడం, ట్రీట్‌మెంట్‌లో రకరకాలైన ఎక్స్‌పర్ట్స్‌ను పిలవడం, ఎవరిని పిలుస్తున్నారో, ఎందుకు పిలుస్తున్నారో ప్రజలకు తెలియని పరిస్థితి ఉంది. వీటిని క్రమబద్ధీకరించడం ద్వారా ప్రైవేటు సెక్టారులో ప్రజలకు న్యాయమైన రీతిలో ట్రీట్‌మెంట్ పొందే అవకాశం కలుగుతుంది. ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పిన హోమియో, ఆయుర్వేదం, యునాని మందులకు సంబంధించిన క్రమబద్ధీకరణ క్లియర్‌గా ఈ చట్టంలో మెన్షన్ చేయాలి. దీనిని క్లియర్‌గా చెప్పాల్సిన అవసరం ఉంది. 5 సంవత్సరాలకు ఒకసారి రిన్యూవల్ చేసుకోవాలని చెప్పారు. నర్సింగ్‌హోం ఎస్టాబ్లిష్ చేయడానికి 5 సంవత్సరాలు పడుతుంది. కాబట్టి ఈ టైం పెంచేదానికి మంత్రిగారు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఎటువంటి నోటీసు లేకుండా చెకప్‌కు రావచ్చునని చెప్పారు. దీనివలన చాలావరకు నర్సింగ్‌హోంలు హెరాస్‌మెంట్‌కు గురయ్యే అవకాశం ఉంది కాబట్టి దీనిని పునఃపరిశీలించాలని కోరుతున్నాను. చివరగా, కమిటీని వేస్తామని చెప్పడం జరిగింది. ఇందులో గుర్తింపు పొందిన డాక్టర్లు అని చెప్పడం జరిగింది. ప్రైవేటు సెక్టారులో ఉండే డాక్టరయితే ప్రైవేటు నర్సింగ్‌హోంలకు న్యాయం జరిగే అవకాశం ఉందని తెలియజేస్తు, ప్రజలకు మేలు చేకూర్చే చట్టంగా తెలియజేస్తు, సెలవు తీసుకుంటున్నాను.

డా జి ఉమ(తెనాలి) : అధ్యక్షా, గౌరవ వైద్య మంత్రిగారు ప్రవేశపెట్టిన రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ప్రైవేట్ నర్సింగ్‌హోమ్స్ అనే బిల్లును మనస్ఫూర్తిగా సమర్థిస్తూ, ఈ బిల్లులో ఉన్న కొన్ని అంశాలు ఈరోజు ప్రస్తావించుతూ, బిల్డింగ్ విషయం గాని ఎక్విప్‌మెంట్ గానీ డిస్పోజల్ ఆఫ్ వేస్ట్ వంటి అని అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. వీటికి వైద్య రంగమంతా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పేద ప్రజానీకానికి మనం మెరుగైన వైద్య సేవలు అందించాలంటే వీటన్నింటికీ ప్రాధాన్యత ఇస్తూ, వైద్యరంగానికి న్యాయం చేస్తూ, వైద్యవృత్తిని నమ్ముకున్న డాక్టరుగా నేను చెబుతున్నాను.
మ.12.10

ఈనాడు మనం ఏ ఎక్విప్‌మెంట్ అయితే ఈ హాస్పిటల్స్‌లో వుండాలని కోరుకుంటున్నామో, అది ఒక్కొక్క స్పెషాలిటీకి సంబంధించిన ఎక్విప్‌మెంట్ ఒక్కొక్క విధంగా వుంటుంది. ఏ ఎక్విప్‌మెంట్ ఏ విధంగా వుండాలి అనేది మనం ఒక కమిటీ ద్వారా ప్రతి స్పెషాలిటికి కావలసిన ప్రాథమిక ఎక్విప్‌మెంట్ ఏమిటనేది ఒక ఆలోచన చేసి, దాని ద్వారా ఒక నిర్ణయం తీసుకున్న తరువాత ఈ చట్టాన్ని అమలు చేస్తూ ముందుకు వెళితే మనం కొన్ని ఇబ్బందులను ఎదుర్కోకుండా వుంటాము.

అలాగే మనం డిస్పోజల్ ఆఫ్ వేస్ట్ గురించి మాట్లాడుతున్నాము. ఇందాక అరుణ గారు దాని గురించి చెప్పారు. డిస్పోజల్ ఆఫ్ వేస్ట్ మునిసిపాలటీలలో ఏ విధంగా చేస్తున్నామో, అదే విధంగా ఒక అనువైన స్థలాన్ని చూపించి, ఆ తరువాత వైద్యశాలల్లో వున్న ప్రతి డాక్టర్, వారు ఒక ప్రైవేటు ఏరియాను సెలక్ట్ చేసుకుని, అక్కడే డిస్పోజ్ చేస్తే బాగుంటుంది.

అలాగే ఈనాడు కార్పొరేట్ హాస్పిటల్స్ కాని, పెద్ద పెద్ద నర్సింగ్ హోమ్స్ కాని, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలలో 15 % పేద ప్రజానీకానికి సేవ చేయవలసిన బాధ్యత వారి మీద వుంది. అయితే కేవలం వైద్య అధికారులు అక్కడ విజిట్‌కు వచ్చినపుడు రికార్డులలో వారు చూపించే పేర్లే వుంటాయి కాని, పేద ప్రజానీకానికి అందిస్తున్న సేవలు ఏమిటనేది ఆలోచించుకోవాలి.

అలాగే అనేక రకాలైన స్పెషాలిటీస్‌లో వారు చేసే సేవలకు సంబంధించి, మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో వైద్య వృత్తిని కొనసాగించడానికి ఇ.ఎన్.టి., గైనకాలజీ, మెడికల్ వార్డులలో అసిస్టెంట్స్‌గా కొనసాగుతున్నారు. అటువంటి వారి మీద తగు చర్యలు తీసుకుని, మనం స్పెషాలిటీలకు తగిన న్యాయం చేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వ పరంగా వుంది. అలాగే ఈనాడు ఈ బిల్లు ద్వారా పేద ప్రజానీకానికి తగిన న్యాయం చేయడం కోసం కొంత యూనిఫార్మ్ ఛార్జెస్‌ను ఫిక్స్ చేసుకుంటూ మనం ముందుకు వెళుతున్నాము. యూనిఫామ్ ఛార్జెస్‌ను ఫిక్స్ చేసే ముందు ఒక్కొక్క స్పెషాలిటీలో చేసే కొన్ని ఆపరేషన్లకు కొన్ని కాంప్లికేషన్లు వచ్చే ప్రమాదం వుంది కాబట్టి వాటినన్నిటినీ పరిగణనలోకి తీసుకుని, తరువాత ఛార్జెస్ ఫిక్స్ చేస్తే బాగుంటుంది.

ఇందాక ఇంద్రసేనారెడ్డి గారు అన్నారు, అలోపతినే పరిగణనలోకి తీసుకున్నారు, మిగతా వాటిని పరిగణనలోకి తీసుకోలేదని అన్నారు. సర్జికల్ ప్రొసీజర్‌ను ఆయుర్వేదాన్ని నమ్ముకున్న వారు చేయవలసిన అవసరం కాని, ఆ బాధ్యత కాని వారి మీద లేదు. చాలా మంది ఆయుర్వేదిక్ డాక్టర్లు నర్సింగ్ హోమ్‌లను అలోపతిక్ డాక్టర్ల పేరు మీద పెట్టుకోవడం, సర్జరీలు చేయడం జరుగుతోంది. కాన వారికి ఒ.పి. గా చూసే అధికారమే వుంది కాని, సర్జికల్ స్పెషాలిటీలలో వారు ఏమీ చేసే అవకాశం లేదు కాబట్టి ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు మనస్ఫూర్తిగా మంత్రిగారిని నేను అభినందిస్తున్నాను.

డా. డి.శివరాం : మేడమ్ స్పీకర్, చాలా సంతోషం. 1997లో కార్పొరేట్ హాస్పిటల్స్‌ను, నర్సింగ్ హోమ్‌లనూ క్రమబద్ధీకరణ చేయడం కోసం ఒక హౌజ్ కమిటీ వేసి, కూలంకషంగా చర్చించి, కొన్ని ప్రపోజల్స్ ఈ అసెంబ్లీకి సబ్మిట్ చేయడం జరిగింది. దానిని ఒక బేస్‌గా తీసుకున్న తరువాత కాకర్ల సుబ్బారావు గారి కమిటీ, ఈ ప్రభుత్వం అన్నీ ఆలోచించిన తరువాత, ఈ మెడికల్ కేర్ ఇన్ ఎస్టాబ్లిష్డ్ హాస్పిటల్స్ అన్నిటి మీదా ఒక నియంత్రణ తీసుకువచ్చేందు కోసం ఈ యాక్ట్ తీసుకురావడం చాలా మంచిదనే విషయం మీకు తెలియంది కాదు.

ఎన్నో వందల, వేల నర్సింగ్ హోమ్‌లు ఆథరైజ్డ్‌గా కాని, అనాథరైజ్డ్‌గా కాని ఈనాడు రన్ అవుతున్నాయి. హైదరాబాదు సిటీలో రమారమి 600 నర్సింగ్ హోమ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ వున్నాయి. కాని వీటి మీద ఎటువంటి నియంత్రణా లేదు. ఎవరికి కావలసిన విధంగా వారు చేసుకుంటూ పోతున్నారు. వారిలో చాలా మంది డ్యూటీ డాక్టర్లగా వుండే వారిని, పెద్ద పెద్ద అలోపతిక్ నర్సింగ్ హోమ్స్‌లో, సర్జికల్ ప్రొసీజర్స్‌ను చేపట్టే చోట, అన్‌క్వాలిఫైడ్ పీపుల్‌ని, ఆయుర్వేదిక్, హోమియోపతిక్ డాక్టర్లను పెడుతున్నారు. ఈ మధ్యనే మనం పేపర్లలో చూసాము. ఒక హాస్పిటల్‌లో, ఒక పేషెంట్‌కు 'ఎబ్డామిన్' ఓపెన్ చేసి, తరువాత ఏమి చెయ్యాలో తెలియక మళ్లీ కుట్లు వేసి పేషెంట్‌ను తిరిగి పంపించేసారు. ఇటువంటివి మనం ఎన్నో పేపర్లలో చూస్తున్నాము. దానిని కంట్రోల్ చేయడానికి ఈ యాక్ట్‌ను తీసుకొచ్చారు, ఇది చాలా మంచి యాక్ట్.

అయితే దీంట్లో పూర్తి విషయాలలో క్లారిటీ రాలేదు. I am not going into the other details. ఇక్కడ ఇన్‌స్పెక్షన్, రిజిస్ట్రేషన్ అథారిటీ అన్నారు. దానికి సరియైన వివరణ మాత్రం ఇవ్వలేదు. Who is this Registering Authority? ఎందుకంటే నర్సింగ్ హోమ్ అనేది ఒకే రకంగా వుండదు. కార్పొరేట్ హాస్పిటల్స్ ఒక తరహాలో వుంటాయి, తరువాత ఒక తరహా హాస్పిటల్స్ వుంటాయి, పల్లెటూర్లలో 5 బెడెడ్ నర్సింగ్ హోమ్‌లు ఒక రకంగా వుంటాయి. మరి వీటన్నిటికీ ఒకటే పద్ధతి పెడతారా? ఒకే విధమైన రిజిస్ట్రేషన్, ఇన్‌స్పెక్షన్ వుంటాయా? అలాగే, విత్ ఆర్ వితౌట్ నోటీస్ అన్నారు. అంటే దానికి ఒక టైమ్ వుంటుందా? లేకపోతే ఒక అథారిటీని పెడితే, ఆయన తన ఇష్టం వచ్చినట్లుగా ఎప్పుడు పడితే అప్పుడు అర్ధ రాత్రి 11 గంటలకు వెళ్లి చూస్తామని చెబితే, అది అరాచకమవుతుంది.

ఏది ఏమైనా కార్పొరేట్ హాస్పిటల్ స్టేజ్ నుంచి, చిన్న హాస్పిటల్ స్టేజ్ వరకూ రకరకాలైన హాస్పిటల్స్ వున్నాయి. వీటిని ఎట్లా డివైడ్ చేస్తారు, ఎట్లా రిజిస్ట్రేషన్ చేయాలనేది డిసైడ్ చేస్తారు, ఇన్‌స్పెక్షన్ అధారిటీని ఎట్లా చేస్తారు, ఏ లెవెల్‌లో చేస్తారు అనేది, ఆ 3 విషయాల మీదా క్లియర్‌గా చెప్పాలి. తరువాత ఇప్పుడే చెప్పారు, డిస్పోజల్ ఆఫ్ వేస్ట్ గురించి. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లోనే ఈ వేస్ట్ సరిగా డిస్పోజ్ కావడం లేదు. There is an Act called "Disposable of Waste" passed by the Government of India. ఇది డిస్పోజల్ ఆఫ్ వేస్ట్ గురించి పాస్ చేసిన యాక్ట్ వుంది, దానిని మనసులో పెట్టుకుని ఆ పద్ధతిలోనే చేయాలి. Whether it is a Government Hospital or a Private Hospital వీటినన్నిటినీ యూనిట్‌గా చేయాలి. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అడగవద్దు, మేము ప్రైవేటు హాస్పిటల్స్‌లో మాత్రమే అడుగుతాము అనడం న్యాయం కాదు. అన్నిటినీ సమానంగా చూడాలి.

This Act is not going to be applicable to the smaller nursing homes ఇందులో ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్ అని చెప్పారు, అది కరెక్ట్ కాదు. ఈ యాక్ట్ ప్రతి నర్సింగ్ హోమ్‌ను కవర్ చేయాలి. Whether it is run by the Central Government Agency or by a Charitable Agency etc. ఎక్కడకు వెళ్లినా పేషెంట్స్ పేషెంట్సే. వారి లైఫ్‌తో ఆటలాడుతున్నాము. ఈ విషయాన్ని మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలి. మరొక విషయం ఏమిటంటే, 5 ఏళ్లకు మొదటి సారి లైసెన్స్ ఇస్తామని చెబుతున్నారు. The first issue is that license for five years and renewal for further five years అనేది కరెక్ట్ కాదు. ఎందుకంటే, ఈనాడు every year and every time lots of changes are taking place. ఫస్ట్ టైమ్ 5 ఏళ్లు ఇస్తే, సెకండ్ టైమ్ 2 టు 3 ఇయర్స్ అన్నారు. ఈ మాడర్న్ మెడికల్ యుగంలో 2 ఏళ్లు అనేది చాలా లాంగ్ అవుతుంది. దయచేసి This may please be changed to two or three years. దాని గురించి కూడా మంత్రిగారు ఆలోచించాలి.

ముఖ్యంగా ఇక్కడ ఒకటి చెబుతున్నారు. ఫస్ట్ అఫెన్స్‌కు కొంత ఫైన్, సెకండ్ అఫెన్స్‌కు ఎక్కువ ఫైన్ వేస్తామని అన్నారు. We are playing with the lives of the people. మా ఫాదర్ ఒక మాట చెప్పారు. నేను ఎం.బి.బి.ఎస్. పాస్ అయినపుడు నాకు 50 % వచ్చింది అంటే, ఒక పేషెంట్‌కు ట్రీట్‌మెంట్ చేసేటపుడు 50 % మాత్రమే ట్రీట్‌మెంట్ చేస్తానంటే కుదరదు, you must get 100% marks అన్నారు. అందుచేత ఫస్ట్ అఫెన్స్, సెకండ్ అఫెన్స్ అనేది పెట్టకూడదు. You are playing with the lives of the people. అనేది మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

ఆఖరిగా ఒక వర్డ్ 'కన్‌ఫైన్‌మెంట్' అనే పదాన్ని మార్చవలసిన అవసరం వుంది. This is no more a confinement. ఒక ప్రెగ్నెంట్ లేడీని హాస్పిటల్‌కు తీసుకువస్తే, ఆమెను రాయల్‌గా చూడవలసిన అవసరం వుంది. ఈ వర్డ్‌ను మాడిఫై చేసుకోవాలి. This is not a confinement. దయ వుంచి, ఆ వర్డ్‌ను మార్చుకోవాలి. ఒక యూనిఫామ్ రెగ్యులేషన్‌ను తీసుకురావలసిన అవసరం వుంది. దీనిని పూర్తి స్థాయిలో చేయగలిగితే బాగుంటుంది. మన హాస్పిటల్స్‌కు ఆల్ ఇండియా నుంచి వస్తున్నారు. Let us change this word confinement, otherwise it gives some other meaning. అలాగే దీనిని within the reach of common man చేయవలసిన అవసరం వుంది.

మ. 12.20

కార్పోరేటు ఆసుపత్రులు మెషనరీ కొనుగోలు చేసినందుకు, ప్రభుత్వం సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీలో రాయితీలు ఇచ్చింది. వారు 20శాతమో, 40 శాతం వరకో రోగులకు ఉచితముగా వైద్య సేవలందిస్తారని చెప్పారు. ఒక కమిటి వెళ్లి ఈ విషయమై అడిగితే, వారు, మాకు పంపించే అథారిటీ ఎవరని అడిగారు. ""Who will be the referring authority" ఆ అథారిటీని డిఫైన్ చేయాల్సిన అవసరం ఉంది. ఇలా చేసినప్పుడే, వారిని రెగ్యులేట్ చేయవచ్చు. అప్పుడే పేద ప్రజలకు ఉచితముగా ట్రీట్‌మెంట్ లభిస్తుంది. ఇంద్రసేనారెడ్డి గారు చెప్పినట్లు, ఆయుర్వేదం, హోమియోపతి కోర్సులో పాస్ అయిన వారు కూడా సర్జరీ గురించి

కొంత నేర్చుకొని ఉంటారు. వారిని కూడా ఈ ఎస్టాబ్లిష్‌మెంట్ రూల్స్‌లోకి తీసుకువస్తూ, అలోపతితోబాటు మిగతా ఎస్టాబ్లిష్‌మెంట్స్‌ని కూడా చేరిస్తే బాగుంటుందని మంత్రి గార్కి తెలియజేస్తున్నాను. ఈ బిల్‌ని తెచ్చినందుకు మంత్రిగార్ని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

## ప్రకటన

MADAM SPEAKER: I am to announce to the House that working lunch has been arranged to the Members at 1.00 p.m. beside the Committee Room No.1 of New Assembly Buildings. The PRESS is also invited to the lunch.

## 2002, ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు వైద్య సంరక్షణ సంస్థల (రిజిస్ట్రీకరణ మరియు క్రమబద్దీకరణ)బిల్లు (ఎల్.ఎ.బిల్లు. నెం . 4/2002) (కొనసాగింపు)

డా. ఎన్. జనార్ధనరెడ్డి :-అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, బేసిక్ అమెనిటీస్ ఆసుపత్రుల్లో ఉండకపోయినప్పటికీ, ఎక్స్‌పర్ట్ డాక్టర్ల పేర్లతో కూడిన బోర్డులను పెడుతున్నారు. పేషంట్స్ ఆ ఆసుపత్రులకు వెళితే అక్కడ అన్ క్వాలిఫైడ్ డాక్టర్లు ఉండి సరైన వైద్యం అందంచకపోవడం వల్ల ప్రాణ నష్టం జరుగుతోంది. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొనే బిల్‌ని తీసుకురావడం జరిగింది. పేషంట్స్‌కంటే అటెండెంట్స్‌కే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని అన్నారు. వాటిని కూడా దృష్టిలో పెట్టుకొన్నాము. బర్న్ కేసు విషయంలో there should be proper care. ఆసుపత్రుల్లో వార్డులు ప్రాపర్‌గా ఉండాలి. అన్ని ఆసుపత్రుల్లో ఈ కేసులను టేకప్ చేయరు. అన్ని సౌకర్యాలు ఉన్న ఆసుపత్రుల్లోనే వీరికి ట్రీట్‌మెంట్ ఇచ్చే అవకాశాన్ని పొందుపరుస్తున్నాము. స్పెషలిస్టులైన డాక్టర్లతో కన్‌సల్ట్ చేసిన తరువాతే ఈ రూల్స్‌ని ఫ్రేమ్‌చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. రమ్య విషయంలో చెప్పారు. ఈ తప్పులు చేసినప్పుడు ఎవర్ని క్షమించడండం జరగదు. కన్స్యూమర్ కోర్టులు ఉన్నాయి. అక్కడకి వెళ్లి నష్టపరిహారం వారు తీసుకొనే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. హైరాస్‌మెంట్ ఆఫీసర్సుతో ఉందని చెప్పారు. స్టేక్‌హోల్డర్స్ అందర్ని అథారిటీలో మెంబర్స్‌గా ఉంచడం జరుగుతోంది. అప్రాప్రియేట్ అథారిటి అటానమస్ బాడీగా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉంది. దానిని అటానమస్ బాడీగా పెట్టి అందర్ని ఇన్‌వాల్వుచేసి ఈ అథరిటి పర్మిషన్ తీసుకొని, ఇన్స్‌పెక్టింగ్ ఆఫీసర్స్‌ని పంపించడం జరుగుతోద్రి. అథారిటి పర్మిషన్ లేకుండా పోవడం జరగదు. కాబట్టి, ఇంకోదానికి ఆస్కారం ఉండదని చెపుతున్నాను.

నన్ను అలోపతి పక్షపాతిగా చెప్పారు. మంత్రిగా అన్ని శాఖలకు సంబంధించి ఉన్నాను. అన్నిటిని సమానముగా గుర్తించాల్సిన బాధ్యత ఉంది. ఆయుర్వేదం, యునాని, నేచరోపతి కి సంబంధించిన డాక్టర్లు వారి వారి సిస్టమ్‌ని గుర్తించాల్సిన అవసరం ఉంది. ఎవరు ఏ సిస్టమ్‌లో డిగ్రీ తీసుకొంటే వారు దానిని ప్రాక్టీస్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. వీటికి వేరే నిబంధనలు ఉంటాయి. ఈ నిర్సింగ్ హోమ్స్ చాలా తక్కువగా ఉంటాయి. వేళ్ల మీద లెఖ్ఖించవచ్చు. ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసన్ అండ్ హోమియోపతి లో ఆసుపత్రులు ఉన్నాయి. వీటిని సెపరేట్‌గా చూడాల్సి ఉంది. దీనికి బోర్డు ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యములో సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి రెగ్యులేషన్స్ ప్రకా రంగా వారిని రెగ్యులేట్ చేయడం జరుగుతోంది. మనకు సఫీషియంట్ స్టాఫ్ ఉన్నారు. నర్శింగ్ హోమ్స్ కొన్నే ఉన్నాయి. కొంతమంది జి.సి.ఐ.ఎమ్., బి.ఎ.ఎమ్.ఎస్. బి.యు.ఎమ్.ఎస్. యునానీ పేర్లు పెట్టుకొని పెద్ద పెద్ద నర్శింగ్ హోమ్స్‌ని నిర్మించి అనేక రకాలైన సర్జరీస్ చేసి, ట్రీట్‌మెంట్ చేయడం జరుగుతోంది. ఇది మంచిది కాదు. దీనిని దష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఈ బిల్‌ని తీసుకు వచ్చి

అలోపతి ఆసుపత్రులను ఎట్లా కంట్రోల్ చేయాలో మీ సూచనలను తీసుకొని చర్చిస్తాము. తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. డా. అరుణ గారు మాట్లాడుతూ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి, చెన్నైలోని సైక్రియాటిక్ వార్డు లో చాలా మందిని బంధించగా వారు కాలి చినిపోవడం గురించి చెప్పారు. ఇటువంటి సంఘటనలు జరగకూడదు. సుప్రీమ్ కోర్టు ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకొంది. అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు కూడా ఇచ్చింది. ఎక్కడైతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉందో, గవర్నమెంట్ ఆసుపత్రుల్లో కూడా ఆ చర్యలు తీసుకోవడం రాష్ట్రంలో జరుగుతోందని తెలియజేస్తున్నాను. ఏదేని పేషంట్‌కి ఆరోగ్యం సరిగా లేక ఆసుపత్రికి వెళితే సరైన వసతులు ఆ ఆసుపత్రిలో లేకపోతే చనిపోయే అవకాశం ఉంటుంది. ఎక్స్‌పర్ట్స్ విషయంలో, ఇక్విప్‌మెంట్ విషయంలొ, మెడిసిన్స్ లాంటి తదితర విషయాల్లో సమగ్రంగా పరిశీలించిన తరువాత చేస్తాము. డిస్‌పోజల్ ఆఫ్ వేస్ట్ గురించి ఒక చట్టం ఉంది. ఈ బిల్ తీసుకు వచ్చిన తరువాత పూర్తిగా నియంత్రణ లోకి వస్తాయి. చక్కగా ఆసుపత్రుల్లోని వేస్ట్‌ని డిస్‌పోజ్ చేయవచ్చు. వీటిని పర్యవేక్షించే అధికారం కూడా ఉంటుంది. ఎయిడ్స్, హెపటైటిస్ బి లాంటి డిస్‌పోజల్స్‌ని సరిగా చేయలేదని చెప్పారు. హాస్పిటల్ వేస్టేజీ దేనినైనా డిస్పోజ్ చేయాలి దీని విషయంలో ఈ చట్టం అన్ని చర్యలు తీసుకొంటుంది. శివరామ్ గారు పేద ప్రజలకు కార్పోరేట్ ఆసుపత్రులు ఇచ్చే రాయితీల గురించి చెప్పారు. ఈ ఆసుపత్రుల వారు సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ గానీ, ఇంపోర్టు డ్యూటీ గానీ కన్‌సెషన్స్ తీసుకొన్నారు. దీని నిమితం గతంలో ఒక హౌజ్ కమిటి వేయడం జరిగింది. అది సపరేట్ ఇస్యూ. పేద ప్రజలకు వైద్యం ఈ ఆసుపత్రుల్లో అందజేసేందుకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని చెపుతున్నాను. డా. అరుణ గారు మాట్లాడుతూ, 5 సంవత్సరాలు కాకుండా పెంచాలని కోరారు. అది కరక్టు కాదు. మొట్టమొదటి సారిగా 5సంవత్సరాలు ఇస్తున్నాము. శివరామ్ గారు మాట్లాడుతూ, రెండు, మూడు సంవత్సరాలని అన్నారు. ఆసుపత్రుల్లో సరైన వసతులు ఇక్విప్‌మెంట్ ఉన్నప్పుడు, అంటే మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆసుపత్రులను మార్చకపోవడం వల్ల పేషంట్స్ తగ్గుతారు. ఏ ఆసుపత్రినైనా అప్‌డేట్ చేస్తారు. వారు ఇంప్రూవ్ చేసుకొంటారు కాబట్టి 5సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేస్తే సరిపోతుంది. ఇన్స్‌పెక్షన్ విషయానికి వస్తే, అథారిటి, ఆథరైజేషన్ చేసిన వారు ఒక డాక్టరు, మినిమం ఇద్దరు చదువుకొన్న టీమ్ వెళుతుంది. ఆ అథారిటీ ఇచ్చిన ఆదేశానుశారం ఇన్స్‌పెక్షన్స్ జరుగుతున్నాయి. ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన పని లేదని తెలియజేస్తున్నాను. డాక్టర్ ఉమ మాట్లాడుతూ, బిల్డింగ్, ఇక్విప్‌మెంట్, వేస్ట్ డిస్పోజల్ గురించి చెప్పారు. ఈ రూల్స్ ప్రకారంగా, ఏ ఏ స్పెషాలిటీలకు సంబంధించిన డాక్టర్లు ఉన్నారు, వారి దగ్గర ఏ ఏ రకమైన సదుపాయాలు ఉన్నాయి, ఏ ఏ రకమైన డయాగ్నోస్టిక్ ఫెసిలిటీలు ఉన్నాయి, ఎట్లా సర్జరీస్ చేయబడతాయి, ఎంత ఖర్చు అవుతుంది తదితర వివరాలు ఆసుపత్రుల్లో ఒక బోర్డుపై డిస్‌ప్లే చేయాల్సిన అవసరం ఉంది. (కం)

**మ. 12.30**

రూల్స్‌లో పొందుపరచడం జరుగుతోంది . నిపుణుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత వాళ్ల సలహాలు, సూచనలు తీసుకుని ఈ రూల్స్ వర్తింపచేయడం జరుగుతుంది. అదే విధంగా అనువైన స్థలం డిస్పోజల్ చేశారన్నారు. దానిని కూడా పరిశీలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా చూపిస్తున్న ఈ రికార్డు తప్పు రికార్డని వారు అంటున్నారు. అలాంటివి ఏమైనా వుంటే అలాంటి వారి మీద తప్పక చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా అరుణ గారు చెప్పిన ఆయుర్వేదిక్ గాని, నర్సింగ్‌హోమ్స్‌లో వేరే సిస్టమ్‌ను తీసుకున్న వారిని డ్యూటీలో పుంచుతున్నారన్నారు. అది కరెక్టు కాదు. వాళ్లు వేరే ప్రాక్టీసెస్ చేయకూడదు. దానికి సుప్రీం కోర్ట్ రూలింగ్స్ ఉన్నాయి. ఆ విధంగా ఎవరి ప్రొఫెషనును వారు చేయాలి ఏ సిస్టంలో చదువుకున్నారో దానికి వారు రెస్పెక్ట్ ఇచ్చి దానిలో ప్రాక్టీస్ చేయాలి. ఆ విధంగా తప్పు చేసిన వారిని తప్పకుండా కఠినంగా శిక్షించాలి. అందుకు గాను చర్యలు తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా డా. శివరాం గారు మాట్లాడుతూ హైదరాబాదులో 600 హాస్పటల్స్ ఉన్నాయి, వాటికి నియంత్రణ లేదని తెలిపారు. ఈ బిల్ ద్వారా వాటన్నిటినీ నియంత్రణలోకి తెస్తామని కూడా తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈ హాస్పటల్స్‌లోని డ్యూటీ డాక్టర్స్ ఇతర సిస్టం వారు ఉన్నారని వారు చెప్పారు. వారినందరినీ పరిశీలించి ఈ బిల్ పాస్ అయిన తర్వాత నియంత్రించే అధికారం ఉంటుందని తెలియ జేస్తున్నాను. అఫెన్సెస్ గురించి చూసినట్లయితే, ఒకసారికి ఒకసారికి తేడా వుంటుంది. మొదటి సారి తప్పు చేసిన వారికి మొదటి తప్పుగా కొంత శిక్షను వేయాల్సివుంటుంది. రెండవసారి స్ట్రింజెంట్‌గా వుంటుందని తెలియజేస్తున్నాను.

ఈనాడు హైదరాబాద్ మెడికల్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా. ఈ నాడు విదేశాల నుంచి కూడా మన వద్దకు వచ్చి వైద్యం తీసుకుంటున్నారు. మన వద్ద మంచి వైద్యం అందుతున్నది. అటువంటి పరిస్థితులో చక్కటి హాస్పటల్స్ రావాలి. వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలి. సరైన వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి . సరైన వైద్యం ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు నియంత్రించడానికి ఈ అథారటీని ఏర్పాటు చేసుకొని ఈ రాష్ట్రంలో జిల్లాలో ఒక సెంట్రల్ అథారటీ ని పెట్టుకునే అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను. వాటి ద్వారా ఈ నియంత్రణలోనికి తీసుకు రావడానికి అవకాపశం వుంటుంది. దయచేసి గౌరవసభ్యులందరూ యునానిమస్‌గా ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్ర సేనారెడ్డి :- అధ్యక్షా, జనార్ధనరెడ్డి గారు మాట్లాడుతూ సర్జరీ అన్నది మిగతా ఆయుర్వేదిక్ వాటిలోకూడా వుందన్నారు. వాళ్లు ఇచ్చిన సర్క్యులర్‌లో అది స్పష్టంగావుంది. CCIM Circular No.8-5-/96, dt. 30-10-96, "Institutionally qualified practitioners of Indian Systems of Medicine, Ayurveda, Sidda, Unani are eligible to practice in different systems of medicine and modern medicine including surgery, gynaecology." అన్నది స్పష్టంగా ఇచ్చారు. కాబట్టి మీరు దీనిని ఇన్‌క్లూడ్ చేసి వారు హాస్పటల్స్ పెట్టు కుంటున్నారు, నర్సింగ్‌హోమ్స్ పెట్టుకుంటున్నారు. కాబట్టి వారికి ఈ కండిషన్స్ తీసుకు రావడం మంచిదని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. లేకపోతే ఈ కాలేజీలూ, అవి పెట్టుకొనడం ఎందుకు ? ఆ కాలేజీల వారిపై అంత డబ్బు ఖర్చు పెట్టడం ఎందుకు? వాళ్లకు ఉద్యోగాలు ఇస్తున్నారు,గవర్నమెంట్ హాస్పటల్స్ పెడుతున్నారు, ఇవన్నీ ఎందుకు చేస్తున్నట్లు? ఇవన్నీ కూడా మూసి వేయండి. మనకు పనికి రావు అనుకుంటే మూసి వేయాలి. లేదా దానిని యాక్సెప్ట్ చేయండి. ఒకసారి హాస్పటల్స్‌ను ఒప్పుకున్నపుడు వాటికి కొన్ని పరిధులు వుంటాయి. అన్నీ కామన్‌గా వున్నాయి. దానిలో మెడిసెన్ ఆయుర్వేదిక్, యునానీ తీసుకోవాలన్నది ఉంటుంది. కాబట్టి ఆ హాస్పటల్స్ అనేదానికిదీనిని ఇన్‌క్లూడ్ చేయండని మీరు అలోపతీ / మిగతా ఇండియన్ మెడిసిన్ అనే పదం వాడండి. నష్టం ఏమి ఉంటుంది?

మీ చట్టంలో ఇవి కేవలం ప్రైవేటు వారికి వర్తింప బడుతుందని, వారికి ఇది వర్తిస్తుందని, మా గవర్నమెంటువి మాత్రం చాలా మంచి హాస్పటల్స్ అని, మేము సుద్ద పూసలము, ఎక్కడా ఎవరూ చేయనట్లు మా వైద్యం ఉంటుంది అన్నట్లు మీ పద్ధతులు గురించి చెప్పారు. ఎగ్జెంప్షన్ మాత్రం మీరు పెట్టుకున్నారా? ఇది ఎందుకు? ఈ రోజు మీరు చెప్పేది. పేజ్ 19 చూసినట్లైతే ... " this act shall apply to any medical care establishment, established or demostrate or maintained by the Central or State Governments or any local authority or body constituted by the State Government. "... అని రాసి ఉంది. కాబట్టి ఈ క్లాజ్ ఎందుకు? మీకు ఎగ్జెంప్షన్ ఎందుకు? వాళ్లు చేస్తే తప్పు మీరు చేస్తే కాదా? వారు చంప కూడదు. మీరు చంపవచ్చా? వారు తప్పుడు మెడిసెన్స్ ఇవ్వ కూడదు, మీరు ఇవ్వ వచ్చా? అసలు ఈ క్లాజు ఏమిటి? దీనిని ఎందుకు పెట్టారు?

డా . ఎమ్. పెద రత్తయ్య (ప్రత్తిపాడు):- అధ్యక్షా, ఈ రూల్స్ ఈ చట్టంతో బాటు బిల్లులో ఈ రోజు ప్రచారం కూడా చాలా విపరీతంగా ఉంటుంది. ఎందుకంటే మెడికల్ ఎథిక్స్‌లో కొన్ని రూల్స్ ఉంటాయి. నేమ్ బోర్డ్ అన్నది ఇన్ని అడుగులు, ఇంత పొడవు, ఇంత వెడల్పు ఉండాలని ఉంటుంది. దాని కన్నా ఎక్కువ పెట్టడానికి వీలు లేదు. దానిని వదలి

పెట్టి ఈ రోజు కొందరు సినిమా హాల్స్‌లో , టీవిలలో ప్రచారం కోసం అడ్వర్టైజ్ చేయిస్తున్నారు. అలాగే గోడల మీద రాయించుకుంటున్నారు. ఇవన్నీ రీజనబుల్ అవునా కాదా అన్న దానిని ఆలోచించాలి. ప్రచారం ఒక వ్యాపార సంస్థ లాగా అయిపోయింది. మెడికల్ మొరాలిటీ అన్నది లేకుండా పోతున్నది. కనుక దానిని కూడా కొంత రిస్ట్రిక్ట్ చేయాలి. మెడికల్ ఎథిక్స్‌కు కన్సర్న్ అయితే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియ జేస్తున్నాను.

డా. ఎన్ జనార్ధన రెడ్డి :- అధ్యక్షా, ఇంద్రసేనా రెడ్డి గారు అడుగుతున్నారు. గవర్నమెంట్ హాస్పటల్స్ ఎక్కడ మెటర్నిటీ ఉంటే అక్కడ ఓన్లీ మెటర్నిటీ గైనిక్ కేసులు మాత్రమే చూస్తున్నాము. ఇ ఎన్ టి అయితే అదే చూడటం జరుగుతున్నది. ఈ బిల్లు మన గవర్నమెంట్ హాస్పటల్స్ కొరకు కాదు. మన గవర్నమెంట్ హాస్పటల్స్‌లో మనం అన్ని ఫెసిలిటీస్ యిస్తున్నాము. ప్రైవేటు హాస్పటల్స్ రెగ్యులరైజేషన్ కొరకు ఈ బిల్లు చేయడం జరిగింది. గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్స్ కొరకు కాదు. ఎక్కడయినా గవర్నమెంటు హాస్పటల్‌లోఅవకతవకలు జరిగినట్లుగా వుంటే వాటిని గురించి చర్చించే అధికారం అవకాశం వుంది. ఇది గవర్నమెంట్ సూపర్‌విజన్ లో ఉంది. గవర్నమెంట్ హాస్పటల్స్‌లో చాలా చక్కటి వైద్యం ఇవ్వబడుతున్నది. ఉస్మానియా, నిలోఫర్, గాంధీ హాస్పటల్స్ అన్నిటిలోనూ చక్కటి వైద్యం దొరుకుతున్నదనీ, అన్ని సదుపాయాలూ ఉన్నాయనీ తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఏ ఏరియాకు సంబంధించిన హాస్పటల్‌కు ఆ ప్రాంతపు గౌరవ సభ్యులు అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటున్నారు. కనుక ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఉంటే అక్కడ చర్యలు తీసుకునే అధికారం ఉంది. మీరు అక్కడ ఏ డాక్టరు పొరపాటు చేసినా గుర్తించి నట్లయితే మనం చర్యలు తీసుకుందాము. అందులో ఇటువంటి పొరపాట్లకు , ఈ బిల్లుకు సంబంధం లేదని తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఇండియన్ సిస్టం అఫ్ మెడిసెన్‌లో ఈనాడు ప్రైవేటులో కొన్ని హాస్పటల్స్ ఉన్నాయి. ఇండియన్ సిస్టం లో కూడా పెద్దపెద్ద హాస్పటల్స్ పెట్టి అలోపతి ప్రాక్టీసెస్ చేస్తూ, అలోపతీలో ఉన్నటువంటి వసతులనుఅక్కడా క్రియేట్ చేస్తున్నారు. అది సరైన విధానం కాదు. దానికి సంబంధించి నేను మీతో మాట్లాడుతాను. ది సిస్టం ఆఫ్ మెడిసిన్ ఏదైతే ఉంటుందో వాటికి వేరే ఒక బోర్డు ఏర్పాటు చేసుకుని దాని ద్వారా నియంత్రించడం చేద్దామని తెలియజేస్తున్నాను.

అదే విధంగా పెదరత్తయ్య గారు చెప్పారు. మెడికల్ ఎథిక్స్ గురించి. నిజమే మెడికల్ ఎథిక్స్ ప్రకారం ఎవరూ కూడా ఒక పత్రికాప్రకటన ఇవ్వ కూడదు. సినిమాలలోస్లైడ్స్ వేయకూడదు. అది వాళ్ల ధర్మానికి వదలి పెడదాము. ఎవరైనా ఎథిక్స్ పాటించవలసినబాధ్యత డాక్టర్లకు ఉందని మనవి చేస్తున్నాను.

MADAM SPEAKER : Now, the question is :

" That the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation) Bill, 2002 ", be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was Considered.

MADAM SPEAKER : Now, I will put the clauses to vote. There are no amendments to Clauses-2 to 6 and they are before the House.

Now, the question is :

" That Clauses-2 to 6 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2 to 6 were added to the Bill.

MADAM SPEAKER : For Clause-7 there is one Official Amendment and it it before the House.

SRI N. JANARDHANA REDDY : Madam Speaker, with your permission, I beg to move :

That after Clause-7 (3) (iv), add the following :

" any other matter which may be prescribed by the rules "

MADAM SPEAKER : Motion moved.
Now, the question is :

That after Clause-7 (3) (iv), add the following :

" any other matter which may be prescribed by the rules "

(pause)

The motion was adopted and Clause-7 (3) (iv) as amended was added to the Bill.

MADAM SPEAKER : There are no amendments to Clauses-8 to 19 and they are before the House. Now, the question is :

" That Clauses-8 to 19 do stand part of the Bill"

(Pause)

The motin was adopted and Clauses-8 to 19 were added to the Bill.

MADAM SPEAKER : There are no amendments to Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" That Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI N. JANARDHANA REDDY : Madam Speaker, with your kind permission, I beg to move :

" That the Andhra Pradesh Private Medical Care Establishments (Registration and Regulation ) Bill, 2002. ", be Passed.

MADAM SPEAKER : Motion moved.
Now, the question is :

" That the Andhra Pradesh Private Medical Care Establishments ( Registration and Regulation) Bill, 2002 ", be passed.

(Pause)

The motion was adopted and the Bill was Passed.

## 3. 2002, ఆంధ్రప్రదేశ్ వివాహముల నిర్బంధ రిజిస్ట్రీకరణ బిల్లు (ఎల్.ఎ.బిల్లు. నెం . 5/2002)

SMT. S. SARASWATHI : Madam Speaker, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Compulsory Registration of Marriages Bill, 2002", be taken into Consideration.

MADAM SPEAKER : Motion moved

Now, I would request the Minister to explain the salient features of the Bill.

మ.12.40

శ్రీమతి ఎస్.సరస్వతి:అధ్యక్షా, భారతదేశ సంస్కృతి సంప్రదాయల ప్రకారం వివాహమనేది చాలా పవిత్రమైనది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉన్నప్పుడు భార్యాభర్తలు విషయంలో ఎలాంటి మనస్పర్దలు వచ్చిన కూడా వాటిని కుటుంబ పెద్దలే పరిష్కారం చేస్తూ సంసారం సాఫీగా సాగి ఉండేది. ఈ నాడు జరిగినట్లుగా రుజువులు చేసుకోవడం అనేది కొంతవరకు క్లిష్టమైనటువంటి

పరిస్థితి ఏర్పడింది. వివాహం జరిగినట్లు తిరుగులేని సాక్ష్యం తీసుకొనిరావడం ఇంకా కష్టంగా వుంది. అందువల్ల సమాజంలో ఈ నాడు మహిళలు అనేక మోసాలకు అన్యాయాలకు గురి అవుతున్నారు. చాలా కేసుల విషయంలో నిజంగా వివాహం జరిగినా నూటికి 90 కేసులో జరిగిన వివాహాన్ని రుజువు చేసుకోకేకపోవడం వల్ల స్త్రీలు ఘోరంగా అన్యాయం పాలుఅవుతున్నారు.
నిజానికి స్త్రీ, పురుషులు భార్యాభర్తలుగా జీవిస్తున్నప్పటికి వివాహం రుజువు చేసుకోలేకపోతే కోర్టులలో వారు న్యాయం సంపాదించుకోలేకపోవడం అనేది జరుగుతున్నది. ఇందువల్ల స్త్రీలు నష్టాలపాలు అవడం జరుగుతున్నది. ఈనాడు అభ్యుదయభావాలతో మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి కృషిచేశారు. ఈ బిల్లు ప్రకారం సాంప్రదాయ పద్ధతుల ప్రకారం జరుపుకొనే వివాహాలు అన్నీ చట్ట పరిధిలోకి వస్తాయని తెలియచేస్తున్నాను. ముఖ్యంగా రాష్ట్రంలోని కార్పొరేషన్సులో , మున్సిపాలిటిస్‌లలో, పంచాయితీలలో వివాహ అధికారులు ఉంటారు. జిల్లా స్థాయిలో జిల్లా రిజిస్ట్రారును నియమించడం జరుగుతుంది. ఆల్‌రెడీ మ్యారేజ్ అయిన వారికి ఈ చట్టం వర్తించదని తెలియచేస్తున్నాను. అంతేకాకుండా వివాహం అయిన తరువాత 30 రోజుల లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన అవసరం వుంది. 30 రోజుల తరువాత వంద రూపాయలు జరిమాన విధించడం జరుగుతుంది. వంద రూపాయలు ఫీజ్ పే చేస్తే రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన అవసరం వుంటుంది. వివాహచట్టంలో వధూవరులు ఇద్దరి తరుపున ఇద్దరు సాక్షులు సంతకాలు చేయవలసి వుంటుంది. తప్పుడు సమాచారంతో రిజిష్టర్ చేసుకొన్నట్లయితే వారికి ఒక సంవత్సరం జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తమరి ద్వారా తెలియచేస్తున్నాను. అధికారుల విషయంలో ఎలాంటి ఉపేక్ష చేసినట్లయితే వారికి మూడు నెలలు జైలు శిక్ష ఉంటుందని తెలియచేస్తున్నాను. అంతేకాకుండా వివాహ రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఫీజ్ ఉండదు. ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని మీ ద్వారా తెలియచేస్తున్నాను. మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను, అన్యాయాలను అరికట్టడానికి ఉపయోగపడుతుంది. బహుభార్యాత్వాన్ని కూడా ఈ చట్టం ఉపయోగంలోనికి వస్తే నిరోధించడానికి ఉపయోగకరంగా ఉంటుందని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో మొన్న చాలామంది బాల్య వివాహాలను చేయడం జరిగింది. అలాంటి బాల్య వివాహాలు నిరోధించడానికి కూడా చట్టం ఉపయోగపడుతుంది. విదేశాలకు వెళ్లినప్పుడు కూడా కంపల్‌సరిగా మ్యారేజి రిజిస్ట్రేషన్ సర్టిఫికెటు అడగడం జరుగుతోంది. ఈ రకంగా ఎన్నో ఉపయోగాలు ఉన్నటువంటి ఈ బిల్లును సభలో మీ ఆమోదం కోసం మీ ముందుకు తీసుకురావడం జరిగింది. గౌరవ సభ్యులు అందరు కూడా ఈ బిల్లు ను ఆమోదించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి బి.శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా,కంపల్‌సరీ మ్యారేజి రిజిస్ట్రేషన్ బిల్లును ప్రభుత్వం ప్రవేశ పెట్టినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. భారతదేశం సాంప్రదాయాలకు,సంస్కృతికి పెట్టినపేరు. మన రాష్ట్రంలో కూడా వివిధ కులాలకు, మతాలకు ,ఆచారాలు ఉన్నా ఇప్పటివరకు కేవలం 10 శాతం కూడా మ్యారెజెస్ రిజిస్ట్రేషన్సు కావడం లేదు. హిందూ వివాహంలో చట్టబద్రత ఉన్నప్పటికి కూడా లీగల్‌గా ఎవిడెన్సు వచ్చినప్పుడు మాత్రం మహిళలు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. వారికి రిజిస్ట్రేషన్ అనేది చాలా ఉపయోగపడుతుంది. ఈ బిల్లు ద్వారా బాల్య వివాహాలను అరికట్టవచ్చు. మనం 18 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే వివాహాలు చేయాలని అనుకొంటున్నాము. దానిని ఈ రిజిస్ట్రేషన్ ద్వారా ఖచ్చితంగా అమలుపర్చే అవకాశం కూడా ఉంటుంది. ముఖ్యంగా గ్రామాలలో బాల్య వివాహాలు అనేది చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. బాల్య వివాహాలు అన్నీటిని కూడా కంపల్‌సరిగా రిజిస్ట్రేషన్ ఆఫ్ మ్యారేజెస్ ద్వారా అరికట్టవచ్చునని మీ ద్వారా తెలియచేస్తున్నాను. బహువివాహాల వల్ల మహిళలు చాలాఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. మోసపోతున్నారు. ముఖ్యంగా ముస్లిమ్ మహిళలు ఎన్నో రకాలుగా చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. సమాజంలో ఉన్నటువంటి మహిళలకు అన్నివిధాల అన్నీటికి ఈ చట్టం చాలా ఉపయోగపడుతుంది. ఈ బిల్లు వల్ల వారికి కల్గిన సంతానానికి కూడా క సెక్యూరిటి ఏర్పడుతుంది. సమాజంలో భార్య చనిపోయినప్పుడు రెండవ వివాహం చేసుకున్న వాళ్లకి, లేదా విడాకులు తీసుకొని రెండవ వివాహం చేసుకొన్న వాళ్లకి , ఆ పిల్లలలో వచ్చినటువంటి అబద్రతాభావం రిజిస్ట్రేషన్‌వల్ల వారి సమస్యలు కూడా సాల్వు అయ్యే అవకాశం కూడా వుంది. ఈ రోజు ఎన్నో ప్రభుత్వాలు మహిళల కోసం చాలా చట్టాలు చేస్తునే

ఉన్నాయి. కాని ఇంప్లిమెంటేషన్ మాత్రం ఆశించిన స్థాయిలో జరగడం లేదని మీద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఆ రోజున ఎన్.టి. రామారావుగారు, మహిళలకు ఆస్థిలో సమాన హక్కు కల్పించారు, వరకట్న నిషేధం, చాలా హక్కులు మహిళలకు ఉన్నప్పటికి కూడా ఆశించిన స్థాయిలో అవి మహిళలకు ఉపయోగపడలేకపోతున్నాయి కాబట్టి మీరు ప్రవేశపెట్టిన బిల్లును పూర్తి స్థాయిలో ఇంప్లిమెంటు అయ్యే విధంగా చూడవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మరొకసారి ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని మనస్పూర్తిగా అభినందిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మ.12.50

శ్రీ ఎమ్. ధర్మారావు: అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన Compulsory Registration of Marriages Act, 2002కు నేను సంపూర్ణంగా, మనస్పూర్తిగా ఆమెదంతెలియచేస్తున్నాను. భారతదేశంలో ఉన్నటువంటి అనేక కులాలు, మతాలకు అతీతంగా మొట్టమొదటిసారి మన రాష్ట్రంలో ఈ బిల్లు ప్రవేశపెట్టినందుకు నేను మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఆచారవ్యవహారాలు ఎలా ఉన్నప్పటికి కులపరంగా అనేక కట్టుబాట్లు ఉన్న మన సమాజంలో అనేకమైన సత్సంప్రదాయాల ఆధారంగా ఎవరికి తోచిన రీతిలో వారు పెళ్లిళ్లు జరుపుతున్నారు. కుగ్రామాల్లో జరుగుతున్న జనన మరణాలను నమోదుచేసుకునే వ్యవస్థ ఈనాటివరకు లేదు. ఈ వ్యవస్థను క్రమబద్ధీకరించటానికి స్థానికసంస్థలకు అధికారం ఇచ్చినప్పటికీ, స్థానికసంస్థలో నమోదుచేసుకోవటానికి అవకాశం ఉన్నప్పటికీ ఈనాటివరకు అది సక్రమంగా జరగటంలేదు. స్వాతంత్ర్యం వచ్చి 55 సంవత్సరాలు అయినప్పటికీ గ్రామాల్లో ఎంతమంది జన్మించారు, ఎంతమంది చనిపోయారంటే దానికి ఏరకమైన ఆధారాలు లేని పరిస్థితులు మనం చూస్తున్నాము. ఆలస్యమైనప్పటికీ ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకునిరావటం చాలా హర్షించదగ్గ విషయం. అనేక మతాలు, ప్రాంతాలు, ఆచారవ్యవహారాలు కలిగిన మనవంటి రాష్ట్రంలో వివాహ శుభకార్యాలు జరుగుతుంటాయి. బహుభార్యత్వం అనేది మన రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో అనేక రీతుల్లో జరుగుతోంది. మహిళలు మోసపోకుండా అనాదిగా వస్తున్న ఆచారవ్యవహారాలకు మనం కొంత ఆమోదం తెలియచేసి దానిని క్రమబద్ధీకరించటంలో ఈ చట్టాన్ని తీసుకురావటం చాలా హర్షించదగ్గ విషయం.

ఈ బిల్లులో రెండు విషయాలను మంత్రిగారికి మీద్వారా తెలియచేస్తున్నాను. ఈరోజుల్లో వయసు నమోదుచేయకుండా మైనర్ బాలికల వివాహాలు జరుగుతున్నాయి. ఈ చట్టాల్లో వయసు గుర్తించే వ్యవస్థను ఏర్పాటుచేయాలి. దానిని మీరు ఏవిధంగా ఏర్పాటుచేస్తారు? నమోదుచేయించుకోకుండా ఒకరు, ఇద్దరు, ముగ్గురు భార్యలను చేసుకుని అనేకమంది ఇతర దేశాలకు పారిపోతున్నారు. అక్కడ డెస్టిట్యూట్స్‌గా ఉంటున్నారు. ఈ విధానం నిరోధించే పద్ధతి ఈ బిల్లులో చేర్చటానికి అవకాశం ఉందా? గిరిజన ప్రాంతాల్లోవారు 200, 300 కిలోమీటర్ల దూరంనుండి జిల్లా హెడ్‌క్వార్టర్‌కు వచ్చి వారు చేసుకున్న సాంప్రదాయబద్ద వివాహాలను 30 రోజుల లోపల రిజిష్టర్ చేయించుకోలేరు. 30 రోజులు దాటితే వంద రూపాయలు ఫైన్, సంవత్సరం దాటితే శిక్షార్హులని చెబుతున్నారు. మీరు తీసుకున్న ఈ నిర్ణయం ఏరకంగా గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులో ఉంటుంది? గ్రామకార్యదర్శి వ్యవస్థ ఈనాడు వచ్చింది. ఈ కార్యక్రమాలు వారికి అప్పచెబుతారా? దీనిని డీసెంట్రలైజ్ చేస్తేనే న్యాయం జరుగుతుంది. జిల్లా కేంద్రానికి వచ్చి జిల్లా కేంద్ర అధికారివద్ద నమోదు చేయించుకోవాలంటే కష్టమౌతుంది. అది వాస్తవ విరుద్దంగా ఉంటుంది కాబట్టి తప్పనిసరిగా గ్రామ కార్యదర్శికి ఈ అధికారం డెలిగేట్ చేస్తే మీరు తెచ్చిన ఈ బిల్లుకు సార్థకత లభిస్తుంది. ఆ కార్యక్రమం చేపట్టాలని కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీమతి కె. పుష్పలీల(ఇబ్రహీంపట్నం): మహిళా శిశు సంక్షేమశాఖామంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ వివాహాల నిర్బంధ రిజిష్ట్రీకరణ బిల్లును నేను మనస్పూర్తిగా ఆమోదిస్తున్నాను. భారతదేశం సాంప్రదాయాలకు, కట్టుబాట్లకు, ఆచారాలకు నెలవు. అందులో స్త్రీకి ఉన్న ప్రాముఖ్యత మనందరకు తెలుసు. ఎక్కడైతే స్త్రీకి రక్షణ ఉంటుం దో, ఎక్కడైతే స్త్రీ సుఖసంతోషాలతో ఉంటుందో ఆ రాష్ట్రంగాని, దేశంగాని బాగుంటుంది. భారతదేశంలో ఆడవారికి వివాహ సంబంధాలు చూడటంవద్దనుండి పెళ్లిళ్లవరకు ఆచారవ్యవహారాలకు అనుగుణంగా నిర్వహించటం జరుగుతోంది. ఆడవారికి ఈ బిల్లు మహోపకారం చేస్తుంది. పెళ్లి

జరిగిన అడవారికి మెడలో మంగళసూత్రం ఉంటుంది. మగవారికి అదేమి ఉండదు. ఒక ఉంగరం మాత్రం పెడతారు. దానిని కావాలంటే మార్చుకుని మరేదైనా చేయించుకోవచ్చు. ఇటువంటి కష్టాలకు కారణం సమాజంలోని పితృస్వామిక వ్యవస్థ. ఇందువలననే మగవారికి చాలా ఇగో ఉంటుంది. ఆడవారు కూడా చాలామంది ఏమి చేస్తాములే, నాకు శిక్షపడిందని ఊరుకునే సంఘటనలు సర్వసాధారణంగా చూస్తూ ఉంటాము. కట్టుబాట్లు, సాంప్రదాయాలకు తలొగ్గిన మనం మగవారిని ఎదిరిస్తే ఆడవారిని వేరే దృష్టితో చూసిన సంఘటనలు కూడా ఉన్నాయి. పెళ్లి అయిన మగవారికి కూడా ఏదైనా లైసెన్స్ వంటిది ఉండాలని ఆడవారము మేము చాలా సందర్భాల్లో అనుకున్నాము. ఈనాడు ఈ బిల్లు ప్రవేశపెట్టటంద్వారా మగవారు వారి పేరు నమోదుచేసుకోవటం ద్వారా రిజిస్ట్రేషన్‌కు అవకాశం కలుగుతుంది. బహుభార్యత్వం వాంఛించేవారికి ఇదొక పాశం మాదిరిగా ఉంటుంది. పెళ్లిళ్లలో పెద్దల సంతకాలు లేకపోవటంవల్ల పలుమార్లు పెళ్లి ఫోటోల కోసం, శుభలేఖల, సాక్షుల కోసం వెదకాల్సి వస్తోంది. ఈ బిల్లు ఆచరణలోకి వస్తే వివాహాలను రిజిస్టర్ చేయటంవల్ల తప్పనిసరిగా సాక్షుల సంతకం చేయటం, అతిక్రమించినవారిపై అపరాధంపెట్టి శిక్షించటానికి అవకాశం కలుగుతుంది. మహిళలు ఈనాడు ఒకరకమైన మానసిక వేదనను అనుభవిస్తున్నారు. భర్తచేసే ఆగడాలను అరికట్టటంలో వారికి సరైన న్యాయం జరగటంలేదు. ఈ చట్టంద్వారా సాక్ష్యం ఇవ్వటమేకాకుండా, ఆడవారిని ఆదుకోవటానికి కూడా అవకాశం ఉన్నది. ఇటువంటి బిల్లును ప్రవేశపెట్టినందుకు మనస్ఫూర్తిగా మంత్రిగారిని అభినందిస్తున్నాను. భారతదేశంలో ఆడపిల్లల అవస్థలు చాలా ఉన్నాయి. బాల్య వివాహాలు చాలా జరుగుతున్నాయి. పెద్దవారు ఆడపిల్ల పుట్టిందంటే తొందరగా పెళ్లి చేయాలని నిన్నటి, మొన్నటివరకు అనుకున్నారు. 18 సంవత్సరాలు దాటినవారికే పెళ్లిళ్లు చేయటంగురించి ఇప్పుడు ఆడపిల్లల తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు.

వరకట్నం నిషేధించాలని ప్రభుత్వం చెప్పింది. సమాజంలో మార్పు రానంతకాలం చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ ప్రయోజనంలేదు. చట్టం అనేది ఒక బెత్తంలాంటది. దానిని అవసరమైనప్పుడే ఉపయోగించుకోవాలి. ఈ చట్టాన్ని మంత్రిగారు చొరవతీసుకుని ప్రవేశపెట్టటంవల్ల మహిళలందరూ ఈ రోజు చాలా హర్షాన్ని వ్యక్తంచేస్తున్నారు. మహిళాలోకం ఈరోజు అన్ని రంగాల్లో ముందుకుపోతున్నది. వారికి సముచిత స్థానం కల్పించాలి. మహిళలకు గౌరవం ఇస్తున్నామంటూ వారిని అగౌరవ పరచిన దాఖలాలు ఉన్నాయి. చట్టం మహిళలకు ఒక రక్షణ కవచంగా ఉంటుంది. భారతదేశంలో ఎన్నో చట్టాలు చట్టసభల్లో ప్రవేశపెడుతున్నారు. నిన్న బిల్ పాసింగ్ కొరకు పార్లమెంట్ సంయుక్త సమావేశం జరిపిన విషయం కూడా చూశాము. సంయుక్త సమావేశంలో మహిళా బిల్లును ప్రవేశపెట్టటంలో ఎందుకు వెనుకాడుతున్నారో మాకు అర్థంకావటంలేదు. తప్పనిసరిగా మహిళా బిల్లును ఆమోదించేందుకు కృషిచేయాలి. ఈ బిల్లు త్వరలో రావాలని కోరుకుంటున్నాను. మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు సంపూర్ణ ఆమోదం తెలియచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.
మ.1.00

శ్రీ కొండబాల కోటేశ్వర రావు: అధ్యక్షా, ఈ రోజు మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తూ ఈనాడు మహిళల్లో వున్నటువంటి అవకాశాలను, అర్హతలను వెలికితీసి వాటిని పూర్తిగా మెరుగుపరచడానికి మరియు వారికి కావలసిన రక్షణ కూడా కల్పించడానికి ఈ బిల్లు ఎంతగానో దోహదపడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆ దిశలో ఈ బిల్లు ఉపయోగపడుతుందని నేను పూర్తిగా విశ్వసిస్తున్నాను. ఈ బిల్లును తీసుకురావడంలో తమ వంతు కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్ వారికి మరియు వారి ప్రతిపాదన మేరకు ఈ బిల్లును తీసుకు వస్తున్న ప్రభుత్వానికి నేను అభినందనలు తెలియజేస్తున్నాను. మన దేశం కాని మన రాష్ట్రం కాని భిన్న జాతుల, భిన్న మతాల భిన్న కులాలతో కూడుకున్నప్పటికి వివాహ వ్యవస్థకు సంబంధించి ఆయా సాంప్రదాయాలకు, ఆచారవ్యవహారాలకు అనుగుణంగా నడుచుకునే వెసులుబాటు ఉండడం వల్ల ఆయా సాంప్రదాయల ప్రకారం వివాహాలు జరిగినప్పటికీ వాటిని తప్పకుండా రిజిస్టర్ చేసుకోవడం కోసం ఈ చట్టాన్ని తీసుకురావడం, అలా రిజిస్టర్ చేసుకోడానికి కూడా అన్ని విధాలా వెసులుబాటు కల్పించడం తోపాటు మార్గాలను సరళీకృతం చేయడం ఈ బిల్లులో కల్పించడం మనం చూస్తున్నాము. ఈవిధంగా రిజస్టర్ చేయడమనేది ముఖ్యంగా

to arrest bigamy అనేది ప్రధానమైన కారణంగా మనం గమనించవచ్చు. ముఖ్యంగా మనం చట్టాలను చేయడంతో పాటు చేసిన చట్టాలకు విస్తృతమైన ప్రచారం కల్పించడం, తద్వారా మారు మూల ప్రాంతాలలోని ప్రజలను కూడా చైతన్యవంతులను చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ముఖ్యంగా మనకు గతంలో బాల్య వివాహాలను నిరోధించడానికి శారదా చట్టం ఉన్నప్పటికీ దాని గురించి మారుమూల ప్రాంతాలలోని ప్రజల్లో చైతన్యం కల్పించకపోవడం మూలాన అవి నేటికీ కొనసాగుతుండడం మనం ఇంకా చూస్తూనేవున్నాము. కాబట్టి ఈ చట్టం విషయంలో అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా దీనికి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలలో సైతం చైతన్యం కల్పించేవిధంగా బహుళ ప్రచారం కల్పించవలసిన అవసరముందని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. In this Bill the Registration Officer also is made responsible. Also, considerable responsibility has been fixed with the Registration Officer. Like that, penal provision is also incorporated in this Bill. Who prepares wilfully to extend false information to the concerned officer is also liable for punishment. ఈ విషయంలో మనం డ్వాక్రా గ్రూపుల ద్వారాను మరియు ఇతర సామాజిక సంస్థల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడానికి కూడా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాను. తద్వారా మంచి రిజల్ట్స్ రావడానికి అవకాశాలుంటాయని నేను భావిస్తున్నాను. తప్పకుండా ఈ బిల్లు మహిళల రక్షణ కోసం ఉపయోగపడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ ఈ బిల్లును తీసుకువచ్చినందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ నాకు ఈ బిల్లుపై మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ సయ్యద్ యూసుఫ్ అలీః అధ్యక్షా, కంపల్సరీ రిజిస్ట్రేషన్ ఆఫ్ మేరేజ్ యాక్ట్, 2002ను ప్రభుత్వం ప్రవేశపెట్టిన సందర్భంలో నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ దేశంలో భిన్న జాతుల వారు, భిన్న మతాల వారు, భిన్న కులాల వారు భిన్న సంస్కృతులతో, భిన్నమైన ఆచారవ్యవహారాలతో సహజీవనం కొనసాగిస్తున్నారు. ఈ బిల్లులోని అంశాలు కాని గైడ్‌లైన్స్ గానిఒకసారి పరిశీలించినట్లయితే గతంలో క్రిస్టియన్ సోదరులకు, ముస్లిమ్ సోదరులకు అమలులో వున్నటువంటి ఒక సైమల్టేనియస్ యాక్ట్ 1880 సెంట్రల్ యాక్ట్‌ను నేనుఒకసారి గుర్తు చేస్తున్నాను. ఆ యాక్ట్ ప్రకారం ముస్లిమ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం అపాయింట్ చేసిన ఖాజీ గారే వివాహం చేయడానికి అధికారముంది. గ్రామీణ ప్రాంతాలలో కాని, పట్టణ ప్రాంతాలలో కాని ఈ ఖాజీ గారే వివాహం చేసుకున్న దంపతులకు వక్ఫ్‌బోర్డుతరఫున ఒక గ్రీన్ బుక్‌లెట్ మరియు ఒక రెడ్ బుక్‌లెట్ ఈ రెండు బుక్‌లెట్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ రెండు బుక్‌లెట్స్‌లో ఖాజీ గారు సాక్షులతో సంతకం తీసుకొని మ్యారేజ్ చేయడం జరుగుతుంది. మ్యారేజ్ అయిన పిదప ఆర్కీవ్స్ డిపార్ట్‌మెంటులో ఒక రికార్డు, స్టేట్ వక్ఫ్‌బోర్డులో ఒక రికార్డు మరియు తన వద్ద ఒక రికార్డును ఖాజీగారు పొందుపరచడం జరుగుతుంది. ఆ దంపతులు విదేశాలకు వెళ్లినప్పుడు మ్యారేజ్ సర్టిఫికెట్ కావాలంటే స్టేట్ వక్ఫ్‌బోర్డు వారు ఆ సర్టిఫికెట్‌ను ఇవ్వడం జరుగుతుంది. ఈ సర్టిఫికెట్ వుంటేనే వారు విదేశాలకు వెళ్లడానికి అనుమతించడం జరుగుతుంది. దానిని కూడా ఈ బిల్లులో క్లియర్‌గా పొందుపరచడం జరిగింది. అయితే ఈ బిల్లును ఇంకా కొంత క్లారిటీతో తీసుకుంంరావలసిన అవసరం వుంది. అదేమంటే వారి మ్యారేజ్‌కు సంబంధించి మండల్ లెవెల్‌లో కాని, గ్రామపంచాయతి లెవెల్‌లో కాని ఖాజి గారు 30 రోజుల లోపల చేయాలనే టైంబౌండ్ పెట్టారు. ముందు నుండి 1880 central act ఉన్నది . కావున ముస్లింలకుMarriage act 2002 నుండి Exemtion ఇవ్వవలసినది.

శ్రీమతి ఎస్.సరస్వతిః అధ్యక్షా, గౌరవసభ్యురాలు శోభా నాగిరెడ్డి గారు మాట్లాడుతూ ఈ బిల్లు వివిధ కులాల వారికి, మతాల వారికి జాతుల వారికి అందరికీ ఎటువంటి అడ్డంకులు లేకుడా అమలు చేయడానికి వీలుగా వుందని సమర్థించడం జరిగింది. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న అన్యాయాలను నిరోధించడానికి ఈ బిల్లు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. అదేమాదిరిగా దీని ద్వారా లీగల్ ఎవిడెన్స్ తీసుకోడానికి కూడా అవకాశముంటుందన్నారు. బాల్య వివాహాలను

** As asterisk before the name indicates confirmation by the Member

నిరోధించడానికి, బహుభార్యాత్వాన్ని కూడా నిరోధించడానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుందని అన్నారు. అదేవిధంగా ముస్లిమ్‌లు, క్రిస్టియన్లు కూడా వారి వారి సాంప్రదాయాలకనుగుణంగానే వివాహాలు చేసుకునే వీలు కల్పిస్తూనే వాటిని రిజిస్టర్ చేసుకోవలసిన అవసరాన్ని కూడా కల్పిస్తున్నదని పేర్కొంటూ ఇంప్లిమెంటేషన్ విషయంలో తగిన జాగ్రతలు తీసుకోవలసిన అవసరం గురించి చెప్పారు. ఈ ఆ రకంగా వారు చెప్పినట్లు ఇంప్లిమెంటేషన్లో ఏలాంటి అవకవతవకలు జరగకుండా ఇదివరకు చేసిన చట్టాలను అమలు పరచే విషయంలో ఏవిధంగా ఖచ్చితమైన చర్యలు తీసుకోవడం జరిగిందో ఈ బిల్లు విషయంలో కూడా అటువంటి ఖచ్చితమైన చర్యలను చేపట్టడం జరుగుతుందని వారికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా గౌ.సభ్యులు ధర్మారావు గారు మాట్లాతూ జనన మరణాలకు సంబంధించిన వివరాలను ఏవిధంగా రిజిస్టర్ చేస్తున్నామో అదేవిధంగా ఈ మ్యారేజ్‌కు సంబందించిన వివరాలను కూడా తప్పకుండా రిజిస్టర్ చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో వున్నటువంటి గ్రామ ప్రభుత్వ అధికారి ద్వారా ఈ వివరాలను ఖచ్చితంగా రిజిస్టర్ చేసే ఏర్పాటు చేస్తామని వారికి తెలియజేస్తున్నాను. బాల్యవివాహాలు జరగకుండా నిరోధించడానికి ఖచ్చితంగా 18 సంవత్సరాలు దాటిన బాలికలకు మాత్రమే వివాహానికి సంబంధించిన మ్యారేజ్ రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఆ విషయంలో డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్ వుంటేనే రిజిస్టర్ చేయడమవుతుందని ఇందులో ఎటువంటి అన్యాయానికి తావుండదని వారికి తెలియజేస్తున్నాను. రిజిస్ట్రేషన్ విషయంలో అధికారులు అందరికీ అందుబాటులో వుండేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కూడా వారికి తెలియజేస్తున్నాను. గౌరవసభ్యురాలు పుష్పలీల గారు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి ప్రస్తావించడం జరిగింది. అదేవిధంగా వరకట్న బిల్లు గురించి కూడా ప్రస్తావించడం జరిగింది. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినప్పటికి వాటిని అమలు పరచడంలో ప్రజల సహకారం తప్పనిసరిగా అవసరమవుతుందని ప్రజల సహకారం లభించినప్పుడు మాత్రమే ఏ చట్టమైనా నూటికి నూరుపాళ్లు అమలు చేయడం సాధ్యమవుతుందని, ప్రజల సంపూర్ణ సహకారం కొరవడిన సందర్భాలలో మాత్రమే ఆ చట్టాలు అమలులో విఫలవుతాయని కాబట్టి ప్రభుత్వం చేసిన చట్టాల అమలులో ప్రజల సహకారం అవసరమని అందుకు మన ప్రజా ప్రతినిధులు కూడా చొరవ తీసుకోవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను.

మ.1.10

అదే విధంగా కొండబాల వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ, ఈ బిల్లు రావడం అభినందనీయమని, తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. శారదా యాక్ట్ గురించి వారు ప్రస్తావించడం జరిగింది. అది ఎప్పుడో చేయబడిన యాక్ట్, దానిలా కాకుండా ఈరోజు ఈ రిజిస్ట్రేషన్ యాక్ట్ మహిళలకు అన్ని రకాలుగా న్యాయం చేసేదిలా వుంటుందని తెలియజేస్తున్నాను. అలాగే గౌరవ సభ్యులు యూసుఫ్ అలీ గారు మాట్లాడారు. ప్రత్యేకించి వారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ముస్లింలు వారి సాంప్రదాయాలకు అనుగుణంగానే వివాహాలు చేసుకోవచ్చు, దానికి ఈ చట్టం ఎలాంటి వ్యతిరేకతను వ్యక్తం చేయడం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీమతి (డా.)ఎస్. అరుణః రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన బిల్లు చాలా మంచి ఫలితాలను ఇస్తుంది. ఎందుకంటే మనం బహుభార్యత్వం గురించి ఆలోచించడం జరుగుతోంది. యాక్సువల్‌గా ఈ బిల్లు వల్ల పాప్యులేషన్ కంట్రోల్ అయ్యే అవకాశం కూడా చాలా వుంది. ఎందుకంటే గ్రామాలలో 12, 13 ఏళ్లకే పెళ్లిళ్లు చేయడం, వెంటనే ప్రెగ్నెన్సీ కన్‌సీవ్ కావడం, 14 సంవత్సరాలకే ఇద్దరు పిల్లలు పుట్టడం, తర్వాత ఆపరేషన్ చేయించుకున్నా అనారోగ్యానికి గురి కావడం జరుగుతోంది. నేను హెల్త్ మినిస్టర్‌గా వున్నపుడు ప్రతి సంవత్సరం 8 లక్షల ఆపరేషన్స్ రాష్ట్రంలో చేయడం జరిగింది. ఈ విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో మనం వున్నాం . ఈ వివాహాలకు సంబంధించి, ఛైల్డ్ మేరేజెస్ జరగకుండా ఏజ్‌ను పెంచి ఫిక్స్ చేయాలని మేము గతంలో ఆలోచించాము. ఈరోజు ఈ బిల్లు రూపంలో అది రావడం చాలా సంతోషకరమైన విషయం . ఈ బిల్లు వల్ల గ్రామ ప్రాంతాలలో బాల్య వివాహాలను అరికట్టడానికి అవకాశం వుంది. దీన్ని

గ్రామాలలో ఎక్కువగా ఇంప్లిమెంటు చేసినట్లయితే పాపులేషన్ కంట్రోల్ అయి ముందుకు పోవడానికి అవకాశం వుంటుంది. చాలా ఉపయోగకరంగా వుంటుంది, కాబట్టి ఈ బిల్లును తీసుకొచ్చిన మంత్రిగారికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి హైమావతీ దేవి, శోభః అధ్యక్షా, భారతదేశంలో ఎంతో పటిష్టమైన వివాహ వ్యవస్థకు ఈరోజు తీసుకొచ్చిన బిల్లు మరింత ప్రాముఖ్యతను ఇస్తుందని నా ఉద్దేశ్యం . ఎందుకంటే అన్నగారు ఎన్.టి. రామారావుగారు మహిళలకు ఆస్తి లో వాటా ఇచ్చే విషయమై బిల్లును తీసుకొచ్చారు, దానికి తోడు మహిళలకు ప్రాముఖ్యతను, అండదండలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఈరోజు ఈ బిల్లును ప్రవేశపెట్టడం నిజంగా ఆనందదాయకమని, అందుకు ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఇందులో ప్రత్యేకత ఏమంటే, గ్రామ స్థాయి నుంచే, గ్రామాలలోనే మ్యారేజ్ రిజిస్ట్రేషన్ పద్ధతి పెట్టడం వల్ల, ఆ గ్రామంలో వుండే వాళ్లు దీన్ని ఉపయోగించుకుంటూ అమలు చేయడానికి అవకాశం వుంది. రాబోయే రోజుల్లో దీన్ని గ్రామాలలో అమలు చేయడానికి గ్రామ స్థాయిలో అధికారులను నియమిస్తారా? లేక ఆ పంచాయితీలో వున్న గ్రామ కార్యదర్శులకు ఎప్పటిలోగా ఈ రిజిస్ట్రేషన్ పనులు అప్పజెప్పుతారో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎస్. సరస్వతిః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు డా.అరుణగారు మాట్లాడుతూ, ఈ బిల్లు గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా బాల్య వివాహాలను అరికట్టడానికి ఉపయోగపడుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుత చట్టం ప్రకారం వివాహానికి సంబంధించి మహిళలకు 18సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాల వయసును ఫిక్స్ చేశారు, అందులో ఎటువంటి తేడా లేదు. ఈ బిల్లు జనాభా కంట్రోల్ చేయడానికి ఉపయోగపడుతుందని కూడా వారు అన్నారు. వారు వ్యక్తం చేసినట్లుగానే ఇది జనాభా నియంత్రణకు ఉపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. శోభా హైమావతిగారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో మ్యారేజ్ రిజిస్ట్రేషన్స్‌ను ఏవిధంగా చేపడుతారో తెలియజేయాలని కోరారు. ఈరోజు విలేజ్ సెక్రటేరియట్ స్థాయిలోనే రిజిస్ట్రేషన్స్ టేకప్ చేయడానికి మనకు అవకాశాలున్నాయి. గౌరవ సభ్యులు చాలామంది మాట్లాడుతూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తూ, ఈ బిల్లును హృదయపూర్వకంగా ఆమోదించాలని మీద్వారా అందరినీ కోరుతున్నాను.

MADAM SPEAKER: The question is:

"That the Andhra Pradesh Compulsory Registration of Marriages Bill, 2002 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 8**

MADAM SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 8. The question is:

"That Clauses 2 to 8 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 8 were added to the Bill.

**Clause 9**
**Official amendment**

SMT. S.SARASWATHI: Madam Speaker, I beg to move:

"That for the expression "a fee of Rs.100/- shall be levied", substitute the following:

"and thereafter within a period of sixty days with the payment of fee of Rs.100/- (Rupees one hundred only)"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That for the expression "a fee of Rs. 100/- shall be levied", substitute the following:

"and thereafter within a period of sixty days with the payment of fee of Rs.100/- (Rupees one hundred only)"

(Pause)

The motion was adopted and the amendment was carried.

MADAM SPEAKER: The question is:

"That Clause 9, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 9, as amended, was added to the Bill.

**Clauses 10 to 18**

MADAM SPEAKER: There are no amendments to Clauses 10 to 18. The question is:

"That Clauses 10 to 18 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 10 to 18 were added to the Bill.

**Clause 19**
**Official amendment**

SMT. S. SARASWATHI: Madam Speaker, I beg to move:

"That for Clause 19 substitute the following:

"19. All registrars of marriages or marriage officers and other officers appointed under this Act shall, while acting or purporting to act in pursuance of the provisions of this Act, or any rule or order made thereunder, shall be deemed to be public servants within the meaning of Section 21 of the Indian Penal Code."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That for Clause 19 substitute the following:

"19. All registrars of marriages or marriage officers and other officers appointed under this Act shall, while acting or purporting to act in pursuance of the provisions of this Act, or any rule or order made thereunder, shall be deemed to be public servants within the meaning of Section 21 of the Indian Penal Code."

(Pause)

The motion was adopted and the amendment was carried.

MADAM SPEAKER: The question is:

"That Clause 19, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 19, as amended, was added to the Bill.

**Clauses 20 and 21, the Schedule, Clause 1, Enacting Formula and Long Title**

MADAM SPEAKER: There are no amendments to Clauses 20 and 21, the Schedule, Clause 1, Enacting Formula and Long Title. The question is:

"That Clause 20 and 21, the Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 20 and 21, the Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SMT. S. SARASWATHI: Madam Speaker, I beg to move:

"That the Andhra Pradesh Compulsory Registration of Marriages Bill, 2002 be passed."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Compulsory Registration of Marriages Bill, 2002 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

మ.1.20

## 4. 2002, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల పన్ను (సవరణ) బిల్లు (ఎల్.ఎ.బిల్లు. నెం . 6/2002)

SRI K. VIJAYA RAMA RAO, MINISTER FOR COMMERCIAL TAXES: Madam Speaker, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2002 be taken into consideration."

MADAM SPEAKER: Motion moved. Now salient features.

శ్రీ కె. విజయ రామారావు: అధ్యక్షా, జనరల్ సేల్స్ టాక్సు యాక్టు క్రింద ఒక సంవత్సరం పన్ను మదింపు పరిష్కారం, ఏ సంవత్సరానికి సంబంధించింది ఉందో ఆ సంవత్సరానికి మూడు సంవత్సరాల లోపల ఆ పన్ను మదింపు పూర్తి చేయాలని సేల్స్ టాక్సు యాక్టులో ఉంది. దానికి సంబంధించి పోయిన సంవత్సరం మనం ఒక సవరణ చేసుకున్నాము. 1999-2000కి సంబంధించిన మదింపు, 2000-01కి సంబంధించిన మదింపు, 2001-02కి ఉన్న మదింపు మూడు సంవత్సరాల నుండి తగ్గిస్తే , 1999-00కి రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని, 2000-01, 2001-02 ని ఒక సంవత్సరానికి తగ్గిస్తే పోయిన సంవత్సరం ఒక ప్రొవిజన్ ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. దానిని తే.1 .4.02 నాటికి వాట్ సిస్టమ్ అమలులోకి తేవాలని అఖిల భారత స్థాయిలో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. కొన్ని ఇబ్బందుల వల్ల అన్ని రాష్ట్రాల వారు తయారుగా లేకపోవడం వల్ల అది వాయిదా పడింది. అందువల్ల అది వచ్చే సంవత్సరం నుండి అమలులోకి వస్తుంది. అందువల్ల అన్ని మదింపులు ఈ సంవత్సరం 1.4.02 లోపల పూర్తి చేయాలి. పనిభారం ఎక్కువైంది కాబట్టి ఒక సంవత్సరం టైమ్ ఉంది కాబట్టి పోయిన సంవత్సరం వచ్చిన

ప్రొవిజన్‌ను తొలగించి ఇంతవరకు మామూలుగా ఉన్న చట్టంలోని మూడు సంవత్సరాలను రెస్టోర్ చేస్తున్నాము. అది ఈ అమెండ్‌మెంట్ యొక్క ముఖ్య ఉద్దే శ్యం .

డా. కె.హరిబాబుః ఇది చాలా చిన్న సవరణ. మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అనే బండికి ఈ శాఖ ప్రధానమైన చక్రము. ఈ చక్రము సక్రమంగా ఉంటేనే ఆర్థికవ్యవస్థ అనే బండి సక్రమంగా కదులుతుంది. ఈ శాఖకు ఉన్న ప్రాధాన్యతను బట్టి గతంలో మనం చేసిన మార్పునకు మదింపు చేయడానికి మూడు సంవత్సరాల సమయం కావాలని అడుగుతున్నారు. రాష్ట్రంలో పన్ను మదింపులు చాలా ఎక్కువ పెండింగులో ఉన్నాయి కాబట్టి వీటిని చేయడానికి ఇంకా మూడు సంవత్సరాల సమయం కావాలని అడుగుతున్నారు. వారు చెప్పిన దానిలో 1999-2000కి సంబంధించిన రెండు సంవత్సరాల లోపు మదింపు చేయాలి.2000-01కి సంబంధించిన మదింపు, 2001-02కి ఉన్న మదింపు సంవత్సరం లోపు చేయాలని చట్టం తెచ్చారు. ఇప్పుడు ఆ వాల్యూ యాడెడ్ టాక్స్ కొత్త విదానం తే.1.4.02 నుండి అమలులోకి రావలసి ఉంది. అందరి ఏకాభిప్రాయంతో ఒక సంవత్సరం వాయిదా వేశాము . కాబట్టి మాకు కూడా కొంత సమయం ఇవ్వమని అడిగారు సమంజసమే. 1999-2000కి సంబంధించిన రెండు సంవత్సరాలను మూడు సంవత్సరాలు చేయాలంటున్నారు. గతంలో 2000-01కి, 2001-02కి ఉన్న మదింపు సంవత్సరం లోపు చేయాలని చట్టం తెచ్చారు. ఆ విధంగా ఒక సంవత్సరం వాయిదా పడింది. మరల రెండు, మూడు సంవత్సరాలు కావాలని ఎందుకు ప్రతిపాదన చేస్తున్నారు? ఆ విధంగా ఎక్స్‌టెన్షన్ ఎందుకు చేస్తున్నారు. మరల మూడు సంవత్సరాలు సమయం ఇవ్వమని ఎందుకు ప్రతిపాదించారో కొంత వివరించాలని కోరుతున్నాను. రాష్ట్ర ఆదాయ వనరులు పెంచుకోవాలని ఎంత ఎక్కువ ఆదాయం రాష్ట్రానికి వస్తే , రాష్ట్ర పరిస్థితి అంత బాగుంటుంది. ఎక్కువ కాలం పెండింగులో ఉంటే రాష్ట్రానికి రావలసిన ఆదాయం ఆలస్యం అవుతుంది. కొంత తగ్గుతుంది. మదింపు చేయడంలో ఈ పెండింగ్ ఎందుకు వస్తుంది? రాష్ట్రంలో వాణిజ్యం బాగా అభివృద్ధి చెందినందు వల్ల మనకు ఉన్న అధికార వ్యవస్థ పన్నులు మదింపు చేయడంలో ఇబ్బందులు పడుతున్న విషయం ఉందా? అలా పెండింగులో కూడా ప్రపోర్షనేట్‌గా రాష్ట్రం యొక్క వాణిజ్య పన్నుల ఆదాయం పెరుగుతుందా? దీనికి గల కారణాలను విశ్లేషణ చేసి పెండింగు కాలాన్ని తగ్గించడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నాము? పెండింగ్ తగ్గించడం కోసం మీరు చేస్తున్న ప్రయత్నాలను వివరించవలసిందిగా కోరుతున్నాను. 2000-01 కి సవరణ ద్వారా మూడు సంవత్సరాలు తీసుకున్నప్పటికీ అతి త్వరలో ఈ కేసులను పూర్తి చేసి రాష్ట్ర ఆదాయాన్ని పెంచడంలో కృషి చేస్తుందని తెలియ చేస్తున్నాను.

శ్రీ జి.అప్పల సూర్యనారాయణః అధ్యక్షా, ఇది చాలా చిన్న అమెండ్‌మెంట్. జనరల్ సేల్స్ టాక్స్ యాక్టు 1957లో ఒక ప్రొవిజో ఉంది. అసెస్‌మెంట్స్ చేయాలంటే ఉన్న స్టాఫ్‌ను దృష్టిలో పెట్టుకొని అసెస్‌మెంట్ కంప్లీట్ చేయడానికి మూడు సంవత్సరాలు సమయం ఉంటే బాగుంటుంది. అసెస్‌మెంట్ కరెక్ట్‌గా ఇవ్వాలని 1957లో ఎన్యాక్ట్‌మెంట్ ఉంది. ఈ వాట్‌ను ఇంట్రడ్యూస్ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేయడం చాలా మంచి ఆలోచన. మనకున్న టాక్సు విధానం గురించి ఆలోచిస్తే ఇన్‌డైరెక్ట్ టాక్సు గురించి మన రాష్ట్ర ఆదాయం ఎక్కువ వచ్చేది సేల్స్‌టాక్సు నుండే. కాబట్టి దీనిని రెగ్యులేట్ చేయాలి. కరెక్టుగా పే చేసేట్టు చేయాలి. వాట్‌ను ఇంట్రడ్యూస్ చేసేటప్పుడు వాల్యూ యాడెడ్ టాక్సు వల్ల ఎక్కడ కూడా డిస్క్రిషన్ ఉండదు. Everybody can understand the tax procedure. టాక్సు అనేది మనకు తెలిసిన విషయం . వాట్ ఇంట్రడక్షన్ ముందుగా పెట్టాలని ముందుకు వచ్చాము. మనం ముందుగా ఒక అమెండ్‌మెంట్ తెచ్చుకున్నాము. వాట్‌కు ప్రిపేర్ అవుతున్నాము. కాబట్టి ఎప్పటికప్పుడు ఇంప్లిమెంట్ చేయాలని ఈ ఈ అఫెక్ట్ అనేది మన రాష్ట్రంలోనే ఇంప్లిమెంట్ చేస్తే బాగోదు కాబట్టి భారతదేశంలోని ఇంప్లిమెంట్ కావాలి కాబట్టి అందరి అభిప్రాయాలు తీసుకోవాలి. వాట్ అనేది యూనియన్ లెవెల్‌లోనే పెరిగేటప్పుడు టైమ్ కావాలని కొంతమంది మినిస్టర్లు అడిగేటప్పుడు పోస్ట్‌పోన్ చేసేటప్పుడు , ప్రాపర్ థింగ్స్ ఆలోచన చేయాలి. మనం అందరం యునానిమస్‌గా ఉంటామనే ఉద్దేశ్యంతో ఈ ప్రొవిజొ తీసుకురావడం జరిగింది. దీనిలో ఏమి చేంజ్ లేదని మనవి చేస్తున్నాను. వాట్ పోస్ట్‌పోన్ అయింది. కాబట్టి మనకు టైమ్ దొరికింది కాబట్టి అసెస్‌మెంట్సు కరెక్ట్‌గా జరగాలి. హ్యూజ్ పెండెన్సీ ఉంది కాబట్టి

ఒరిజినల్‌గా ఇప్పుడు ఎనాక్ట్‌మెంట్‌ను ఇంట్రడ్యూస్ చేసింది. దీని వల్ల సేల్స్ టాక్సుకు ఏ విధమైన నష్టం ఉండదు. ఏది ఏమైనప్పటికి సేల్స్‌టాక్సుకు సంబధించిన దానిలో డిస్క్రిషన్ ఉండకూడదు.

మ 1.30

దే విధంగా system of establishment కావాలి. అదే సందర్భంలో అక్కడ కస్టమర్, అమ్మే ఆయన అండర్‌స్టాండింగ్‌కు వచ్చి టాక్స్ అవాయిడ్ చేయడానికి అవకాశం ఉంటుంది. అటువంటివి లేకుండా ఒక సిస్టమ్యాటిక్‌గా టాక్స్ ప్రావిజో పాయింట్ ఉన్నప్పుడు ముందుకు వెళ్లడానికి ఉంటుంది. ఇది అన్ని విధాల సంతోషకరమైన విధానం. ఈ ఎనాక్ట్‌మెంట్‌ను ఇంప్లిమెంట్ చేస్తే బాగుంటుంది. సెంట్రల్ గవర్నమెంట్‌తో అండర్‌స్టాండింగ్‌కు వచ్చి ఆల్ స్టేట్స్ యూనియన్ టెరిటరీస్ ఇంప్లిమెంట్ చేసుకున్నప్పుడు మంచి రిజల్ట్స్ వస్తాయన్న ఉద్దేశంతో మీరు మళ్లీ ఎనాక్ట్‌మెంట్ విషయంలో వారి తాలూకా అండర్‌స్టాండింగ్‌తో మీరు వద్దాము అన్న ఉద్దేశంతో పోస్ట్‌పోన్ చేయడం వల్ల ఏమాత్రం ఇప్పుడు తప్పు లేదు అని ఈనాడు మనకు ఉన్న అభిప్రాయం అని మనవి చేస్తున్నాను. ఏది ఏమైనా ఎసస్‌మెంట్ చాలా జాగ్రత్తగా చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి టైమ్ ఎలాట్ చేయండి. వ్యాట్ ఎమెండుమెంటుకు, దీనికీ సింక్రనైజ్ చేసుకుంటూ మీరు చర్య తీసుకోండి అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అది ఎప్పుడు వస్తుందో చూసుకుని దానిని బట్టి ఈ యొక్క ఎమెండుమెంటు సింక్రనైజ్ అయ్యేట్లు చూసుకుంటే మనం వ్యాట్‌ను చాలా బాగా ఇంప్లిమెంట్ చేసుకోవచ్చని మనవి చేస్తున్నాను. డిస్క్రిషనరీ లేకుండా ఒక సిస్టమ్‌తో ముందుకు వెళ్లి సేల్స్‌టాక్స్ ఇంప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రానికి కావలసిన నిధులను సేల్స్‌టాక్స్ డిపార్టుమెంటు వారు ఎక్కువ ఇస్తున్నారు. కాబట్టి వారిని కూడా కంగ్రాట్యులేట్ చేయవలసిన అవసరం ఉంది. మునుముందు ఇంకా మంచి సిస్టంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన నిధుల కోసం మీరు ఇంకా కష్టపడి పని చేసి ప్రభుత్వానికి కావలసిన వనరులను సమకూర్చమని సేల్స్ టాక్స్ డిపార్టుమెంటు వారిని కోరుతున్నాను. నాకు ఇంత చక్కటి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. జయపాల్ యాదవ్(కల్వకుర్తి ):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను. ఈ బిల్లు ద్వారా మన రాష్ట్రానికి టాక్స్ రూపంగా మనం ఆదాయం పెంచుకోవడానికి చక్కటి అవకాశం ఏర్పడింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు 1999-2000 ఆ సంవత్సరానికి మదింపు చేయవలసిన పన్నును రెండు సంవత్సరాల లోపు పూర్తి చేసుకోవాలి. 2000-2001, 2002 సంవత్సరానికి గాను ఒక్క సంవత్సరం అని గత సంవత్సరం ఎమెండుమెంటు తీసుకు రావడం జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఒక్కటే విధానం ఉండాలనే ఉద్దేశంతో అఖిలభారత స్థాయిలో వారు నిర్ణయం తీసుకున్నందువల్ల ఆ నిర్ణయం సరైన సమయంలో అమలు కానందున మనం అనుకున్న రీతిలో అనుకున్న సమయంలో ఈ టాక్స్ కలక్షన్ కానందున ఈ రోజు మూడు సంవత్సరాల వరకు పొడిగించాలనే మంచి ఉద్దేశంతో ఈ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది. మనం ఒకసారి చూస్తే లోకల్‌బాడీస్‌లో కూడా గ్రామపంచాయతీ స్థాయిలో కూడా ఈ టాక్స్ కలక్షన్ గతంలో వసూలు చేయనివి చేసే అవకాశం ఉంది. ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి ఈ శాఖలో ఉన్నటువంటి సిబ్బంది కొరత వల్ల కలక్షన్ చేయలేని పరిస్థితులు ఉన్నాయి. అన్ని కోణాల నుంచి పరిశీలించి అన్ని విధాల టాక్స్ కలక్షన్ చేయాలనే సదుద్దేశంతో మంత్రి గారు

రాష్ట్ర ఆదాయం పెంచడానికి ఈ బిల్లు ప్రవేశపెట్టి దీని వల్ల మూడు సంవత్సరాలకు అవకాశం కల్పిస్తు, రాష్ట్రంలో ఆ విధంగా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రవేశ పెట్టిన ఈ బిల్లును నేను మనస్ఫూర్తిగా అభినందిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విజయరామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు హరిబాబు గారు, అప్పల సూర్యనారాయణ గారు, జయపాల్ యాదవ్ గారు చెప్పిన విషయాలు జాగ్రత్తగా నోట్ చేసుకున్నాను. ఇందులో ఒక ముఖ్యమైన వివరణ ఒక్క సంవత్సరమే పొడిగించినప్పుడు మనం ఆ ఒక్క సంవత్సరంలోనే ఇది పూర్తి చేసుకోవచ్చు, మూడు సంవత్సరాలు ఎందుకు అని చెప్పి చాలా చక్కగా, కరక్టుగా వారి డౌట్ అడిగారు. ఒరిజినల్ యాక్ట్‌లో మూడు సంవత్సరాలు ఉంది. 2002 నాటికి అమలు చేస్తాము అన్న అభిప్రాయంతో, ఈ అసెస్‌మెంట్ అన్నీ పూర్తి చేస్తాము అన్న అభిప్రాయంతో, రెండు సంవత్సరాలకు అసలు ఒక్కటే సంవత్సరం లోపల కూడా పూర్తి చేయాలని లాస్టియర్ ఒక ప్రొవిజో ఇంట్రడ్యూస్ చేశాము. అది ఇక్కడ ఎందుకు తీస్తున్నామంటే వ్యాట్ పోస్ట్‌పోన్ కావడం ఒక కారణం. రెండవది మూడు సంవత్సరాలు టైమ్ పడుతుంది అని కాదు. ఒక ఎమెండుమెంటుకు మళ్లీ ఇంకో ఎమెండుమెంటు ఎందుకు అని ఉన్న ప్రొవిజన్ మూడు సంవత్సరాలు అలాగే ఉంచి మనం పూర్తి చేస్తాము. మూడు సంవత్సరాలు పట్టదు.

ఉదా- 1.4.2001 నాడు 3,89,002 ఎసెస్‌మెంట్స్ పెండింగ్ ఉన్నాయి. 3,30,746 ఎసెస్‌మెంట్స్ 28.2.2002 నాటికి పూర్తి అయ్యాయి. 80 వేల చిల్లర ఉన్నాయి. 1998-99 నాటివి కూడా ఈ నెలాఖరులోగా పూర్తి అయిపోతాయి. పోతే 1999-2000 సంవత్సరానివి సుమారు 13,999 ఉన్నాయి. 2001-2002 నాటికి 40 వేలు ఉన్నాయి. ఇవి కూడా మూడు సంవత్సరాలు పట్టవు. ఈ సంవత్సరం జరగబోయేవి అన్నీ కూడా చాలా త్వరగా పూర్తి అవుతాయి. మూడు సంవత్సరాల కంటే ముందే అయిపోతాయి. అందుకని మళ్లీ ఇంకో ఎమెండుమెంటు ఎందుకు అనే అభిప్రాయంతో ఇలా ఒరిజనల్ ప్రొవిజన్ ఉంచాము తప్ప వ్యాట్‌కు, ఎసెస్‌మెంట్‌కు క్వశ్చన్ ఉండదు. ఎప్పటికప్పుడు జరుగుతూ ఉంటుంది. కాబట్టి దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MADAM SPEAKER : Now, the question is :

" That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2002", be taken into Consideration

(Pause)

The motion was adopted and the Bill was taken into Consideration.

MADAM SPEAKER : Now, I will put the Clauses to vote There are no amendments to Clause-2, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" Clause-2, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause-2, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. VIJAYA RAMA RAO : Madam Speaker, with your permission, I beg to move :

" That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2002" , be Passed.

MADAM SPEAKER : Motion moved.

Now, the question is :

" That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2002", be Passed.

(Pause)

The motion was adopted and the Bill was Passsed.

(Sri M.V.Krishna Rao in the Chair)

## 5. 2002, ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్ల బిల్లు (సెలక్ట్ కమిటీ నివేదించిన రూపంలో) (ఎల్.ఎ.బిల్లు. నెం . 12/2002)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:- అధ్యక్షా, సెలెక్టు కమిటీలో ఈ బిల్లుపైన 8 సార్లు సమావేశమై సుదీర్ఘంగా అన్ని వివరాలు చర్చించాము. సభ్యుల సలహా ప్రకారం రికమెండేషన్స్ పొందుపరచడం జరిగింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది కాబట్టి సెలెక్టు కమిటీ రికమెండ్ చేసిన బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Water, Land and Trees Bill, 2002 (as reported by the Select Committee) be taken into Consideration."

(Pause)

The motion was adopted and the Bill was taken into Consideration.

CHAIRMAN : Now, I will put the Clauses to vote. There are no amendments to Clause-2 to 47, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" That Clauses-2 to 47, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and Clause-2 to 47, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI P. SRINIVAS REDDY : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Water, Land and Trees Bill, 2002 ( as reported by the Select Committee) be Passed"

CHAIRMAN : Motion moved.

Now, the question is :

" That the Andhra Pradesh Water, Land and Trees Bill, 2002 ( as reported by the Select Committee) be Passed"

The motion as adopted and the Bill was Passed

CHAIRMAN : Now, discussion on Demands.

మ 1.40

## 2002-2003 సం .నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం . XVI | (16) | – | ఇంటర్మీడియట్ విద్య |
| అభ్యర్థన నెం . XVII | (17) | – | కళాశాల విద్య |
| అభ్యర్థన నెం . XVIII | (18) | – | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం . XV | (15) | – | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం . XIX | (19) | – | సాంకేతిక విద్య |
| అభ్యర్థన నెం . XX | (20) | – | క్రీడలు, కళ, సంస్కృతి |
| అభ్యర్థన నెం . V | (05) | – | రెవెన్యూ, జిల్లా పరిపాలన |
| అభ్యర్థన నెం . VI | (06) | – | స్టాంపులు, రిజిస్ట్రేషను |
| అభ్యర్థన నెం . XXXVI | (36) | – | ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం |
| అభ్యర్థన నెం . LIII | (53) | – | ప్రణాళిక, సర్వేలు, గణాంకములు |
| అభ్యర్థన నెం . VII | (07) | – | ఆబ్కారీ నిర్వహణ |
| అభ్యర్థన నెం . XXXVII | (37) | – | మతసంబంధ దేవాదాయాల నిర్వహణ |
| అభ్యర్థన నెం . VIII | (08) | – | వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన నెం . XXXIII | (33) | – | అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXX | (30) | – | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXXI | (31) | – | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXXIV | (34) | – | వికలాంగుల సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXXII | (32) | – | వెనుకబడిన తరగతుల సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXXV | (35) | – | మహిళా, శిశు సంక్షేమం |
| అభ్యర్థన నెం . XXIV | (24) | – | ప్రజారోగ్యం |

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం . | XXVI | (26) – | పట్టణాభివృద్ధి |
| అభ్యర్థన నెం . | XXVII | (27) – | పురపాలన |
| అభ్యర్థన నెం . | XXV | (25) – | గృహనిర్మాణం |
| అభ్యర్థన నెం . | XVIV | (44) – | పంచాయితీరాజ్ |
| అభ్యర్థన నెం . | XLV | (45) – | గ్రామీణాభివృద్ధి |
| అభ్యర్థన నెం . | III (03) – | | న్యాయపరిపాలన |
| అభ్యర్థన నెం . | XII | (12) – | హోం శాఖ |
| అభ్యర్థన నెం . | XIII | (13) – | జైళ్ల నిర్వహణ |
| అభ్యర్థన నెం . | X | (10) – | విత్త నిర్వహణ |
| అభ్యర్థన నెం . | XLII | (42) – | అడవులు |
| అభ్యర్థన నెం . | XLIII | (43) – | సహకారం |
| అభ్యర్థన నెం . | LIV | (54) – | పౌరసరఫరాల నిర్వహణ |
| అభ్యర్థన నెం . | XXXVIII | (38) – | వ్యవసాయం |
| అభ్యర్థన నెం . | XL | (40) – | పశుసంవర్ధన, పాడిపరిశ్రమాభివృద్ధి |
| అభ్యర్థన నెం . | XLI | (41) – | మత్స్యాగారములు |
| అభ్యర్థన నెం . | XXXIX | (39) – | ఉద్యానవనాలు |
| అభ్యర్థన నెం . | XXI | (21) – | వైద్య, ఆరోగ్యములు |
| అభ్యర్థన నెం . | XXII | (22) – | ప్రాథమిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం |
| అభ్యర్థన నెం . | XXIII | (23) – | వైద్య, విద్య |
| అభ్యర్థన నెం . | L | (50) – | పరిశ్రమలు |
| అభ్యర్థన నెం . | LVI | (56) – | పబ్లిక్ ఎంటర్ ప్రయిజస్ |
| అభ్యర్థన నెం . | XXIX | (29) – | కార్మిక ఉపాధికల్పన |

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి(పెద్దపల్లి):– అధ్యక్షా, రెవిన్యూ అడ్మినిస్ట్రేషన్ విషయాలు చూసినప్పుడు పరిపాలనా వికేంద్రీకరణ జరగాలని, ప్రజాస్వామ్యంలో వికేంద్రీకరణ జరగాలని రెవిన్యూ మంత్రి గారు అనేక సంస్కరణలు తీసుకు వస్తున్న ఈ సందర్భంలో మీరు అధికారాలు అన్నీ కూడా ఒకే శాఖ క్రింద కేంద్రీకృతం అయిన వాటిని వికేంద్రీకరణ చేసి జవాబుదారీ తనం పెంచవలసిన అవసరం ఉంది అని ఈ సందర్భంగా కోరుతున్నాను. వేల సంవత్సరాల రాజుల పరిపాలనలో వందల సంవత్సరాల పోరాటం తరువాత ప్రజాస్వామ్య దేశంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వాలు వచ్చాయి. కాని ఈ ప్రజాస్వామిక స్వేచ్ఛను కాని విలువలను కాని వీటిని అడ్డం లేకుండా ప్రజలకు సరయిన జవాబుదారీ తనం లేకుండా కొత్త రాజులు వచ్చారు. రాజుల పరిపాలన పోయిన తరువాత ప్రజాస్వామ్య దేశంలో కొత్త రాజులు ఎంటర్ అయ్యారు. ఈ రాజులు లేరని రెవిన్యూ మంత్రి గారు చెబుతున్నారు కాని ఈ కొత్త రాజులు ఎవరంటే ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు. మొత్తం జిల్లా లెవల్లో ఒక కలక్టర్ ఉంటే ఆ కలక్టర్‌కు అన్ని రకాలైన అధికారాలు అప్పగించారు. ఎన్నో శాఖలకు వారు అధ్యక్షులుగా ఉన్నారు. పర్యవేక్షణ తెలియని పరిస్థితిలో ఉన్నారు. ఎప్పుడో 1780 లో విలియం బెట్టింగ్ అనే వ్యక్తి కలక్టర్ల వ్యవస్థను తీసుకు వస్తే ఆ దేశంలో ఆ వ్యక్తి తీసుకు వచ్చిన వ్యవస్థ మన ప్రజాస్వామిక దేశాలలో రుద్దబడింది. ఇది వాస్తవం కాదా? 1780 లో తీసుకు వచ్చిన ఈ వ్యవస్థ మారనటువంటి పరిస్థితులలో ఈ మారిన రోజులలో మార్చవలసిన అవసరం లేదా? వికేంద్రీకరణ జరపవలసిన అవసరం లేదా? జవాబుదారీతనం పెంచవలసిన అవసరం లేదా అని చెప్పి రెవిన్యూ మంత్రి గారిని అడుగుతున్నాను. ద్వంద పరిపాలన జరిగింది. ఒకరు పన్నులు వసూలు చేస్తే, ఇంకొకరు సంక్షేమ కార్యక్రమాలు నడిపించే వారు అయ్యారు. కాని ఇక్కడ మొత్తం కూడా ఒకే రకమైన వ్యక్తులు కాదు. ఆ

వ్యక్తులకు సంబంధించినటువంటివి. కలక్టర్లకు సంబంధించి కొన్ని ఆబ్జెక్టివ్స్ వారు చదివి కలక్టర్లుగా వస్తే సబ్జెక్టు తెలియని వ్యక్తులు అందరూ కూడా పర్యవేక్షణ చేయడం వల్ల ప్రజాస్వామ్యంలో సరయిన ఫలాలు రావడం లేదు. ఈ అసెంబ్లీలో మన పరిస్థితి ఇట్లా ఉంది. ప్రజాస్వామ్య విలువల పరిస్థితి అట్లా ఉంది. రెవిన్యూ డిమాండ్ మీద మాట్లాడుతుంటే రెవిన్యూ మినిస్టర్ గారు వినడం లేదు. చాలా బాధాకరమైన విషయం. అనేక వందల, వేల సంవత్సరాల పోరాటం తరువాత ప్రజాస్వామ్యం వచ్చింది. ప్రజాస్వామ్యంలో పరిపాలనా వికేంద్రీకరణ అవసరం. కేవలం కలక్టర్లను అన్నిటికీ బాధ్యులను చేసి జవాబుదారీతనం కేంద్రీకృతం చేసి, వికేంద్రీకరణ విషయం చేర్చకుండా ఒకే దగ్గర కేంద్రీకృతం అయిన వ్యవస్థ వికేంద్రీకరణ జరిగి పరిపాలన యొక్క స్వేచ్ఛను, పరిపాలన యొక్క ఫలాలను ప్రభుత్వం అందించి అధికారాలను క్రింది ప్రజల వరకూ చేర్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీనికి కొన్ని ఉదాహరణలు కూడా చెబుతాను. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తున్నది. చట్టసభలలో ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినప్పుడు వాటిని అమలు జరిపే విషయంలో గత అనేక సంవత్సరాలుగా చూస్తే వాటి తీరు మనకు అర్థం అవుతుంది. దయచేసి మంత్రి గారు, ప్రభుత్వం ఆలోచించాలి. మారుతున్న అనేక రకాలైన సంస్కరణలను ఆలోచన చేసినప్పుడు తప్పకుండా పరిపాలన వికేంద్రీకరణ జరగవలసిన అవసరం ఉంటుంది. జవాబుదారి తనం పెంచవలసిన అవసరం ఉంది. ఏ శాఖకు ఆ శాఖ జవాబుదారీతనం వహించవలసిన అవసరం ఉంది. ప్రజాప్రతినిధులు జవాబుదారితనం ఎవరైతే ఉన్నారో వారిని నిలదీయవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో మన ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ఎన్నో సంస్కరణలు చేపట్టింది. దేశంలో అన్ని ప్రభుత్వాలు సంస్కరణలు చేపడుతున్నాయి కాని సంస్కరణల పేరిట మొత్తం అధికారం కేంద్రీకృతం చేసి ప్రజలందరికీ కూడా ఇబ్బందులు కలుగజేస్తున్నాము. కనీసం జిల్లా కార్యాలయాలకు పోతే ఈ మధ్య కాలంలో చూస్తున్నాము. శాసన సభ్యులు ప్రజల పనుల గురించి కలక్టరు గారిని కలవాలనుకున్నప్పుడు, జిల్లాకు సంబంధించి ఆ శాఖ అధికారులను కలవాలనుకున్నప్పుడు ఎవరూ అందుబాటులో ఉండరు. అందుబాటులో ఉండకపోవడం వల్ల అక్కడ ఉండే ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందే సమయంలో పరిష్కారం చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సంస్కరణల గురించి చెబుతున్నాము. అనేకం తీసుకు వస్తున్నాము. తెలుగు దేశం పార్టీ వచ్చాక అనేక సంస్కరణలు తెచ్చారు. సంతోషం. కాని పరిపాలనా వికేంద్రీకరణ, జవాబుదారీతనం తీసుకు రావాలి. అధికారులు ఎక్కడకు పోయినా, శాసన సభ్యులు ఎక్కడకు పోయినా ప్రజాప్రతినిధులు ఎక్కడకు పోయినా ప్రజలకు అందుబాటులో ఉండాలి. వెంటనే ఇంటర్‌వ్యూ ఇచ్చి వారు అడిగిన సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేసే విధంగా అక్కడ పాలనా తీరు ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత అనేక సంవత్సరాల నుంచి చూస్తున్నాము. రెవిన్యూకు సంబంధించిన విషయాలు చూస్తే ఇప్పటి వరకు మన దగ్గర భూసంస్కరణలు రాలేదు. మిగులు భూముల పంపిణీ జరగలేదు. ఎక్కడైతే మిగులు భూములు ఉన్నాయో వాటి పంపిణీకి కొన్ని పార్టీలు పోరాటాలు చేస్తున్నాయి. మిగుల భూములను పంపిణీ చేయాలని, ప్రభుత్వ అధీనంలో ఉన్న భూములను ప్రజలకు పంచాలంటే అసలు మిగులు భూములు ఎక్కడ ఉన్నాయో, ఎవరి దగ్గర ఉన్నాయో ఆ భూములకు సంబంధించిన వివరాలు ఎప్పుడు సేకరిస్తారో ఈ విషయాలన్నిటిని మనం గమనించవలసిన అవసరం ఉంది. ఇప్పటికీ ఈ మిగుల భూముల విషయంలో కాని, లేక బంజరుభూముల విషయంలో కాని, సీలింగ్ భూముల విషయంలో కాని మనం ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది.

మ.1. 50

1974, 1975 సంవత్సరం ప్రాంతంలో ఈ రాష్ట్రంలో ల్యాండ్ సీలింగ్ యాక్ట్ అమలులోకి వస్తే , ఇప్పటికీ అనేక భూవివాదాలు పరిష్కారం కాకుండా ల్యాండ్ సీలింగ్ ట్రిబ్యునల్స్‌లో పెండింగ్‌లో వున్నాయి. పెద్దపల్లికి సంబంధించి ఒక విషయం మంత్రిగారి దృష్టికి ఆల రెడీ తీసుకురావడం జరిగింది. పెద్దపల్లి పట్టణం బస్‌స్టాండ్‌కి ముందు 50 ఎకరాల సీలింగ్ భూమి వివాదాస్పదంగా వుంది. ఆభూమిని సీలింగ్ భూమిగా ప్రభుత్వానికి విడిచిపెట్టారు. కానీ భూమి ధర పెరిగిన తరువాత ఆయొక్క వ్యక్తి ఆ భూమి తనదని అంటున్నాడు. ప్రభుత్వం ఎటూ తేల్చడం లేదు. రెవిన్యూ అధికారులు తేల్చడంలేదు. చట్టం వచ్చిన 25 సంవత్సరాల తరువాత కూడా సీలింగ్ భూములకు సంబంధించి, మిగులు భూములకు సంబంధించి , బంజరు భూములకు

సంబంధించి , రికార్డ్ ఆఫ్ రైట్స్‌కు సంబంధించి, పట్టేదారు పాస్‌బుక్స్‌కు సంబంధించి తేల్చుకోలేకపోతున్నాము. ఎప్పటివరకు తేల్చగలరనేది మంత్రిగారు జవాబు చెప్పవలసిన అవసరం వుంది. సంస్కరణలు అనేవి అవసరమే. తప్పకుండా సంస్కరణలు తీసుకురావలసిందే. సంస్కరణల ద్వారా మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా వున్నట్లుగా మంత్రులు, ముఖ్యమంత్రి అంటున్నారు. ఏ రకమైన చర్చలకైనా సిద్ధంగా వున్నట్లుగా వారు చెబుతున్నారు. అధ్యక్షా పరిపాలనలో సంస్కరణలు తీసుకురావడానికి మనం ప్రయత్నిస్తున్నాము. తెల్లదొరలు, దొరతనాలు పోయాయి. కానీ యిప్పుడున్న బ్యూరోక్రసీ దొరతనాలు మాత్రం పోలేదు. అవి రోజురోజుకు పెరుగుతున్నాయి. అందువల్ల ప్రజలకు ప్రజాస్వామిక విలువల పట్ల అపనమ్మకం వచ్చే పరిస్థితులు వున్నాయి. వీటిని గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వాధికారుల్లో జవాబుదారీతనం లోపించినందువల్ల కూడా అనేక యిబ్బందులుపడుతున్నాము. అధికార కేంద్రీకరణం కాకుండా, అధికార వికేంద్రీకరణం వుండడం వల్ల కొంతవరకు ప్రయోజనం వుంటుంది. నేను రెవిన్యూ మంత్రిగారిని స్పెసిఫిక్‌గా కోరుతున్నాను. ఈ హౌస్‌లో వారు ఎంత యింటరెస్టుగా వింటున్నారో చూస్తున్నాము. ఈ పద్ధతి మానుకోవాలని కోరుతున్నాను. రెవిన్యూకు సంబంధించి వికేంద్రీకరణ విషయంలో ప్రభుత్వం అత్యంత చొరవ తీసుకొని, జవాబుదారీ తనాన్ని పెంచితేతప్ప, రెస్పాన్సిబిలిటీని ఫిక్స్ చేస్తే తప్ప ప్రయోజనం చేకూరదు. ప్రజలకు సరియగు పాలన అందించవలసిందిగా తమ ద్వారా సభ దృ ష్టికి తీసుకువస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, నా నియోజకవర్గంలోని సలీంనగర్ కాలనీలో వున్న పార్క్‌లో గవర్నమెంట్ ఆర్గనైజ్ చేసిన క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ సందర్భంగా , నీరు – మీరు ప్రోగ్రామ్ సందర్భంగా , జిల్లా కలెక్టర్, అఫిషియల్స్ వచ్చినప్పుడు , ప్రోగ్రామ్‌ను ఆర్గనైజ్ చేయడం జరిగింది. దానికి యాజ్ ఎంఎల్‌ఏ నేను అటెండ్ కావడం జరిగింది. ఆ పార్క్‌లో నేను ఆగస్ట్ 15వ తారీకునాడు జండా ఎగురవేశాను. కానీ ''తేజ'' టివి ఛానల్‌వారు ఆ పార్క్‌ను నేను కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నానని, పక్కనే వున్న స్కూల్ బిల్డింగ్ వారు కబ్జా చేయడాన్ని సమర్థిస్తున్నానని, తేజ టివి వారు నా యిమేజ్‌ని డ్యామేజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అక్టోబర్ 30వ తేదీనాడు నా మీద భూకబ్జా కేసు వుందని, కోర్టు కేసులను ఎదుర్కొంటున్నానని, ప్రచారం చేశారు. ఆ విషయం వాస్తవం కాదు. నా ఫ్యామిలీలోని వ్యక్తులుగాని, నా బంధువులు గాని, ఎవరూ ఏరకంగాను భూకబ్జాలో లేరు. నేను భూకబ్జాలో యిన్‌వాల్వ్ అయినానని, భూకబ్జాలను ప్రోత్సహిస్తున్నానని, వారు పదేపదే ప్రచారం చేస్తున్నారు. నేను గవర్నమెంట్ ప్రోగ్రామ్‌లో యిన్‌వాల్వ్ అయినప్పటికీ, భూకబ్జా చేస్తున్నట్లుగా పేపర్‌లో యిచ్చినందుకు ప్రివిలేజ్ మోషన్ యిస్తున్నాను. ప్రివిలేజ్ కమిటీకి పంపవలసిందిగా కోరుతున్నాను.

( ప్రివిలేజ్ నోటీసును చైర్మన్ గారికి పంపడం జరిగింది. )

శ్రీ వై. వీరాంజనేయులు (సత్తెనపల్లి): అధ్యక్షా, విద్యా రంగానికి సంబంధించిన డిమాండ్‌పై జరిగే చర్చలో పాల్గొనే అవకాశం కలుగజేసినందుకు తమకు ధన్యవాదాలు. ఏ రాష్ట్ర ప్రగతి అయినా ఆ రాష్ట్రంలో నెలకొన్నటువంటి అక్షరాశ్యత, అదేవిధంగా విద్యా పురోభివృద్ధికి సంబంధించిన అవకాశాలు, విద్యారంగం అభివృద్ధి, వీటన్నింటిమీద ఆధారపడి వుంటుందనేది మనందరికి తెలిసిన విషయమే. అందుకే ఈనాడు విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత కలిగించడం జరుగుతోంది. విద్య అనేది సామాజిక అవసరమే కాకుండా, సామాజిక బాధ్యతగా కూడా మారిందని తెలియజేస్తున్నాను. ఈనాడు వ్యక్తిగతంగా కానీయండి, కుటుంబపరంగా కానీయండి, సామాజికపరంగా కానీయండి , విద్య అనేది అభివృద్ధిని సాధించడానికి, స్వయంసమృద్ధిని సాధించడానికి ఒక ఆయుధంగా మనం ఉపయోగించుకునే అవకాశం వుందని తెలియజేస్తున్నాను. అటువంటి ప్రాధాన్యత కలిగిన విద్యారంగానికి సంబంధించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు చెప్పిన ఒక అంశం గమనంలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. '' మనం కావాలనుకున్న సమాజాన్ని స్థాపించుకోవాలంటే, దానికి అవసరమైన, అనుగుణమైన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టి , దాని అమలుకు కృషిచేయడమే ఏ ప్రభుత్వానికి అయినా లక్ష్యం కావాలి'' అని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తెలియజేశారు. అటువంటి

విద్యకు సంబంధించి ఈనాడు మన రాష్ట్రంలో నెలకొన్న అక్షరాస్యత శాతాన్ని కాని, విద్యాభివృద్ధి అవకాశాలు కాని ఒకసారి పరిశీలన చేసుకుంటే , మన రాష్ట్రంలో 1981లో అక్షరాస్యత 30 శాతం వుంటే 1991లో 44 శాతం వుంది. 1991లో మన రాష్ట్రంలో 44 శాతం అక్షరాస్యత వున్నప్పుడు మనకన్నా తక్కువ అక్షరాస్యత వున్న రాష్ట్రాలు ఐదు వున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఉత్తర్‌ప్రదేశ్ , ఒరిస్సా. 1977 లో మనం సాధించిన అక్షరాస్యత శాతం 54 కాగా, 1991లో మనకన్నా తక్కువగా అక్షరాస్యత వున్న రాష్ట్రాలు నాలుగు వున్నాయి. అందులో కూడా మూడు రాష్ట్రాలు మనకన్నా అత్యధిక అక్షరాస్యతను 1977లో సాధించగా, బీహార్ మాత్రం యింకా వెనుకబడి వున్నది. అక్షరాస్యతా శాతాన్ని గురించి ఆలోచించినప్పుడు మన రాష్ట్రంలో , ప్రధానంగా రూరల్ ఏరియాస్‌లో 46 శాతం, అర్బన్ ఏరియాలో 77 శాతం వున్న విషయం గమనంలోకి తీసుకోవాలి. కేరళ విషయం ఆలోచిస్తే రూరల్ అండ్ అర్బన్ ఏరియాస్‌లో అక్షరాశ్యత 93 శాతం వున్న విషయం మనం గుర్తుంచుకోవలసిన అవసరం వుంది. 1997లో 54 శాతం వున్న అక్షరాస్యతను 2001 నాటికి 61 శాతానికి చేర్చగలిగామంటే ఆ ఘనత తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు గారిదే. అదే విధంగా 45 ఆర్టికల్‌ను మనం చూసినప్పుడు, రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత 14 సంవత్సరాల వయసు వచ్చేవరకు బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్య కల్పించడం కొరకు ప్రతి ప్రభుత్వం కృషి చేయాలని స్పష్టంగా వుంది. దాన్ని అమల్లో ఎంతవరకు చేయగలమో ఆలోచన చేయవలసిన బాధ్యత వున్నది. ఈవిధంగా నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడం ద్వారా జపాన్ దేశం 1910 నాటికే 98 శాతం అక్షరాస్యతను సాధించగలిగింది. ఇజ్రాయల్ కూడా అదే బాటలో పయనించి అక్షరాశ్యతను సాధించింది. విద్య అనే సాధనాన్ని ఉపయోగించడం ద్వారా రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి చేయడానికి వీలవుతుందని, దాన్ని ఆయుధంగా ఉపయోగించి ఆ దేశాలు రుజువు చేశాయి. మన రాష్ట్రంలో ఎన్‌రోల్‌మెంట్ శాతం డిఫరెంట్ స్టేజెస్‌లో ఎలా వుందనేది ఆలోచిస్తే , ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో 90 లక్షలమంది, సెకండరీ ఎడ్యుకేషన్‌లో 36 లక్షలమంది, హైయర్ ఎడ్యుకేషన్‌లో 7 లక్షలమంది, డిగ్రీ కళాశాలలలో 4 లక్షల 60 వేలమంది, ప్రొఫెషనల్ కోర్సెస్‌లో 44 వేలమంది, మెడికల్‌లో 10 వేలమంది, టెక్నికల్‌గా 72 వేలమంది, టీచర్ ట్రైనింగ్‌లో 13 వేలమంది, ప్రాథమిక విద్యనుండి ప్రారంభమై ఉన్నత విద్యకు వెళ్లేవరకు విద్యావకాశాలు తగ్గినట్లు మనమందరం గుర్తుంచుకోవాలి. రాష్ట్రంలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజెస్‌లో నమోదైన నిరుద్యోగుల విషయం ఆలోచిస్తే , ఇంజనీరింగ్ విద్యార్థులు 17,900 మంది, మెడికల్ విద్యార్థులు 2,350 మంది, పోస్ట్‌గ్రాడ్యుయేట్స్ 18,136, గ్రాడ్యుయేట్స్ 3 లక్షల పైచిలుకు, ఇంటర్‌మీడియేట్ విద్యార్థులు 4,50,000, మెట్రిక్యులేట్స్ 10,78,000 అనే విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా మిగతా రాష్ట్రాల విషయం ఆలోచించినప్పుడు మనకంటే అక్షరాస్యత అధికంగా వున్న రాష్ట్రాలలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజెస్‌లో నిరుద్యోగులుగా నమోదు చేసుకున్న వారి శాతం ఎక్కువ వున్న విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. కేరళలో 35 లక్షలమంది, మహరాష్ట్రలో 39 లక్షలమంది, తమిళనాడులో 38 లక్షలమంది, వెస్ట్‌బెంగాల్‌లో 57 లక్షలమంది , ఈవిధంగా అకక్షరాస్యతా శాతం పెరిగిన చోట్ల ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజెస్‌లో నమోదు చేసే వారి సంఖ్య ఎక్కువగా వుంది. ఇలాంటి సమస్యలు పరిష్కరించడంకోసం మనం విజన్ 2020 లో నిర్దేశించుకున్న విధానం ప్రకారం వ్యవసాయికంగా, పారిశ్రామికంగా , సేవల రంగంలో అవసరమైన అవకాశాలను పెంపొందించడం ద్వారా , విద్యకు ఒక భద్రతాభావం, సేవల రంగంలో భద్రతాభావం కల్పించడం ద్వారా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. అప్పుడే సంపూర్ణ అక్షరాస్యత పట్ల సర్వులు ఆకర్షితులు కావడం, దాన్ని సాధించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయడం జరుగుతుంది. యస్‌సి, యస్‌టి వర్గాలకు సంబంధించిన విద్యను గురించి ఆలోచిస్తే , యస్‌సిలలో అక్షరాస్యత 32 శాతం వుంది. యస్‌సి పురుషులలో 42 శాతం, స్త్రీలలో 21 శాతం అక్షరాస్యత కాగా, మొత్తం మీద యస్‌సి అక్షరాస్యతా శాతం 32 వుంది. అక్షరాస్యత 20 శాతం కంటే తక్కువగా వున్న జిల్లాలను గురించి ఆలోచిస్తే మహబూబ్‌నగర్ , మెదక్, నిజామాబాద్ జిల్లాలలో ఆ విధంగా 20 శాతంకంటే తక్కువ అక్షరాస్యత వుంది. అక్షరాస్యత సంతృప్తికరంగా వున్న జిల్లాలను గురించి ఆలోచిస్తే మన రాజధాని నగరం హైదరాబాదు, గోదావరి జిల్లాలు వున్నాయి. అధ్యక్షా, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌లో అక్షరాశ్యతా శాతం గురించి ఆలోచించినప్పుడు అక్షరాశ్యత వారిలో 17 శాతం మాత్రమే వుంది. 15 శాతం కంటే అక్షరాస్యత తక్కువగా వున్న మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాలలో వీరి అక్షరాస్యతా శాతాన్ని పెంపొందించవలసిన అవసరం వుంది. హైదరాబాద్, కర్నూల్ , అనంతపురం, గోదావరి జిల్లాలలో వీరి అక్షరాస్యతా శాతం సంతృప్తికరంగా వుంది.

యస్‌సి, యస్‌టి , అంతే కాకుండా అన్ని వర్గాల వారికి విద్యావకాశాలను కల్పించి అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. సాంఘికసంక్షేమ శాఖ తమ వార్షిక బడ్జెట్‌లో 70 శాతం విద్యాభివృద్ధికి వెచ్చిస్తున్న విషయం తమదృష్టికి తీసుకువస్తున్నాను.

మ.2.00

రాష్ట్రంలో దాదాపు 227 రెసిడెన్షియల్ స్కూల్స్, 2210 హాస్టల్స్, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తూ 3 లక్షల 38 వేల 740 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్న విషయం తమ ద్వారా తెలియజేస్తున్నాను. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా రెసిడెన్షియల్ స్కూల్స్ 65, హాస్టల్స్ 505, ఆశ్రమపాఠశాలలు 507, ఏకోపాధ్యాయపాఠశాలలు 4957, మాబడి పాఠశాలలు 2350, మొత్తం 8354 విద్యాసంస్థల ద్వారా 3 లక్షల 90 వేలమందికి విద్యావకాశం కల్పిస్తున్న విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు మైనారిటీలలో విద్యావకాశాలను పెంపొందించడం కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. 1986 జాతీయ విద్యా విధానం క్రింద , విద్యాపరంగా వెనుకబడిన మైనారిటీల కోసం ముషీరాబాద్, జహీరాబాద్, బోధన్, ఆత్మకూర్, నంద్యాల, కదిరి, కడప, రాయచోటి , కర్నూల్, ఈ తొమ్మిది బ్లాక్‌లలో పూర్తిగా దృష్టిని సారించి అభివృద్ధిని సాధించడం జరిగింది. 2001-02 సంవత్సరం నాటికి సవరించిన అంచనాల ప్రకారం రు. 15.64 కోట్లు వెచ్చిస్తే , 2002-03 బడ్జెట్‌లో బడ్జెట్ అంచనాగా రు. 20 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ డబ్బుతో పాఠశాల భవనాలు, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్ నిర్మాణం మొదలైన కార్యక్రమాల కొరకు వెచ్చించడం కోసం కృషి చేస్తున్న విషయం తమద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాము. 43,500 మంది మైనారిటీలకు చెందిన మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ యిప్పించడమే కాకుండా 100 ఉర్దూ సార్వత్రిక పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రాథమిక తరగతులలో చదువు మానివేసిన వారికి చదువును కొనసాగించడం కోసం, 3500 మంది విద్యార్థులకు అవకాశం కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. అదేవిధంగా రు. 1 కోటి 17 లక్షల వ్యయంతో 11 ఉర్దూ కంప్యూటర్ కేంద్రాలలో 1500 మంది మైనారిటీ విద్యార్థులకు కంప్యూటర్ కోర్సులలో శిక్షణ యిప్పించడం జరుగుతోంది. కేవలం మైనారిటీ సోదరుల కోసం ఈనాడు రాష్ట్రంలో 4 ఉర్దూ మీడియం పాఠశాలలు, 4 ఉర్దూ జూనియర్ కళాశాలలు, 3 ఐటిఐ కళాశాలలు, 3 పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేసిన విషయం తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. బిసి హాస్టల్స్‌లో మైనారిటీలకు సంబంధించి కావలసిన అవకాశాలను పెంపొందించేందుకు 3 శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేసిన విషయం మనవి చేస్తున్నాను. అదే విధంగా రాష్ట్రంలో స్పెషల్ స్కూల్స్ ఎన్నో నెలకొల్పడం జరిగింది. డెఫ్ అండ్ డంబ్ విద్యార్థులకోసం 3, డెఫ్ విద్యార్థులకోసం 27, బ్లయిండ్ విద్యార్థుల కోసం 21, హ్యాండీ క్యాప్డ్ విద్యార్థులకోసం 5, మెంటల్లీ రిటార్డెడ్ విద్యార్థుల కోసం ఒకటి, ఈవిధంగా 57 పాఠశాలలను నెలకొల్పడం ద్వారా 5800 మంది విద్యార్థులకు , 637 మంది టీచర్స్‌తో శిక్షణా కార్యక్రమాలను ఈ రాష్ట్రంలో సక్రమంగా నిర్వహిస్తున్న విషయం తమ ద్వారా తెలియజేస్తున్నాను. అంగవైకల్యం వున్న వారికి కూడా ఇతర విద్యార్థులతో సమానంగా అవకాశాలను కల్పించి, వారు మానసిక ఎదుగుదలద్వారా ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకొని, ముందుకుపోయేందుకు కృషి చేస్తున్నాము. సమాజం కల్పించే ప్రతి అవకాశాన్ని వారు ఉపయోగించుకొని, ఆత్మవిశ్వాసంతో ముందుకు పయనించాలనే వుద్దేశంతో 20 అంధుల కేంద్రాలను, 20 బధిరుల కేంద్రాలను, 600 మంది విద్యార్థులను చేర్చుకునే కెపాసిటీతో, 2002-03 సంవత్సరంలో రు. 2.25 కోట్లు కేటాయించి సమర్థవంతంగా నిర్వహిస్తున్న విషయం తమ ద్వారా సభదృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు ఈ రాష్ట్రంలో వున్న ఇన్‌స్టిట్యూషన్స్ గురించి ఎడ్యుకేషన్ పరంగా ఆలోచిస్తే , సెంట్రల్‌గవర్నమెంట్ పరంగా 65, స్టేట్‌గవర్నమెంట్ పరంగా 5594,జిల్లాపరిషత్ ఆధ్వర్యంలో 5371, మండల్ వ్యవస్థ ద్వారా 51,945, మునిసిపాలిటీల ఆధ్వర్యంలో 1856, ఎయిడెడ్ సంస్థలుగా 3303, అన్‌ఎయిడెడ్ సంస్థలుగా 6471, ఈవిధంగా 74,605 విద్యాసంస్థలు వున్నాయి. ఇందులో ప్రైమరీ విద్య కోసం 55,416 సంస్థలు, అప్పర్ ప్రైమరీ విద్యకోసం 95300 సంస్థలు, హైస్కూల్స్ కొరకు 9659 సంస్థలు ఈ రాష్ట్రంలో వుండి, పల్లె పల్లెలో విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న విషయం తమద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఎందరో మేధావులు, విద్యావంతులు విద్యాభివృద్ధికోసం ఎంతగానో కృషి చేసిన విషయంం తమకు తెలుసు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, కట్టమంచి రామలింగారెడ్డిగారు, నూకల

పురుషోత్తమరెడ్డిగారు, త్రిపురనేని రామస్వామి చౌదరి గారు, ఉస్మాన్‌ఖాన్ గారు, ఉన్నవ లక్ష్మీనారాయణ గారు, వీరందరి కృషి చిరస్మరణీయం . 1994-95 సంవత్సరంలో విద్యా రంగంలో వినూత్న విప్లవానికి నాంది పలికామని చెప్పడానికి పూర్తిగా అవకాశాలు వున్నాయి. విజన్ 2020లో నిర్దేశించిన విధంగా ఈనాడు వున్న 61 శాతంవున్న అక్షరాశ్యతను 2005 నాటికి 95 శాతం సాధించే ప్రక్రియలో భాగంగా నాలెడ్జ్ సొసైటీని నిర్మించుకునే విధంగా ఈనాడు మన ముఖ్యమంత్రి గౌరవ చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్ణయించుకొని, దశను, దిశను నిర్దేశించుకొని, దాన్ని సాధించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న విషయం తమ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మానవ వనరుల అభివృద్ధికి , తద్వారా సాంఘిక , ఆర్థిక పురోగతికి విద్యను సాధనంగా గుర్తించి, ప్రతి కిలోమీటర్ పరిధిలో ఒక ప్రాధమిక పాఠశాలను, 3 కిలోమీటర్ల పరిధిలో ఒకప్రధమికోన్నత పాఠశాలను, 5 కిలోమీటర్ల పరిధిలో ఒక ఉన్నత పాఠశాలను నెలకొల్పాలని నిర్ణయించుకొని, దానికి సంబంధించి పరిశీలన చేసి కిలోమీటర్ పరిధిలో నెలకొల్పవలసిన ప్రాధమిక పాఠశాలలు 7189 , 3 కిలోమీటర్ల పరిధిలో నెలకొల్పవలసిన అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 2,17,620, 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్నత పాఠశాలలు 21,109 నెలకొల్పవలసిన బాధ్యత ఉన్నట్లుగా ఈ ప్రభుత్వం గుర్తించింది. గత సంవత్సరం 7351 ప్రాధమిక పాఠశాలలను నెలకొల్పడమే కాకుండా 4352 ప్రాధమిక పాఠశాలలను ప్రాధమికోన్నత పాఠశాలలుగా, 1100 ప్రాధమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ప్రభుత్వం నేడు విద్యా కమిటీలను వేయడం, ప్రతి పాఠశాలకు పాఠశాల కమిటీలను వేయడమే కాకుండా, మండల్, జిల్లా స్థాయిలలో కూడా విద్యాకమిటీలను వేయడం జరిగింది. విద్యా సంస్థల అభివృద్ధిలో వారిని భాగస్వాములుగా చేయడం ద్వారా ప్రత్యేక కృషి చేస్తూ, ప్రజల భాగస్వామ్యంతో, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఉన్నత విద్య అందించాలనే చిత్తశుద్ధితో ఈ రోజు ప్రభుత్వం కృషి చేస్తోంది.

మ.2.10

రాష్ట్రంలో 60 వేల మంది విద్యా వాలంటీర్లను రిక్రూట్ చేసుకోవడం జరిగింది. ఎక్కడయితే, ఎప్పుడయితే ఉపాధ్యాయులకు సరైన శిక్షణ ఇవ్వాలో అటువంటి వారికి సరైన రీతిలో బోధన జరపడం కోసం ఈ తాత్కాలిక ఏర్పాటు చేసుకొనే అవకాశాన్ని విద్యా కమిటీలకు కల్పించి, ఈ 60 వేల విద్యావాలంటీర్లను నియమించడం ద్వారా ఒక మంచి ప్రక్రియకు ప్రభుత్వం నాంది పలకడం జరిగింది. అవసరమైన మేరకు విద్యారంగానికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తున్నది. అదే విధంగా 1 లక్షా, 72 వేల మంది టీచర్స్‌ను రిక్రూట్ చేయడమే కాకుండా, రాష్ట్రంలో ఉన్నటువంటి అధ్యాపకులకు అవసరమైన మేరకు అవసరమైనప్పుడు శిక్షణా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఒక మంచి ప్రక్రియకు నాంది పలికి విద్యా విధానాన్ని సమర్థవంతంగా ఈ తెలుగుదేశం ప్రభుత్వం నిర్వహిస్తున్నదని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఎవరయితే చిన్న పిల్లలు తమ చదువును కొనసాగించలేకపోతున్నారో , చదువును మధ్యలో మానివేస్తున్నారో అటువంటి వారు తమ చదువుల్ని కొనసాగించడం కోసం వారికి అవసరమైన అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఈ రోజున ఆలోచిస్తే, పరీక్షలను సమర్థవంతంగా , సక్రమమైన పద్ధతుల్లో నిర్వహిస్తూ ప్రభుత్వం తన సమర్థతను చాటుకుంటున్నది. ....

(బెల్)

పరీక్షల నిర్వహణలో గతంతో పోలిస్తే, ఎక్కడా ఎటువంటి రిమార్క్ లేకుండా బాధ్యతాయుతంగా పరీక్షల్ని నిర్వహించడం జరుగుతున్నది. ఈరోజున 9 లక్షల 80 వేల మంది విద్యార్థి, విద్యార్థినులు పదవ తరగతి పరీక్షకు హాజరవుతున్నారు. ఈ రోజు లాస్ట్ ఎగ్జామ్. అదే విధంగా 10 లక్షల 6 వేల మంది ఇంటర్మీడియేట్ పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు వివిధ పరీక్షలకు హాజరవుతున్నప్పటికీ నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పరీక్షలను నిర్వహించడం ఈ ప్రభుత్వం యొక్క సమర్థతను చాటి చెపుతున్నది. అక్షరాస్యతా శాతాన్ని పెంచడమే కాకుండా, చదువుకున్న వాళ్లను సమాజ అభివృద్ధిలో భాగస్వాముల్ని చేయాలనే లక్ష్యంతో అక్షర సంక్రాంతి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందులో భాగంగానే, 15-30

సంవత్సరాల మధ్య వయస్సుగల ఒక కోటి మంది నిరక్ష్యరాస్యుల్ని అక్షరాస్యులుగా చేయాలనే లక్ష్యంతో 2001,అక్టోబరు నుండి అక్షర సంక్రాంతి మొదటి దశను ప్రభుత్వం చేపట్టింది. మొదటి దశలో 28 లక్షల 36 వేల మంది నిరక్షరాస్యుల్ని అక్షరాస్యులుగా చేయడమయింది. రెండవ దశలో దాదాపు 35 లక్షల మందిని అక్షరాస్యులుగా చేయాలనే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టి నాంది పలికిందని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

గత ఆరు సంవత్సరాలుగా నారా చంద్రబాబునాయుడుగారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాపరంగా ఎంతో అభివృద్ధిని సాధించింది. రాష్ట్రంలో 23,898 పాఠశాలలు, 11,052 జూనియర్ కళాశాలలు, 253 డిగ్రీ కళాశాలలు, 42 బి.ఇడి కళాశాలలు, 156 ఇంజనీరింగ్ కళాశాలలు, 17 పాలిటెక్నిక్ కళశాలలు, 25 డి.ఫార్మసీ కళాశాలలు, 123 ఎం .సి.ఏ., 49 ఎం .బి.ఏ., 6 వైద్య కళాశాలలు, 6 డెంటల్ కాలేజీలును మంజూరు చేసి విద్యా రంగ వ్యాప్తికి ఈ ప్రభుత్వం చూపిస్తున్న చొరవ, చిత్తశుద్ధి తెలియచేస్తున్నదని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను. ఇక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించవలసిన అంశం ఏమిటంటే, ఇంత పెద్ద సంఖ్యలో కాలేజీలను ఏర్పాటు చేసినప్పటికీ, ప్రభుత్వం సంపూర్ణంగా పారదర్శకతతో ఉండటం వల్ల ఎక్కడా ఎటువంటి రిమార్కులకు ఆస్కారం ఇవ్వకుండా చేసినటువంటి కృషి ఎంతో అభినందించతగినది. గతంలో జరిగిన సంగతి మన అందరికీ తెలిసినదే. గతంలో కళాశాలల మంజూరు చేసిన విధానాలు లోపభూయిష్టంగా ఉండటం వల్ల ముఖ్యమంత్రులు గద్దె దిగిన సంఘటనలు కూడ ఉన్నాయి. కేవలం అయిదు, పది కళాశాలలను మంజూరు చేసినపుడే అటువంటి అక్రమ కార్యక్రమాలు చోటు చేసుకొంటే, 156 ఇంజనీరింగ్ కాలేజీలు ఏర్పాటు విషయంలో ఏ మాత్రం అక్రమాలకు ఆస్కారం లేకుండా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు, సమర్థతకు ప్రాధాన్యత ఇచ్చి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి, మంజూరు చేయడం జరిగిందని మీ ద్వారా సభకు తెలియచేస్తున్నాను.

ఈ రోజున విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ చూసినట్లయితే, పాఠశాల విద్యకు 3482 కోట్ల రూ.లను, ఇంటర్మీడియేట్, ఉన్నత విద్యకు రూ.878.77 కోట్లు, సాంకేతిక విద్యకు 88.27 కోట్ల రూ.లు కేటాయించుకోవడం జరిగింది. పాఠశాల విద్యకు సంబంధించి గత సంవత్సరపు కేటాయింపు కన్నా 450 కోట్ల రూ.లు, ఇంటర్మీడియేట్ విద్యకు 26 కోట్ల రూ.లు అదనంగా కేటాయించుకోవడం జరిగింది. అక్షరాస్యతా విషయంలో ఏ రాష్ట్రం అయితే ముందు ఉందో, ఆ రాష్ట్రంలో తమ బడ్జెట్‌లో 20 శాతం పైగా విద్యా రంగానికి కేటాయిస్తున్న విషయాన్ని మనం గమనంలోకి తీసుకోవాలి. ఈ రోజున రాష్ట్రంలో మిగిలిన విద్యారంగ అవసరాలు ఏమిటో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, అందుకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పాఠశాలల్లోనూ, కళాశాలలోనూ క్రియేట్ చేసేందుకు ప్రభుత్వం ఇంకా కొంచెం శ్రద్ధ వహించి మరింత సమర్థవంతంగా విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. విజన్ 2020లో నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి , 2005 సంవత్సరం నాటికి 90 శాతం అక్షరాస్యతా శాతాన్ని సాధించడానికి గాను మా నాయకులు నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేస్తున్న కృషికి హృదయపూర్వకంగా అభినందిస్తూ ఈ అవకాశం కల్పించినందుకు మీకు నా ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఆర్. సాయినాథ్ గౌడ్ (గుత్తి):- అధ్యక్షా, 257 కోట్లతో వివిధ పథకాలకు నిధులు కేటాయిస్తూ, 2002-03 సంవత్సరానికి వెనుకబడిన తరగతుల శాఖకు ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నేను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను.

తెలుగుదేశం ప్రభుత్వం బి.సి.ల కోసం ఎన్నో అభ్యుదయ పథకాలను, రాజకీయ సంస్కరణలను ప్రవేశపెట్టింది. తరతరాలుగా ప్రత్యేకించి, కాంగ్రెస్ హయాంలో పెత్తందార్ల చేతిలో వారు నలిగిపోయారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ఎటువంటి గుర్తింపుకు నోచుకోకుండా అడగంటిపోయారు. అటువంటి తరుణంలో 1983లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి

వచ్చింది. వచ్చి రావడంతోనే , బి.సి. ల కోసం విప్లవాత్మక పథకాలను అమలు చేసింది. వారి జీవితాల్లో కొత్త వెలుగును నింపి రాజకీయంగా చైతన్యవంతులను చేస్తున్నది.

తెలుగుదేశం పార్టీ అమలు చేసిన అతి ముఖ్యమైన సంస్కరణల్లో చెప్పుకోదగ్గవి -- పటేల్, పట్వారీ, కరణాల వ్యవస్థను రద్దు చేయడం, పంచాయితీ సమితుల స్థానంలో మండలాల వ్యవస్థను ప్రవేశపెట్టడం . ఈ రెండు సంస్కరణల కారణంగా బి.సి.ల్లో ఆత్మవిశ్వాసం ఏర్పడింది. అందువల్ల వారి రాజకీయ ప్రాతినిధ్యం పెరిగింది. ఆనాడు 320 సమితి అధ్యక్షుల్లో బి.సి.ల ప్రాతినిధ్యం సుమారు 10 నుండి 15 శాతానికి మించలేదు. ఇప్పుడు మండలాల కారణంగా, 1104 మండలాల్లో 40 శాతానికి పైగా బి.సి. లు మండల అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఇందుకు నిదర్శనం . ఇదే దామాషాలో జిల్లా పరిషత్ అధ్యక్ష పదవుల్లో కూడా వారి ప్రాతినిధ్యం పెరిగింది. ఇంతటి సామాజిక మార్పును సాధించిన ఘనత నిస్సందేహంగా తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుంది.

ఇకపోతే, మంత్రి వర్గాలలో కూడ బి.సి. లకు ముఖ్యమైన శాఖలు ఇచ్చి వారిలో కూడ సమర్థత ఉంది అని ఋజువు చేసిన ఘనత కూడ మన ప్రభుత్వానిదే.

కాంగ్రెస్ ముఖ్యమంత్రులు బి.సి. లకు వెనుకబడిన తరగతుల శాఖ సాంఘిక సంక్షేమ శాఖ, పశు సంవర్ధక శాఖ, మార్కెటింగ్, మత్స్యశాఖ వంటి అప్రధాన శాఖలు ఇచ్చేవారు. హోం, రెవిన్యూ తదితర ముఖ్య శాఖలు ఏనాడూ ఇవ్వలేదు. కాని తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం హోం, రెవిన్యూ, ఎక్సైజ్, ఆర్థిక, మేజర్ ఇరిగేషన్, పంచాయితీరాజ్ వంటి ముఖ్యమైన శాఖలు ఇచ్చి బి.సి.లకు గుర్తింపు ఇచ్చింది. కాని అధికారుల నిర్లక్ష్య వైఖరితో మంచి పథకాలు సరిగ్గా అమలుకావడం లేదు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ''ఆదరణ '' వంటి పలు మంచి పథకాలను ప్రవేశపెట్టింది. అయితే అధికారుల అవినీతికి, అమలులో లోపాలకు పాల్పడుతుండటం వల్ల ఈ పథకం ఆశించిన లక్ష్యాలు సరిగ్గా నెరవేరడంలేదు.

''ఆదరణ'' క్రింద ఎంపిక చేసిన లబ్దిదారులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయకుండా రేపు రా, మాపు రా అని తిప్పుకుంటున్నాయి. ఈ పథకం అమలుకు అధికారులకు ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించి, వాటిని సాధించకపోతే క్రమశిక్షణా చర్యలను అధికారులపై తీసుకోవాలి. ఇందువల్ల మంచి ఫలితాలు వస్తాయి. ''ఆదరణ'' క్రింద గత సంవత్సరం 21 కోట్ల రూ.లు, ఈ సంవత్సరం 25 కోట్ల రూపాయాలను బడ్జెట్‌లో కేటాయించినప్పటికీ, గత సంవత్సరపు బడ్జెట్‌లో నుండి ఒక్కపైస కూడ ఇంతవరకు విడుదల చేయలేదు. కాబట్టి ఈపథకానికి ఉద్దేశించిన నిధులను తప్పనిసరిగా విడుదల చేయాలని కోరుచున్నాను. బ్యాంకు అధికారుల నుండి లబ్దిదారులకు తప్పనిసరిగా రుణాలు ఇచ్చేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, విద్యార్థులకు బోధనా రుసుంను, ప్రత్యేక రుసుంను తిరిగి చెల్లించడానికి సంబంధించి జారీ చేసిన 402 జి.ఓ. కూడా సక్రమంగా అమలుకావడం లేదు. ఈ జి.ఓ. అమలుకు 70 కోట్లు రూ.లు అవసరం కాగా, ప్రభుత్వం కేవలం 12 కోట్లు మాత్రమే ఇస్తున్నది. ఈ మొత్తాన్ని పెంచాలని కోరుతున్నాను. వెనుకబడిన తరగతుల అడ్వకేట్లకు స్టయిఫండ్ కోసం బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాన్ని కూడ విడుదల చేయడం లేదు. ఇందువల్ల ఈ వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని తగిన నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను.

మన ప్రభుత్వం బి.సి. ల కోసం అమలు చేస్తున్న చక్కని పథకాలలో అఖిల భారత పోటీ పరీక్షల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం కూడా ఒకటి. రాష్ట్రంలో ఇప్పుడు పనిచేస్తున్న 7 స్టడీ సర్కిళ్ల వల్ల అద్భుత ఫలితాలు వస్తున్నాయి. ఇప్పటివరకు ఐఎఎస్, ఐపిఎస్,

ఐఆర్ఎస్, ఐటి వంటి పరీక్షల్లో 40కి మించి ఉత్తీర్ణత సాధించారు. అయితే ఈస్టడీ సర్కిళ్ల సంఖ్యను మరింత పెంచాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం జిల్లాకు ఒక స్టడీ సెంటర్ చొప్పున ఏర్పాటు చేసి ఇందుకోసం నిధుల మొత్తాన్ని పెంచాలని కోరుతున్నాను.

రాష్ట్ర రాజధానిలో బి.సి. లకు ప్రత్యేకంగా ఒక భవనం కూడా లేదు. ఎస్.సి. లకోసం అంబేద్కర్ భవనాలను నిర్మించినట్లుగా బి.సి. లకోసం ప్రభుత్వం ఒక భవనం నిర్మించి సదుపాయం కల్పించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.
మ.2.20

శ్రీ ఎం. వెంకటసుబ్బయ్య (రేపల్లె):– అధ్యక్షా, ఈ హౌసింగ్ డిమాండు మీద నేను మాట్లాడే అవకాశం కల్పించినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 1979 నుంచి 2001 వరకూ 39,61,981 గృహాలు కట్టడం జరిగింది. ఈ హౌసింగ్ ప్రోగ్రాము 1983 నుంచి బాగా మన రాష్ట్రంలో చేపట్టడం జరిగింది. స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు, ఆ తర్వాత గౌ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ కార్యక్రమాన్ని పేద వర్గాల కోసం ఎంతో శ్రద్ధతో చేపట్టడం జరిగింది. ఐవైె, ప్రత్యేక హౌసింగ్ కలిపి 40 లక్షల ఇళ్లు కట్టడం జరిగింది. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా, అన్ని రాష్ట్రాలూ కలిపినప్పటికీ కూడా సమానం కాని విధంగా ఈ హౌసింగ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఈరోజున కొన్ని ఇబ్బందులు మనం ఊహించని విధంగా నిరుపేదలకు ఎదురవుతున్నాయి. ఈ హౌసింగ్ కార్యక్రమంలో ఎదురయ్యే ఈ ఇబ్బందుల గురించి గౌ.ముఖ్యమంత్రి గారికి తమ ద్వారా సూచన చేయడానికి ఈ అవకాశాన్ని నేను తీసుకున్నాను.

ఈరోజు ఎస్సి, ఎస్టిలలో వారు ఒక ఇల్లు కట్టుకోవాలంటే చాలా మంది నుంచి పర్మిషన్సు తీసుకోవాలి. విఎఓ, ఆర్ఐ, ఎమ్మార్వో లతో బాటు డిఇ, ఏఇ, ఎఎం, చివరికి కలెక్టరు గారి నుంచి కూడా రావాలి పర్మిషను. కూలి చేసుకునే ఒక నిరుపేద ఇంతమంది అధికారులను కలిసి, పర్మిషన్సు తీసుకోవడం ఎంతో కష్టసాధ్యమైన విషయం. ఇంతమంది నుంచి పర్మిషన్సు తీసుకోడానికి కొన్ని ఇబ్బందులు ఆ పేదవాడికుంటాయి. ఎందుకంటే డైరెక్టుగా చెప్పకూడదుగానీ, ' ధనం ' కూడా అవసరం. విఎఓ, ఎమ్మార్వో ల నుంచి పేదవాడైన ఎస్సి, ఎస్టి రూ.13 వేలు ఆదాయం ఉందని సర్టిఫికెట్ తెచ్చుకోవాలి. ఈ షరతు అయితే పెట్టారు గాని, ప్రతి వాడూ విఎఓ, ఎమ్మార్వో ల నుంచి పర్మిషను కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆలోచిస్తే, ఇది అవసరమా? ఇంత ఇబ్బంది పెట్టి ఒక ఎస్సి, ఎస్టి పేద వాడికి ఇది అవసరమా? కనీస అవసరమైన 2 సెంట్లు స్వంత స్థలం ఉందని, ఇల్లు కట్టుకోడానికి ఇది అవసరం. కాని రూ.13 వేలు ఆదాయం ఉందని ఒక ఎస్సి, ఎస్టి ని సర్టిఫికెట్ తెచ్చుకోమనడం చాలా ఇబ్బందికరం.

మనం కట్టే ఇల్లు ఒక నిరుపేదకి కట్టాలి. పేదవాడికి కట్టాలి. మరి అటువంటి పేదవాడికి ఈ అందరి ఆఫీసులు తెలుసా? పర్మిషను అతడు తెచ్చుకోవడం సాధ్యమా? వాస్తవంగా ఇది అతడికి అడ్డంకిగా ఉంటోంది.

ఈరోజు 'ట్విన్ హౌస్' కి అవకాశం ఇచ్చాము. తల్లిదండ్రులు, తండ్రీ కొడుకు కట్టుకుంటున్నారు. కాని దానికి ప్లింత్ ఏరియా 217 అడుగుల కంటే మించకూడదని అన్నారు. పేదవాడికి పెద్ద ఇల్లు కావాలంటే, మధ్యలో ఆగిపోతే, అప్పుల పాలవుతాడని ఇలా పెట్టారు. కాని తలుపు అక్కడ, కిటికీ ఇక్కడ అంటూ నిర్బంధించకూడదు. భారతదేశంలో హిందూ సాంప్రదాయం ప్రకారం అతని ఇంటికి అతనికి స్వేచ్ఛ నివ్వాలి. ప్లింత్ ఏరియాలో రెస్ట్రిక్షన్ చేయండి. కాని తలుపు అటువైపు, కిటికీ ఇటువైపు, వాకిలి అటు అంటూ పై నుంచి వచ్చే ఆదేశాల పేరుతో వాటిని అమలు చేసే కింది స్థాయి అధికారులు చాలా

ఇబ్బందులు పెడుతున్నారు. ఫలితంగా ఆ పేదవాడికి ఇంటి మీద మోజు కూడా పోతోంది. ఒక నిరుపేద కార్మికుడు రూ.20 వేలతో ఇల్లు కట్టుకోవాలంటే నిజానికి అతని వద్ద రూ.100 కూడా ఒక రోజుకు ఉండవు. మరి ఎట్లా ఇల్లు కట్టుకుంటాడు? ఇది చాలా కష్టమైన విషయం. ఈరోజు మన యంత్రాంగం మొత్తం ఆ పేదవాడి ఇంటికి వెళ్లి, ఇల్లు కట్టుకోడానికి ఆశ కల్పించాలి. అంతేగాని అతడిని నీరు కార్చకూడదు. గతంలో ట్విన్ హౌస్ పథకాన్ని బినామీ పేర్లతో కట్టుకుంటున్నారని ప్రభుత్వం ఆపివేసింది. తప్పు లేదు. కట్టిన చోట వాకిలి, కిటికీ వంక పెట్టి డబ్బు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు.

బిల్సు పేయింగ్ విధానం ఉంది. రూ.20 వేలల్లో రూ.2 వేలుతో వ్యక్తిగత మరుగుదొడ్డి కట్టుకోవాలి. మొత్తం రూ.18 వేలు ఐఎవై లో ఎస్‌సి, ఎస్‌టి పేదవారికి ఇస్తున్నాము. డబ్బు జిల్లాలో కలెక్టరు గారి వద్ద ఉంటుంది. కాని బిల్సు పేమెంటు ఇవ్వరు. కరెక్టు టైముకి ఇవ్వరు. పెట్టుబడి పెట్టడానికి పేదవాడి వద్ద డబ్బు ఉండదు. కనీసం దానిని 3 భాగాలు చేసి, రూ. 6 వేలు, రూ. 6 వేలు,రూ. 6 వేలు, చొప్పున ఇవ్వండి. అలా ఇస్తే అంచెలంచెలుగా తర్వాతి కట్టుబడికి పెట్టుబడిగా పెట్టి, ఇల్లు పూర్తి చేస్తాడు. అలా 3 నెలలకు ఇస్తే అతడు చేయగలుగుతాడు. లేకపోతే రూ. 100 కూడా లేని అతడు ఎట్లా కంటిన్యూ చేస్తాడు? మన వద్ద డబ్బు ఉంది. ముఖ్యమంత్రి గారు పేదవాడికి ఇల్లు కట్టి ఇవ్వాలనుకుంటున్నారు. స్వర్గీయ ఎన్‌టి రామారావు గారి ధ్యేయం కూడా అదే. దేశంలో ఎక్కడా లేని విధంగా కడుతున్నాం. నిరుపేద చేతిలో రూ.50 కూడా ఉండని వాడు రూ.20 వేలతో ఎలా కట్టుకుంటాడు? మనం ఇచ్చే డబ్బు కరెక్టుగా ఇవ్వకపోతే అది సాధ్యం కాదు. రూ.6 వేలు చొప్పున మూడు సార్లు ఇవ్వాలి. ఈ దిశలో ఆలోచించి కరెక్టుగా ఇస్తున్నామా లేదా అనేది రెవ్యూ చేయాలి.

వాస్తవం ఏమిటంటే, అధికారులు గాని, ప్రజాప్రతినిధులు గాని దళితవాడలకు వెళ్లి ఎస్‌సి లకు, ఎస్‌టి లకు మీరు ఇల్లు కట్టుకోవాలి, డాబా కట్టుకోవాలి, మమ్మల్ని ఏం చెయ్యమంటారు, రూ.20 వేలు ఇస్తాము అని చెప్పగలిగితే వారెంతో ఆనందంతో ఇళ్లు కట్టుకోడానికి ముందుకు వస్తారు. వాళ్ల రెస్క్యూకి ప్రభుత్వం రావాలి. లేకపోతే వారు అప్పుల పాలవుతున్నారు. ఈరోజున ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇల్లు కట్టాలని, మరుగుదొడ్డి కట్టాలని ఆ ఆలోచనతో రాష్ట్ర వ్యాప్తంగా నిధులు కేటాయిస్తున్నారు. రూ. 2 వేలతో వ్యక్తిగత మరుగుదొడ్డి కట్టవచ్చు. కట్టుకోవచ్చునని సిబ్బంది ధైర్యం వారిలో కలిగించాలి. ఈరోజున పేదవాడు ఇల్లు కట్టుకోవాలంటే దరఖాస్తు చేస్తే, ఎప్పటికి దానిని శాంక్షను చేస్తారు? ఎన్ని రోజులకు అవుతుంది? ఎండి, ఎమ్మార్వో, కలెక్టరు ఆఫీసులు వారికి తెలుసా? దరఖాస్తు చేశాక ఒక నిర్దిష్టమైన టైములో శాంక్షను అయిందని చెప్పి, రూలు పెట్టకపోతే పేదవాడికి తెలియదు.

మ . 2 . 30

అలాగే ఈరోజు ఎంతో ఆలోచన చేస్తున్నాము . పేదవాడిని దృష్టిలో పెట్టుకుని కష్టజీవి, కార్మికుడు వీరందరికోసం హుసింగ్, ఇండివిడ్యుయల్ లెట్రిన్స్ , పేదవారికి కాలనీలు, సిమెంట్ రోడ్లు వంటి కార్యక్రమాలు గౌరవ ముఖ్యమంత్రిగారి హయాములో చాలా చక్కగా జరుగుతున్నాయి . వారికి ఇందులో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా, స్వయంగా వారితో మాట్లాడి, రూల్స్‌కు లోబడి, ఏ పద్ధతిలో చేస్తే ఏ పద్ధతిలో ఈ సదుపాయాలు కల్పిస్తే వారికి ఉపయోగకరంగా ఉంటుందో గమనించి చేయకపోతే వారు ఇబ్బందిపడతారు దీనిపై మంత్రిగారు తగు సూచనలు ఇవ్వాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ మాతంగి నర్సయ్య : అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని 2020 విజన్‌కు స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దాలనే సదుద్దేశ్యంతో , ముఖ్యంగా విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే అన్ని విధాలుగా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందనే ఉద్దేశ్యంతో విద్యాపరంగా ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి, ప్రతివ్యక్తి విద్యను ఆర్జించాలనీ, ఎన్నో పాఠశాల భవనాలను, కాలేజీలను నిర్మిస్తూ, చదువు రాని మహిళలకు కూడా అక్షర సంక్రాంతి ద్వారా చదువు నేర్పించి తద్వారా వారి పురోగతికి దోహదపడుతున్నది . స్వాతంత్ర్యం వచ్చి న తరువాత 30 సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ఈ రాష్ట్రం

1983 నుండి విద్యాపరంగా ఎన్నో సంస్కరణలు తీసుకుని వచ్చి ఎంతో కృషిచేస్తున్న ప్రభుత్వ అన్ని విధాలుగానూ అభినందనీయమైంది . ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజ్ ఇస్తామని మొన్నకూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఎనౌన్స్ చేశారు . నా నియోజకవర్గంలోని పెల్లలూరు మండలం, ఎండపల్లి గ్రామంలో జూనియర్ కాలేజ్‌కు అప్లయి చేయడం జరిగింది . దయచేసి మంత్రిగారు త్వరగా శాంక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను . పిల్లలు చదువు మాని ఇంటివద్ద ఉంటున్నవారికి బ్రిడ్జికోర్సులు పెట్టి చదువు చెప్పించేందుకు ప్రయత్నం చేయడం జరుగుతున్నది . గోదావరి ఖని ఏరియాలో 4 లక్షల మంది ఉంటే మా దగ్గర ఎంతోమంది విద్యావేత్తలు ఉద్యోగాలు లేక ఇబ్బందిపడుతున్నారు . వేలాదిమంది పిల్లలు చదువు లేకుండా బజార్లలో తిరుగుతున్నారన ఉద్దేశ్యంతో సింగరేణి యాజమాన్యం పాఠశాలలు నిర్మించి దాదాపు 4 లక్షల మందికి విద్యాబోధన చేస్తున్నారు . ఈ పరిస్థితిలో సింగరేణి యాజమాన్యం విద్యాసంస్థల భూములు వారివే అయినందున ఈ విద్యాసంస్థలను తొలగించాలి లేకపోతే అడుగుకు రు 2 వంతున పీనల్ రెంట్ కట్టాలని వేధిస్తున్నారు . అటువంటి పరిస్థితిలో అక్కడ స్థానికంగా ఉన్న ఆ సంస్థలు ప్రభుత్వం చేసే నిర్ణయానికై ఎంతో ఆశతో, ఆవేదనతో ఎదురుచూస్తున్నారు . నేను విద్యా మంత్రిగారిని ప్రార్థించేది ఏమిటంటే, ఆ పాఠశాల భవనాలను తొలగించే ఆలోచన మానుకుని సింగరేణి కాలరీస్‌కు కరంటు, మంచినీరు, రోడ్ సౌకర్యం వంటి అన్ని సౌకర్యాలు కలిగించి విద్యాపరంగా ముందుకు తేవాలని కోరుతున్నాను .

నాకు అర్థం కాలేదు గానీ, హెచ్ ఎస్ సి 1, 2 సార్లు ఫెయిలయితే చదువు మానేవారు . నేను డిగ్రీకి వచ్చిన తరువాత, ఓపెన్ యూనివర్సిటీ నుండి అంతకుముందు పదిసార్లు ఫెయిలయిన వారు కూడా నేను కూడా డిగ్రీ పాస్ అయ్యానని చెబుతున్నారు . రెగ్యులర్‌గా చదివేవారికి, ఓపెన్ యూనివర్సిటీలో చదివేవారికి అర్థం కాని పరిస్థితి ఉంది . వారికి ఉద్యోగాలు బాగానే వున్నాయి . రెగ్యులర్‌గా చదివిన వారికి స్పెషల్‌గా అవకాశాలు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా తెలియజేయాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

డా కె లక్ష్మణ్ : అధ్యక్షా, విద్యారంగానికి సంబంధించిన డిమాండ్ల మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొట్టమొదట మీకు ధన్యవాదాలు తెలుపుతూ, ఎంతో ప్రాముఖ్యతను సరతరించుకున్న ఈ విద్యారంగం ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంతో ముందుకు పోవాలన్నా , సమాజం అభివృద్ధి చెందాలన్నా విద్యావంతులతో కూడుకున్న సమాజం ద్వారానే ముందుకు పోతుందనే విషయం గమనించితే ఇంత ప్రాముఖ్యత ఉన్న ఈ రంగం క్రమేణా విద్యావంతులతో, మేధావులతో ముందుకు పోవలసిన ఈ రంగం వ్యాపారస్థులకు, వాణిజ్యవేత్తలకు ఇతరత్రా ధనార్జనే ధ్యేయంగా పెట్టుకున్న పెట్టుబడిదారులు ఈ రంగంలో ప్రవేశించడం వలన దీనికున్న ప్రాధాన్యత తగ్గి, గతంలో నానుడి ఉండేది అనిన దానాలలోకి విద్యాదానం గొప్పదని అనేవారు . అది ఇప్పుడు అన్ని వ్యాపారాలకంటే, విద్యా వ్యాపారం గొప్పగా ఉందనే పరిస్థితి ఏర్పడుతోంది . ఈ రోజు చదువుకుందామనే నినాదం నుండి చదువు కొందామనే పరిస్థితి ఏర్పడుతోంది . పేదవర్గాలకు, మధ్యతరగతి వారికి ఉన్నత విద్య క్రమేణా కనుమరుగవుతున పరిస్థితి మనం గమనిస్తున్నాము . వాస్తవంగా ప్రపంచ జనాభాలో 100 కోట్ల నిరక్షరాస్యులు ఈ రోజు ఉంటే, 50 శాతం మేరకు దాదాపు 50 కోట్ల మంది మన దేశంలో నిరక్షరాస్యులుగా కొనసాగడం, స్వాతంత్ర్యం సిద్ధించిన 50 సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఇంకా 50 శాతం మేరకు నిరక్షరాస్యులుగా మనదేశంలో కొనసాగడం అంటే ఈ రంగం పట్ల ఏ విధమైన చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారో ఒకసారి మనం ఆలోచించాల్సిన పరిస్థితి ఉంది .

మ. 2.40

మన రాష్ట్రానికి వచ్చినట్లయితే, ఆంధ్ర ప్రదేశ్ అక్షర క్రమంలో ముందున్నప్పటికీ, అక్షరాస్యతలో దాదాపు 29వ స్థానంలో మనం కొనసాగుతున్న విషయాన్ని గమనించాలి. ఈ పరిస్థితిని అధిగమించడానికి ఇటు కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం

కాని అనేక కార్యక్రమాలనువ ప్రవేశపెడుతున్నప్పటికీ, ఏ వర్గాలనైతే అక్షరాస్యులను చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలను కాని, రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే ఉద్దేశ్యంతో 2005 సంవత్సరాన్ని ఈ రోజు లక్ష్యంగా పెట్టుకుని ముందుకు పోతూ వుంటే, ఈ రోజు ఒక్కసారి గమనించినట్లయితే, మన రాష్ట్రంలో అక్షరాస్యత 61 శాతానికి చేరుకున్నప్పటికీ, ప్రధానంగా దానిని విశ్లేషిస్తే, 70 శాతం పురుషులలోను, 51 శాతం మేరకు మహిళలలోనూ పరిమితం కావడం జరిగింది.

అందులో మరీ ముఖ్యంగా ఈ రోజు ఈ సమాజంలో వున్న ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడ్డ వర్గాలలోనూ, దళితులలోనూ, గిరిజనులలోనూ అక్షరాస్యత మరీ తక్కువగా వుండడంవల్ల ఈ రోజు అక్షరాస్యత అనుకున్న లక్ష్యానికి చేరుకోలేకపోవడం జరుగుతోంది. షెడ్యూల్డు కులాలలో చూస్తే,1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదువుకునే వారు పురుషులలో 32 శాతం మంది వుంటే, మహిళలలో కేవలం 20 శాతం మంది మాత్రమే వున్నారు. గిరిజనులలో 18 శాతం మంది మాత్రమే అక్షరాస్యతను సాధించడం, మహిళలలో కేవలం 2 శాతం మాత్రమే అక్షరాస్యతకు చేరుకోవడం అంటే, ఏ ప్రగతి పథంలో మనం ముందుకు పోతున్నామో, అక్షరాస్యతను సాధించడానికి సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినందుకు, ఆ ఆలోచన మేరకు ఏ విధంగా ముందుకు పోతున్నామో గమనించమని కోరుతున్నాను.

ఈ రోజు స్కూల్‌కు వెళ్లవలసిన పిల్లలు పనిలో చేర్చబడిన వారు 20 లక్షల మంది బాల కార్మికులు ఈ రాష్ట్రంలో వున్నారు. కార్మిక శాఖ నుంచి విద్యాశాఖకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బదలాయించినప్పటికీ, మనం ఆశించిన మేరకు ఫలితాలను రాబట్టుకోలేకపోవడం జరుగుతోంది. 5 నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలు బడిలో చేరకుండా వున్న వారి సంఖ్య కనీసం 15 లక్షల మంది వున్నారు. 15 నుంచి 50 సంవత్సరాల వయసు మధ్య 180 లక్షల మంది నిరక్షరాస్యులుగా వున్నారు. ప్రతి ఏటా 10 లక్షల మంది వయోజన నిరక్షరాస్యులు వున్నారు. వీటినన్నటినీ ఆలోచిస్తే, పరిస్థితి ఏ విధంగా వుందో మనం గమనించవలసిన అవసరం వుంది.

1991 నుంచి 2001 వరకు దాదాపు ఈ 10 సంవత్సరాల కాలంలో అక్షరాస్యత 44 శాతం వున్నప్పటికీ, ఈ రోజు అది 61 శాతానికి చేరుకోవడంవల్ల ఈ 10 సంవత్సరాల కాలంలో 17 శాతాన్ని సాధించుకోగలిగాము. మనం 2005 సంవత్సరం నాటికి నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంటే, మనం ఇంకా 40 శాతం ఈ 3 సంవత్సరాల కాలంలో సాధించుకోవాలంటే, ఏ ప్రణాళికలు తయారు చేస్తే, ఏ మేరకు బడ్జెట్‌ను కేటాయిస్తే, దానిని చేరుకోగలమో ఆలోచించాలి. గత 10 సంవత్సరాలలో మనం 17 శాతం ప్రగతిని సాధిస్తే, కేవలవం 3 సంవత్సరాలలో 40 శాతానికి చేరుకోవలసిన అవసరం వుంది. అందుకని, దీనికి అత్యధిక ప్రాముఖ్యతనిచ్చి, విద్యా రంగంపై పెట్టే ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడిగా భావించి, ప్రభుత్వం ఉదార స్వభావంతో ముందుకు వస్తే తప్ప, కేవలం నామ మాత్రపు బడ్జెట్ కేటాయింపుతో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోలేమని గౌరవ మంత్రిగారు గమనించవలసిందిగా కోరుతున్నాను.

గత సంవత్సరం రు.3619.52 కోట్లు విద్యా శాఖకు కేటాయిస్తే, ఈ సంవత్సరం రు. 4084.16 కోట్లు, అంటే, గత సంవత్సరం కంటే బడ్జెట్ ఈ సంవత్సరం బడ్జెట్ కొద్దిగా ఎక్కువగా కేటాయించినప్పటికీ కూడా 3 సంవత్సరాలలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలంటె, కనీసం సంవత్సరానికి రు.2000 కోట్లు విద్యాశాఖకు కేటాయిస్తే కాని సాధించలేము. కాని దానికి భిన్నంగా కేవలం రు.365.27 కోట్లు మాత్రమే అదనంగా పెంచడంవల్ల ఆశించిన మేరకు లక్ష్యాన్ని సాధించడమనేది ఆచరణలో సాధ్యం కాదు.

ఈ రోజు ఏజన్సీ ప్రాంతాలలో గిరిజనులు నివసిస్తున్న అటవీ ప్రాంతాలలో సరియైన సౌకర్యాలు అందుబాటులో లేక, పాఠశాల భవనాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టీచర్లు అందుబాటులో లేక, ఈ వర్గాలలో నిరక్షరాస్యత ఏ మేరకు కొనసాగుతున్నదనే విషయాన్ని కూడా గమనించాలి. ఈ రోజు ప్రభుత్వం ఆ వర్గాల పట్ల అధిక శ్రద్ధ వహించవలసిన అవసరం వుంది. డి.ఎస్.సి.ల ద్వారా 25,000, 30,000 మంది టీచర్ల నియామకాలను కొనసాగిస్తున్నప్పటికీ, ఈ గిరిజనులలో కాని, షెడ్యూల్డు కులాలలో కాని, అర్హులైన అభ్యర్థులు లేరనే నెపంతో 5000 నుంచి 6000 పోస్టులు అర్ధాంతరంగా మిగిలిపోతున్న విషయం కూడా పరిగణనలోకి తీసుకున్నట్లయితే, ఏ విధంగా మనం వెనుకబడిపోతున్నామో అర్థం చేసుకోవాలి.

అందువల్ల షెడ్యూల్డు ట్రైబ్స్‌లో డిగ్రీ అర్హత వున్న వారికి ఏ విధంగా అవకాశం కల్పించారో, అటువంటి వెసులుబాటు షెడ్యూల్డ్ క్యాస్ట్‌ల వారికి, బి.సి.లకు కూడా కల్పించినట్లయితే ఆ పరిస్థితిని అధిగమించడానికి దోహద పడుతుంది. అవసరమైతే ఒక సంవత్సరం వారికి ప్రత్యేకంగా ట్రైనింగ్ కోర్సును నిర్వహించి, టీచర్ పోస్టులలో నియామకాలు జరిపితే కాని అది సాధ్యం కాదని ప్రభుత్వం గమనించాల్సిందిగా కూడా కోరుతున్నాను.

సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమాన్ని 2000 అక్టోబరు 2వ తేదీ నాడు ప్రారంభిస్తే, దాదాపు 29 లక్షల మంది సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలను అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంటే, ఆ లక్ష్యంలో కనీసం మనం 1/4వ వంతు కూడా చేరుకోకపోవడానికి అనేకమైన కారణాలు, ఆర్థికపరమైన కారణాలు వున్నాయని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. రెండవ దశ కార్యక్రమాన్ని అక్టోబరు 2, 2001 నాడు ప్రారంభించి 30,000 మందిని లక్ష్యంగా పెట్టుకుంటే, ఆచరణలో ఏ మేరకు మనం చేరుకుంటున్నామో ఒకసారి గమనించవలసిన, సమీక్షించవలసిన అవసరం కూడా వుంది.

ప్రధానంగా ఈ రోజు పాఠశాల విద్య చూస్తే, ఆంధ్ర రాష్ట్రం తెలుగు రాష్ట్రం, తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న రాష్ట్రం. అటువంటి ఈ రాష్ట్రంలో మన తెలుగు భాష యొక్క ప్రాధాన్యత ఏ విధంగా నిర్లక్ష్యం కాబడుతోందో ఆలోచించాలి. మాతృ భాష తెలుగు అయినప్పటికీ కూడా ప్రాథమిక పాఠశాలల్లో కాని, ఉన్నత పాఠశాలల్లో కాని తెలుగును పాఠ్యాంశంగా చదవకుండా, పాఠశాల విద్యను పూర్తి చేసే అవకాశం ఏదైతే వుందో, దాని గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది.

మాతృభాష తెలుగు వున్న వారందరూ కూడా ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు వుండే విధంగా, మాతృభాష తెలుగు కానట్లయితే సెకండ్ లాంగ్వేజ్ తెలుగు వుండే విధంగా చేసినట్లయితే తప్ప తెలుగు భాషను ప్రోత్సహించలేము. పట్టణ ప్రాంతాలలో తెలుగు భాష ప్రాధాన్యత తగ్గిపోతోంది. ఇంగ్లీషు భాష పట్ల మోజు పెరిగి, కాన్వెంట్ స్కూల్స్ కాని, ఇతరత్రా మెషినరీ స్కూల్స్ కాని పెరిగి తెలుగు ప్రాధాన్యత నశించిపోవడమనేది ప్రభుత్వం యొక్క విధానాల వల్లనే అని తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రాథమిక పాఠశాలను అప్‌గ్రేడ్ చేసి అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌గా పరిగణిస్తున్నారు. అనేక డి.ఇ.ఓ. కార్యాలయాలలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయో ఒకసారి పరిశీలించండి. ప్రాథమిక విద్యలో అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే, అది కేవలం ప్రభుత్వం ద్వారానే సాధ్యం కాదు కాబట్టి ప్రైవేటు విద్యా సంస్థలు కూడా ముందుకు రావాలి. ఆ విధంగా వచ్చే విద్యా సంస్థలకు ప్రభుత్వం ద్వారా అందజేయవలసిన రాయితీలు కాని, సదుపాయాలను కాని కల్పించాలి. కాని దానికి భిన్నంగా అనేక రకాలుగా వారికి ఇబ్బందులను కల్పిస్తూ, ఆట స్థలాల పేరు మీద కాని, ఇతరత్రా కార్పస్ ఫండ్ పేరు మీద కాని, వేలాది దరఖాస్తులు హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల డి.ఇ.ఓ. కార్యాలయాలలో పెండింగ్‌లో వున్నాయి. డి.ఇ.ఓ. కార్యాలయాలు అవినీతి నిలయాలుగా మారుతున్న విషయాన్ని మనం పత్రికలలో పుంఖాను పుంఖాలుగా రోజూ చూస్తున్నాము. కాబట్టి మంత్రిగారు హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల డి.ఇ.ఓ. కార్యాలయాల మీద దృష్టి సారించాలి.

ముఖ్యంగా స్కూల్ విద్య విషయానికి వస్తే, గతంలో ఎస్.ఎస్.సి. ఎగ్జామినేషన్స్‌లో దాదాపు 40 % సబ్జెక్టివ్‌గా, 60 % ఆబ్జెక్టివ్‌గా తీసుకునే పరీక్షా విధానం 1969 లో ప్రవేశపెడితే, ప్రస్తుత పరిస్థితులలో కొనసాగుతున్న విద్యా విధానాన్ని చూసినట్లయితే, ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ పరీక్షా విధానానికి, ఎంసెట్ పరీక్షా విధానానికి ఏ మాత్రం పొంతన లేకపోవడంవల్ల విద్యార్థులందరూ అయోమయంలో కొనసాగుతున్న విషయం కూడా దృష్టిలో పెట్టుకోవాలి.

మ.2.50

ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్స్‌లో సబ్జక్టీవ్‌గా పరీక్షలు నిర్వహిస్తూ, ఎమ్‌సెట్‌లో వంద శాతం ఆబ్జక్టీవ్ విధానాన్ని చేయడం వల్ల అనేకమైన సమస్యలను విద్యార్థులు ఎదుర్కోంటున్నారు. ఎస్.ఎస్.సి. పరీక్షా విధానములో కూడా మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉంది. దాదాపు 30 సంవత్సరాల క్రితం 35 కాలేజీల కోసం ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పడింది. నేడు 2500 పైగా జూనియర్ కాలేజీలు ఉన్నాయి. 95 లక్షల మందికి పైగా విద్యార్థులకు కేంద్ర స్థానముగా ఈ బోర్డు ఇక్కడ పనిచేస్తోంది. సిలబస్, పాఠ్యాంశాల ముద్రణ, ప్రశ్నాపత్రాల ముద్రణ, పరీక్షల నిర్వహణ తదితరాలు బోర్డు పర్యవేక్షించడం వల్ల ఎక్కడ ఏ తప్పు జరిగినా, హైదరాబాద్‌లోని కార్యాలయమే బాధ్యత వహించాల్సి వస్తోంది. గతంలో కాలేజీలు తక్కువగా ఉన్నప్పుడు సరిపోయేది కానీ నేడు కాలేజీలు పెరిగిన దృష్ట్యా అనేక ఇబ్బందులు ఎదురౌతున్నాయి. వీటిని పరిగణలోకి తీసుకొని బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్‌ని మూడు జోన్స్‌గా విభజించాలి. వీటికి, ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికార్లను కార్యదర్శిగా నియమించకుండా, విద్యావేత్తలను, మేధావులను కార్యదర్శులుగా నియమించాలని తెలియజేస్తున్నాను. వీరు నడిపితే తప్పకుండా అనుకొన్న లక్ష్యాలు నెరవేరుతాయి. కార్పోరేట్ కాలేజీల విషయంలో ప్రొఫెసర్ నీరదా కమిటి ని వేశారు. ఆవిడ రిపోర్టు సబ్మిట్ చేసింది. ఇంత వరకు దాన్ని బయట పెట్టలేదు. అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆ కమిటి సిఫార్సులను అమలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. కార్పోరేట్ కాలేజీలను అదుపు చేయాల్సిన అవసరం ఉంది. ఇంటర్మీడియట్ ప్రతి బ్రాంచ్‌లో మొదటి సంవత్సరంలో 500మంది, రెండవ సంవత్సరంలో 500మందిని మించి అడ్మిషన్స్ ఇవ్వరాదని, ఉన్నా, బినామీ పేర్లతో అడ్మిషన్స్ ఇతర కాలేజీల పేర్లతో అడ్మిషన్స్ పూర్తి చేసుకొంటున్నారు. కొన్ని వేల మందితో అడ్మిషన్స్ కొనసాగుతున్నాయి. వీటిని అదుపుచేయాలని కోరుతున్నాను. ఎమ్‌సెట్‌కి అధిక ప్రాధాన్యత ఇస్తున్న కార్పోరేటు కాలేజీలు, క్లాస్ రూమ్ టీచింగ్‌పై శ్రద్ధ చూపించడం లేదు. ప్రాక్టికల్స్‌పై దృష్టి సారించడం లేదు. కేవలం ఎమ్‌సెట్ పరీక్షా విధానాన్ని, ఆబ్జెక్టీవ్ మోడల్‌ని దృష్టిలో పెట్టుకొని చెప్పడం వల్ల విద్యార్థులు మానసిక వత్తిడికి లోనౌతున్నారు విద్యావిధానంలో చాలా మార్పులు తీసుకురావాలి. ప్రయివేటు కాలేజీల్లో ఫీజులు ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అవి గ్రూప్ వారిగా ఎంతెంత వసూలు చేస్తున్నారో తెలియజేయాలి. ప్రొఫెసర్ నీరదా కమిటి విద్యార్థులు వ్రాసిన ప్రశ్నాపత్రాలను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ పారదర్శకతలో వ్యవహరించి, జవాబు పత్రాల కాపీలను విద్యార్థులకు అందజేసే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తే ప్రభుత్వం పారదర్శకతను నిరూపించుకోడానికి అవకాశం ఉంటుంది. ఎమ్‌సెట్‌లో ఇంటర్మీడియట్ మార్కులను వెయిటేజీ ఇచ్చే రకంగా పరీక్షా విధానం కొనసాగించాలని కోరుతున్నాను. డిగ్రీ కాలేజీల విషయానికి వస్తే, ప్రీ లిబరేషన పిరియడ్‌లో సరళీకృత విధానం అమలు చేయక ముందు ఏదైతే 187 ఎయిడెడ్ కాలేజీలు,11 అన్ ఎయిడెడ్ కాలేజీలు కొనసాగాయి. అందులో 210 ఎయిడెడ్ కాలేజీలు, 30 అన్ ఎయిడెడ్ జూనియర్ కాలేజీలు, ఎయిడ్ ఇవ్వాలి. ఆ బాధ్యత ప్రభుత్వం పై ఉంది. అనేక సంవత్సరాలుగా ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాము. గతంలో ఉన్న హయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రి గారు, నేటి శాసనసభ స్పీకరైన శ్రీమతి ప్రతిభా భారతి గారు ఎయిడెడ్ కాలేజీల సిఫార్సును ముఖ్యమంత్రి గార్కి పంపినా, ఆ ఫైలు పెండింగ్ ఉంది. మంత్రి గారు చేసిన సిఫార్సుల మేరకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను.

ఐ.టి.ఐ. విషయానికి వస్తే, గ్రామీణ ప్రాంతాల్లో చేతివృత్తుల విధానం కొనసాగుతోంది. కార్పెంటర్స్, కమ్మరి, వడ్రంగి, కుమ్మరి వృత్తులు చేస్తుకొనే వార్కి ఈ ఐ.టి.ఐ లో ప్రత్యేక శిక్షణను ఇచ్చి ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. ఐ.టి.ఐ.

విద్యావిధానాన్ని కొనసాగిస్తే అనుకొన్న మేరకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలియజేస్తున్నాను. ఈ విధానంలో కూడా మార్పులు తీసుకురావాలి.

బి.ఇడి. కాలేజీలను రెవెన్యూ డివిజన్‌లో జిల్లాకి ఒకటి చొప్పున ఏర్పాటు చేసే నిబంధన ఉంది. 1999లో బి.ఇడి.సెట్ లో ఒక లక్షా76వేల408 మంది అభ్యర్థులు హాజరు కాగా, ఒకలక్ష34వేల909 మంది క్వాలిఫై కాగా, కేవలం 11,375 మంది కి మాత్రమే సీట్లు వచ్చాయి. మిగిలిన వారు బి.ఇడి. చదవలేకపోయారు. అర్హత లేదని డి.ఎస్.సి. ఎగ్జామినేషన్స్‌కి హాజరు కాలేకపోయారు. రాష్ట్రములో ఉపాధ్యాయుల డిమాండ్ పెరుగుతోంది. బి.ఇడి. కాలేజీల్లో సీట్స్ పెంచాలని కోరుతున్నాను. ఈ విషయమై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. బి.ఇడి. కాకుండా ప్రీ ప్రయిమరీ టీచర్ ట్రెయినింగ్ కూడా చాలా రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ప్రయిమరీ స్కూల్స్‌లో ఉన్న టీచర్స్ కొరతను అధిగమించాలంటే, ప్రయివేటు సొసైటీలకు అవకాశం కల్పించి చేసినట్లయితే తప్పకుండా టీచర్స్ కొరత తగ్గుతుంది. బి.ఇడి. టీచర్లనే ప్రయిమరీ స్కూల్ నుండి మొదలుకొని హై స్కూల్ వరకు నియమిచడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పి.జి. డిప్లమా ఇన్ ఎర్లీ ఛైల్డ్ హెల్త్ ఎడ్యుకేషన్ మిగతా రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ఆ విధంగా బి.ఇడి. దృష్టిని ఆకర్షించే .......

(బెల్ ....... బెల్......)

అధ్యక్షా, మరో 5 నిమిషాల్లో ముగిస్తాను. టీచర్స్ ట్రెయినింగ్ సర్టిఫికెట్ కోర్సుని ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను. ఈ రోజు ఇంజనీరింగ్ విద్యార్థుల విషయానికి వస్తే, 174 ఇంజనీరింగ్ కళాశాలల్లో 46 వేల సీట్లు ఇచ్చి చదువుకొనే అవకాశం కల్పిస్తున్నాము. ముఖ్యమంత్రి గారు 75వేల ఇంజనీరింగ్ విద్యార్థులు చదువుకొనే రీతిలో కళాశాలలకు అనుమతి ఇస్తామని అంటున్నారు. ఏ విధంగా నైతే ఇంజనీరింగ్ కాలేజీలకు ప్రాముఖ్యత ఇస్తున్నారో అదే విధంగా బి.ఇడి. కి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ఎన్.ఆర్.ఐ. కోటా పేరున 60 శాతం మార్కుల పేర అనేక మంది సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. కనీసం 50 శాతం మేరకు ఆ మార్కులని క్వాలిఫయింగ్ మార్కులుగా పెట్టి ఆ సీట్ల ని బర్తీ చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. రీ స్ట్రక్చరింగ్ కోర్సు పైన ఉన్నటువంటి కోర్సులకు ఏ మాత్రం ప్రొక్యుర్ చేయకుండా సెల్ఫ్ ఫైనాన్సింగ్ పేరుపై పేద విద్యార్థులకు గ్రామీణ విద్యార్థులకు ఈ అవకాశం ద్వారా ఫండింగ్ ఉన్నత విద్యను దూరం చేయకుండా ఉండాలి.
మ. 3.00

మీరు ఈ రోజు ఏదైతే ఫీజులు నిర్ధారించారో ఆ ఫీజులు పేద గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కట్టలేని పరిస్థితులలో వున్నారు. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ లో వున్న విద్యార్థులకు మీరు అడ్మిషన్ ఫీజు పెంచడం వల్ల పేద వారు ఫీజులు కట్టలేని పరిస్థితి వుంది. కనుక దానిని గురించి ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయాలి . లేనట్లయితే పేద విద్యార్థులు చదువుకునే అవకాశం ఉండదు. ఉన్నత విద్య కేవలం సంపన్నులకే పరిమితం అయ్యే ప్రమాదం వుందని తెలియజేస్తున్నాను. ఈ గ్యాప్ పెరగ కుండా ఉండటానికి గాను ప్రభుత్వం తగు విధంగా చర్యలు తీసుకోవాలని , ఫీజులను తగ్గించాలని తెలియజేస్తున్నాను. ఈ రోజు విశ్వ విద్యాలయాలలో రిటైర్ అయిన ఉపాధ్యాయుల పెన్షన్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న జాప్యం తొలగించాలనీ, వెంటనే తగు చర్యలు తీసుకుని వారిని ఆదుకోవాలని తెలియజేస్తున్నాను.

అనేక విశ్వ విద్యాలయాలలో వి . సి. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీచేయడం లేదు. ఎవరినీ నియమించడమూ లేదు. అనేక సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. ఉస్మానియా యూనివర్శిటీ లో వి.సి. పోస్ట్ ఖాళీగా వుంది. వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని వి.సి. నియామకాన్ని చేయాలని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని విశ్వ విద్యాలయాల పట్ల తగు శ్రద్ధాసక్తులు చూపించాలని కోరుతున్నాను. విశ్వ విద్యాలయాలలో అన్‌రెస్ట్

డెవలప్ అవుతున్నది. దానిని దూరం చేయాలంటే విద్యార్థుల సమస్యల పట్ల అవగాహన కలిగిన వి.సి.ల అవసరం ఎంతైనా ఉందనీ, వారున్నప్పుడే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తీరేందుకు అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. విద్యా విధానంలో వి.సి. ల నియామకం తప్పనిసరిగా చేయాల్సి ఉంటుందని మనవి చేస్తున్నాను.

అడ్వాన్స్ స్కీము పేరు మీద ఉస్మానియా యూనివర్శిటీలో కొనసాగే బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో ఎస్‌టి, ఎస్‌సి అభ్యర్థులను నియమించాల్సి వుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే బ్యాక్ లాగ్ పోస్టులు ఫిలప్ చేయాలని కోరుతున్నాను.

నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ విధానంలో సూపర్ వైజర్స్ , ఇన్‌స్ట్రక్టర్స్ దాదాపు 28 వేలు ఉన్నారు. ఈ రోజు '' సర్వ శిక్షా అభయ '' అనే పేరుతో కేంద్ర మంత్రి డాక్టర్ మురళి మనోహర్ జోషి గారు ఒక పథకం ప్రారంభించారు . మన వారిని ఆ పరిధిలో తీసుకుని ఇందులో అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు హామీని ఇవ్వడం కూడా జరిగింది. ఈ హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరుతున్నాను.

విద్యా రంగం పట్ల అనేక అంశాలపై ప్రభుత్వం అనుగుణంగా బడ్జెటు పెంపుదల చేసి ఆ విధంగా ఆశించిన లక్ష్యాలకు చేరుకోవాలని , 2005 నాటికి అక్షరాస్యతను అధిగమించే ప్రయత్నంలో పాలు పంచుకుంటున్న వాలంటీర్స్‌కు ఆనరోరియం ప్రకటించాలని కోరుతున్నాను. అందుకు ప్రభుత్వం ముందుకు రావాలని తెలియజేస్తూ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. ఎల్లారెడ్డి (మక్తల్) ః- అధ్యక్షా, ఈ రోజు సామాజిక ఆర్థికాభివృద్ధికి విద్య ఒక సాధనం . ఆ విధంగా అభివృద్ధికి సాధనం చేయాలనే అభిప్రాయంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నది. ప్రత్యేకించి 2005 నాటికి అందరికీ విద్య అనే లక్ష్యాన్ని సాధించాలన్న అభిప్రాయంతో రకరకాల కార్యక్రమాలను సంస్కరణలను ప్రవేశపెట్టి విద్య కొరకు పాఠశాలల కమిటీ ఏర్పాటు చేసింది. తద్వారా ప్రజలను అందరినీ దీనిలో భాగస్వాములను చేసి విద్యా రంగాన్ని అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది .

ప్రత్యేకించి ఈ రాష్ట్రంలో బాల కార్మిక విధానం ద్వారా సమాజానికి ఎంతో నష్టం కలుగు తున్నది. దానిని పూర్తిగా రద్దు చేయాలన్న అభిప్రాయంతో 2004 నాటికి బాల కార్మిక విధానాన్ని రద్దు చేయడానికి వారు చేస్తున్న పనులను మాన్పించి వాళ్లకు రెసిడెన్స్ స్కూల్స్ గానీ, ఇతరత్రా కార్యక్రమాల ద్వారా పాఠశాలలు తెరవాల్సి వుంది. ఆ విధంగా అందరికీ చదువుకునే అవకాశం కల్పించాలి. అందరినీ విద్యావంతులను చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అంతేకాకుండా ఈ రోజు పాఠశాలలను మధ్యలో మానుకున్న వారిని మళ్లీ బడికి తీసుకి వెళ్లే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. అందుకు గాను మళ్లీ బడికి కార్యక్రమం అమలు చేస్తున్నారు. ఈ విధంగా మనం చూసినట్లయితే గతంలో ఎన్నడూ లేనంతగా , ఏ ప్రభుత్వమూ కూడా ఈ విధమైన శ్రద్ధాసక్తులతో వ్యవహరించలేదని , ఈ విధమైన విధానాల వల్ల 2005 సంవత్సరం నాటికి పూర్తి విద్యను సాధించాలన్న లక్ష్యాన్ని చేరుకోవాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉందని తెలియజేస్తున్నాను.

విద్యా కార్యక్రమాల కొరకు ప్రతి కి.మీ.కు ఒక పాఠశాల, ప్రతి 3 కి.మీ లకు ఒక ప్రాథమిక ఉన్నత పాఠశాల, 5 కి.మీ.లకు ఒక ఉన్నత పాఠశాల అవసరం అన్న దృఢ నిశ్చయంతో ఈ పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. దాని ద్వారా గ్రామీణ

ప్రాంతాలలో ఉన్న పేద పిల్లలకు ఒక మంచి అవకాశం ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వాస్తవంగా ప్రభుత్వం తనకు తానుగా గ్రామీణ ప్రజలు అడగకుండానే వారి పిల్లల విద్య కొరకు అక్కడ ఉన్నటువంటి స్కూల్స్‌ను అప్ గ్రేడ్ చేయడం జరిగింది. ఆ విధంగా కార్యక్రమాలను చేసినది టిడిపి ప్రభుత్వమేననీ, మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నో ప్రోత్సాహకాలను ఇవ్వడం జరిగిందనీ తెలియజేస్తున్నాను.

గత సంవత్సరం 2001-02 లో ఎన్నో జూనియర్ కళాశాలను ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేయడం జరిగింది వాస్తవంగా ఎక్కడ పేదరికం, దారిద్ర్యం ఉందో అక్కడ ఆ వెనుకబడిన ప్రాంతాల పేద ప్రజలకు తమ పిల్లలను చదివించు కొనడానికి గాను ఈ విధంగా జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ విధంగా దాదాపు 124 ప్రభుత్వ జూనియర్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి మండలంలోను , ప్రతి జిల్లాలోనూ ఒక జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం విద్యాపరంగా అందరికీ అవకాశం కల్పించాలన్న విధంగా ముందుకు పోతున్నది. ప్రతి రెవెన్యూ డివిజనుకు ఒక ఇంజనీరింగ్ కాలేజ్ , ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం ద్వారా పేద వారికి వెనుకబడిన వారికి కూడా వారు తమ పిల్లలను చదివించుకునే అవకాశం కల్పించే దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను.

అదే విధంగా అవసరమైన చోట రెవెన్యూ డివిజన్ లెవెల్‌లో ఒక డిగ్రీ కాలేజ్ ఇస్తున్నారు. నా నియోజక వర్గంలో డిగ్రీ కాలేజ్ ప్రభుత్వ పరంగా ఒకటి కూడా లేదు. నారాయణ్‌పేట రెవెన్యూ డివిజనులో వరంగల్, మక్తల్, అమరచింతల నియోజక వర్గాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు. కానీ నారాయణపేటలో ఒక ప్రైవేటు డిగ్రీ కళాశాల వుంది. అందులో ఆర్ట్స్, కామర్స్, సైన్స్ సబ్జెక్ట్స్ ఉన్నాయి. అయితే అక్కడ టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్‌కు ప్రభుత్వం ఎయిడ్ ఇస్తున్నది. అయితే అది కూడా ఆర్ట్స్, కామర్స్‌కు మాత్రమే ఇస్తున్నది. సైన్స్ సబ్జెక్ట్స్ వారికి ఎయిడ్ ఇవ్వడం లేదు. సైన్స్ విభాగంలో ప్రైవేట్ మేనేజ్‌మెంట్ వుంది. నారాయణపేట్ డివిజను అన్ని రకాలా వెనుకబడిన డివిజను. ఎప్పుడూ కూడా కరువుకు గురయ్యే ప్రాంతమది . అక్కడ ఉన్న వారు పేద వారు. వారు తమ పిల్లలను చదివించుకునే స్థితిలో లేరు. కనుక అక్కడ ప్రభుత్వం తరఫున ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడున్న కళాశాలలో 2/3 వంతులు ఎయిడ్ మనం ఇస్తున్నాము. మిగిలిన 1/3 వంతు మాత్రమే వాళ్లు భరిస్తున్నారు. కనుక ఆ ఒక వంతు కూడా ప్రభుత్వమే యిచ్చినట్లయితే బాగుంటుందనీ, అందుకు ప్రభుత్వం వెనుకకు పోరాదనీ, ప్రభుత్వం ఆ ప్రాంతంలో డిగ్రీ కళాశాలను టేకోవర్ చేయాలని ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తూ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

కుమారి ఎ. శారదాంబ :- అధ్యక్షా, ఈ నాడు మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విద్యా విషయంలో మాట్లాడటానికి నాకు అవకాశం ఇచ్చినందుకు సభాముఖంగా అందరికీ వందనాలు తెలియజేస్తున్నాను. మన ప్రభుత్వం ప్రతి ఒక్క గ్రామానికి గుడి , బడి కూడా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో బాగా కృషి చేస్తున్నది. దీని మూలంగా ప్రతి గ్రామంలో కూడా అందరూ చదువుకోవాలనే పట్టుదల ఏర్పడుతున్నది. నేను 1962 సంవత్సరంలో ఒక ఉపాధ్యాయురాలిగా చేరాను. అప్పటిలో గ్రామాలలో ఎవరికీ విద్య పై ఆసక్తి లేదు. కానీ ఈ నాడు నేను ఈ మధ్య అక్కడికి పోతే ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అంటే ప్రభుత్వం ఈ నాడు విద్యపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నది. ఎక్కువ నిధులు పిల్లలు చదువుకొనడానికి ఇస్తున్నది . ఈ అవకాశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రతి ఒక్కరికీ కలిగిస్తున్నారు. కాబట్టి దీని వల్ల ప్రతి ఒక్కరూ విద్యావంతులై ముందుకు పోవడానికి అవకాశం ఉంటుందని సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను.

మ.3.10

ఇక్కడ అందరు కూడా విద్య గురించి చాలా చక్కగా మాట్లాడినారు. ప్రతి ఒక్కరు కూడా చదువుకుంటేనే ఏనాటికైనా ముందుకు పోయేదానికి అవకాశం ఉంటుందని మన ప్రభుత్వం గుర్తించింది. కాబట్టి విజన్ 2020 లోపు సంపూర్ణ అక్షరాస్యత కావాలనే ఉద్దేశ్యంపైనే ప్రతి గ్రామంలోను అక్షర సంక్రాంతి, మళ్లీ బడికి, చదువుకుందాము అనేటటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అందరు కూడా చదువుకోడానికి అవకాశం కల్గి ంది. మొన్నటి రోజు కాల్వపల్లిలో 14 సంవత్సరముల లోపు ఉన్నటువంటి అమ్మాయిలు చదువుకోవాలని వారి భావి జీవితం సరిదిద్దుకోవాలనే ఉద్దేశ్యంతో బ్రిడ్జి స్కూలు ఏర్పాటు చేశాము. దానిలో 150 మందినే చేర్చుకుందామని అనుకున్నాము ఒక నెలలోపలనే 150 కంటే మించి విద్యార్థునులు వచ్చి చేరారు. ప్రతి ఒక్కరిలోను కూడా చదువుకోవాలని బాగా నాటుకుపోయింది. డ్వాక్రా గ్రూపులో ఉన్నటువంటి మహిళలు ఈనాడు ముందుకు వచ్చి చదువుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. అంతర్జాతీయ మ హిళా సభ ఏర్పాటు చేసినప్పుడు మహిళలు అందరు ముందుకు వచ్చి చక్కగా మాట్లాడినారు. రాత్రిపూట వెళ్లి విద్యను నేర్చుకోడానికి ప్రయత్నం చేస్తున్నామని అందరు కూడా చక్కగా చెప్పారు. ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి సత్కార్యాలవల్ల అందరు కూడా చదువుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. చదువుకోడానికి మంచి అవకాశాలు మనం కల్గిస్తే విజన్ 2020 నాటికి సంపూర్ణ అక్షరాస్యత ఏర్పడుతుందని ప్రతిఒక్కరిలోను నమ్మకం ఏర్పడుతుంది. మా మండలంలో మూడు జూనియర్ కళాశాలలు ఉన్నాయి ఇంకా మూడు మండలాలలో మాకు జూనియర్ కళాశాలలు కావాలని అడుగుతున్నారు. ప్రభుత్వం ఈ మూడు జూనియర్ కళాశాలలను శాంక్షన్ చేస్తే ప్రతి ఒక్కరు కూడా చదువుకోడానికి అవకాశం ఉంటుంది. ఎలవలంక అనేటటువంటి ప్రాంతంలో ఒక అమ్మాయి 10వ తరగతిలో మొదటి ర్యాంక్‌లో పాస్ అయినది. పై చదువు చదువుకోడానికి డబ్బులు లేనందువల్ల మామూలుగా కూలిపనికి వెళుతూవస్తుంది. ఆ అమ్మాయిని పత్రిక వాళ్లు విచారిస్తే నాకు డబ్బులు లేవు అందుకని చదువుకోడం లేదని అన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్‌గారి దృష్టికి తీసుకొని వెళితే అక్కడ కాలేజిలో చేర్చారు. బ్రిడ్జి స్కూలు అబ్బాయిలకు కూడా కావాలని అడుగుతున్నారు. ఆ స్కూలు ఏర్పాటు చేస్తే ఆకతాయిలుగా తిరగకుండా వాళ్లు చక్కగా చదువుకొని విద్యావంతులు అయ్యే దానికి అవకాశం ఉంటుందని ఈ సభ ముఖంగా తెలియచేస్తున్నాను. వారి భావిజీవితంలో బాగుపడే దానికి అవకాశం ఉంటుందని ఈఅవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు(తుంగతుర్తి): అధ్యక్షా, నిర్మాణ నిర్వహణ బడ్జెటు మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వకంగా నమస్కారాలు తెలియచేస్తున్నాను. 2002 – 03 సంవత్సరంలో నాలుగు లక్షల గృహ నిర్మాణం కోసం 522,54,29,000 బడ్జెటులో పెట్టడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత 1983 84 సంవత్సరం నుంచి పెద్ద ఎత్తున బలహీనవర్గాల గృహ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ ఇళ్ల నిర్మాణం విషయానికి వచ్చినప్పుడు ఎస్ఎస్ఆర్ రేట్లు పెరిగిన కొద్ది పేద వాళ్ల కోసం హరిజన, గిరిజన బలహీనవర్గాల వారి కోసం ఆర్‌పిహెచ్ 6 వేల రూపాయల నుండి 8 వేలు, 12వేలు, 17,500 రూపాయలకు పెంచారు. ఈ రోజు 17,500 ఆర్‌పిహెచ్ ఇళ్ల నిర్మాణం కోసం అందులో 7వేల రూపాయలు సబ్సిడీ, 10వేల రూపాయలు లోను 500 రూపాయలు బెనిఫిషరీ కంట్రిబ్యూషన్ ఇవ్వడం జరుగుతుంది. ఈ రోజు గృహ నిర్మాణ వ్యయం అధికం కావడంవల్ల హరిజనులు, గిరిజనులు ఇంటివిషయంలో అసంపూర్తిగా డబ్బులు ఇస్తునందువల్ల లబ్దిదారులు ఇళ్లు పూర్తి చేయలేకపోతున్నారు. ఈ యూనిట్ కాస్టును కనీసం 20 వేల రూపాయలకు పెంచాలని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఇల్లు కట్టుకోడానికి ముందు 13 వేల రూపాయలు ఆదాయ ధృ వీకరణ పత్రం తీసుకొనిరావలసిన అవసరం వుంది. దానిని కూడా 20 వేల రూపాయలకు పెంచవలసిందిగా మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ బలహీనవర్గాల గృహ నిర్మాణంలో భారతదేశంలోనే మొదటి స్థానంలో వున్నది. దానికి సంతోషిస్తున్నాను. లబ్దిదారుడు ఇల్లు కట్టుకొన్న తరువాత 40 రోజుల వరకు ఇల్లు వచ్చే పరిస్థితి లేదు దీనిలో కొన్ని మార్పులు తీసుకొని రావలసిన అవసరం వుంది. వాస్తవంగా ఎ.ఇ., డి.ఇ., డి.ఎం .ద్వారా మళ్లీ లబ్దిదారునికి బిల్లు రావడానికి

40 రోజులు వ్యవధి పడుతుంది. జిల్లాకు బడ్జెటు యాలకేషన్ అవుతుంది అక్కడ నుంచి డివిజన్ వారిగా ఇళ్ల కేటాంపులు జరుగుతోంది. దానికి తగ్గట్టుగా ఎఇలను., డిఇలను బాధ్యులు చేసి వారికే నిధులు ఇచ్చినట్లయితే త్వరలోనే లబ్దిదారులు ఇల్లు కట్టుకుంటారు, ఇల్లు కట్టిన వెంటనే డబ్బులు వచ్చే అవకాశం వుంది. 17,500 బదులు ఇంకా 10 వేల రూపాయలు ఇల్లు నిర్మాణం చేసుకోడానికి యూనిట్ వ్యయం పెరుగుతుంది. ఇల్లు కట్టిన తరువాత లబ్దిదారులు డబ్బులు వెంటనే చెల్లించకపోవడం వల్ల పేద వాళ్లు ఇంకా పేద వాళ్లుగా మారే అవకాశం వుంది. ఇల్లు కట్టిన వెంటనే లబ్దిదారునికి డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. బలహీనవర్గాల గృహ నిర్మాణంలో అధికారుల కరప్షన్ వల్ల 2,3 వేల రూపాయాలు లబ్దిదారుడు నష్టపోతున్నాడు. ఆ రకంగా కాకుండా పూర్తిగా 17,500 రూపాయలు యూనిటి కాస్టు పేదవానికి చెందే విధంగా ఏ రకమైన చర్యలు తీసుకుంటారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. 1999-2000 సంవత్సరంలో ఆల్టర్‌నేటివ్ హౌసెస్‌కు ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడం జరిగింది. 2000-2001 సంవత్సరంలో ఇల్లు మంజూరు ఇచ్చినా కట్టుకోని వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించి కట్టుకోడానికి సంబంధిత అధికారులకు డి.ఎం .గారు అధికారం ఇస్తే కాస్టు కాంబినేషన్‌లో ఎస్‌సిలకు 50 శాతం బలహీనవర్గాలకు 33 శాతం, మైనారిటీస్‌కు 7 శాతం ఇబిసిలకు 10 శాతం, ఏ క్యాటగిరిలో కట్టుకోని వారు వుంటే ఆ క్యాటగిరిలో 2000-2001 సంవత్సరంలో ఇల్లు మంజూరు ఇచ్చిన వారికి తక్ష ణమే డిఎం గారికి మంజూరు ఇచ్చే అవకాశం కల్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
మ.3.20

ఎమ్.ఆర్.ఓ.లనుండి Below the Poverty Line certificate తీసుకురమ్మని ఆదేశాలు ఉన్నాయి. గ్రామ కార్యదర్శి వ్యవస్థ వచ్చింది కాబట్టి ఆ గ్రామ కార్యదర్శికి ఈ అధికారం బదలాయిచ్చి లబ్దిదారులకు న్యాయంచేయాలని కోరుతున్నాను. ఈ బడ్జెట్‌ను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి(నందికొట్కూరు): అధ్యక్షా, ఈనాడు విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, రూరల్‌డెవలప్‌మెంట్ డిమాండ్లపై గ్రూప్‌గా చర్చించటానికి నాకు అవకాశం ఇచ్చారు. మన ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించినంతవరకు గ్రామీణాభివృద్ధి అనేది చాలా ముఖ్యమైన సబ్జక్ట్. ఇప్పటికీ దాదాపు 75% జనాభా గ్రామాలలోనే జీవనం కొనసాగిస్తున్న పరిస్థితులు ఈనాడు రాష్ట్రంలో, దేశంలో ఉన్నాయి. ఈ గ్రామాలను పట్టిపీడిస్తున్న అనేక సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని పరిష్కరిస్తే తప్ప ఈ రాష్ట్రాల, దేశాల ఆర్థికపరిస్థితి మెరుగుపడదని తెలియచేసుకుంటున్నాను.

మన గ్రామాలు తరతరాలనుండి, ప్రాచీనకాలంనుండి స్వయంసమృద్ధిని సాధించిన గ్రామాలు. మిగిలిన దేశాలతో పోల్చినప్పుడు, అక్కడ ఉన్న పరిస్థితులను మనం అంచనా వేసుకున్నప్పుడు మన దేశంలో ఉన్న గ్రామాలు స్వయంసమృద్ధిని సాధించిన గ్రామాలు. ఒకవేళ ఒక గ్రామాన్ని మిగిలిన గ్రామాలనుండి వేరుచేసినప్పటికీ ఆ గ్రామం తన కాళ్లమీద తాను నిలబడే పరిస్థితులు ఎంతో కష్టపడి భారతదేశంలో సాధించుకున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, అనేక రకాలైన వృత్తులద్వారా ప్రతి గ్రామం ప్రాచీనకాలంనుండి స్వయంసమృద్ధిని సాధించుకుని జీవనాన్ని కొనసాగించటం జరుగుతోంది. గ్రామాల్లో అనాదిగా వస్తున్న పరిస్థితులలో అనేకరకాలైన మార్పులు తీసుకురావటం జరుగుతోంది. దాదాపు ఉపాధిని కోల్పోయే పరిస్థితులు ఈనాడు గ్రామాల్లో కన్పిస్తున్నాయి. భారతదేశం మొత్తంలో ఈ పరిస్థితి నెలకొని ఉన్నది. ఎందుకంటే ఇక్కడ ఉన్న కుటీర పరిశ్రమలు విదేశాలనుండి దిగుమతి అవుతున్న వస్తువులవల్ల చిన్నాభిన్నం అయిపోయి గ్రామవ్యవస్థ ఉపాధిని కోల్పోయే పరిస్థితికి వచ్చింది. ఈ గ్రామాలను రెండు సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. వీటిపై మనం ఒక సమగ్రమైన అవగాహనకు వచ్చి వాటిపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. మైగ్రేషన్ అనేది ఈనాడు ప్రతి గ్రామం నుండి భారీయెత్తున జరుగుతోంది. 1981 లెక్కల ప్రకారం హైదరాబాదు జనాభా ఎంత, ఈనాడు ఉన్న జనాభా ఎంతనేది చూస్తే కొంతవరకు అర్థమౌతోంది. ఆనాడు 20 లక్షల జనాభా ఉంటే ఈనాడు అది 65 నుండి 70 లక్షలకు పెరిగింది. ఇది ఎందుకు జరుగుతోందో

మనం ప్రశ్నించుకోవలసిన అవసరం ఉన్నది. ఈ మైగ్రేషన్ నా గ్రామంనుండి, మీ గ్రామంనుండి కాదు వివిధ ప్రాంతాలనుండి ఒకవైపున విశాఖపట్టణంకుగాని, మరొకవైపున హైదరాబాదువంటి పట్టణాలకుగాని పొట్ట చేతిన పట్టుకుని బ్రతుకుదెరువు కోసం తరలిపోతున్నారు. గ్రామాల్లో ఉన్న అన్‌ఎంప్లాయ్‌మెంట్, అండర్ ఎంప్లాయ్‌మెంట్‌లు ప్రజానీకాన్ని పట్టణాలవైపుకు పోయేట్లు చేస్తున్నది.

1951లో ఈదేశంలో గ్రామాల్లో ఉన్నటువంటివారికి సంవత్సరానికి ఉన్న 365 రోజుల్లో దాదాపు 220 రోజులు పనులు దొరికే పరిస్థితి ఉండేది. ఈనాడు బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాలలో చూస్తే అక్కడ కూడా 365 రోజుల్లో కేవలం 150 రోజులు మాత్రమే పనులు దొరుకుతున్నాయి. దీనినిబట్టి గ్రామీణులు ఎంత కష్టాలకు గురవుతున్నారో ఆలోచించుకోవాలి. పంజాబ్‌లోనే కేవలం 150 పనిదినాలు లభ్యమౌతుంటే బీహార్, దక్షిణ భారతదేశంలో ఉన్నటువంటి రాష్ట్రాల్లో ఏరకమైన పరిస్థితులు ఉన్నాయో అంచనా వేసుకోవచ్చు. పనిదినాలు తక్కువ అయిపోయాయి, పనులు లేక ఉపాధి కోల్పోతున్నారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తర ఆంధ్రనుండిగాని, తెలంగాణాలోని చాలా ప్రాంతాలనుండిగాని, మా రాయలసీమ ప్రాంతంనుండిగాని చాలామంది పట్టణాలకు బ్రతుకుదెరువు కోసం వలసపోతున్నారు. ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఈ రాష్ట్రంలో గ్రామీణులు చాలామంది ఈనాడు ఎదుర్కొంటున్న సమస్య ఇది. బ్రతుకుదెరువు దొరకని సమస్య ఇది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాలారకాలైన పద్ధతుల్లో ఉపాధి కల్పించటానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. నిన్న, మొన్న చేపట్టిన ''పనికి ఆహార పథకం''వంటి పథకాలు భారీయెత్తున చేపట్టాలి. వాటర్‌షెడ్ కార్యక్రమాలు, ఎంప్లాయ్‌మెంట్ ఎస్యూరెన్స్ స్కీమ్‌ల ద్వారా ఉపాధి కల్పించటానికి ప్రయత్నాలు చేయటం జరిగింది. అయినప్పటికీ వలసలు మాత్రం ఆగటంలేదు. ముఖ్యంగా పనిచేస్తామన్నా దొరకని పరిస్థితులు ఉన్నాయి, పేదరికం తాండవస్తోందని మనవిచేస్తున్నాను. మనం ఏమి చూడాలి, మన సంగతేమిటని అంచనా వేసుకోవాలి. మిగిలిన దేశాలతో మనం పోల్చుకున్నప్పుడు మన పర్‌క్యాపిటా ఇన్‌కమ్ ఏ స్థాయిలో ఉన్నదో అర్థమౌతుంది. దానినిబట్టి మన స్థితి అంచనావేసుకోవాలి. ఒక డాలర్‌కంటే కూడా ఆదాయం తక్కువగా ఉన్నవారు మనదేశంలో 44% మంది ఉన్నారు. 2 డాలర్స్‌కంటే తక్కువ ఆదాయం ఉన్న గ్రామీణులు 86% మంది ఉన్నారు. అమెరికాలో రెండు డాలర్లకంటే తక్కువ ఆదాయం ఉన్నవారు ఎవరూ లేరు, ఒక్కరు కూడా లేరు. ఆస్ట్రేలియా, జపాన్‌లలోకూడా ఒక్కరు కూడా లేరని తెలియచేస్తున్నాను. శ్రీలంకలో అయితే కేవలం 45% జనాభా మాత్రమే రెండు డాలర్లకంటే తక్కువ ఆదాయం కలిగి ఉన్నారని తెలియచేస్తున్నాను.

మ.3.30

ప్రస్తుతం సరియైన ఆదాయం లేకుండా నిర్దేశించిన పర్ క్యాపిటా ఇన్‌కమ్ లేకుండా ఈనాడు గ్రామీణ ప్రాంత ప్రజలున్నారు. ఒకసారి 1951 సంవత్సరంతో పోల్చి చూసుకుంటే ఆనాడున్నటువంటి ఇన్‌టేక్ ఆఫ్ శాలరీస్ ప్రకారం 2800 కేలరీలు తీసుకుంటే అది ఈనాడు 2001 నాటికి 2200లకు దిగజారిపోయింది. అంటే పరిస్థితి ఎంత దారుణమయ్యిందో అర్థం చేసుకోవచ్చు. ఒకవైపు సెంట్రల్ గవర్నమెంట్ పాలసీ ప్రకారం ఎఫ్‌సీఐ ప్రొక్యూర్‌మెంట్ లక్షలాది టన్నులున్నప్పటికీ కోట్లాది మంది ప్రజలు ఆకలితోనో అర్థాకలితోనో బ్రతుకుతున్నారు. మన రాష్ట్రంలో కాని దేశంలో కాని గ్రామీణాభివృద్ధి శాఖ అత్యంత కీలకమైనది. ఈ శాఖ ద్వారా మన గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేదలకు, వ్యవసాయంపై బ్రతికే వారందరికీ ఉపాధి కల్పించవలసిన గురుతరమైన బాధ్యత ఆ శాఖ మీద ఉందనేది నిర్వివాదాంశం. కాని ప్రస్తుతం గ్రామ ప్రాంతాలలోని ప్రజలకు అక్కడ ఉపాధి లభించడం లేనందువల్ల వారు పట్టణాలకు ఉపాధి కోసం తరలి వెళుతున్నారు. మైగ్రేషన్ అయిన తరువాత కూడా ప్రజలు అక్కడ కూడా ఈనాడు సరియైన ఉపాధి అవకాశాలు కరవై మళ్లీ అక్కడ నుండి విశాఖపట్నం విజయవాడ,హైదరాబాదు వంటి నగరాలకు మైగ్రేట్ అవుతున్నారు. ఆయా నగరాలలో కూడా ఉపాధి దొరకని పరిస్థితుల్లో గత్యంతరం లేక ముంబయ్, చెన్నయ్ లాంటి మెట్రోపాలిటన్ నగరాలకు కూడా వలస వెళ్లి ఉపాధి వెతుక్కోవలసిన పరిస్థితి నేడు దాపురించింది. ఈవిధమైన పరిస్థితుల్లో

ప్రజలకు మైగ్రేషన్ వెళ్లకుండా ఆపడానికి వారికి ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అటువంటి చర్యలలో భాగంగానే ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక గ్రూపులను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఆ గ్రూపుల ద్వారా మహిళలకు కొద్దో గొప్పో ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతున్నది. మా నియోజకవర్గంలోఈ స్వయం సహాయక గ్రూపుల ఏర్పాటు విషయంలో కాని వాటి అమలు విషయంలో కాని చాలా ముందున్నామని తెలియజేయడానికి నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ స్వయం సహాయక మహిళా సంఘాలు మా నియోజకవర్గంలో చాలా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతూ అంతర్జాతీయ స్థాయిలో కూడా గుర్తింపు తెచ్చుకున్నాయని చెప్పడానికి నాకు గర్వకారణంగా ఉంది. అయితే చాలా చోట్ల ఇటువంటి గ్రూపులు కుల ప్రాతిపదికన ఏర్పడుతున్న విషయాన్ని గూడా మనం గమనించవలసిన అవసరముంది. ఒక గ్రూపులో ఒక కులానికి చెందిన వారే అధికంగా ఉండడం మరొక గ్రూపులో ఇంకొక కులానికి చెందిన వారే ఉండడం ... ఈ విధంగా ఈ గ్రూపులను కుల ప్రాతిపదికన ఏర్పడకుండా డిస్కరేజ్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని నేను మనవి చేస్తున్నాను. నా నియోజకవర్గంలో చాలా గ్రూపులు సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నప్పటికీ ముఖ్యంగా దళితులకు సంబంధించిన గ్రూపులు చాలా సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నప్పటికీ ఆ గ్రూపులలో ఎక్కువ మంది సభ్యులు విత్‌డ్రా అవుతున్నారని నా దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని నేను జిల్లా కలెక్టర్ మరియు తదితర అధికార్ల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దీనికి సంబంధించి జిల్లా యంత్రాంగం నుండి ఒక రిపోర్టు తెప్పించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈవిధంగా విజయవంతంగా నడుస్తున్న దళిత కులాలకు సంబంధించిన గ్రూపులు ఎందుకు డిసింటిగ్రేట్ అవుతున్నాయో వాటికి గల కారణాలేమిటో పరిశీలించి వాటి నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా నా నియోజకవర్గంలో వేరే ఉపాధి లేక వేరే పనులు దొరకక పూర్తిగా ఛిన్నాభిన్నమైన పరిస్థితుల్లో వేరే గత్యంతరం లేక మహిళలు కొంతమంది కలిసి మహిళా డెయిరీలను కూడా ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలను కల్పించుకొని తమ జీవనోపాధిని తామే స్వయంగా వెతుక్కుంటున్నారు. ఇలాంటి మహిళా డెయిరీలను ఏర్పాటు చేసుకోడానికి ముందుకొచ్చే మహిళలకు అలాంటి డెయిరీల ఏర్పాటుకు గాను ప్రతి గ్రామంలో కూడా వారికి సహాయ సహకారాలను అందించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా నా నియోజకవర్గంలోని మిడ్తూరులో కొంతమంది చదువుకున్న మహిళలు ముందుకొచ్చి రెండు మహిళా బ్యాంకులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ బ్యాంకులకు సంబంధించిన బోర్డాఫ్ డైరెక్టర్లు కాని మిగతా వ్యవహారాలు కాని అన్నీ కూడా వాళ్లే స్వయంగా నిర్వహించుకుంటూ క్యాష్ ఇన్‌ఫ్లో, క్యాష్ అవుట్‌ఫ్లో లాంటి విషయాలన్నీ కూడా వాళ్లే ఎంతో సమర్థవంతంగా నిర్వహించుకుంటూ ముందుకెళుతున్నారు. ప్రస్తుతం ఆ బ్యాంకు ప్రాఫిట్ మేకింగ్ బ్యాంకుగా వృద్ధి చెందింది. ఆ బ్యాంకు యొక్క చైర్మన్‌గా దళిత కులానికి చెందిన మహిళ ఉండగా మిగతా బోర్డాఫ్ డైరెక్టర్లుగా దళితులు, బీసీలు ఉండి ఆ బ్యాంకును లాభాల బాటలో నడిపించుకుంటూ వారికి కావలసిన రుణాలను వారే కల్పించుకుంటున్నారు. ఇటువంటి బ్యాంకులను రాష్ట్రమంతటా ఏర్పాటు చేసి వాటికి కావలసిన ఫైనాన్సియల్ అసిస్టెన్స్ ఇప్పించవలసిన బాధ్యత మన మీద ఉందని నేను ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. అదేవిధంగా గ్రామీణాభివృద్ధిలో భాగంగామనం ఏర్పాటు చేసుకున్న వాటర్‌షెడ్లు కూడా మా నియోజకవర్గంలో బ్రహ్మాండంగా రన్ అవుతున్నాయి. మా నియోజకవర్గంలో వాటిని ఎక్కువగా మహిళా కమిటీలకు ఇవ్వడం జరిగింది. వారు ఈ వాటర్‌షెడ్లను చాలా సక్సెస్‌ఫుల్‌గా రన్ చేస్తున్నారు. కాబట్టి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోవున్న వాటర్‌షెడ్లను కూడా మహిళా కమిటీల ఆధ్వర్యంలో నడిపేందుకు చర్యలు తీసుకునే విషయం కూడా ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

ఈ రోజు వ్యవసాయం గురించి, ఇరిగేషన్ గురించి మాట్లాడుకున్నాము. అదేవిధంగా ముఖ్యంగా బ్యాక్‌వర్డ్ ఏరియాల అభివృద్ధి గురించి, ఆ ప్రాంత ప్రజల మైగ్రేషన్ గురించి కూడా మనం ఆలోచించవలసివుంది. ప్రజలు డ్రై ఏరియాల నుండి గ్రీన్ ఏరియాలకుకు ఉపాధి కోసం తరలివెళుతున్నారు. ఈనాడు తెలంగాణా ప్రాంతంలో కాని రాయలసీమ ప్రాంతంలో కాని గ్రామాలలో ప్రజలు ఉండడం లేదు . వారు ఉపాధికోసం ఇతర పట్టణాలకు, నగరాలకు తరలిపోతున్నారు. ఈనాడు 1991 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ ఆఫ్ కాన్స్టిట్యుయన్సీ చేయబోతున్నారు కాబట్టి ఈరోజున బ్యాక్‌వర్డ్ ఏరియాలలోని ప్రజలు చాలా తక్కువ సంఖ్యలో ఉంటున్నారు. గ్రామాలలో ప్రజలు అసలు కనపడడం లేదు. ముఖ్యంగా వ్యవసాయం ద్వారా ఉపాధి కోల్పోయే పరిస్థితి ఈనాడుంది. ఇటువంటి అత్యంత దారుణమైన పరిస్థితి వచ్చింది. ప్రపంచీకరణ కూడా దీనికి ఒక కారణంగా

చెప్పవచ్చును. నేడు ప్రపంచీకరణ వల్ల అనేక వ స్తువులను మనం దిగుమతి చేసుకోవడం వల్ల మన వస్తువులకు మార్కెటింగ్ లేకపోవడం వల్ల మన రైతులు అనేక ఇబ్బందులనెదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. నేడు మనం పామాయిల్‌ను కూడా దిగుమతి చేసుకోవడం వల్ల ఇక్కడ పండించే వేరుసెనగకు మార్కెటింగ్ లేకుండా పోతున్నందువల్ల మన రైతులకు నష్టం జరుగుతున్నది. అదేవిధంగా వరి, పత్తి, మిర్చి పంటలకు సరియైన మార్కెటింగ్ లేనందువల్ల ఆయా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న మన రైతులను అన్ని విధాలా ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని నేను మనవిచేస్తున్నాను.

మ. 3.40

ఈరోజు ఒకవైపు వ్యవసాయ రంగం దారుణంగా దెబ్బ తింటోంది, మరొక వైపు కాటేజ్ ఇండస్ట్రీస్ మూత పడుతున్నాయి. ఈవిధంగా వ్యవసాయం, ఇండస్ట్రీస్ కొలాప్స్ కావడం వల్ల లక్షలాది మంది ఉపాధిని కోల్పోతున్నారు. దానికి సంబంధించి ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలి. వెనుకబడిన ప్రాంతాలలో గల పేద ప్రజానీకాన్ని మనం దృష్టిలో వుంచుకుని వారికి ఎంప్లాయిమెంట్ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి, ఇది చాలా క్లిష్టమైన సమస్య అని మరొక సారి గుర్తు చేస్తున్నాను. ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే చాలా అశాంతి చెలరేగుతుంది, గ్రామాలలో పరిస్థితి ఆకలి చావులకు దారి తీస్తుంది . కాబట్టి దీని కొరకు ఒక డిబేట్ జరగవలసిన అవసరం వుంది. ఈ మైగ్రేషన్స్ మీద చర్చ జరగవలసిన అవసరం వుంది. ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. దీనికి సంబంధించి మనమందరమూ ఒక త్రాటి మీదకు వచ్చి, ఎంప్లాయిమెంట్ క్రియేట్ చేయడానికి అందరూ ప్రయత్నం చేయాలని కోరుకుంటూ, మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి: అధ్యక్షా, మీ పర్మిషన్‌తో విద్యాశాఖా మంత్రిగారిని ఒక ముఖ్యమైన విషయం గురించి అడుగుతున్నాను, వారు ఇప్పుడే సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. మొన్న సిద్ధిపేటలో ఎస్ఎస్‌సి పరీక్షలు వ్రాసే ఒక అమ్మాయి కిడ్నాపుకు గురైంది. కిడ్నాపు నుంచి రెండు రోజుల తర్వాత బయటకు వచ్చింది. దాని వల్ల ఏ ఎగ్జామ్ అయితే వ్రాయవలసివుందో ఆ ఎగ్జాము వ్రాయలేకపోయింది ఆ అమ్మాయి. కిడ్నాపర్ల చేతిలో వుండి ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఆ అమ్మాయి పరీక్ష వ్రాయలేకపోయింది కాబట్టి ఆ ఎగ్జామ్ వ్రాయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుని, అనుమతించాలని మంత్రిగారిని నేను ఈ సందర్భంగా ప్రత్యేకంగా కోరుతున్నాను. పాపం, ఒక అమ్మాయి జీవిత సమస్య ఇది. ఈ ప్రభుత్వం మహిళాభివృద్ధి కోసం, మహిళలను అక్షరాస్యులుగా చేయడానికి అనేక చర్యలు, సంస్కరణలు చేపడుతోంది. అటువంటపుడు ఒక అమ్మాయి కిడ్నాపుకు గురై ఎగ్జాము వ్రాయలేకపోయింది కాబట్టి ఈ విషయంపై మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మళ్లీ ఆ ఎగ్జాము వ్రాయడానికి అనుమతించాలని కోరుతున్నాను. అమ్మాయి ఎగ్జాము వ్రాయకపోతే ఒక సంవత్సరం వేస్ట్ అవుతుంది. మహిళలను చదివించాలని ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. మంత్రిగారు సహృదయులు, వారు తప్పకుండా మంచి నిర్ణయం తీసుకుని ఆ అమ్మాయికి ఎగ్జాము వ్రాసే అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాను.

అధ్యక్షా, కాలేజీ డెవలప్‌మెంట్ కమిటీల ఏర్పాటుకు సంబంధించి గతంలో ప్రభుత్వం ఒక జీ.ఓ.ను జారీ చేసింది. దాని ద్వారా అక్కడ వున్న వ్యక్తినే ఛైర్మన్‌గా కమిటీకి వేసే అవకాశం వుండేది. అయితే ఈ మధ్య కాలంలో ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారు మరొక జీ.ఓ.ను జారీ చేశారు. ఆ కాలేజీ ప్రిన్సిపాలే ఆ కమిటీకి ఛైర్మన్‌గా, మెంబర్స్‌గా వుండాలంటే రూ. 50వేలు చెల్లిస్తేనే ఆ కమిటీలో మెంబర్స్‌గా వుంటారని చెబుతూ జీ.ఓ. జారీ చేశారు. అధ్యక్షా, ఇది ప్రజాస్వామ్యాన్నే అపహాస్యం చేసే విధంగా వుంది . కాలేజీలను సక్రమంగా నిర్వహించడానికి, మంచి వసతులు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కమిటీలను వేయడం జరిగింది. కాలేజీ ప్రిన్సిపాలే ఛైర్మన్ గా వుండాలని, రూ. 50వేలు చెల్లించిన వారే మెంబర్స్‌గా వుండాలని చెప్పడం సరైనది కాదు.

ఈవిషయాన్ని పరిశీలించాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ మండవ వెంకటేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు సీరియస్ విషయం గురించి చెప్పారు. బడ్జెటు రిప్లైలో కాకుండా ఇప్పుడే చెబుతాను. ఆ అమ్మాయిని ఇమ్మీడియేట్‌గా ఎగ్జాముకు ఎలా చేయకపోయినా, తప్పకుండా ఎగ్జాము వ్రాయడానికి అవకాశం కల్పిస్తాం .

Chairman: I am to announce to the House that the A.P. Legislators Cultural Programme will be commenced today at 6.45 p.m. at Ravindrabharathi, Hyderabad.

శ్రీ భద్రయ్య శ్రీరామ్(మహబూబాబాద్)ః అధ్యక్షా, ఈ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఈరాష్ట్ర ప్రజలందరూ కూడా విజ్ఞాన వంతులైతేనే అది సాధ్యపడుతుంది. విజ్ఞానం అన్నది ఒక్క విద్య ద్వారానే సాధ్యం అవుతుంది. విద్య ద్వారా విజ్ఞానాన్ని పెంపొందిస్తూ, దాపరికంలేని, నీతివంతమైన పరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రిగారు అన్ని రంగాలకంటే విద్యా రంగానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఈ విద్యారంగం అభివృద్ధికి ప్రతి మండలంలో ఒక జూనియర్ కాలేజి, ప్రతి నియోజకవర్గంలో బిఇడి కాలేజీతోబాటు ఇంజినీరింగ్ కాలేజీ, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ కూడా మంజూరు చేయడం జరుగుతోంది. ఈవిధంగా కాలేజీలను మంజూరు చేసిన ఘనత మన ప్రభుత్వానికి, మన ముఖ్యమంత్రిగారికే దక్కుతుందని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. ఎన్నడో నిర్మించిన సిపిఎస్, యుపిఎస్, జడ్‌పి స్కూల్స్‌కు రిపేర్లు చేయడంతోబాటు అదనంగా గదుల నిర్మాణం కోసం ఎస్ఎఫ్‌సి క్రింద కోట్ల రూపాయలను విడుదల చేసిన ఘనత మన ప్రభుత్వానికి, మన ముఖ్యమంత్రిగారికే దక్కుతుంది. ముఖ్యంగా మహిళ లను విద్యావంతులను చేసి తిరిగి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, మహిళలలో ఇంకా విజ్ఞానం పెంపొందించడం కోసం అనేక చర్యలు తీసుకుంటోంది ఈ ప్రభుత్వం . మహిళలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలనే ఒక మంచి ఉద్దేశ్యంతో ''అక్షర సంక్రాంతి'' అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలో ఈ కార్యక్రమం ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో విజయవంతం అయింది. ఏదేమైనా ఈ రాష్ట్రంలో నిర్బంధ విద్యను ప్రవేశ పెట్టి, దాన్ని అమల చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని ఈ సభా ముఖంగా మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా అట్టడుగు, బడుగు బలహీన వర్గాల, దళితుల, గిరిజనులకు సంబంధించి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ గాకుండా చాలా ఖాళీలున్నాయి. ఈ పోస్టులను భర్తీ చేయడానికి ఒక స్పెషల్ డిఎస్‌సి నిర్వహించవలసిన బాధ్యత ప్రభుత్వం పైనే వుంది. గిరిజనుల కొరకు ప్రత్యేకంగా ఒక ఎస్.టి. బిఇడి కాలేజీ భద్రాచలంలో వుంది. మా వరంగల్ జిల్లాలో ఎస్.సి. ల శాతం అధికంగా వుంది, కాబట్టి ఎస్.సి.లకు కూడా ప్రత్యేకంగా మహబూబాబాద్‌లో ఒక ఎస్.సి. బిఇడి కాలేజీని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మహబూబాబాద్ నియోజకవర్గం, కె. సముద్రం మండలంలో జన్మభూమి ద్వారా, జన్మభూమి నిధుల ద్వారా ఒక జూనియర్ కాలేజీని నిర్మించాం, కాని నిధులు ఇచ్చి అయిదు సంవత్సరాలు దాటినప్పటికీ, నేటికి కూడా ఆ కాలేజీ ఫర్నిచర్‌కు, ల్యాబ్‌కు నోచుకోకుండా పోయింది. దయచేసి ఈ జూనియర్ కాలేజీకి ఫర్నిచర్, ల్యాబ్ సమకూర్చాలని, మహబూబాబాద్‌లో ఒక డిగ్రీ కాలేజీని మంజూరు చేసి ఏడు సంవత్సరాలు దాటినా సొంత భవనాన్ని ఏర్పాటు చేసుకోకపోవడం చాలా విచారకరం
మ.3.50

మహబూబా బాద్‌లో కూడా డిగ్రీ కాలేజి భవనం నిర్మించడానికి సహకరించాలని కోరుతున్నాను. నెక్కొండ మండలంలో కడియం శ్రీహరిగారు ఒక రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేశారు. వారికి ఈ సభా ముఖంగా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. గూడూరు మండలంలో ఎస్‌టి ఆశ్రమ పాఠశాల కావాలని అన్నప్పుడు ముఖ్యమంత్రిగారు ఇస్తామని హామీ ఇచ్చారు.

గిరిజన శాఖామాత్యులు గూడూరు మండలంలో ఎస్‌టి ఆశ్రమ పాఠశాల నెలకొల్పాలని కోరుకుంటున్నాను. విద్య ప్రధానమైనది. కాబట్టి విద్య ద్వారా విజ్ఞానం వస్తుంది. అందువల్ల విద్యకు అత్యంత శ్రద్ధ వహించి విద్యకు ప్రాధాన్యత ఇచ్చి అన్ని రంగాలలో విద్యను పెంపొందించే విధంగా సహకరించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా.(శ్రీమతి) ఎస్.అరుణః అధ్యక్షా, ఈ రోజు దేశం కాని, రాష్ట్రం కాని పురోభివృద్ధి చెందాలంటే, విద్యకు, ఆరోగ్యానికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్‌ను అభివృద్ధి చేయవలసిన అవసరం ప్రభుత్వం మీద ఎంతో ఉంది. విద్యతోబాటు ఆరోగ్యానికి కూడా రు.500 కోట్లు బడ్జెటు ఉంది. ఈ రోజు రు.1500 కోట్లు బడ్జెట్ కేటాయించడం హర్షదాయకం . ముందుగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదని గ్రహించి 1386 పిహెచ్‌సిలకు 686 పిహెచ్‌సిలకు న్యూ బిల్డింగ్సు ను , ఒక్కొక్క పిహెచ్‌సికి రు.10 లక్షల నుండి రు.20 లక్షల వరకు ఖర్చు పెట్టి కొత్త బిల్డింగులను కన్‌స్ట్రక్ట్ చేయడం జరిగింది. అలాగే గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు టీచింగ్ హాస్పిటల్‌కు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని ఎపివివిపి క్రింద 228 రిఫరల్ హాస్పిటల్సును పెట్టడం జరిగింది. అందులో 160 రిఫరల్ హాస్పిటల్సుకు కొత్త భవనాలను వెస్టన్ స్టైలులో కట్టడం జరిగింది. ప్రజానీకం రిఫరల్ హాస్పిటల్సుకు వెళ్లే బాధ్యతను తీసుకొని ప్రభుత్వం చాలా మంచి సౌకర్యాలు అందించడం జరిగింది. 30 టీచింగ్ హాస్పిటల్సులో పది మెడికల్ కళాశాలలో అనంతపూర్ మెడికల్ కాలేజీలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేసుకోవడం జరిగింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేయడం వల్ల ఎన్నో సత్ఫలితాలు వస్తున్నాయి. పదివేల మందికి 124 మంది కుష్టు రోగులు న్నారు. అయితే మల్టిపుల్ డ్రగ్ థెరపీ వల్ల పది వేల మందికి నలుగురు కుష్టు రోగులున్నారని చెప్పడం గర్వకారణం . టిబిని కంట్రోల్ చేయడం కోసం రెవైజ్డ్ టిబి ప్రోగ్రామ్‌ను అన్ని జిల్లాలకు వ్యాప్తి చేస్తున్నాము. గ్యాస్ట్రో ఎంట్రైటిస్ కేసులు 1996లో 28774 కేసులలో 600 మంది ప్రతి సంవత్సరం మరణించేవారు. ఈ 2001కి ఆ సంఖ్య గణనీయంగా తగ్గించడం జరిగింది. 2001లో 1416 కేసులలో కేవలం ఆరు మరణాలు సంభవించాయి. జపనీస్ ఎపటైటిస్ 1996లో 332 మందికి అటాక్ అయి 108మంది మరణించడం జరిగింది. వాక్సిన్స్ తీసుకురావడం , హోమియో మెడిసిన్ రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వడం జరిగింది. పల్స్‌పోలియో చేయడం జరిగింది. చాలా చోట్ల డాక్టర్ల నియామకం లేక ఇబ్బంది పడుతున్నారు. ఇండియన్ మెడిసిన్ హోమియో సిస్టమ్‌లో చాలా చోట్ల డిస్పెన్సరీలు అధ్వాన్నంగా ఉన్నాయి. వాటిని ముందుకు తీసుకువెళ్లవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అంబులెన్సు సర్వీసెస్ సరిగా లేవు. రాబిస్ వాక్సిన్‌లో టిష్యూ కల్చర్ వాక్సిన్ అవసరం అవుతుంది. అది ఇమ్మీడియట్‌గా ఇవ్వాలని కోరుతున్నాను. ఐపిపి ప్రాజెక్టు క్రింద ఉన్న హైదరాబాదు అర్బన్ హెల్త్ సెంటర్సు సరిగా పని చేయడం లేదు. వాటిని ముందుకు తీసుకువెళ్లే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కొన్ని చోట్ల మందులు సరిగా అందడం లేదు. పిహెచ్‌సిలలో వారికి ఇష్టం వచ్చిన విధంగా ఫినాల్సు తీసుకువెళ్లమని అంటున్నారు. నేమ్ ప్రైజ్‌గా మందులు ఇవ్వాలని కోరుతున్నాను. ఈ విధంగా కొన్ని మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. నా నియోజక వర్గంలో ఒక పిహెచ్‌సిని అడగడం జరిగింది. దానిని ఇమ్మీడియట్‌గా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి హైమావతీ దేవి, శోభః అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. విద్యాభివృ ద్ధి లేకుండా దేశాభివృద్ధిని ఆశించడం, పునాదులు లేకుండా భవన నిర్మాణం చేపట్టడం లాంటిది. ఏదేశం ముందుకు వెళ్లాలన్నా, ఏ రాష్ట్రం అభివృద్ధిలోకి రావాలన్నా, రాజకీయాలు కాని సమాజం కాని అభివృద్ధి చెందాలన్నా దానికి మార్గదర్శకం విద్య . మానవాభివృద్ధికి విద్య సమర్థవంతమైన సాధనం . అక్షరాస్యత పెరిగితేనే అభివృద్ధి సాధ్యపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రియతమ నాయకులు చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి , స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా పెట్టుకున్నారు. 2005 నాటికి అందరికి విద్యా లక్ష్యం సాధనతో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. అందులో భాగంగా మహిళా అక్షర సంక్రాంతి పథకాలు పెట్టి ఒక కిలోమీటరు పరిధిలోని ఒక ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయడమనే నిర్ణయం, మూడు కిలోమీటర్ల పరిధిలో ప్రాథమిక పాఠశాల పెట్టాలన్న ఆలోచన, ఐదు కిలోమీటర్ల పరిధిలో ఒక ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ముందుకు వస్తుంది. ఆ విధంగా 2001-02

సంవత్సరంలోనే 7350 ప్రాథమిక పాఠశాలలు ఇచ్చారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు గడచిన పది సంవత్సరాలలోనే పదిహేడు శాతం అక్షరాస్యతను పెంచాము. మా విజయనగరం జిల్లా 23వ స్థానంలో ఉండడం చాలా బాధాకరము. ఇటువంటి జిల్లాలలో అక్షరాస్యత పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. సర్వే ప్రకారంగా 62,905 జనావాసాలలో పాఠశాలలు లేవని తెలిసింది. గిరిజన ప్రాంతాలలోనే పాఠశాలలు తక్కువగా ఉన్నాయి. ఈ జనావాసాలలో పాఠశాలలు ఎన్ని రోజులలో ఏర్పాటు చేస్తారో తెలియ చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఆధునికి సాంకేతి పరిజ్ఞానం పెంచడం కోసం ఈ ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య ప్రవేశపెడుతున్నారు. చాలా పాఠశాలలో విద్యుత్ లేదు. కంప్యూటర్లకు ఏ విధంగా సరైన రక్షణ లేదు. వాటిని ఏ విధంగా ఉపయోగిస్తారో తెలియచేయాలి. మిగతా పాఠశాలల్లో ఎప్పటిలోగా ఈ కోర్సు పెడతారో తెలియచేయాలని కోరుతున్నాను. గతంలో 1986లో టివిలు, విసిఆర్‌లు సప్లై చేయడం జరిగింది. వాటికి సరైన భద్రత లేక ఏ విధంగా ఉన్నాయో మనకు తెలుసు.

సా. 4.00

ఇప్పుడు 1000 పాఠశాలలలో కంప్యూటర్ విద్యా విధానం పెడుతున్న సందర్భంలో దాని కోసం ముందు జాగ్రత్తలు తీసుకుని, ఏ లక్ష్యంతో దానిని ఏర్పాటు చేస్తున్నామో, దానిని సాధించే విధంగా కృషి చెయ్యాలని కోరుతున్నాను. దూర విద్యను ప్రారంభించి, "మా టీవీ" కార్యక్రమాలను 115 ఉన్నత పాఠశాలలలో ప్రవేశపెట్టామని అన్నారు. దాని వల్ల విద్యార్థులకు ఉపయోగంగా ఉందా?విద్యార్థులను ఆకర్షించే విధంగానూ, ఫలితాలు వచ్చే విధంగానూ ఏర్పాటు చేస్తారా? దీనికి గాను సర్వే ఏమయినా చేశారా అని అడుగుతున్నాను. రాష్ట్రంలోని మిగతా ఉన్నత పాఠశాలలలో ఎన్ని రోజులలో " మా టీవీ" కార్యక్రమాలను విస్తరింపచేస్తారు? ఏ రకమైన పాఠ్యాంశాలను చేరుస్తారు? గ్రామీణ ప్రాంతాలతో పాటు , పట్టణ ప్రాంతాలలో కూడా చాలా పాఠశాల భవనాలు పాడైపోయి ఉన్నాయి. వీటి మరమ్మత్తులకు గాను ప్రత్యేకంగా నిధులు ఏవయినా కేటాయించాలని కోరుతున్నాను. 1 వ తరగతి నుంచి 8, 10 తరగతుల లోపు డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉంటున్నాయి. వారికి గాను ప్రత్యేకంగా ఏవయినా కార్యక్రమాలు చేస్తారా? దానికి మరొక కారణం పాఠశాలలు గ్రామాలకు దూరంగా ఉండడం వల్ల విద్యార్థులు మానేస్తున్నారు. 2004 సంవత్సరం లోపు బాల కార్మికులను లేకుండా చెయ్యాలనేది ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దాని కోసం ప్రణాళికలు చేస్తున్నారా? జిల్లా ప్రాథమిక విద్య కార్యక్రమం క్రింద 14 జిల్లాలలో అమలు జరుగుతోంది. ఈ పథకం ద్వారా చాలా ప్రాథమిక పాఠశాలలలో భవన నిర్మాణం జరిగింది. కొన్ని జిల్లాలలో అసంపూర్తిగా ఉంది. విద్యా కమిటీల అధ్యక్షులు, ఉపాధ్యాయులు కలసి కొంత డబ్బు కలెక్ట్ చేసి పెట్టారు. వాటిని ఎప్పటి లోగా పూర్తి చేస్తారు? 990 ఎం.ఆర్.సి బిల్డింగ్స్ ప్రారంభించారు. నిధులు చాలక అసంపూర్తిగా ఉన్నాయి. ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? అదే విధంగా జాతీయ విద్యా విధానం ద్వారా పునర్వ్యవస్థీకరణకు 23 ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలను 'డైట్' గా మార్చారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఉట్నూరు, అరకులలో టి.టి.ఐలు ప్రారంభించారు. అందులో ఉట్నూరు లో సబ్‌డైట్‌గా మార్చారు. 10 సంవత్సరాలలో 17 శాతం రాష్ట్ర ఏవరేజ్ అక్షరాస్యతలో పెరిగినా, గిరిజన ప్రాంతాలలో మాత్రం 2 శాతమే పెరిగింది. 19 నుండి 20 శాతం వరకే గిరిజనులలో అక్షరాస్యత ఉంది. 2005 నాటికి సంపూర్ణ అక్షరాస్యతను సాధించడం చాలా కష్టమవుతుంది. మొన్న ఈ సభలో ఒక ప్రశ్న వచ్చిన సందర్భంలో గిరిజన ప్రాంతాలలో టీచర్స్ పోస్టులకు టీచర్స్ పోస్టులకు సరైన అభ్యర్థులు లేక ఫిలప్ చెయ్యలేక పోతున్నట్లు మంత్రిగారు చెప్పారు. అరకులో ఒక టి.టి.ఐ సెంటర్‌ను 'డైట్' గా మార్చాలి. ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు హామీ ఇచ్చారు. దాని వల్ల టీచర్ ట్రెయినింగ్ తీసుకునే అవకాశం ఉంటుంది. లాస్ట్ ఇయర్ రెండు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలు ఇచ్చారు. ధన్యవాదాలు. నా నియోజక వర్గంలోని జామి మండలంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను.గిరిజనుల విద్యకు ప్రత్యేకంగా ప్రణాళికను ఏర్పాటు చెయ్యాలి. స్కూల్స్ సంఖ్య పెరిగినా, సరైన భవనాలు ఏర్పాటు చెయ్యలేకపోతున్నాము. ఏర్పాటు చెయ్యాలని కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

డా. ఎం.ఎస్. పార్థసారథిః అధ్యక్షా, విద్యకు సంబంధించి అందరం మాట్లాడుకుంటున్నాము. నాకు గల వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం  మామూలుగా విద్య అనేది, డిగ్రీ అయిన తరువాత ఉద్యోగం అయినా ఇవ్వాలి లేకపోతే బ్రతికే విధానం అయినా నేర్పాలి. ఉద్యోగాలు వచ్చే అవకాశం ఎంత మాత్రం లేదు. డిగ్రీ అయి, వైట్ కాలర్డ్ ప్రొఫెషనల్స్‌గా బయటకు వచ్చిన తరువాత, తల్లిదండ్రులు చేసే వృత్తి విద్యకు పోవడానికి ఇష్టపడడం లేదు. దాని వల్ల ఏ విధంగానూ డెవలప్ అయ్యే ప్రసక్తి లేదు. ఉద్యోగం వచ్చే ప్రసక్తి లేదు  అని యువత నిరాశా ని స్పృహలతో ఉంది. గతంలో రాచరికపు ధర్మ సాంప్రదాయ విధానంలో కేవలం చదువే కాకుండా, చదువుకుని బయటకు వచ్చిన తరువాత ఏదో ఒక వృత్తిలో రాణించే విధంగా ఉండేవారు. ఉదాహరణకు నా జీవితం చూస్తే నేను బి.ఎ. కామర్స్. బియ్యం వ్యాపారం చేస్తే, జీరో అయ్యాను. కామర్స్ చదివాను కదా అని ఫైనాన్స్ వ్యాపారం పెడతే జీరో అయ్యాను. వ్యక్తిగతంగా ఇంట్రెస్ట్ కొద్దీ, స్టూడెంట్ లైఫ్‌లో రోజూ సాయంత్రం పూట అరగంట టి.వి మెకానిజం నేర్చుకున్నాను. కేబుల్ టీవీలో హీరో కావడమే, 100 నుండి 120 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాను. నేను 14 సంవత్సరాల పాటు చదువుకున్న డిగ్రీ నాకు జీవనోపాధి కల్పించలేకపోయింది.  నేనూ రోజు అరగంట సేపు నేర్చుకున్న టి.వి. మెకానిజం నాకే కాకుండా నాతో పాటు వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్నది. మన విద్యా విధానంలో 5వ తరగతి పూర్తయిన తరువాత మామూలు విద్యతో పాటు కంపల్సరీగా ఆ అభ్యర్థికి ఏ విషయంలో ఆసక్తి ఉంటుందో, ఆ వృత్తి విద్యలో కనీసం రెండుగంటల పాటు పని నేర్పించాలి. కార్పెంటరీ కావచ్చు, వైర్‌మెన్ కావచ్చు ఏదయినా సరే నేర్పించినట్లయితే, ఉద్యోగం రాకపోయినా సరే అతని భవిష్యత్తు నిర్దేశించుకునే అవకాశం ఉంటుంది. గతంలో ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్ వంటి మోరల్ ఇన్‌స్ట్రక్షన్ కోర్సులు కంపల్సరీగా ఉండేవి.   ఈ నాడు క్రైమ్స్ ఎక్కువగా చదువుకున్న వారిలోనే ఉంటున్నాయి. సాధారణ ప్రజానీకంలో అంతగా ఉండడం లేదు. సాధారణ ప్రజలయినా చదువుకున్న వారి గైడెన్స్‌తోనే క్రైమ్స్ చేసే పరిస్థితి ఉంటుంది. చదువుకోని వారిలో అంతగా క్రైమ్స్ లేవు. ఈ మోరల్ ఇన్‌స్ట్రక్షన్స్ క్లాసులు పెట్టి , సక్రమంగా అమలు చెయ్యవలసిన అవసరం ఉంది. గతంలో మేము చదువుకునేటప్పుడు ఉదయం గం.8.00 లకు స్కూల్ అసెంబ్లీ ఉంటే ఉదయం గం.7. 55 కే నేషనల్ ఆంథమ్ పాడేవారము.  ఈ నాడు పి. జి కోర్సుకు వచ్చిన వారిలో కూడా నేషనల్ ఆంథమ్ రాని వారు ఉన్నారంటే ఆశ్చర్యం లేదు. జాతీయత అనేది పూర్తిగా లోపిస్తోంది. దానిని కూడా ప్రవేశ పెట్టవలసిన అవసరం ఉంది.

డ్వాక్రా విషయంలో గతంలో కూడా చెప్పాము. ప్రతి రోజు ఈ గ్రూప్స్‌కు ఎంత ఆదాయం వస్తోందనేది చూస్తే, మా గార్లపెంటలో డ్వాక్రా గ్రూప్స్‌కు గవర్నమెంట్ చేసిన సహాయం, 9 శాతం వడ్డీకి అప్పు ఇచ్చారు. కేవలం 1 సంవత్సరంలో వారి టర్నోవర్ చూస్తే, రెండున్నర కోట్ల రూపాయలు ఉంది.  1 నుంచి 1500 డ్వాక్రా సంఘాల వారు వ్యక్తిగతంగా సంవత్సరానికి ఒక్కొక్కరు రు. 2500 తమ ఎకౌంట్‌లో సేవ్ చేసుకున్న పరిస్థితి ఉంది.గవర్నమెంటుకు లాస్ లేదు. వారంతా గ్రూప్‌గా కలసి రు. 7 లక్షలతో స్వంత భవనం నిర్మించుకున్నారు. గవర్నమెంటు నుంచి ఒకే ఒక అధికారి ఉన్నారు. 9 శాతం వడ్డీకి ఇచ్చారు. 100 పర్సంట్ గవర్నమెంట్‌కు రీపే చేశారు. ఆర్గనైజేషన్‌కు 100 పర్సెంట్ రీపేమెంట్ ఉంది. దానిని ఇంప్రూవ్ చెయ్యాలి.

కార్మిక శాఖకు సంబంధించి నేను కట్‌మోషన్ ఇచ్చాను. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వలేదు. వెంటనే మంత్రిగారు చర్య తీసుకోవాలని అంటే  వారు దానికి ప్రయత్నం చేస్తున్నారు. కనుక కట్ మోషన్ విత్‌డ్రా చేసుకుంటున్నాను. మరొక సారి మనవి చేస్తున్నాను.. విద్యా విధానంలో డిఫరెంట్ యాంగిల్ చూపకపోతే రాబోయే తరం వారి భవిష్యత్తు నిరాశాజనకంగా మారుతుంది. విద్యలో నిర్భందంగా వృత్తి విద్యలు ప్రవేశ పెట్టి, డిగ్రీ తరువాత ఉద్యోగం రాకపోయినా, స్వయం కృషితో జీవించే విధంగా విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్ః సభ రేపు ఉదయం గం. 8.30 ల వరకూ వాయిదా వేస్తున్నాను.

( సభ తిరిగి 28 మార్చి, 2002 ఉదయం గం. 8.30 లకు సమావేశమగుటకు గాను 27.3.02 సాయంత్రం గం.4.19 ని.లకు వాయిదా పడినది.)